సండే మ్యాగజైన్ (అనుబంధం)
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల
ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ
పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో
ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
శ్రీకాకుళం fb.com/vaartha
PUBLISHED FROM VISAKHAPATNAM ,VIJAYAWADA, HYDERABAD, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM
25-5-2023 గురువారం సంపుటి : 29 సంచిక : 114, పేజీలు : 10+6 వెల : 6.50

బైడెన్ హత్యకు ఆరు నెలలుగా ప్లాన్?

మణిపూర్‌లో మళ్లీ హింస : ఒకరు మృతి



## కొత్తపార్లమెంట్‌లో రాజదండం

**న్యూఢిల్లీ, మే 24:** ఆదివారం ప్రారంభం కానున్న కొత్త పార్లమెంట్ భవనం సరికొత్త ప్రత్యేకతను సంతరించుకోనుంది. ఆ ప్రారంభోత్సవ వేడుకలో భాగంగా ప్రధాని మోడీ ఒక బంగారు రాజదండాన్ని స్పీకర్ కుర్చీ సమీపంలో ఆవిష్కరించనున్నారు. ఈ విషయాన్ని కేంద్ర హోం మంత్రి అమిత్‌షా వెల్లడించారు. అలాగే దానికున్న చారిత్రక ప్రాధాన్యతను వెల్లడించారు. బ్రిటిషర్లు, భారతీయు మధ్య జరిగిన అధికార బదిలీకి ఆ రాజదండం నిదర్శనమని గుర్తుచేశారు. దానిని బ్రిటిష్ ఇండియా చివరి వైస్రాయ్ అయిన లార్డ్ మౌంట్‌బాటెన్, స్వతంత్ర భారత మొదటి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూకు అందించారని చెప్పారు. ఆ రాజదండాన్ని సెంగోల్ అంటారన్నారు. తమిళ పదమైన సెమ్మాయ్ నుంచి వచ్చిందని వెల్లడించారు. ఆంగ్లేయుల పాలన ముగిసి, భారత్‌కు స్వాతంత్ర్యం ప్రకటించే ముందు మౌంట్‌బాటెన్, ≫2

## తెలుగు రాష్ట్రాల్లో ఐటి సోదాలు

**హైదరాబాద్, మే 24, ప్రభాతవార్త:** తెలుగు రాష్ట్రాల్లో బుధవారం నాడు ఐటి సోదాలు జరిగాయి. రియల్ ఎస్టేట్, ఫార్మా కంపెనీలలో అక్రమాలను టార్గెట్ చేసిన ఐటి అధికారులు ఈసోదాలు నిర్వహించారు. తెలంగాణలో కోహినూర్ ఇన్‌ఫ్రా అనే రియల్ ఎస్టేట్ కంపెనీపై ఒడిషా, తెలంగాణకు చెందిన ఐటి అధికారులు 30 బృందాలుగావిడిపోయి సోదాలు నిర్వహించారు. శివార్లలోని అత్తాపూర్‌లో ఈ సంస్థకు ప్రధాన కార్యాలయంవుంది. నిర్మాణ రంగంలో ఈ సంస్థ పలు కీలక ప్రాజెక్టులను చేబట్టింది. అయితే ఆదాయపు పన్ను చెల్లించడంలో ఈ సంస్థ అవకతవకలకు పాల్పడినట్లు తేలడంతో ఐటి అధికారులు దాడులు నిర్వహించినట్లు తెలిసింది. ఇదే సమయంలో ఈ సంస్థలో అనేక ఆర్థిక లావాదేవీలు జరిగినట్లు కూడా ఐటి అధికారులు గుర్తించారు. ఈ సంస్థకు అత్తాపూర్‌తోపాటు కొండాపూర్, శాస్త్రీపురం, బంజారాహిల్స్, శంషాబాద్‌లలో కార్యాలయాలు వుండగా అక్కడ కూడా ఐటి అధికారులు సోదాలు నిర్వహించారు. సోదాల సందర్భంగా ఐటి అధికారులు పెద్ద ఎత్తున డాక్యుమెంట్లను జప్తు చేశారు. దీంతో పాటు కొంత నగదును కూడా జప్తు చేసినట్లు తెలిసింది.

**వైజాగ్‌లో ఫార్మా కంపెనీలపై దాడులు**

ఇదిలావుండగా తెలంగాణలో కోహినూర్ రియల్ ఎస్టేట్ కంపెనీపై దాడులు చేసిన ఐటి అధి కారులు వైజాగ్‌లో ఫార్మా కంపెనిలో సోదాలు చేశారు. వైజాగ్‌లోపి పలు ఫార్మా కంపెనీలలో అవకతవకలు జరుగుతున్నట్లు అందిన సమాచారం మేరకు ఐటి అధికారులు దాడులు నిర్వహించారు. ఫార్మా కంపెనీలతో పాటు వాటి డైరక్టర్ల ఇళ్లలోనూ ఐటి అధికారులు సోదాలు నిర్వహించారు.

## దాడికి మరో మహమ్మారి రెడీ!

**న్యూయార్క్, మే 24:** మరో మహమ్మారిని ఎదుర్కోవడానికి ప్రపంచం సిద్ధంగా ఉండాలని ప్రపంచ ఆరోగ్య సంస్థ చీఫ్ టెడ్రోస్ అధ్నామ్ ఘ్యాబ్రియోసిస్ హెచ్చరికలు చేశారు. రాబోయే మహమ్మారి కొవిడ్ 19 కంటే ఘోరమైంది కావచ్చని ఆయన అభిప్రాయపడ్డారు. కరోనా కేసులు ప్రపంచవ్యాప్తంగా కొంత తగ్గుముఖం పట్టిన సమయంలో డబ్ల్యుహెచ్‌ఒ అధ్యక్షుడు ఇటువంటి హెచ్చరికలు చేయడం గమనార్హం. అయితే కరోనాను గ్లోబల్ హెల్త్ ఎమరెజన్సీ పరిధి నుంచి తొలగించినా కొవిడ్ ముప్పు ముగిసిపోలేదని ఆయన హెచ్చరించారు. 76వ ప్రపంచ ఆరోగ్య అసెంబ్లీ సందర్భంగా నివేదికను సమర్పించిన డబ్ల్యుహెచ్‌ఒ చీఫ్ కొవిడ్ 19 గ్లోబల్ హెల్త్ ఎమర్జెన్సీకి ముగింపు ప్రపంచ ఆరోగ్యానికి ముప్పుగా ఉన్న కరోనాకు ముగింపు కాదు. కొత్తగా వైరస్ వ్యాప్తి, మరణాల పెరుగుదలకు కారణమయ్యే మరో వేరియంట్ ముప్పు ఇంకా మిగిలే ఉంది. ప్రాణాంతకమైన సంభావ్య ≫2



బుధవారం సిడ్నీలో మీడియా సమావేశంలో మాట్లాడుతున్న ప్రధాని మోడీ, ఆస్ట్రేలియా ప్రధాని ఆల్బనీస్

## టి20 వేగంతో మన మైత్రీ బంధం

### ఉమ్మడి మీడియా సమావేశంలో ప్రధాని మోడీ, ఆస్ట్రేలియా పిఎం ఆల్బనీస్

### ప్రపంచకప్ టోర్నమెంట్‌కు రావాలని ఆల్బనీస్‌ను ఆహ్వానించిన మోడీ

**సిడ్నీ,మే 24:** భారత్ ఆస్ట్రేలియా మధ్య సంబంధాలు టి20 తరహాలో వేగంగా వృద్ధిచెందుతున్నాయని ప్రధాని నరేంద్రమోడీ అన్నారు. ఆస్ట్రేలియాలో తన చివరిరోజు పర్యటన సందర్భంగా జరిగిన సంయుక్త మీడియా సమావేశంలో మోడీతోపాటుగా ఆస్ట్రేలియా ప్రధానమంత్రి ఆంథోని ఆల్బనీస్‌కూడా పాల్గొన్నారు. ఈసందర్భంగ ఆమోడీ మాట్లాడుతూ రెండుదేశాల సంబంధాలు టి20 తరహాలో శరవేగంగా వృద్ధిచెందుతున్నాయని వ్యాఖ్యానించారు. ప్రధానిమోడీ ఆస్ట్రేలియా ప్రధానిని భారత్‌కు ఆహ్వానించారు. ఈ ఏడాది భారత్‌లో నిర్వహించనున్న ప్రపంచ కప్ టోర్నమెంట్‌కు ప్రధానితోపాటు ఆసీస్ ఫ్యాన్స్ కూడా రావాలని ఆయన విజ్ఞప్తిచేసారు. ఆస్ట్రేలియా ప్రధాని భారత్‌లో పర్యటించిన రెండునెలలకే తాను ఆస్ట్రేలియాకు వచ్చానని, ఈదేశప్రధానితో తాను ఆరోసారి భేటీ అవుతున్నట్లు తెలిపారు. రెండు దేశాలమధ్య విస్తృత ప్రాతిపదికన జరుగుతున్న చర్చలు, సంబంధాలకు ఇదే నిదర్శనమని పేర్కొన్నారు. ప్రపంచక్రికెట్‌టోర్నీని వీక్షించడంతో పాటు భారత్‌లో అట్టహాసంగా జరిగే దీపావళి వేడుకలు కూడా వీక్షించవచ్చని మోడీ పిలుపునిచ్చారు.

రెండుదేశాలమధ్య సంబంధాలు కేవలం తమకు మాత్రమే పరిమితం కాలేదని, ప్రాంతీయ స్థిరత్వం, శాంతి, ప్రపంచ సంక్షేమం శ్రేయస్సును కూడా కాంక్షించేవిధంగా ఉన్నాయన్నారు. గత ఏడాదే భారత్ ఆస్ట్రేలియాలు ఆర్థిక సహకారం, వాణిజ్య ఒప్పందంపై సంతకాలు చేసాయి. అలాగే రెండు వైపులా సమగ్ర ఆర్థిక సహకార ఒప్పందంపైనా కసరత్తులుచేస్తున్నాయని మోడీ చెప్పారు. రెండు దేశాల మిలిటరీస్థావరాలను రవాణాకు అనుగుణంగా వినియోగించుకునేందుకు ≫2

# టార్గెట్ 175/175

### ప్రజలమధ్య సమన్వయం, జవాబుదారీతనంతో ఉండండి

### రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యేలకు సిఎం జగన్ కీలక ఆదేశాలు

### ప్రజలకు అభివృద్ధిని వివరించండి, విపక్షాల ఎత్తుగడలను తిప్పికొట్టండి

### దేశంలో అత్యంత పెద్ద ఆర్థిక నేరం స్కిల్‌డెవలప్‌మెంట్ స్కాం

### ఈ కుంభకోణానికి కీలక సూత్రదారి చంద్రబాబు



**విజయవాడ,మే24,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రజల మధ్యలో ఉన్నప్పుడు రాష్ట్ర మంత్రులు,ఎంఎల్‌ఏలు అత్యంత సమన్వయంతో వ్యవహరించాలని సిఎం జగన్ ఆదేశాలు జారీ చేసారు.సంక్షేమాభివృద్ధి కార్యక్రమాలు అమలు, ప్రారంభోత్సవాలు, పరామర్శల సందర్భంలో సహనంతో ప్రజలు అడిగే ప్రశ్నలకు జవాబుదారీతనంతో ఉండాలని సిఎం జగన్ ఆదేశించారు. విపక్షాలు, వాటి అనుకూల మాధ్యమాలు వేసే ఎత్తుగడలను సమర్ధవంతంగా తిప్పికొట్టాలన్నారు. గత ప్రభుత్వ హాయంలో జరిగిన అక్రమాలు, మోసాలు ఆర్థిక నేరాలను ప్రజలకు వివరించాలన్నారు.ఇప్పటికే వారు చేసిన కుంభ కోణాలు ఒక్కొక్కటిగా బయటపడుతున్న క్రమంలో మనం ప్రజలకు ఈ అంశాలను వివరించాలన్నారు.గడప,గడపకు కార్యక్రమం,జగనన్నకు చెబుదాం వంటి కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించామన్నారు.ఈ సందర్భంలో విపక్షాలు కొన్ని చోట్ల వ్యవహరించిన తీరును గుర్తుంచుకోవాలన్నారు.మనం ప్రజలను నమ్ముకున్నాం,వారికి ఎన్నికలకు ముందు ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చాం,అందుకు వారికి మనపై విశ్వసనీయత ఉందన్నారు. ఎపిలో గత సార్వత్రిక ఎన్నికల్లో వైకాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించి,నిన్నటికి నాలుగేళ్లు పూర్తయింది. ఈ సందర్భంగా సిఎం జగన్ ట్విటరు వేదికగా ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు.ఈ నేపథ్యంలోనే ఆయన ప్రత్యేకంగా ఎంఎల్‌ఏలను, మంత్రులకు సందేశాలను పంపుతున్నారు. వారి బాధ్యతలను వివరిస్తున్నారు.ప్రతి ఎంఎల్‌ఏ,మంత్రి,ఎంపీ,ఎంఎల్‌సీకి ఈ సందేశం అందేవిధంగా చర్యలు తీసుకుంటున్నట్లు వైకాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వర్గాలు తెలిపాయి.

సిఎం జగన్ తనసందేశంలో గత ఎన్నికల్లో ప్రజలు మన పక్షాన నిలిచారు.మనం నవరత్నాలను ఎన్నికల ప్రణాళికగా ప్రజల ముందు ఉంచాం, పాదయాత్రలో ఒక్క అవకాశం ఇస్తే పరిపాలన ఎలా ఉంటుందో చేసి చూపిస్తామని తెలిపామన్నారు. దేవునిదయ, ప్రజల దీవెనతో 175 స్థానాల్లో ఏకంగా 151 అసెంబ్లీ స్థానాలను, 22 ఎంపీ సీట్లును సాధించామన్నారు. ఇప్పుడు మనం వారికిచ్చిన వాగ్దానాలల్లో 98.4శాతం హామీలను అమలు చేసామన్నారు. ప్రజలు మన నుంచి ఇంకా మంచి జరుగుతుందని చూస్తారు.వారి అండతో చేద్దాం, మనం చేస్తాం కాబట్టే అడుగుతారు.ఈ సందర్భాల్లో మనం జవాబుదారీతనంతో వ్యవహరించాలన్నారు. అర్హత ఉన్న ప్రతి లబ్దిదారుడి,మనం ప్రయోజనం కలిగించామన్నారు.ఎవ్వరైనా మిగిలి ఉంటే వారి అవకాశం కల్పిస్తున్నామన్నారు.మనం మంచి చేసాం కాబట్టే ధైర్యంగా ప్రతి గడపకు వెళ్లి, ధైర్యంగా మనం చేసిన పనులను,అందించిన పథకాలను వివరిస్తున్నామన్నారు.ప్రజలు నుంచి అపూర్వమైన మద్దతు లభిస్తుందన్నారు.గతంలో అభివృద్ధి పేరిట ప్రజలను వంచించిన దుష్టశక్తులు మనపై విషప్రచారానికి దిగుతున్నాయి.వాటిని తిప్పికొట్టాలన్నారు. అమరావతి భూముల వ్యవహారంలో వారు చేసిన అరాచకాలు ప్రజలు గమనించారన్నారు. అక్కడ మనం పేదలకు ఇళ్ల స్థలాలు ఇస్తుంటే న్యాయస్థానాలకు వెళ్లి చెంపదెబ్బలు తిన్నారన్నారు. కులం,మతం,పార్టీ అనే తేడా లేకుండా సంక్షేమ పథకాలను అర్హులైన అందరికి అందిస్తున్నామన్నారు. అందుకే వారు మనలను అభినందిస్తున్నారన్నారు. గతంలో జన్మభూమి కమిటీల పేరుతో జరిగిన అన్యాయాలు వారు మరువలేదన్నారు. వచ్చే జనవరి1 నుంచి వైఎస్సార్ పెన్షన్ కానుక మొత్తాన్ని రూ.3000లకు పెంచుతామన్నారు. బీసీ, ఎస్సీ,ఎస్టీ, మైనార్టీలకు కీలక రాజకీయ పదవులు కట్టబెట్టిన ఘనత మన ప్రభుత్వానిదన్నారు.ఈ విషయం ప్రజలకు గట్టిగా చెప్పాలన్నారు.

రాష్ట్రానికి కీలకమైన పోలవరం ప్రాజెక్టును మనం నిర్మిస్తున్నామన్నారు.కచ్చితంగా మన ప్రభుత్వమే ఈ ప్రాజెక్టును ప్రారంభిస్తుందన్నారు.కడప స్టీల్ ప్లాంట్‌ను, భోగాపురం ఎయిర్ పోర్టు, మచిలీపట్టణం, రామయపట్టణం,మూలపేట పోర్టులను మనం అందుబాటులోకి తీసుకుని వస్తున్నామన్నారు. దేశంలోఅత్యంత ప్రయోజనాత్మక కార్యక్రమంగా గ్రామ, వార్డు సచివాలయ ≫2



బుధవారం కొవ్వూరులో విద్యాదీవెన కార్యక్రమంలో విద్యార్థులను ఆశీర్వదిస్తున్న సిఎం జగన్

## పేద విద్యార్థుల భవితకు కొత్త దిశ

- 9.95 లక్షల మంది విద్యార్థులకు రూ. 703 కోట్లు
- పూర్తి ఫీజు రీయింబర్స్‌మెంట్
- కొవ్వూరులో బటన్ నొక్కి నేరుగా విద్యార్థుల తల్లిదండ్రుల ఖాతాల్లో జమ

**రాజమహేంద్రవరం బ్యూరో, మే 24, ప్రభాతవార్త:** మే నెలలో మండే ఎండలోనూ, చెక్కుచెదరని చిరునవ్వులతో, చక్కటి ఆప్యాయతల మధ్య ఇంతటి ప్రేమానురాగాలు చూపిస్తున్న ప్రతీ అక్కకూ, చెల్లెమ్మకూ, ప్రతీ అవ్వకూ, తాతకూ, ప్రతీ స్నేహితుడికి, సోదరుడికి హృదయ పూర్వక కృతజ్ఞతలు. ఈ రోజు దేవుడి దయ మీ అందరి చల్లని దీవెనలతతో కొవ్వూరులో మరో మంచి కార్యక్రమం జరుపుకుంటున్నాం. దాదాపుగా 9.95 లక్షల మంది పిల్లలకు వారి పూర్తి ఫీజు రీయంబర్స్‌మెంట్ డబ్బు దాదాపు రూ.703 కోట్లను 8,91,180 మంది వారి తల్లుల ఖాతాల్లోకి నేరుగా జమచేస్తున్నాం అని జగనన్న విద్యా దీవెన.. వసతి దీవెనతో పేద విద్యార్థుల భవిష్యత్తుకు దిశానిర్దేశం అవుతుందని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి అన్నారు. తూర్పుగోదావరి జిల్లా కొవ్వూరులో జరిగిన రాష్ట్ర వ్యాప్త జగనన్న విద్యాదీవెన పంపిణీ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.

**పేదరికాన్ని జయించాలన్నదే నా తపన..**

మన సమాజంలో తరతరాలుగా పేదరికంలో మగ్గిపోతున్న కుటుంబాలు చాలా ఉన్నాయన్నారు. తరతరాలుగా పేదరికంతో మగ్గిపోతున్న వెనుకబడిన కులాల కుటుంబాల తలరాతలు మారాలని, ఆ కుటుంబాలు పేదరికం నుంచి బయటకు రావాలని, ఆ ప్రతి కుటుంబం నుంచి ఒక ఇంజనీర్, ఒక డాక్టర్ , ఒక కలెక్టర్ వంటి పెద్ద చదువులతో పిల్లలు బయటకు రావాలని, మంచి ఉద్యోగాలు చేసి పేదరికం సంకెళ్లు తెరచుకుని దాన్నుంచి బయటపడాలని, దానికి చదువు ఒక్కటే మార్గమని ఈ నాలుగేళ్ల మన పాలనలో మీ వాడిగా అడుగులు వేశానన్నారు. పేదరికంలో మగ్గిపోతున్న నా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, నా నిరుపేద వర్గాలు సామాజి కంగానూ, ఆర్థికంగానూ గట్టిగా నిలబడాలంటే వారి పట్ల ఉన్న వివక్ష సంకెళ్లను తెరచుకోవాలంటే అందుకు చదువు ఒక్కటే మార్గమని, గతంలో చాలా మంది గొప్పవాళ్లు చెప్పారు.. బాబా సాహెబ్ అంబేద్కర్, సావిత్రి బాయి పూలే, మౌలానా అబుల్ కలామ్ ఆజాద్ ఇలా ఏ గొప్ప వ్యక్తిని తీసుకున్నా వారి నోటిలోంచి వచ్చే మాట. వివక్ష పోవాలన్నా, పేదరికం పోవాలన్నా చదువు అనేది గొప్ప అస్త్రం అన్నమాట వినిపిస్తుందన్నారు. ఈ రోజు అలాంటి చదువులు విప్లవం దిశగా మార్పులు వచ్చేటట్టుగా మన రాష్ట్రంలో గత నాలుగేళ్లుగా అడుగులు వేశామన్నారు. జనవరి-ఫిబ్రవరి- మార్చి త్రైమాసికానికి సంబంధించి 9.95 లక్షల మంది పిల్లలకు పూర్తి ఫీజు ≫2



## బెయిలా.. జైలా?

### అవినాష్ కేసులో నేడు కీలక పరిణామాలు

### తెలంగాణ హైకోర్టు ముందస్తు బెయిల్ విచారణ

### బెయిల్ వస్తుందన్న ధీమాలో అవినాష్ వర్గం

### బెయిల్ రాకపోతే అరెస్ట్ తప్పదంటున్న అధికారులు

### అవినాష్ తప్పు చేయలేదంటున్న వైయస్ సోదరి విమలమ్మ

**కర్నూలు, మే 24, ప్రభాతవార్త :** అవినాష్ రెడ్డి జైలుకు వెళ్తాడా.. బెయిల్ పై బయట తిరుగుతాడా అన్న విషయానికి గురువారంతో స్పష్టత రానుంది. సుప్రీం కోర్టు ఇచ్చిన ఆదేశాలతోనే బెయిల్‌పై అవినాష్ వర్గంలో ఆశలు పెరిగాయి. అరెస్టు విషయంలో సిబిఐ అధికారుల వెనక్కి తగ్గారు. ఇప్పటి వరకు అవినాష్ రెడ్డిని అరెస్టు కాకుండా అడ్డుపడిన వైఎస్సార్సీ నేతలు, కార్యకర్తలు, అభిమానులు చిన్నగా ఇంటిముఖం పడుతున్నారు. అంతేగాక గురువారం మధ్యాహ్నానికి బెయిల్ వచ్చేస్తుంది. ఈ హైడ్రామాకు తెరపడుతుంది అన్న కోణంలో ముందుకు సాగుతున్నారు. ఈ నేపథ్యంలో వైయస్ రాజశేఖర్ రెడ్డి సోదరి విమలమ్మ కర్నూలుకు వచ్చారు. ప్రెస్‌మీట్‌పెట్టి విలేకరులతో మాట్లాడారు. తమ కుటుంబం సమస్యల్లో ఉందన్నారు. వివేకానంద రెడ్డిని హత్య చేసిన వారు బయట తురుగుతున్నారని అవినాష్ కుటుంబాన్ని బలి చేస్తున్నారని ఆమె వాపోయారు. ఇక ఆస్పత్రి వద్ద తమ స్వామి భక్తి ప్రదిర్శిచుకుంటున్న నాయకులు సైతం సిబీఐ పట్ల వ్యతిరేకత చూపుతూ మాట్లాడారు. కర్నూలు నగర మేయర్ ఒకడుగు ముందుకు వేసి మీడియా చేసిన అనవ ≫13



## బహిష్కరిస్తున్నాం

### 19 విపక్షాల ఉమ్మడి ప్రకటన

### వివాదంగా మారిన కొత్త పార్లమెంటు ప్రారంభోత్సవ కార్యక్రమం

**న్యూఢిల్లీ, మే 24:** పార్లమెంట్ నూతన భవనాన్ని రాజ్యాంగ అధినేతగా రాష్ట్రపతి కాకుండా ప్రధానమంత్రి ప్రారంభించడాన్ని ప్రతిపక్ష పార్టీలు తీవ్రంగా ఖండిస్తున్నాయి. దీనిపై మొదలైన రాజకీయ రగడ మరోస్థాయికి చేరింది. ఈ నెల 28న జరగబోయే ప్రారంభోత్సవాన్ని బహిష్కరిస్తూ 19 విపక్ష పార్టీలు సంయుక్త ప్రకటన విడుదల చేశాయి. పార్లమెంట్ కొత్త భవనాన్ని రాష్ట్రపతితో కాకుండా ప్రధాని మోడీ ప్రారంభించనుండటం ప్రజాస్వామ్యాన్ని అవమానించడమే. ఈ తీరు రాజ్యాంగ స్ఫూర్తిని ఉల్లంఘించడం కిందికే వస్తుంది. ఈ అప్రజాస్వామిక చర్యలు ప్రధాని మోడీకి కొత్తేం కాదు. పార్లమెంట్‌లో విపక్ష నేతలు భారత ప్రజల సమస్యలను లేవనెత్తిన ≫2

## బిసిల అజెండాతో ముందుకు


### అమరావతి అభివృద్ధిపై చిత్తశుద్ధితో పని చేస్తున్నాం

### బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు సోము వీర్రాజు



**అనంతపురం, మే 24 ప్రభాతవార్త బ్యూరో :** రాష్ట్రంలో అమరావతి ప్రాంతంపై కమిట్‌మెంట్‌తో పని చేస్తున్న ఏకైక పార్టీ భారతీయ జనతాపార్టీ మాత్రమేనని బిజెపి రాష్ట్ర అధ్యక్షులు సోము వీర్రాజు స్పష్టం చేశారు. జిల్లా పర్యటనలో భాగంగా అనంతపురం నగరానికి విచ్చేసిన ఆయన నగరంలోని ఓ ప్రైవేట్ హోటల్‌లో బుధవారం విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో బిసి కార్పోరేషన్ల ద్వారా బిసిలకు చేకూరిన అభివృద్ధిపై రాష్ట్ర ప్రభుత్వం శ్వేతపత్రం విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఆర్థిక అభివృద్ధి కోసమై కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన 10వేల కోట్ల ఆర్థిక ప్యాకేజీలలో బిసి కార్పోరేషన్లకు ప్రత్యేకంగా నిధులు విడుదల చేసి ఆర్థిక బలోపేతంచేయాలని ఆయన సూచించారు. అంతేకాకుండా బిసి కార్పోరేషన్ల ద్వారా హాస్టళ్లకు కోడిగుడ్ల, నిత్యవసర సరఫరాల వంటి కాంట్రాక్టులను బిసి కార్పోరేషన్ ద్వారాచేపట్టడం వల్ల బిసి కార్పోరేషన్లు బలోపేతం అయ్యే అవకాశం ఉందన్నారు. అదే విధంగా మైనార్టీల కోసం ప్రత్యేకంగా రిజర్వేషన్లు అమలు చేయడం వల్ల బిసిలకు నష్టం చేకూరుతోందన్నారు. రాష్ట్రంలో కడపతోపాటు పలు ప్రాంతాల్లో బిసిలకు రిజర్వేషన్లు అయిన స్థానాల్లో మైనార్టీలకు అవకాశం కల్పించారని, తద్వారా బిసిలకు రాజకీయ ప్రాధాన్యత తగ్గిందని ఆయన అన్నారు.

బిసిలకు జరుగుతున్న అన్యాయాన్ని సవరించాలని మైనార్టీలను సంతృప్తి పరిచేందుకు బిసిలకు అన్యాయం చేయడం తగదన్నారు. అలాగే సంచార జాతుల కులగణన చేపట్టి అట్టడుగు వర్గాల అభ్యున్నతికి నిధులువిడుదలచేయాలని ఆయన డిమాండ్ చేశారు. రాష్ట్రంలో అమరావతి రాజధాని ఉండాలన్న భావనతో రాష్ట్రంలోని పార్టీలు ఆందోళనలు పోరాటాలు చేస్తున్నాయన్నారు. అయితే అమరావతి రాజధానిపై కమిట్‌మెంట్‌తో పని చేస్తున్నది భారతీయ జనతాపార్టీ మాత్రమే ≫2



బుధవారం సిడ్నీలో ఆస్ట్రేలియా గవర్నర్ జనరల్ డేవిడ్ హార్లీతో భేటీ అయిన ప్రధాని మోడీ

# టార్గెట్ 175/175

≫ వ్యవస్థను తీసుకుని వచ్చామన్నారు. ప్రభుత్వ సేవలను ప్రజల ముంగిటకే తెచ్చామన్నారు. వార్డు సచివాలయ కార్యకర్తల వ్యవస్థ ప్రయోజనకరంగా నిలిచింద న్నారు. జిల్లా పునర్వ్యవస్థీకరణతో పరిపాలన వికేంద్రీకరణ జరుగుతుందన్నారు. ప్రజలకు మరింతగా సేవలు అందాలంటే పరి పాలనా వికేంద్రీకరణ ముఖ్యమని మనం భావించామ న్నారు. ప్రజలకు గతంలో జరిగిన అన్యాయం మళ్లీ జరుగకూడదన్నారు. పరిపాలన వికేంద్రీకరణ మన ప్రభుత్వ లక్ష్యమన్నారు. మూడు రాజధానుల నినాదంతోనే మనం ప్రజల మధ్యకు వెళ్తామన్నారు. ఇలా ఎందుకు మనం నిర్ణయం తీసుకున్నామో ప్రజలకు వివరించాలన్నారు. వచ్చే ఎన్నికల్లో మన లక్ష్యం 175కి 175 సీట్లు సాధించడం, ఆ దిశలోనే ముందుకు సాగుదామన్నారు. ప్రజలతో నాయకులకు, మంత్రులకు అత్యంత చనువు ఉండవచ్చు, వారితో ఆ చనువుతో మాట్లాడే సందర్భంలో కొన్ని గుంట నక్కల వంటి శక్తులు వాటిని వక్రీకరించే ప్రయత్నం చేస్తున్నాయి. వాటిని గమనించుకుంటూ ముందుకు పోవాలన్నారు. గత ప్రభుత్వంలో అమరావతి భూములస్కామ్‌తో పాటు అనేక అక్రమాలు జరిగాయన్నారు. వారి అవినీతికి నిదర్శనంగా స్కిల్ డెవలప్‌మెంట్ స్కామ్ ఒక్కటి చాలు ప్రజలకు వివరించడానికి, ఈ స్కామ్‌లో ప్రభుత్వ సొమ్ము రూ.371కోట్లు దోచుకున్నార న్నారు, దేశ చరిత్రలోను ఈ స్కామ్ అతి పెద్దదన్నారు. స్కిల్‌డెవలప్‌మెంట్ స్కామ్‌లో చంద్రబాబు దోపిడి విజన్ కనిపిస్తోందన్నారు.

# రాజదండం

≫ నెహ్రూకు మధ్య జరిగిన చర్చ ఈ రాజదండం ఏర్పాటుకు దారితీసింది. బ్రిటిషర్ల నుంచి భారతీయులకు అధికార బదిలీకి గుర్తుగా ఏం చేద్దామని మౌంట్‌బాటెన్ నెహ్రూను ప్రశ్నించారట. వెంటనే నెహ్రూ పక్కనే ఉన్న రాజగోపాలాచారి భారతదేశమువు మొదటి, చివరి భారతీయ గవర్నర్ జనరల్ వైపు తిరిగి సలహా కోరారు. అప్పుడు రాజాజీ తమిళ సంప్రదాయంలో ఉన్న ఒక విధానాన్ని వివరించారు. కొత్త రాజు బాధ్యతలు చేపట్టే సమయంలో ప్రధాన పూజారి దానిని ఆయనకు అందచేసే సంప్రదాయం ఉందని తెలి పారు. చోళులు దానిని అనుసరించారని వెల్లడిం చారు. దాంతో ఆ రాజదండాన్ని తయారుచేసే పనిని నెహ్రూ రాజాజీకి అప్పగిం చారు. అందు కోసం రాజగోపాలాచారి తిరువడుతురై అధీనంను సంప్రదించారు. రాజదండం తయారీలో సహకరించేందుకు అంగీకరించిన మఠాధిపతులు మద్రాస్ లోని స్వర్ణకారుడి చేత దానిని సిద్ధం చేయిం చారు. దాని పొడవు అయిదు అడుగులు ఉండగా పై భాగంలో నంది చిహ్నాన్ని అమర్చారు. న్యాయా నికి ప్రతీకంగా ఈ ఏర్పాటు చేశారు. ఆ మఠానికి చెందిన స్వామిజీ ఒకరు ఆ దండాన్ని మొదట మౌంట్‌బాటెన్‌కు అందించి దానిని తిరిగి వెనక్కి తీసుకున్నారట. ఆ తర్వాత గంగాజలంతో శుద్ధిచేసి, నెహ్రూ వద్దకు ఊరేగింపుగా తీసుకెళ్లారట. అర్ధరాత్రి స్వాతంత్ర్య ప్రకటన చేయడానికి 15 నిమిషాల ముందు దానిని భారత నూతన ప్రధానికి అందచేశారట. ఆ ప్రక్రియ జరుగుతున్నంతసేపు ప్రత్యేకంగా రూపొందించిన ఒక పాటను ఆలపిం చారట. ఈ రాజదండం చరిత్ర, ప్రాధాన్యత చాలా మందికి తెలియదని అమిత్ షా అన్నారు.

# పేద విద్యార్థుల భవితకు కొత్త దిశ

≫ రియంబర్స్‌మెంట్ డబ్బులు రూ.703 కోట్లను 8.91 లక్షల మంది తల్లుల ఖాతాల్లోకి ఇప్పుడు డబ్బు జమచేస్తున్నామన్నారు. లంచాలు లేకుండా, వివక్ష లేకుండా నేరుగా తల్లుల ఖాతాల్లోకి జమచేస్తున్నామన్నారు. ఈ రోజు జమ చేస్తున్న రూ.703 కోట్లు కలుపుకుంటే ఈ ఒక్క జగనన్న విద్యాదీవెన పథకానికే ఏకంగా రూ.10,636 కోట్లు ఇచ్చామన్నారు.

**జగనన్న విద్యాదీవెన ద్వారా 26.98 లక్షల మందికి ప్రయోజనం..**

జగనన్న విద్యాదీవెన వల్ల 26.98లక్షల మంది ప్రయోజనం పొందినట్లు తెలిపారు. మీ అందరికీ గుర్తు ఉండే ఉంటుంది.. చంద్రబాబు ప్రభుత్వంలో అరకొరగా ఫీజులు ఇచ్చారు. 2017 నుంచి రూ.1,777 కోట్ల రూపాయలు చంద్రబాబు బకాయి పెట్టాడు. ఆడబ్బును కూడా మన ప్రభుత్వమే చిరునవ్వుతో చెల్లించిందన్నారు. పిల్లలు వంద శాతం ఫీజులు మాత్రమే ఇస్తే సరిపోదు, వారి బోర్డింగ్, లాడ్జింగ్ ఫీజులు చెల్లించడం కోసం ఇబ్బంది పడే పరిస్థితులు రాకూడదని, వారి కోసం చదువు ఆగిపోయే పరిస్థితులు రాకూడదని జగనన్న వసతి దీవెన అనే కార్యక్రమం ద్వారా ఆ బోర్డింగ్ ఫీజులను కూడా ప్రభుత్వమే చెల్లిస్తోందన్నారు. ఐటిఐ చదువుతున్న పిల్లలకు రూ.10వేలు, పాలిటెక్నిక్ పిల్లలకు రూ.15వేలు, డిగ్రీ, ఇంజనీరింగ్, మెడిసిన్ చదువుతున్న పిల్లలకు రూ.20వేలు ప్రతీ ఏటా వసతి దీవెన కింద రెండు మార్లు తల్లుల ఖాతాల్లోకి జమచేస్తున్నామన్నారు. దీన్ని అక్షరాల 25.17 లక్షలమందికి పైగా వర్తింపు చేస్తున్నామన్నారు. నాలుగేళ్లలో కేవలం ఒక్క ఈ పథకానికే రూ.4,275.76 ఖర్చు చేశామన్నారు. పిల్లలు బాగా చదవాలని వారి ఉన్నత విద్య కోసం జగనన్న వసతి దీవెన, జగనన్న విద్యాదీవెన అనే రెండే రెండు పథకాలు కోసం రూ. 14,912 కోట్లు ఖర్చు చేశామన్నారు. ఈ డబ్బులన్నీ నేరుగా నా అక్క చెల్లెమ్మల ఖాతాల్లోకి వెళ్తున్నాయ న్నారు. ఈ డబ్బులు అందుకున్న తర్వాత తల్లులు వారం పదిరోజుల తర్వాత కళాశాలకు వెళ్లి అక్కడ వసతులన్నీ చూసి పిల్లలు ఎలా చదువుతున్నారని విచారణచేసి, వారికి బాసటగా ఫీజులు కట్టే కార్యక్రమం తల్లులకే అప్పగించామన్నారు.

**విద్యావిధానంలో విప్లవాత్మక మార్పులు..**

ఏ రాష్ట్రంలో లేని విధంగా మన రాష్ట్రంలో నర్సరీ నుంచి, ఉన్నత విద్య వరకూ విద్యా విధానంలో విప్లవాత్మక మార్పులు నాలుగేళ్లలో అడుగులు పడ్డాయన్నారు. ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలు మారాయన్నారు. నా చెల్లి హోంమంత్రి వనిత మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధికి కొన్ని ప్రతిపాదనలు చెప్పింది. కొవ్వూరు డిగ్రీ కళాశాల మంజూరు అయ్యిందని, సిబ్బంది మంజూరు అయ్యారన్నారు. భవనాల కోసం రూ.30కోట్లు అడిగిందన్నారు. దాన్ని మంజూరు చేస్తున్నానన్నారు. మూడు లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టుల మరమ్మతులు, మూడు అంబేద్కర్ భవనాలు, ఎస్సీ కమ్యూనిటీ హాల్, కాపు భవనం, షాదీఖానాతో పాటు కొవ్వాడ కెనాల్‌మీద కల్వర్టు కోసం కూడా అడినట్లు తెలిపారు. వీటన్నింటీని మంజూరు చేస్తున్నామన్నారు. మీ అందరికీ మంచి జరగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని సిఎం ప్రసంగం ముగించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా ఇంచార్జి మంత్రి, సమాచార పౌర సంబంధాలు, బిసి సంక్షేమం, సినిమా ఆటోగ్రఫీ మంత్రి చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాల కృష్ణ, రాష్ట్ర హోంశాఖ మంత్రి తానేటి వనిత, శాసనమండలి చైర్మన్ కొయ్యే మోషేనరాజు, ప్రభుత్వ విప్ చిర్ల జగ్గిరెడ్డి, విద్యాశాఖా మంత్రి బొత్స సత్యనారాయణ, సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి మెరుగు నాగార్జున, ఉపముఖ్యమంత్రి, దేవాదాయ శాఖా మంత్రి కొట్టు సత్యనారాయణ, సాంఘిక సంక్షేమశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ జి.జయలక్ష్మి, సాంఘిక సంక్షేమశాఖ సంచాలకురాలు విజయ్ కృష్ణన్, శాసనమండలి సభ్యులు పావూరు శ్రీనివాసరావు, మహిళా కమీషన్ చైర్‌పర్సన్ వాసిరెడ్డి పద్మ, మాజీ ఎమ్మెల్సీ కోడూరి శివరామకృష్ణ, పార్లమెంటు సభ్యులు విధున్‌రెడ్డి, ఎంపి మార్గాని భరత్‌రామ్, రాజ్యసభ సభ్యులు పిల్లి సుభాష్ చంద్రబోస్, శాసనసభ్యులు జక్కంపూడి రాజా, తలారి వెంకట్రావు, జి.శ్రీని వాస్ నాయుడు, సత్తి సూర్యనారాయణ రెడ్డి, జిల్లా పరిషత్ చైర్మన్ విప్పర్తి వేణుగోపాలరావు, స్మార్ట్ సిటీ చైర్మన్ చందన నాగేశ్వర్, డిసిఎంఎస్ చైర్మన్ ఎస్.మణికుమారి, డిసిసిబి చైర్మన్ ఆకుల వీర్రాజు, రుడా చైర్‌పర్సన్ మేడపాటి షర్మిళారెడ్డి, కొవ్వూరు పురపాలక చైర్‌పర్సన్ జిల్లా కలెక్టర్ డాక్టర్ కే.మాధవీలత, జాయింట్ కలెక్టర్ ఎన్ తేజ్‌భరత్, మున్సిపల్ కమీషనర్ కె.దినేష్‌కుమార్, అసిస్టెంట్ కలెక్టర్ సి.యశ్వంత్ కుమార్ రెడ్డి, ఆర్డీవోలు ఏ చరిత్ర వర్షిని, ఎస్ మల్లిబాబు, పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు, లబ్ధిదా రులు, తదితరులు పాల్గొన్నారు.



బుధవారం న్యూఢిల్లీలో సరిహద్ద భద్రతాదళాల కార్యక్రమంలో ఉపరాష్ట్రపతి ధన్‌ఖడ్‌కు మొమెంటో ప్రదానం చేస్తున్న దృశ్యం

## నూతన పార్లమెంటు భవన ప్రారంభ కార్యక్రమానికి

# వైఎస్సార్సీ హాజరవుతుంది: సిఎం జగన్

## రేపు సాయంత్రం సిఎం జగన్ ఢిల్లీకి ప్రయాణం

**విజయవాడ,మే24,ప్రభాతవార్త ప్రతినిధి:** పార్లమెంటు నూతన భవన ప్రారంభోత్సవానికి వైకాంగ్రెస్ పార్లమెంటు ప్రతినిధులు హాజరవుతారని సిఎం జగన్ స్పష్టం చేసారు. భారత ప్రజాస్వామిక చరిత్రలో నూతన పార్లమెంట్ భవన నిర్మాణం ఒక చారిత్రకంశం అన్నారు. నూతన పార్లమెంటు భవన నిర్మాణాన్ని రికార్డు కాలంలో నిర్మించేందుకు ఎంతో కృషి చేసిన ప్రధాని నరేంద్రమోడీకి సిఎం జగన్ అభినందనలు తెలిపారు. పార్లమెంట్ అనేది ప్రజాస్వామ్య దేవాలయం, అది మన దేశం యొక్క ఆత్మను ప్రతిబింబిస్తుందన్నారు. ఇలాంటి కార్యక్రమాన్ని బహిష్కరించడం నిజమైన ప్రజాస్వామిక స్ఫూర్తికాదన్నారు. రాజకీయ విభేదాలన్నింటిని పక్కన పెట్టి, ఈ మహత్తర కార్యక్రమానికి అన్ని రాజకీయ పార్టీలు హాజరు కావాలని కోరుతున్నా నన్నారు. నిజమైన ప్రజాస్వామిక స్ఫూర్తితో ఈ చారిత్రాత్మక కార్యక్రమానికి వైకాంగ్రెస్ పార్టీ హాజరవుతుందని తెలిపారు. సిఎం జగన్ ఆమేరకు ట్విటరులో ట్వీట్ చేయడంతో పాటు ఒక ప్రకటన విడుదల చేసారు. మన దేశీయ పరిజ్ఞానంతో 75 ఏళ్ల స్వాతంత్ర భారతంలో నూతప పార్లమెంటు నిర్మాణం ఓ చారిత్రక అవసరమన్నారు. అది నేరవేరిన సందర్భంలో రాజకీయ కారణాలతో 19 విపక్షాలు రాకపోవడం సరికాదన్నారు. ఈ విషయంలో తమ రాజకీయ సైద్ధాంతిక విధానాలు ఎలా ఉన్నా నూతన చట్ట సభకు వైకాంగ్రెస్ కచ్చితంగా వెళ్తుందన్నారు.

సిఎం జగన్ ఈ నెల 26 ఉదయం అమరాతిలో ఇళ్ల స్థలాల పట్టాలు పంపిణీ చేస్తారు. ఆ తరువాత ఆయన సాయంత్రానికి ఢిల్లీ చేరుకుంటారు. మరుసటిరోజు నీతి ఆయోగ్ గవర్నెన్స్ సమావేశంలో పాల్గొంటారు. 28న పార్లమెంటు నూతన భవన ప్రారంభానికి ఆయన హాజరయ్యే అంశంపై స్పష్టత రావాల్సి వుంది.

# మైత్రీ బంధం

≫ సైతం ఒప్పందంజరిగింది. పరస్పరరవాణా సహకార ఒప్పందం (ఎంఎల్ఎస్ఎ)తో రెండుదేశాల మిలిటరీలు ఒకరి బేస్‌లను మరొకరు మరమ్మతులు, సరఫరా, నిల్వలకు ఉపయోగించుకునే ఆస్కారం కలుగుతోంది. ఇదే సమావేశంలో ఆస్ట్రేలియా ప్రధాన మంత్రి ఆల్బనీస్ మాట్లాడుతూ రెండు దేశాలమధ్య విస్తృత సంబంధాలు కొనసాగుతున్నాయని అన్నారు.

ప్రధానిగా తన మొదటిసంవత్సరాలంలోనే ప్రధానిమోడీని ఆరుసార్లు కలుసుకున్నానని, అనేక అంశాలపై విస్తృత స్థాయిలో చర్చలుజరిగాయని పేర్కొన్నారు. ఆస్ట్రేలియాలోని భారత సంతతి వ్యక్తులు, కుటుంబాలు అనేక లక్షలమంది ఉన్నారని, రెండుదేశాల మధ్య మరింతగా బంధం బలపడేందుకు నిరంతరం కృషిచేస్తామని పేర్కొన్నారు. మూడురోజుల పర్యటనగా ఆస్ట్రేలియాను పర్యటించిన మోడీ అంతకుముందు జపాన్, పపువా న్యూగునియా దేశాల్లో కూడా పర్యటించారు.

SINGAM KUIL RED WEDNESDAY
DrawDate on:24/05/23

DAY - SINGAM SERIES Dr No:188
1st Prize Rs.100000/- 534986
2nd Prize Rs.7000/- 14768
3rd Prize Rs.3500/-
14061 15506 21047 28069 38224
67883 68923 72118 79615 80981
4th Prize Rs.200/-
2407 2618 2640 5554 5594 5797 5899
6292 6571 7294
5th Prize Rs.100/-
1255 1670 2665 3646 4718 5453 5632
6584 7222 8232
6th Prize Rs.50/-
0058 1672 2812 3798 5133 6729 8464
0112 1845 2836 3936 5170 6879 8513
0170 1967 2863 3992 5223 6931 8552
0238 1990 2869 4136 5245 7334 8941
0309 2066 2938 4168 5299 7362 9101
0363 2129 3055 4210 5339 7371 9253
0411 2193 3093 4239 5489 7397 9434
0597 2300 3139 4242 5717 7923 9564
0774 2412 3268 4245 6023 8008 9684
0853 2440 3278 4278 6038 8055 9755
1101 2477 3287 4370 6272 8090
1217 2594 3318 4440 6363 8190
1406 2634 3432 4570 6507 8209
1415 2645 3557 4750 6528 8298
1440 2747 3581 5062 6636 8351

DAY - KUIL SERIES Dr No:188
1st Prize Rs.100000/- 173824
2nd Prize Rs.7000/- 18005
3rd Prize Rs.3500/-
11882 15795 33045 36266 44437
56831 59230 65165 71584 95680
4th Prize Rs.200/-
0870 1319 1899 3709 4927 6587 7999
8867 9694 9787
5th Prize Rs.100/-
0570 1095 1823 2722 4780 6206 6877
6894 7042 7898
6th Prize Rs.50/-
0043 1648 2924 4460 6564 7514 9010
0106 1672 3120 4571 6601 7565 9108
0194 1716 3139 4680 6612 7691 9156
0474 1763 3209 4751 6628 7740 9329
0627 1930 3246 4933 6629 7953 9444
0649 2133 3346 4961 6683 7957 9446
0705 2159 3476 5029 6750 8204 9506
0727 2238 3501 5319 6765 8319 9592
1101 2244 3682 5325 6787 8373 9702
1260 2321 3751 5542 6868 8381 9943
1272 2346 3926 5988 6917 8385
1300 2528 3942 6001 6968 8628
1334 2578 4222 6029 7147 8632
1414 2655 4342 6112 7281 8650
1588 2917 4359 6352 7442 8740

ROSA DEAR PEARL WEDNESDAY
DrawDate on:24/05/23

DAY - ROSA SERIES Dr No:188
1st Prize Rs.100000/- 224270
2nd Prize Rs.7000/- 32645
3rd Prize Rs.3500/-
14139 19695 26601 49489 55448
65930 79235 87756 93373 95904
4th Prize Rs.200/-
0184 0301 0985 2778 3711 3931 4339
5309 7519 8270
5th Prize Rs.100/-
1028 1703 3308 3438 3867 4783 5268
6516 7857 8475
6th Prize Rs.50/-
0116 1694 2944 4709 5812 6707 8710
0209 1734 2953 4855 5885 7185 8990
0225 1915 2997 4941 5942 7249 9298
0372 1923 3006 5008 6099 7275 9403
0574 2023 3011 5018 6112 7298 9429
0699 2095 3378 5172 6116 7320 9458
0719 2409 3617 5176 6182 7375 9593
0858 2503 3712 5224 6273 7666 9651
1056 2550 3792 5401 6331 7937 9764
1169 2578 3796 5452 6385 8013 9960
1388 2607 3804 5530 6456 8160
1524 2621 4328 5559 6507 8314
1527 2629 4390 5604 6553 8392
1549 2699 4685 5625 6600 8408
1669 2838 4708 5771 6680 8632

DAY - DEAR SERIES Dr No:188
1st Prize Rs.100000/- 754303
2nd Prize Rs.7000/- 79703
3rd Prize Rs.3500/-
07011 15062 16268 18384 19315
20718 23564 54562 71769 87794
4th Prize Rs.200/-
1797 2964 4082 5099 5707 6126 7045
7318 9028 9823
5th Prize Rs.100/-
0147 0243 0551 0632 2145 2925 4221
4801 6997 8399
6th Prize Rs.50/-
0127 1934 3000 4289 5620 7488 9407
0428 1971 3055 4347 5631 7528 9467
0524 1976 3154 4427 5668 7739 9505
0716 2055 3172 4462 6005 7990 9553
0726 2095 3180 4555 6261 7997 9603
0736 2121 3239 4720 6388 8006 9652
0893 2204 3294 4812 6665 8036 9697
1092 2425 3300 4911 6747 8133 9705
1230 2584 3461 4943 6775 8317 9746
1262 2665 3586 5041 6955 8408 9878
1339 2705 3726 5110 7114 8635
1529 2838 3864 5284 7197 8797
1593 2854 3877 5306 7211 8919
1668 2976 3905 5409 7290 9386
1744 2980 4088 5604 7421 9390

THANGAM VAIRAM FORTUNE WEDNESDAY
DrawDate on:24/05/23

DAY - THANGAM SERIES Dr No:188
1st Prize Rs.100000/- 433664
2nd Prize Rs.7000/- 61831
3rd Prize Rs.3500/-
07826 11450 27092 48607 63943
70989 78745 85379 97153 98181
4th Prize Rs.200/-
0349 2052 3888 4139 4465 4765 5792
7008 8029 8437
5th Prize Rs.100/-
0467 1751 3696 4251 4507 4593 5112
6634 7891 9796
6th Prize Rs.50/-
0289 2750 4149 5398 6550 7921 9328
0551 2785 4397 5483 6594 7922 9359
0555 2861 4420 5587 6707 8103 9382
0735 2862 4609 5630 6766 8153 9424
0887 3086 4653 5709 6796 8226 9520
1187 3298 4755 5729 6880 8340 9562
1198 3328 4821 6007 6901 8520 9705
1226 3403 4831 6135 7038 8648 9791
1808 3448 5093 6230 7089 8670 9834
1828 3459 5200 6316 7113 8792 9850
1956 3562 5211 6321 7341 8846
2214 3898 5228 6334 7531 9141
2233 3944 5241 6430 7674 9212
2579 4066 5262 6505 7844 9218
2593 4077 5298 6527 7889 9228

DAY - VAIRAM SERIES Dr No:47
1st Prize Rs.50000/- 829378
2nd Prize Rs.7000/- 33974
3rd Prize Rs.3500/-
01690 11288 21764 35257 36784
65870 66176 70519 83374 96002
4th Prize Rs.200/-
0777 0913 0976 1076 3437 4730 6362
7135 8112 8129
5th Prize Rs.100/-
0849 2004 3764 4855 5295 6619 7738
7928 9636 9796
6th Prize Rs.50/-
0133 2200 3642 5609 6821 8230 9301
0395 2249 4035 5662 6897 8253 9341
0422 2446 4208 5677 6934 8278 9412
0525 2525 4304 5725 6960 8455 9458
0566 2630 4329 5793 7059 8483 9578
0610 2642 4699 5864 7285 8543 9579
0614 2666 4725 5917 7399 8588 9641
0772 2734 4922 6088 7474 8709 9667
0851 2798 4975 6157 7568 8801 9907
1591 2839 5171 6278 7663 8921 9927
1737 3091 5533 6385 7671 8969
1876 3239 5538 6428 7849 8997
1883 3254 5557 6569 7909 9041
1886 3530 5573 6711 8076 9065
2059 3626 5594 6818 8162 9157

NALLANERAM MANI FORTUNE WEDNESDAY
DrawDate on:24/05/23

DAY - NALLANERAM SERIES Dr No:188
1st Prize Rs.50000/- 648949
2nd Prize Rs.7000/- 32609
3rd Prize Rs.3500/-
03224 22569 30952 33073 33437
36971 41782 46144 53254 57494
4th Prize Rs.200/-
0590 2451 3853 3875 3945 4262 8022
8318 9408 9986
5th Prize Rs.100/-
0939 1109 1382 4307 4904 7693 8455
8648 9688 9697
6th Prize Rs.50/-
0021 1736 3058 5095 6935 8059 9193
0033 1820 3065 5113 7037 8118 9429
0262 1934 3314 5175 7158 8143 9474
0358 1964 3559 5453 7228 8214 9579
0456 1982 3578 5630 7378 8395 9605
0815 2036 3608 5688 7402 8414 9716
0899 2088 3628 5866 7687 8692 9746
0982 2148 3666 6007 7754 8713 9782
1006 2535 3876 6122 7812 8766 9904
1136 2579 4549 6154 7820 8810 9933
1149 2669 4681 6197 7839 8954
1207 2797 4697 6246 7843 8995
1275 2864 4720 6618 7854 9027
1291 2953 4730 6739 7929 9080
1531 3027 4902 6817 7950 9143

DAY - MANI SERIES Dr No:47
1st Prize Rs.50000/- 454721
2nd Prize Rs.7000/- 25029
3rd Prize Rs.3500/-
01017 03433 11233 35619 46967
51277 73857 82452 89606 95518
4th Prize Rs.200/-
0419 1012 2317 3420 3685 5295 5503
6248 6846 9923
5th Prize Rs.100/-
0196 1689 4328 4806 5024 5545 6022
6664 8657 8972
6th Prize Rs.50/-
0076 1589 3345 4661 6455 7957 9075
0147 1663 3414 4705 6471 8146 9161
0298 1715 3460 4710 6486 8175 9252
0356 1828 3612 4734 6541 8202 9523
0463 1883 3794 4767 6617 8285 9564
0658 1937 3860 4978 6676 8373 9582
0702 2037 4096 5176 7058 8378 9722
0829 2039 4188 5298 7203 8479 9810
1034 2344 4275 5329 7296 8620 9861
1148 2348 4329 5337 7347 8731 9959
1182 2369 4333 5407 7407 8914
1202 2455 4408 5754 7442 8944
1239 2754 4623 5915 7591 8992
1440 2766 4645 6161 7753 9066
1518 2945 4652 6409 7894 9068

KUMARAN VISHNU STAR WEDNESDAY
DrawDate on:24/05/23

DAY - KUMARAN SERIES Dr No:188
1st Prize Rs.50000/- 427628
2nd Prize Rs.7000/- 64845
3rd Prize Rs.3500/-
01570 02841 09559 11449 11613
16597 23532 40514 56522 88773
4th Prize Rs.200/-
0066 0107 0733 1738 5583 6331 8402
8982 9397 9932
5th Prize Rs.100/-
0478 0569 3311 6337 7028 7503 7745
8060 8267 9310
6th Prize Rs.50/-
0056 1324 2715 4729 6093 7671 8778
0165 1344 2767 4740 6116 7798 8952
0338 1348 2895 4814 6289 7830 9019
0379 1504 2963 5105 6332 7858 9029
0403 1525 3401 5163 6345 7881 9177
0533 1555 3412 5283 6368 7938 9201
0657 1573 3438 5293 6521 7946 9333
0660 1609 3521 5522 6543 7996 9338
0675 1672 3559 5582 6720 8221 9404
0782 1865 4034 5621 6809 8394 9492
0856 1910 4140 5659 6820 8471
0859 2105 4157 5666 7082 8547
1009 2159 4309 5726 7116 8664
1144 2481 4381 5766 7217 8688
1282 2511 4604 5886 7235 8708

DAY - VISHNU SERIES Dr No:188
1st Prize Rs.50000/- 536525
2nd Prize Rs.7000/- 73247
3rd Prize Rs.3500/-
00631 13943 16468 23020 43170
48056 56382 58023 67349 93932
4th Prize Rs.200/-
0064 0127 0598 0803 0938 4564 5050
7286 9532 9711
5th Prize Rs.100/-
0041 2469 2855 3046 3409 4488 4699
5027 8164 9493
6th Prize Rs.50/-
0165 1371 3322 5359 6959 8112 9113
0262 1414 3490 5382 6982 8117 9228
0341 1721 3543 5608 7105 8138 9336
0421 1791 3769 5710 7207 8172 9406
0467 1853 3848 5738 7433 8182 9550
0468 2039 4227 5750 7483 8254 9598
0515 2073 4256 6023 7487 8307 9728
0529 2074 4346 6116 7589 8451 9747
0553 2223 4429 6143 7622 8478 9820
0688 2643 4602 6151 7765 8480 9864
0914 2720 4742 6194 7787 8522
0929 2942 4866 6437 7879 8525
0950 3013 5105 6441 7889 8712
1044 3179 5211 6595 7939 8840
1046 3211 5234 6829 7971 8879

SWARNALAXMI LION EMERALD WEDNESDAY
DrawDate on:24/05/23

SWARNALAXMI SERIES Dr No:188
1st Prize Rs.50000/- 218902
2nd Prize Rs.7000/- 31207
3rd Prize Rs.3500/-
18527 29645 31807 42732 53420
64289 75828 86137 86763 97690
4th Prize Rs.200/-
1326 3128 3605 4419 7948 8358 8593
9150 9849 9856
5th Prize Rs.100/-
0448 1652 5172 5242 7142 7926 8207
8505 9013 9542
6th Prize Rs.50/-
0026 0827 2532 4260 6081 7602 9100
0039 0877 2707 4376 6107 7715 9172
0103 0888 2721 4461 6249 7824 9231
0112 0908 2729 4576 6275 7914 9622
0138 0992 2765 4588 6301 7966 9652
0157 1206 2806 4631 6434 7985 9770
0280 1362 2990 4905 6450 8166 9781
0314 1380 3298 4975 6516 8208 9786
0318 1461 3473 5200 6690 8216 9791
0319 1476 3522 5207 6718 8243 9942
0482 1795 3752 5209 7052 8320
0552 1902 3834 5313 7213 8427
0619 2131 4018 5351 7329 8561
0648 2334 4101 5402 7521 8824
0660 2414 4216 5583 7573 9084

DAY - LION SERIES Dr No:47
1st Prize Rs.50000/- 139172
2nd Prize Rs.7000/- 85438
3rd Prize Rs.3500/-
17717 28589 39587 41244 52349
63315 74157 74673 85865 96474
4th Prize Rs.200/-
0819 1291 2158 2802 4612 5145 5224
6899 7857 8515
5th Prize Rs.100/-
0477 2137 2216 3842 4450 5073 5445
6532 6856 9725
6th Prize Rs.50/-
0021 1444 2847 4104 5473 6964 8314
0116 1528 2944 4111 5676 7110 8476
0287 1605 2970 4146 5726 7368 8680
0314 1636 3149 4254 5752 7374 9060
0472 1699 3288 4265 5876 7434 9133
0617 1719 3434 4293 5880 7448 9313
0622 1849 3496 4314 5902 7484 9607
0637 1871 3514 4792 6039 7490 9631
0677 1930 3541 4809 6308 7562 9652
0774 1967 3570 4892 6340 7581 9821
0892 1987 3756 4941 6604 7653
0941 2058 3781 5177 6633 7692
0984 2103 3805 5195 6681 8033
1026 2312 3839 5326 6725 8187
1237 2617 3989 5347 6910 8258

# దాడికి మరో మహమ్మారి రెడీ!

≫తతో ఉద్భవించే మరొక మహమ్మారి ముప్పు కూడా పొంచి ఉంది అని స్పష్టం చేశారు. కొనసాగుతున్న వైరస్‌వ్యాప్తి, సంక్షోభాల నేపథ్యంలో మనం ఎదుర్కొంటున్న ఏకైక మహమ్మారి ముప్పు నుంచి చాలా దూరంగా ఉంది అని టెడ్రోస్ తెలిపారు. అన్ని రకాల అత్యవసర పరిస్థితులును పరిష్కరించే ప్రతిస్పందించే ప్రభావవంతమైన ప్రపంచ యంత్రాంగాల అవసరాన్ని ఆయన నొక్కి చెప్పారు. తదుపరి మహమ్మారి తలుపుతడిచే మనం నిర్ణయాత్మకంగా సమిష్టిగా ఉండాలని సలహా ఇచ్చారు. కొవిడ్ 19 గణనీయమైన ప్రభావం చూపిందని టెడ్రోస్ చెప్పారు. అలాగే 2017 ప్రపంచ ఆరోగ్య అసెంబ్లీ సమయంలో నిర్దేశించిన మూడు మిలియన్ లక్ష్యాన్ని కూడా మహమ్మారి ప్రభావితం చేసిందన్నారు. అయిదేళ్లలో బిలియన్ మందికి సార్వత్రిక ఆరోగ్య కవరేజి, మరో బిలియన్ మందికి ఆరోగ్య అత్యవసర పరిస్థితుల నుంచి మెరుగైన రక్షణ, మరో బిలియన్ మంది మెరుగైన ఆరోగ్యం, శ్రేయస్సును అందచేయడమే లక్ష్యంగా పెట్టుకున్నారు. మహమ్మారి మనల్ని దెబ్బతీసింది. అయితే సస్టైనబుల్ డెవలప్‌మెంట్ గోల్స్ మన లక్ష్యంగా ఉండాలి. మహమ్మారిని ఎదుర్కొన్న ఆవశ్యకత, సంకల్పంతో వాటిని ఎందుకు కొనసాగించాలో ఇది మాకు తెలియజేసింది అని ఆయన అన్నారు.

# బహిష్కరిస్తున్నాం

≫పుడు వారిపై అనర్హత వేటు వేశారు. సస్పెండ్ చేశారు. వారి మాటలను మ్యూట్ చేశారు. పార్లమెంట్ నుంచి ప్రజాస్వామ్య స్ఫూర్తిని పక్కనపెట్టినప్పుడు ఇక కొత్త భవనంలో మాకు ఏ విలువా కనిపించడం లేదు అని విపక్ష పార్టీలు తమ ప్రకటనలో ఆగ్రహం వ్యక్తం చేశాయి. పార్లమెంట్ కొత్త భవనం ప్రారంభోత్సవంలో పాల్గొనాలా? లేక ఆ కార్యక్రమాన్ని బహిష్కరించాలా? అనే దానిపై తాము రేపు నిర్ణయించుకుంటామని బిఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ నేత కె.కేశవరావు మీడియాకు తెలిపారు. ఇదిలా ఉంటే తన చర్యను కేంద్ర ప్రభుత్వం సమర్ధించుకుంటోంది. జాతీయ స్ఫూర్తి, దేశ పురోగతిపై గర్వించడమనేది కాంగ్రెస్‌కు కొరవడిందని కేంద్రమంత్రి హర్దీప్‌సింగ్‌పురి విమర్శించారు. పార్లమెంటు అనుబంధ భవనాన్ని 1975 అక్టోబరు 24న ఆనాటి ప్రధాని ఇందిరాగాంధీ ప్రారంభించారని, ఆమె తనయుడు రాజీవ్‌గాంధీ కూడా ప్రధానిగా 1987 ఆగస్టు 15న పార్లమెంటు గ్రంథాలయానికి శంకుస్థాపన చేశారని ఆయన విలేకరుల సమావేశంలో తెలిపారు. అప్పట్లో ప్రభుత్వాధినేతలు చేయగా లేనిది ఇప్పుడు చేస్తే తప్పేమిటని కాంగ్రెస్‌ని ప్రశ్నించారు. విపక్ష పార్టీలు విడుదల చేసిన సంయుక్త ప్రకటనపై పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి ప్రహ్లాద్ జోషిస్పందించారు. ఆ పార్టీలు తమ నిర్ణయంపై మరోసారి ఆలోచించుకోవాలని ఆయన కోరారు. కాంగ్రెస్, డిఎంకె, ఆప్, శివసేన, సమాజ్‌వాది పార్టీ, సిపిఐ, జెఎంఎం, కేరళ కాంగ్రెస్, విసికె, ఆర్‌ఎల్‌డి, టిఎంసి, జెడి(యూ), ఎన్‌పిసి, సిపిఎం, ఆర్జెడీ, ఐయూఎంఎల్, నేషనల్ కాన్ఫరెన్స్, ఆర్‌ఎస్‌పి, ఎండిఎంకె ప్రారంభోత్సవాన్ని బహిష్కరించిన జాబితాలో ఉన్నాయి. ఇదిలా ఉండగా కొత్త పార్లమెంటు భవనాన్ని ఈనెల 28వ తేద ఈప్రధాని నరేంద్రమోడీ, లోక్‌సభ స్పీకర్ ఓంబిర్లాలు ప్రారంభించనున్నట్లు ఆహ్వానపత్రాలు లిఖితపూర్వకంగాను, డిజిటల్‌మోడ్‌లో కూడా అందరు పార్లమెంటుసభ్యులకు పంపిణీచేసారు. ఈ ప్రారంభోత్సవం సందర్భంగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ఉపరాష్ట్రపతి జగదీప్‌ధన్‌కడ్‌లు శుభాకాంక్షల సందేశాలు కూడా పంపిస్తారని అంచనా. ప్రస్తుత పార్లమెంటుభవనం 1927లో నిర్మించారు. వందేళ్లను పూర్తిచేసుకుంటోంది. అలాగే ఇపుడు విస్తీర్ణం కూడా తక్కువ ఉన్నందున అవసరాలకు తగినట్లుగా చాలడంలేదు. ఉభయసభల్లోకూడా సభ్యులకు, గ్యాలరీకి కూడా తగినంత విస్తీర్ణం లేదు. అందువల్లనే ఉభయసభల్లో పార్లమెంటు కొత్తభవనం నిర్మించాలని తీర్మానాలు ఆమోదించి ప్రభుత్వానికి పంపించాయి. 2020 డిసెంబరు పదవ తేదీ కొత్తభవనానికి ప్రధాని నరేంద్రమోడీ భూమిపూజ నిర్వహించారు. రికార్డు వ్యవధిలోనే నిర్మాణం పూర్తిచేసుకుని ఇపుడు ప్రారంభోత్సవానికి సిద్ధం అవుతోంది. కొత్తభవనంలో 888 మందిసభ్యులు కూర్చునేందుకు వీలు ఉంది. 543 మంది సభ్యులు లోక్‌సభలోను, 250 మంది రాజ్యసభలోను కూడా సౌకర్యవంతంగా కూర్చునేందుకు అవకాశం కలుగుతోంది. ఉభయసభల సంయుక్త సమావేశం లోక్‌సభ ఛాంబర్‌లో నిర్వహించుకునేందుకువీలుగా విశాలమైన హాలును కూడ నిర్మించారు.

# బిసిల అజెండాతో ముందుకు

≫ నని ఆయన స్పష్టం చేశారు. అమరావతి ప్రాంతానికి పలు ప్రాంతాల నుంచి గ్రీన్ ఫీల్డ్ హైవేల ఏర్పాటు, ప్రత్యేక రైలు ఏర్పాటు, కడప, కర్నూలు నుంచి విమానాలు ఏర్పాటు ద్వారా రవాణా సౌకర్యాలు పెంపొందించేందుకు కృషి చేస్తున్నామన్నారు. అదే విధంగా పలు కేంద్ర సంస్థల కార్యాలయాల నిర్మాణానికి ఇప్పటికే భూ సేకరణ కూడా పూర్తి చేయడం జరిగిందని, స్థానిక పార్టీలు రాజధానిని అభివృద్ధి చేసి ఉంటే కేంద్ర ప్రభుత్వ కార్యాలయాల నిర్మాణం పూర్తి చేసి ఉండేదన్నారు. రాష్ట్రంలో ఇళ్లనిర్మాణానికి 50వేల కోట్లు, ఉపాధిహామీకి రూ.51వేల కోట్లు కేటాయించడం జరిగిందని, కేంద్రం నుంచి రాష్ట్రానికి విడుదలైన నిధులపై ప్రత్యేకంగా కరపత్రాలను ముద్రించి ఇంటింటికీ పంపిణీ చేస్తామన్నారు. అవినాష్‌రెడ్డి అరెస్టుల జాప్యంపై సిబిఐని అడగాలని, రాజకీయ పార్టీల పరిధిలో సిబిఐ పని చేయదని, సిబిఐ స్వతంత్ర్య ప్రతిపత్తి కలిగిన సంస్థ అని గుర్తించాలని ఆయన పేర్కొన్నారు. బిజెపి బలోపేతంలో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో పర్యటించి స్థానిక నేతలతో సమావేశాలు ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. విలేకర్ల సమావేశంలో ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు సందిరెడ్డి శ్రీనివాసులు, అనంతపురం పార్లమెంట్ కన్వీనర్ కనంపల్లి చిరంజీవిరెడ్డి, పార్టీ నేతలు లలిత్‌కుమార్, అంకాల్‌రెడ్డి, సూర్య ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## వారం - వర్జ్యం

25-5-2023 గురువారం

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం, జ్యేష్ఠ మాసం, శుక్ల పక్షం, కార్తె రోహిణి

షష్ఠి రా.02-55; పుష్యమి సా.04-12

వర్జ్యం లేదు

రా.కా.మ.1-30 ల 3-00 వ

యమగండం ఉ.6-00 ల 7-30 వ

దుర్ముహూర్తం ఉ.10-00 ల 10-48 వ

మ.2-48 ల 3-36 వ

## వార్తాఫలం

**మేషం:** కోర్టు వ్యవహారాలు సానుకూలం. వృథా సంచారం చేస్తారు.

**వృషభం:** శ్రమ అధికం. ఉద్యోగులకు ధన లాభం. క్రయ-విక్రయాలు సామాన్యం.

**మిథునం:** వ్యాపారులకు పోటీ ఏర్పడినా ఎవరి లాభాలు వారికి ఉంటాయి.

**కర్కాటకం:** విలువైన వస్తువులు కొనుగోలు. రుణాలు తీరుస్తారు.

**సింహం:** వ్యాపారులకు బాగుంటుంది. కుటుంబం గౌరవం పెంపొందుతుంది.

**కన్య:** ధర్మ రక్షణకై పాటుపడతారు. ఉన్నతాధికారం లభిస్తుంది.

**తుల:** ముఖ్యమైన పనుల్లో ఆటంకాలున్నా సకాలంలో పూర్తి చేస్తారు.

**వృశ్చికం:** గృహ లాభం క్రయ-విక్రయాలు లాభదాయకం.

**ధనుస్సు:** ధార్మిక కార్యక్రమాలు నిర్వహిస్తారు. కోర్టు వ్యవహారాలు వాయిదా.

**మకరం:** ప్రభుత్వ సంబంధమైన పనులు పూర్తవుతాయి. శ్రమ అధికం.

**కుంభం:** కుటుంబంలో మనస్పర్థలు. వృథా ఖర్చులను నియంత్రిస్తారు.

**మీనం:** విలువైన వస్తువులు సమకూర్చుకుంటారు. శుభ వార్తలు వింటారు.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

25-05Pg3exHMNWJQE:Layout 1 5/25/23 12:56 AM Page 1



# తిరుమల మొదటి ఘాట్‌లో ఆర్టీసి విద్యుత్ బస్సు బోల్తా

## ఆరుగురికి గాయాలు, తప్పిన పెను ప్రమాదం



**తిరుమల,మే 24ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల-తిరుపతి మధ్య నడుస్తున్న విద్యుత్‌బస్సుల్లో ఒక బస్సు బుధవారం మధ్యాహ్నం తొలిసారిగా అదుపుతప్పి మొదటిఘాట్‌లో రెయిలింగ్ గోడను ఢీకొని పక్కనే ఉన్న చిన్నపాటిలోయలో బోల్తా పడింది. విద్యుత్‌బస్సు స్టీరింగ్ లాక్‌కావడంతో మొదటిఘాట్‌లో 28-29వ మలుపు మధ్య తిరగలేక బోల్తా పడిందనేది ఆర్టీసి వర్గాల సమాచారం. 29మంది ప్రయాణీకులతో తిరుపతికి దిగుతుండగా జరిగిన ఈ ప్రమాదంలో ఆరుగురు భక్తులకు గాయాలయ్యాయి. తిరుమల-తిరుపతి, తిరుపతి-తిరుమల మధ్య ఆర్టీసి 65వరకు విద్యుత్ బస్సులను నడుపుతోంది. పర్యావరణ పరిరక్షణలో భాగంగా గత ఏడాది సెప్టెంబర్‌లో ప్రవేశపెట్టిన ఒలెక్ట్రా సంస్థకు చెందిన విద్యుత్ బస్సులు తొమ్మిదినెలల కాలంలో ఎటువంటి ప్రమాదాలకు గురవడం,సాంకేతిక లోపం తలెత్తడం జరగలేదు. బుధవారం మధ్యాహ్నం తిరుమలలో రాంభగీచా బస్టాండు నుంచి 29మంది ప్రయాణీకులతో బయల్దేరిన బస్సు మొదటిఘాట్‌లో తిరుపతికి దిగే సమయంలో డ్రైవర్ రెడ్డప్ప వేగంగా నడపడంతో మలుపువద్ద తిప్పలేక అదుపుతప్పి లోయలోబోల్తా పడింది. ఈ ప్రమాదంలో బస్సులో ప్రయాణీస్తున్న విజయవాడకు చెందిన రాజశేఖర్; భార్య ఉదయలక్ష్మి, తమిళనాడు తిరుచ్చికి చెందిన ప్రకాష్, నారాయణ, శంకర్,కర్నాటకరాష్ట్రానికి బంగారుపేట భక్తులు అన్బరధ్బన్‌లకు స్వల్పగాయాలయ్యాయి. ప్రమాదం జరిగిన వెంటనే విధులు ముగించుకుని తిరుపతికి దిగుతున్న ఎస్‌పిఎఫ్ సిబ్బంది హుటాహుటిన లోయలోకి దిగి బస్సు అద్దాలను తొలగించి భక్తులను బయటకు లాగారు. క్షతగాత్రులను అంబులెన్స్‌లో తిరుపతి రుయాకు తరలించారు. సంఘటన సమాచారం తెలిసిన వెంటనే టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి, ఆర్టీసి డిపిటిఒ చెంగల్‌రెడ్డి, తిరుమల డిఎం విశ్వనాధ్, అసిస్టెంట్ మేనేజర్ పుష్పలత రుయా ఆస్పత్రికి చేరుకున్నారు. అనంతరం క్షతగాత్రులను మెరుగైన వైద్యంకోసం బర్డ్ ఆస్పత్రికి తరలించారు. విద్యుత్‌బస్సు ప్రమాదంలో గాయపడిన భక్తులకు ఒక్కొక్కరికి 2వేల రూపాయలు నగదు, భోజన సదుపాయాలు కల్పించారు.

భక్తులను వారివారి స్వగ్రామాలకు పంపాలని ఆర్టీసి అధికారులను ఆదేశించారు. విద్యుత్‌బస్సులు నడుపుతున్న ఒలెక్ట్రా సంస్థకు చెందిన ప్రతినిధులతో, ఆర్టీసి అధికారులతో ఇఒ ధర్మారెడ్డి మాట్లాడి భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అంతేగాక అలిపిరి డిపో ఆర్టీసి విద్యుత్ బస్సుప్రమాదానికి గురవడం, అందులోని భక్తులందరికీ వైద్యపరీక్షలు నిర్వహించాలని, ఎలాంటి ఇబ్బందులు లేకుండా వారి స్వస్థలాలకు చేర్చాలని ఆదేశించారు.

కాగా విద్యుత్‌బస్సులను పూర్తిగా సంస్థకు చెందిన శిక్షణ పొందిన డ్రైవర్లే నడుపుతున్నారు.కొందరు డ్రైవర్లు బస్సులను ఘాట్‌లో వేగానికి మించి నడుపుతుండటంతో ఈ ప్రమాదానికి కారణమని పోలీసులు తెలిపారు. తిరుమల ట్రాఫిక్ డిఎస్పీ కొండయ్య కేసునమోదు చేశారు.



## తిరుమలభద్రతకు ఏడు కమిటీలు

### 15రోజులు పరిశీలన: డిఐజి అమ్మిరెడ్డి

**తిరుమల,మే 24ప్రభాతవార్తప్రతినిధి:** ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన తిరుమల పుణ్యక్షేత్రంలో కొలువైన కోట్లాదిమంది హిందూ భక్తుల ఆరాధ్యదైవం ఏడు కొండల వేంకటేశ్వరస్వామి ఆలయభద్రత, భక్తుల రక్షణకు అనుసరించాల్సిన వ్యూహంపై మరింత కట్టుదిట్టంగా భద్రత కల్పించేందుకు ఎస్‌పి స్థాయి అధికారి ఆధ్వర్యంలో ఏడు కమిటీలు ఏర్పాటు చేయడం జరిగిందని అనంతపురం రేంజ్ డిఐజి ఆర్‌ఎన్ అమ్మిరెడ్డి తెలిపారు. ఈ కమిటీలు పూర్తిస్థాయిలో క్షేత్రస్థాయిలో పరిశీలించి 15రోజుల్లో తగిన నివేదిక సమర్పిస్తుందన్నారు. ఈ కమిటీల నివేదికను ప్రభుత్వానికి సమర్పించి, ఆ తరువాత ప్రభుత్వం ఆదేశాలతో భద్రతను కట్టుదిట్టం చేయ డానికి మార్పులు చేపడతామని అన్నారు. ఇప్పటికే తిరుమలక్షేత్ర భద్రత అంశంపై కూలంకుషంగా రాష్ట్రహోంశాఖ ప్రిన్సిపల్ కార్యదర్శి హరీష్ కుమార్‌గుప్తా ఆధ్వర్యంలో చర్చించినట్లు తెలిపారు. తిరుమలక్షేత్రంలో ఇటీవల చోటుచేసుకున్న కొన్ని ఘటనలు, నేరాలు పునరావృతం కాకుండా గట్టి చర్యలు తీసుకునేందుకు ప్రణాళికలు సిద్ధంచేశామన్నారు. తిరుమలలోనే ఉన్న అనంతపురం రేంజ్ డిఐజి అమ్మిరెడ్డి బుధవారం ఉదయం ఆలయం వద్దకు చేరుకున్నారు. తిరుపతి జిల్లా ఎస్‌పి పరమేశ్వరరెడ్డి, టిటిడి సివిఎస్ఒ నరసింహాకిశోర్, తిరుమల అదనపు ఎస్‌పి మునిరామయ్య స్వాగతం పలికి వెంకన్న దర్శనం చేయించారు.

# ఆగమశాస్త్రం ప్రకారమే అత్యుత్తమ భద్రత వ్యవస్థ ఏర్పాటు



**తిరుమల,మే 24 ప్రభాతవార్త ప్రతినిధి:** కలియుగ ప్రత్యక్షదైవమ్ ఏడుకొండల శ్రీవేంకటేశ్వరస్వామి కొలువైన తిరుమలక్షేత్రంపై ఆగమశాస్త్రానుసరించి ప్రపంచంలోనే అత్యుత్తమ భద్రత వ్యవస్థను ఏర్పాటుచేసే దిశగా రాష్ట్రహోంశాఖ కీలకంగా నిర్ణయించింది. ఇందుకు తిరుమలలో భక్తులు పెద్దసంఖ్యలో ప్రవేశించే వైకుంఠం క్యూకాంప్లెక్స్ క్యూలైన్లు, అదనపు క్యూలైన్లు, ఆలయంలోనికి ప్రవేశించే క్యూలైన్లు, ఆలయంలోపల భద్రత బలగాలు బాడీస్కానర్స్ ఏర్పాటుచేసే దిశగా చర్యలు తీసుకునేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేశారు. తిరుమల భద్రత విషయంలో ఎక్కడా రాజీలేని ధోరణితో పనిచేసుకెళ్లేందుకు భద్రత విషయమై ఏడు విభాగాలను గుర్తించి ఏడు నిపుణుల కమిటీలు ఏర్పాటుకు సిద్ధమయ్యారు. ఈ మేరకు రెండవరోజు బుధవారం ఉదయం కూడా రాష్ట్రహోంశాఖ ప్రిన్సిపల్ కార్యదర్శి హరీష్‌కుమార్‌గుప్తా, ఐఎస్‌డబ్ల్యు ఐజి

## తిరుమలలో త్వరలో బాడీస్కానర్స్

### నిశిత తనిఖీలు చేసిన పోలీసు ఉన్నతాధికారులు

శశిధర్‌రెడ్డి, అనంతపురం రేంజ్ డిఐజి ఆర్‌ఎన్ అమ్మిరెడ్డి, తిరుపతి జిల్లా ఎస్‌పి పరమేశ్వరరెడ్డి, టిటిడి సివిఎస్ఒ నరసింహాకిశోర్, టిటిడి జెఇఒ వీరబ్రహ్మాం, ఇంటెలిజెన్స్ ఎస్‌పి సుమిత్, తిరుమల అదనపు ఎస్‌పి మునిరామయ్య, విజిఒలు గిరిధర్, బాలిరెడ్డి, మనోహర్, సిబ్బందితో కలసి తిరుమల ఆలయంతో బాటు పరిసరాలు, మాఢవీధులు, వైకుంఠం క్యూకాంప్లెక్స్‌లు, రింగురోడ్డు, ఆర్టీసి బస్టాండులు, యాత్రికుల వసతి సముదాయాలు, నారాయణగిరి ఉద్యానవనం, క్యూలైన్లు తదితర ప్రాంతాల్లో విస్తృతంగా పర్యటించారు.

ప్రస్తుతం అమలవుతున్న భద్రత పరమైన అంశాలను పరిశీలించారు. భవిష్యత్తులో మరింత మెరుగైన సేవలు అందించడానికి అవసరమైన మౌళిక సదుపాయాలను, ఇతరత్రా సాంకేతిక పరమైన సామాగ్రి అంశాలపై చర్చించారు. ఏడునిపుణుల కమిటీల సభ్యులు 15రోజులపాటు క్షేత్రస్థాయిలో పర్యటించి భద్రత కమిటీ ఇచ్చిన సిఫార్సులను పరిగణనలోనికి తీసుకుంటామన్నారు. 15రోజుల తరువాత మళ్ళీ సమావేశమై సాధ్యాసాధ్యాలను బేరీజు వేసుకుని నివేదికను ప్రభుత్వానికి సమర్పిస్తామన్నారు. ప్రసిద్ధ పుణ్యక్షేత్రం కావడంతో మారుతున్న కాలానుగుణంగా అత్యున్నత ప్రమాణాలున్న సాంకేతిక వ్యవస్థను భద్రతవిషయంలో ఏర్పాటుచేసే దిశగా ఈ సమావేశం, పర్యటనలు ముఖ్య ఉద్ధేశ్యమని పోలీసు ఉన్నతాధికారులు తెలిపారు. తిరుమలలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ టెక్నాలజీని అనుసంధానిస్తే సిసి కెమెరాలను ఏర్పాటుచేసి, కమాండ్ కంట్రోల్ కేంద్రం ద్వారా పర్యవేక్షిస్తూ మరింత బలోపేతంగా భద్రతను ఏర్పాటు చేస్తామని వెల్లడించారు.

## దుత్తలూరు తహశీల్దార్ కార్యాలయంపై ఎసిబి దాడులు

### 10 వేలు లంచం తీసుకుంటూ పట్టుబడ్డ విఆర్ఒ

**నెల్లూరు, మే24, ప్రభాతవార్త:** శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లాలోని దుత్తలూరు తహశీల్దార్ కార్యాలయంపై బుధవారం ఎ.సి.బి అధికారులు దాడులు చేశారు. ఈ దాడుల్లో సోమలరేగడ ఇన్‌చార్జ్ వి.ఆర్.ఒ షేక్ హాజరత్ మస్తాన్ పాసుపుస్తకాలు చేసేందుకు రైతువద్దనుండి 10 వేల రూపాయలు లంచం తీసుకుంటుండగా ఎ.సి.బి అధికారులు వలపన్ని పట్టుకున్నారు. బాధిత రైతు రాధాకృష్ణ మాట్లాడుతూ సోమలరేగడ గ్రామంలో సర్వేనంబర్ 141.1లోని 1.36సెంట్ల భూమికి ముటేషన్ చేయాలని అనేకసార్లు దరఖాస్తుచేసుకున్న ప్రతిసారి పలుకారణాలు చూపుతూ లంచం ఇవ్వలేదన్న నేపంతో తిరస్కరించారన్నారు. విధిలేని పరిస్థితులలో 1902 కాల్ సెంటర్‌కు ఫిర్యాదు చేశామన్నారు. సమాచారం అందుకున్న ఏసీడీ డీఎస్పీ జి.ఆర్.ఆర్ మోహన్, సీఐలు కిరణ్, వేణు పక్కా సమాచారంతో వి.ఆర్.ఒ డిమాండ్‌చేసిన 10వేల రూపాయలు తీసుకుంటుండగా వి.ఆర్.ఒను రెడ్‌హ్యాండడ్‌గా పట్టుకున్నారు.



## శాస్త్రోక్తంగా గోవిందరాజునికి మహాశాంతి తిరుమంజనం

**తిరుపతి,మే 24ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలోని తిరుపతిలోని గోవిందరాజస్వామి ఆలయంలో మహాసంప్రోక్షణలో భాగంగా బుధవారం శాస్త్రోక్తంగా వైదిక కార్యక్రమాలు, మహాశాంతి తిరుమంజనం జరిగాయి. ఆలయంలోని యాగశాలలో హోమగుండాలను వెలిగించి పుణ్యాహవచనం, విశ్వక్సేనారాధన, కుంభారాధన, పంచగవ్యారాధన నిర్వహించారు. ఉదయం జలావాసం,బింబస్థాపన చేపట్టారు. సాయంత్రం ఆలయంలో మహాశాంతి తిరుమంజనం, యాగశాలలో వైదిక కార్యక్రమాలను ఆలయ అర్చకులు వేదోక్తంగా జరిపించారు. ఈ కార్యక్రమంలో పెద జీయర్‌స్వామి, చిన జీయర్ స్వామి, టిటిడి బోర్డు సభ్యులు పోకల అశోక్ కుమార్, ఆలయ ప్రధాన అర్చకులు శ్రీనివాస దీక్షితులు, ఆలయడిప్యూటీ ఇవో శాంతి,ఏఇవో రవి కుమార్, సూపరింటెండెంట్లు మోహన్ రావు, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## 175నియోజకవర్గాల్లో ప్రజాశాంతి పార్టీ పోటీ చేస్తుంది: కెఎ పాల్



**రణస్థలం (శ్రీకాకుళం జిల్లా) మే 23 ప్రభాతవార్త:** రానున్న ఎన్నికల్లో ప్రజాశాంతి పార్టీ ఎపిలో 175నియోజకవర్గ స్థానాల్లో పోటీ చేస్తుందని ఆపార్టీ వ్యవస్థాపకులు కెఎ పాల్ అన్నారు. బుధ వారం ఆయన రణస్థలం మండలంలోని పైడి భీమవరం గ్రామానికి విచ్చేశారు. ఈసంద ర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాశాంతి పార్టీతో కలివస్తే జనసేన అధినేత పవన్‌కల్యాణ్‌ను రాష్ట్ర ముఖ్యమంత్రి చేస్తామన్నామని కాని పవన్‌కల్యాణ్ మాత్రం ముఖ్యమంతి జగన్‌ను ఓడించి లోకేష్‌ను ముఖ్యమంత్రి చేస్తానని ప్రకటించారని ఎద్దేవ చేశారు. అభివృద్ధిని కోరుకుంటే ప్రజాశాంతి పార్టీకి ఓటు వేయాలని ఆయన కోరారు. తాను ఎన్నో సేవా కార్యక్రమాలతో పాటు వేల మంది ఉపాధి అవకాశాలు కల్పించానన్నారు.

పైడిభీమవరంలో సుమారు 20 ఫార్మా కంఫెనీలు ఉన్నప్పటికీ ఈ ప్రాంతంలో వలసలు తగ్గడం లేదన్నారు. స్థానికులకు 75శాతం ఉపాధి అవకాశాలు కల్పించాలని చట్టం ఉన్నప్పటికీ కేవలం 3శాతం మందికి మాత్రం పరిశ్రమల యాజమాన్యాలు ఉపాధి కల్పిం చాయన్నారు. వ రి (శ వు లు న్నా ఉపాధి అవకాశాలు లేక ఈ ప్రాంతవాసులంతా హైదరాబాద్ వంటి నగరాలకు ఉపాధి కోసం వలసలు పోతున్నార న్నారు. పరిశ్రమల కాలుష్యం కారణంగా ఈ ప్రాంతంలో తాగునీరు పూర్తిగా కలుషితమైందని ప్రజలు ప్రాణాంతక వ్యాధులైన కిడ్నీ, కేన్సర్ వ్యాధులతో బాధపడుతున్నారని ఆయన ఆవేధన వ్యక్తం చేశారు. అభివృద్ధి చెందిన దేశాల్లో ఫార్మా కంఫెనీలపై అమలౌతున్న చట్టాలు మన దేశంలో అమలు కాకపోవడం లేదన్నారు.

## ఇంటర్ అర్హతతో మీడియా కోర్సులు

### దర్శకత్వం, సినిమాటోగ్రఫీల్లో ప్రవేశాలు

### నోటిఫికేషన్ జారీచేసిన ఎఎన్‌యు



డాక్టర్ అనిత

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, మే 24, ప్రభాతవార్త:** సమాజంలో రోజు రోజుకు మీడియా రంగంలో వినూత్న కోర్సులు ఆవిర్భవిస్తున్న తరుణంలో ఆచార్యనాగార్జున యూనివర్సిటీ కూడా మీడియా కోర్సులను ప్రవేశపెట్టింది. 20ఏళ్ల క్రితం ప్రారంభించిన ఎంఎ జర్నలిజం కోర్సు దినదినాభివృద్ధి చెంది నూరుశాతం ఉద్యోగాలు, ఉపాధి అవకాశాలు కలిగిఉంది. ఈక్రమంలో మీడియా రంగంపై ప్రత్యేక దృష్టిసారించి నూతన కోర్సులను, షార్ట్‌టర్మ్ కోర్సులను ప్రారంభించింది. డిప్లమో, సర్టిఫికెట్ విధానంలో కోర్సులను తీసుకువచ్చింది. ఇంటర్మీడియేట్ అర్హతతో ఈ ప్రవేశాలు కల్పించ నున్నారు.

**కోర్సుల వివరాలు:**

డిప్లమో ఇన్ ఫిల్మ్ మేకింగ్, డిప్లమో ఇన్ ఫోటోగ్రఫీ, డిప్లమో ఇన్ ఫిల్మ్ డైరెక్టర్, డిప్లమో ఇన్ యాక్టింగ్, సర్టిఫికెట్ కోర్స్ ఇన్ స్టోరీ అండ్ స్క్రిప్ట్ రైటింగ్, సర్టిఫికెట్ కోర్స్ ఇన్ సినిమాటోగ్రఫీ, సర్టిఫికెట్ కోర్స్ ఇన్ షార్ట్‌ఫిల్మ్ ప్రొడక్షన్, డాక్యుమెంటరీ, సర్టిఫికెట్ కోర్స్ ఇన్ ఫిల్మ్ అప్రిసియేషన్ కోర్సులను ప్రారంభించింది. డిప్లమో కోర్సులు ఏడాది కాలంలో, సర్టిఫికెట్ కోర్సులు 6నెలల కాలంతో నిర్వహిస్తారు. ఫిల్మ్ మేకింగ్, ఫిల్మ్ డైరెక్టర్, యాక్టింగ్ కోర్సులకు రూ.30వేలు, స్టోరీ అండ్ స్క్రిప్ట్ రైటింగ్, సినిమాటోగ్రఫీ, షార్ట్‌ఫిల్మ్ ప్రొడక్షన్, డాక్యుమెంటరీ కోర్సులకు రూ.20వేలు, ఫోటోగ్రఫీ, ఫిల్మ్ అప్రిసియేషన్ కోర్సులకు రూ.10 వేలు చొప్పున ఫీజులను నిర్ణయించారు. వీటితో పాటు దరఖాస్తుకు, ప్రాసెసింగ్‌కు వెయ్యిచొప్పున, మెడికల్ ఫండ్ కింద రూ.240 చెల్లించాల్సి ఉంటుంది. దరకాస్తులను జూన్ 14వ తేదీలోగా సమర్పించాలి, రూ.500 ఫైన్‌తో అదే నెల 24వ తేదీ వరకు సమర్పించుకునే అవకాశం కల్పించినట్లు అడ్మిషన్ల డైరెక్టర్ డాక్టర్ జి.అనిత పేర్కొన్నారు.

## కోటిపల్లి - నర్సాపూర్ మార్గంలో రైల్వేబ్రిడ్జి

**రాజంపేట అర్బన్, మే 24 ప్రభాతవార్త:** దక్షిణమధ్య రైల్వే అత్యంత ప్రతిష్టాత్మకంగా భావిస్తున్న కోటిపల్లి - నర్సాపూర్ రైలుమార్గంలో గౌతమి నదిపై 296.51 కోట్ల రూపాయల వ్యయంతో భారీ బ్రిడ్జి నిర్మాణాన్ని చేపట్టనుంది. ఈ మేరకు దక్షిణమధ్య రైల్వే నిర్మాణ సంస్థ బుధవారం బ్రిడ్జి నిర్మాణానికి సంబంధించిన టెండరు ఉత్తర్వులను జారీ చేసింది. 28 నెలల కాల వ్యవధిలో బ్రిడ్జిని నిర్మించేందుకు షరతు విధించింది. టెండర్ల ప్రక్రియ అనంతరం ఈ యేడాది జులై 26న బిడ్ తెరుస్తారు. కోటిపల్లి - నర్సాపూర్ రైలుమార్గంలో 158 బ్రిడ్జిగా అధికారులు పేర్కొన్నారు. బ్రిడ్జికి ఇరువైపులా 30 మీటర్ల చొప్పున మట్టి పనులు కూడా గుత్తేదారులు చేపట్టాల్సి ఉంది. రాష్ట్రంలో విశాఖపట్నం, రాజమండ్రి, విజయవాడ, ఒంగోలు మార్గం ప్రయాణికులు, సరకుల రవాణా రైళ్లతో ఎంతో రద్దీగా ఉంటుంది. ఈ రద్దీని నివారించేందుకు రైల్వేశాఖ ప్రత్యామ్నాయ మార్గంగా కోటిపల్లి - నర్సాపూర్ రైలుమార్గం చేపట్టింది.

అయితే గౌతమి, వయనతేయ, వశిష్ట నదులపై కూడా బ్రిడ్జిలను నిర్మించాల్సి ఉంది. అందులో భాగంగానే రైల్వేశాఖ బ్రిడ్జిల నిర్మాణం కోసం వందల కోట్ల నిధులను మంజూరు చేస్తోంది. కోటిపల్లి - నర్సాపూర్ రైలుమార్గం పూర్తయితే చెన్నైకి పోర్టులకు అనుసంధానం చేయడం ద్వారా పారిశ్రామిక కారిడార్ ఏర్పాటు చేసి భారీఎత్తున సరకు రవాణా చేయవచ్చని రైల్వేశాఖ భావిస్తోంది. గౌతమి నదిపై నిర్మిస్తున్న ఈ బ్రిడ్జి ఎంతో కీలకమని దక్షిణమధ్య రైల్వే ఇంజనీరింగ్ అధికారి ఒకరు 'వార్త'కు తెలిపారు.

## నేటి నుంచి తెలుగు రాష్ట్రాల్లో మరికొన్ని ప్రత్యేక రైళ్లు

**గుంతకల్లు రైల్వే, మే 24 ప్రభాతవార్త :** ఉభయ తెలుగు రాష్ట్రాల ప్రజల, ప్రయాణికుల సౌకర్యార్థం దక్షిణ మధ్య రైల్వే నేటి నుంచి వివిధ ప్రాంతాల మధ్య ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను నడుపుతున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి.

**కాచిగూడ-తిరుపతి-కాచిగూడ రైళ్లు :**

కాచిగూడ నుంచి తిరుపతి వెళ్లే నెంబర్ 07061 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు ఈ నెల 25న గురువారం రాత్రి 10:10 గంటలకు కాచిగూడ నుంచి బయల్దేరి, శుక్రవారం ఉదయం 10:30 గంటలకు తిరుపతి చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో తిరుపతి నుంచి కాచిగూడ వెళ్లే నెంబర్ 07062 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు ఈ నెల 26న శుక్రవారం మధ్యాహ్నం 3:00 గంటలకు తిరుపతి నుంచి బయల్దేరి, శనివారం తెల్లవారుజామున 4:00 గంటలకు కాచిగూడ చేరుకుంటుంది.

ఈ రైళ్లు మార్గ మధ్యంలో.. షాద్‌నగర్, మహబూబ్‌నగర్, వనపర్తి రోడ్, గద్వాల, కర్నూలు, ద్రోణాచలం (డోన్), గుత్తి, తాడిపత్రి, కడప, రాజంపేట రేణిగుంట రైల్వే స్టేషన్లలో నిలుస్తాయి.

**కాచిగూడ-కాకినాడ-కాచిగూడ రైళ్లు :**

కాచిగూడ నుంచి కాకినాడ టౌన్ వెళ్లే నెంబర్ 07417 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు ఈ నెల 27న శనివారం రాత్రి 8:45 గంటలకు కాచిగూడ నుంచి బయల్దేరి, ఆదివారం ఉదయం 8:45 గంటలకు కాకినాడ టౌన్ చేరుకుంటుంది.

తిరుగు ప్రయాణంలో.. కాకినాడటౌన్ నుంచి కాచిగూడ వెళ్లే నెంబర్ 07418 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు ఈ నెల 28న ఆదివారం రాత్రి 9:55 గంటలకు కాకినాడ టౌన్ నుంచి బయల్దేరి, సోమవారం ఉదయం 9:45 గంటలకు కాచిగూడ చేరుకుంటుంది. మార్గ మధ్యంలో ఈ రైళ్లు ఖాజీపేట, వరంగల్లు, మహబూబ్‌బాబాద్, ఖమ్మ,ం రాయనపాడు, గుడివాడ, కైకలూరు, ఆకివీడు, భీమవరం టౌన్, తణుకు, నిడదవోలు, రాజమండ్రి, సామర్లకోట రైల్వే స్టేషన్లలో నిలుస్తాయి.

# శ్రీకాళహస్తీశ్వరుని మాస్టర్ ప్లాన్ నత్తనడక

## సర్వేలతో కాలయాపన

## ఏడేళ్లుగా ప్రతిపాదనలకే పరిమితం



దిగువ సన్నిధివీధిలో మాస్టర్‌ప్లాన్‌కు సేకరించిన స్థలం ఇదే

**శ్రీకాళహస్తి,మే 24 ప్రభాతవార్త:** ముల్లోకాల్ని ఏలే ముక్కంటీశుని మాస్టర్‌ప్లాన్ నత్తనడకలను మరిపిస్తుంది. గత ప్రభుత్వం హైదరాబాదుకు చెందిన మూర్తి అండ్‌మన్యం కన్సల్టెంట్లతో మాస్టర్‌ప్లాన్ అమలును రూపొందించి సుమారు రు.20లక్షలు చెల్లించారు. తరువాత వచ్చిన ప్రభుత్వం ఆ ప్రభుత్వంలోని దేవాదాయశాఖ కమిషనర్, ముఖ్య కార్యదర్శులకు గత ప్రభుత్వ హయాంలో రూపొందించిన ప్రణాళికలు నచ్చలేదు. దాంతో రాష్ట్రవ్యాప్తంగా పెద్ద దేవాలయాలకు సంబంధించిన మాస్టర్ ప్లాన్‌ల ప్రణాళికలను రూపొందించుటకు దేశవ్యాప్తంగా ఉన్న ఉన్న కన్సల్టెంట్స్‌తో టెండర్లు నిర్వహించారు.ముంబాయికి చెందిన 'ద్రోణ కన్సల్టెంట్స్'కు అప్పగించారు. వారు నమూనాలను, ప్రణాళికలను రూపొందించి ఇస్తారు. అందుకు దేవాదాయశాఖ శ్రీకాళహస్తి దేవస్థానం వారికి రూ.55లక్షలు చెల్లించాల్సి ఉంటుంది.ఈ తతంగం సుమారు 7 సంవత్సరాల నుంచి సాగుతూనే ఉంది.

**మాస్టర్‌ప్లాన్ గమనం ఎలా సాగిందంటే..**

2016లో అప్పటితెలుగుదేశం అధినేత చంద్రబాబు నాయుడు రాష్ట్రంలోని అన్ని పెద్ద దేవాలయాలకు భక్తుల తాకిడిని పరిగణలోకి తీసుకొని రాబోవు 50 సంవత్సరాల లోపు వచ్చే భక్తులను దృష్టిలో ఉంచుకొని 'మాస్టర్ ప్లాన్స్‌ను' రూపొందించుటకు హైదరాబాదులోని మూర్తి మరియు మణ్యం కంపెనీకి బాధ్యతలు అప్పగించారు.వారికి రూ.20లక్షలు పారితోషికం చెల్లించారు.వారు మాస్టర్ అమలులో భాగంగా క్యూలైన్లు, షాపింగ్ కాంప్లేక్సులు, బాత్ రూంలు, ఓపెన్ ఏయిర్ థియేటర్‌లను ఎక్కడెక్కడ నిర్మించాలని రూపకల్పన చేసారు.ఈ నేపధ్యంలో ప్రస్తుతం బిక్షాల గాలిగోపురం నుంచి పడమర వైపుగా ఉన్న రోడ్డును మూసివేసి అక్కడ బాత్‌రూంలు, షాపింగ్ కాంప్లేక్సును రూపకల్పన చేసారు. అలాగే స్వర్ణము తీరాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దుటకు ప్రణాళికలు రూపొందించి అందించారు. మొదటి రెండవదశల్లో పనులు చేపట్టుటకు రూ.84 కోట్లతో ప్రణాళికలు అందించారు.దీని ప్రకారం అప్పటిలో దేవాదాయశాఖ ప్లాన్ అప్రూవల్ చేసారు. ఇక టెండర్లు పిలిచే స్థాయిలో ప్రభుత్వం మారింది.దాంతో 'రెడొచ్చే మొదాలెట్టు' అన్న సామెతలా మాస్టర్ ప్లాన్ మారింది.

**నాడు ఆలయ పరిసరాలే!నేడు లోబావి కూడా!!**

2016లో అప్పటి దేవాదాయశాఖ శ్రీకాళహస్తి ఆలయానికి వస్తున్న భక్తులను పరిగణనలోకి తీసుకొని ప్రణాళిక రూపొందించారు. ఆలయానికి పరిసరాల్లో 3.54 ఎకరాల స్థలాన్ని సేకరించారు. అందుకు సుమారు 100 మంది బాధితులకు రూ.100కోట్లు నష్టపరిహారం చెల్లించారు.వారికి ప్రత్యామ్నాయం దుకాణాలు కేటాయించారు. ఇంకొంత మందికి సుమారు ఏడు సంవత్సరాలుగా ప్రత్యామ్నాయం చూపలేదు. అయితే సేకరించిన స్థలాల్లో ఇంకా రెండు లాడ్జిల సమస్య పరిష్కారం కాలేదు. ఒకలాడ్జిలో కొంత భాగాన్ని తీసుకున్నారు. అయితే ఆయనకు సంబంధించి మొత్తం డాక్యుమెంట్లు అప్పగించాలన్న దేవస్థానం అధికారుల తీరుతో పరిష్కరింపబడలేదు.ఇక మరో లాడ్జి సన్నిధివీధిలో నష్టపరిహారం చెల్లింపుల్లో లొల్లి చోటు చేసుకుంది. ఇలా భూసేకరణలో లోసుగులు చోటు చేసుకున్నాయి. గతంలో దేవాలయం పరిసరాల్లోనే మాస్టర్ ప్లాన్ అమలు ఉండగా ప్రస్తుతం ద్రోణా కన్సల్టెన్సికి దేవస్థానంకు సమీపంలోని లోబావిని కలిపి 175 ఎకరాల్లో మాస్టర్ ప్లాన్‌ను రూపొందిస్తున్నారు.దాంతో బడ్జెట్ ఎంత అవుతుందో తెలియటం లేదు. ద్రోణ కంపెనీ ముఖ్యులు పలుమార్లు పరిశీలనలు జరిపారు. సర్వేలు జరిపారు. ప్రణాళిక రూపొందిస్తున్నారు. వారు నివేదికలిచ్చిన తరువాత దానికి దేవాదాయ శాఖ అప్రూవల్ తీసుకోవాల్సి ఉంటుంది. ఇక్కడ భకక్తులు సమర్పించిన రూ.,100కోట్లు నష్టపరిహారాల కింద చెల్లించారు. ఇది 2018లో జరిగింది.ఐదేళ్లుగా రూ.వంద కోట్లు చెల్లించి చేతులుముడుచుకొని కూర్చొన్నారు.మాస్టర్‌ప్లాన్‌కు సంబంధించి పాలకుల మాటల్లో స్పీడ్ ఆచరణలో కనబడటం లేదనే విమర్శలు చోటు చేసుకున్నాయి.

**త్వరలోనే నివేదికలొస్తాయి:ఇఓ**

శ్రీకాళహస్తి మాస్టర్‌ప్లాన్‌కు సంబంధించి జాప్యానికి సంబంధించి ఇఓ వికె సాగర్‌బాబును ప్రభాతవార్త వివరణ కొరగా గతంలో ప్రణాళికలు కొంత వరకు మాత్రమే ఉండేది. ప్రస్తుతం భరద్వాజతీర్థాన్ని కలుపుకొని ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు వివరించారు.ఇ ందులో లోబావిలో కళ్యాణ మండపాలు, వ్యక్తిగత గదులు నిర్మాణానికి అనుమతిస్తున్నట్లు వివరించారు.ద్రోణ కన్సల్టెన్సి దేవాదాయ శాఖ మంత్రితో చర్చించాల్సి ఉందన్నారు. అయితే ఇక్కడ ఒక హోటల్ యజమానికి ప్రస్తుత రేట్ల ప్రకారం నష్టపరిహారం చెల్లించ మని మొండికేసారన్నారు. భూసేకరణకు రెవెన్యూశాఖ చొరవ చూపాల్సి ఉందని సాగర్‌బాబు అభిప్రాయపడ్డారు.

వార్త

రాజకీయాలలో తప్పులుచేస్తే వాటి విషఫలితాలను లక్షలు, కోట్లమంది అనుభవించవలసి వస్తుంది.

-గాంధీ

# ధరలు అదుపు చేయలేరా?

ప్రదాల కన్నా గొప్పది వాక్‌శక్తి, వాక్‌శక్తి కన్నా గొప్పది మనసు, మనసు కన్నా గొప్పది సంకల్పం. మన పాలకుల్లో ఆ సంకల్పలోపం కారణంగానే ప్రజలను ఇక్కట్ల మీద ఇక్కట్లు చుట్టుముడుతున్నాయేమోననిపిస్తున్నది. ఇతర సమస్యల ఎలాఉన్నా రోజురోజుకు పెరిగిపోతూ ప్రజాజీవితాలను నరకప్రాయంగా మారుస్తున్న నిత్యావసర వస్తువుల ధరలను అదుపులోనికి తెచ్చే ఆలోచన కానీ, ప్రయత్నం త్రికరణశుద్ధిగా జరగడం లేదనిచెప్పొచ్చు. ధరల నియంత్రణకు సమీక్షల మీద సమీక్షలు నిర్వహిస్తున్నారు. కమిటీల మీద కమిటీలు ఏర్పాటుచేస్తున్నారు. పెరుగుతున్న ధరలపై ఉక్కుపాదం మోపుతాం, అవసరమైతే ఎస్మా చట్టాన్ని ప్రయోగిస్తామని హెచ్చరికలు చేస్తున్నా దళారులు పట్టించుకునే పరిస్థితుల్లో లేరు. ఏ పార్టీ అధికారంలో ఉన్నా ధరలు పెరగడం, వాటిని నియంత్రిస్తామని పాలకులు ప్రకటించడం, అక్రమ నిల్వలు వేసేవారిపై చర్యలు తీసుకొని జైళ్లకు పంపుతామని బెదిరించడం ఒక రివాజుగా మారి పోయింది. ఈ విషయంలో గతంలో ఎప్పుడూ చర్యలు తీసుకోలేదని చెప్పడం లేదు. కఠినమైన చట్టాలు తెచ్చారు. బ్లాక్ మార్కెట్లర్లను జైళ్లకు పంపించారు. ప్రభుత్వమున్నా అందులో పనిచేసే అధికారులున్నా గడగడలాడిన సందర్భాలు లేకపోలేదు. కానీ అవి నాను రాను తగ్గిపోతున్నాయి. అన్నింటిలోనూ మితిమీరిన రాజకీయ జోక్యం, తమ సిఫారసులను రాజకీయ ఒత్తిడిలకు లొంగని సమర్థులైన అధికారుల బదిలీ వేటుతో శంకరగిరిమాన్యాలు పట్టించడం ఏనాటి నుండో ఆరంభమయినా నానాను పెరిగిపోయింది. అందుకే అప్పటి భయభక్తులు ఇప్పుడు లేవు. అధికారుల్లో కూడా అంకిత భావం తగ్గిందనే చెప్పొచ్చు. బిల్లు, బెల్లు అనే తీరులోనే వ్యవహరించేవారే ఎక్కువై పోయారు. దీనికితోడు రాజకీయాల్లో కీలకపాత్రవహిస్తున్న కొందరు పెద్దలు, మరి కొందరు అక్రమ వ్యాపారులతో పడమటం అవుతున్నారనే ఆరోపణలు కూడా ఉన్నాయి. కొన్ని ప్రాంతాల్లో అయితే నాయకులు, కుటుంబ సభ్యుల పేరుతో స్వయంగా వ్యాపారాలు చేస్తున్నవారు కూడా ఉన్నారు. అసలు రాజకీయమే వ్యాపకంగా జీవనంసాగించే వారి సంఖ్య క్రమేపీ తగ్గిపోతున్నది. డబ్బు సంపాదనే ధ్యేయంగా మారుతున్నది. ఎన్నికలు కూడా ఆదా రూపాంతరం చెందుతున్నాయి. ఇందులో ప్రజల బాధ్యత కూడా ఉందనే విషయం విస్మరించలేం. కొందరు బడా వ్యాపారులు, మరికొందరు రాజకీయ నాయకులకు అవినాభావ సంబంధాలు ఏర్పడడంతో నల్లబజారు వ్యాపారానికి అదుపులేకుండాపోతున్నది. చివరకు ఈ భారమంతా ప్రజలు భరించక తప్పడం లేదు. దీంతో ఎన్నికలు పెట్టినా మరెన్ని హెచ్చరికలు చేసినా ఏమీ చేయలేనట్టే ధీమా అక్రమవ్యాపారుల్లో అంతకంతకు పెరిగిపోతున్నది. ధరలు పెరగడానికి ముఖ్య కారణాల్లో ఇదొకటి. ఇక ద్రవ్యోల్బణంతోపాటు మార్కెట్ మాయాజాలం ఉందనేది నిర్వివాదం. ఇటీవల కాలంలో ధరలు విపరీతంగా పెరిగిపోతున్నాయి. పప్పుదినుసులే కాదు ప్రజలు నిత్యం వాడే ఉప్పు, కారం, నూనెల వంటి ధరలు ఆకాశాన్ని అంటుతు న్నాయి. నూనెల ధరల విషయంలో కొంత మేరకు తగ్గినా లేదో పెరిగిపోయింది. ఈధరలు పెరుగుదల నియంత్రణకు కమిటీలు వేసినా ఏవి సమీక్షలుపేరుతో కాలం గడుపుతున్నాయి. పప్పుదినుసుల సాగువిషయంలో కారణాలతో తగ్గిపోతున్నమాట వాస్తవమే. ఈ యేడాది అకాల వర్షాలు, వడగండ్ల వానలతో మరింతతగ్గిపోయే అవకాశాలు కన్పిస్తున్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో ముందుగానే డిమాండ్‌ను అంచనా వేసుకొని కొందరు దళారులు కృత్రిమ కొరత సృష్టించి ధరలు పెంచుకునేందుకు పావులు కదుపుతున్నారు. ప్రస్తుతం కంది పప్పు ధర మొన్నటివరకు కిలో వందరూపాయలు ఉంటే ప్రస్తుతం నూటయాభైకి చేరింది. త్వరలో రెండువందలకు చేరే అవకాశం ఉన్నట్టు మార్కెట్ వర్గాలు అంచనా వేస్తు న్నాయి. ఇప్పటికే కొందరు దళారులు కందిపప్పును నల్లబజారుకు తరలించేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. దీంతోపాటు మినుములు, పెసర, శనగ, ఇతరత్ర పప్పు దినుసుల ధరలు కూడా పెరిగే అవకాశం ఉంది. కేంద్రప్రభుత్వం కందిపప్పుకు కనీస మద్దతు ధర రూ.6,600గా ప్రకటిస్తే ప్రస్తుతం మార్కెట్లో రూ.13 వేలవరకు ఉంది. మొత్తం మీద రాబోయే రోజుల్లో ఈధరలు మరింత పెరిగే అవకాశం ఉందని అంచనాలు వెలువడుతున్నాయి. ఇలాంటి పరిస్థితులు ముందుగా ఊహించి దీన్ని సొమ్ము చేసుకునేందుకు పావులు కదపడం సహజమేకావచ్చు. కానీ ఈ విషయంలో పాలకులకు ముందు చూపులేక పోవడం దురదృష్టకరం. మరొకవైపు అటు రైతులకు గిట్టుబాటుకాక అల్లాడుతుంటే ఇటువినియోగదారుడు దాన్ని కొనలేక నానాయాతన పడుతున్నారు. ఉత్పత్తులన్నీ ఎక్కడ ఏమవుతున్నాయి? ఎక్కడెక్కడ గోదాముల్లో ఉన్నాయి? అవి ఎవరివి? నిబంధనలను అతిక్రమించి దాచిన అక్రమ నిల్వలు ఎన్ని? తదితర వివరాలు అధికారులకు తెలియకుండా పోయే అవకాశం ఏమాత్రం లేదు. వాటిని బయటపెట్టి వినియోగదారులకు అందుబాటులోకి తీసుకురాగలిగితే కొంతమేరకైనా ధరలు తగ్గే అవకాశాలుంటాయి. అంతేకాదు రైతుల కోసం మార్కెట్ యార్డుల్లో కట్టిన గోదాములు కొందరు దళారులకు కల్పతరువుగా మారిపోయాయి. రైతుల పేరుమీదనే ఆ గోదాముల్లో రైతుల సరుకులనుంచి బ్యాంకుల నుంచి రుణాలు తీసుకొని రేట్లు బాగా పెరిగినతర్వాత అమ్ముకుంటున్నా సంఘటనలు కోకొల్లలు. ఇప్పటికైనా కేంద్ర,రాష్ట్ర పాలకులు అదుపులేకుండా పెరిగిపోతున్న ధరల విషయంలో నిర్దిష్ట చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

అతనికేమీ తెలియదు. అయినా అన్నీ తెలుసుననుకుంటాడు. అటువంటి వాళ్లు రాజకీయంగా రాణిస్తారు.



జార్జి బెర్నార్డ్ షా

సద్వచనాలు విని ప్రయోజనం లేదు. వాటిని నిత్యజీవితంలో ఎంతవరకు ఆచరణలోకి తెస్తున్నామన్నదే ముఖ్యం.



స్వామి వివేకానంద

## ప్రజావాక్కు



### ముప్ఫైరోజుల్లో సమాచారం ఇవ్వాలి

సమాచార హక్కు చట్టం 2005, సెక్షన్ 6(1) దరఖాస్తులను స్వీకరించిన పి.ఐ.ఓలు, సి.పి.ఐ.ఓలు దరఖాస్తు దారునికి ముప్ఫైరోజుల్లోగా సమాచారాన్ని ఇవ్వాలి. కానీ ఏళ్లుగడిచినా సమాచారందరఖాస్తుదారుడికే రావడంలేదు. దాంతో దరఖాస్తు దారుడు సెక్షన్ 19(1), 19(3) ప్రథమ అప్పీలు, రెండో అప్పీలు చేస్తున్నాడు. దానివల్ల దరఖాస్తు దారునికి అవస్థలు తప్పడంలేదు. కేంద్ర,రాష్ట్రసమాచారం కమిషనర్‌లు అన్ని జిల్లాల్లోని జిల్లా కలెక్టర్‌లు డి.ఆర్.ఓలతో టెలీ కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షా సమావేశాలు నిర్వహించాలి. సమాచార హక్కుచట్టాన్ని అమలు పరచని సిపిఐఓ,పిఐఓలపై తగుచర్యలు తీసుకోవాలని చట్టాన్ని పక్కాగా అమలు చేయాలి. సెక్షన్ 4(1) బి ప్రకారం 17 అంశాలను వివరించే బోర్డులు పెట్టని అధికారులపై తగు చర్యలుచేపట్టాలి. అలాగే సమాచారహక్కు చట్టంపై ఇబ్బడిముబ్బడిగా అవగాహనా సదస్సులు అన్ని గ్రామాల్లో పెట్టాలి.

-శ్రీరాపు శ్రీనివాసరావు, విజయనగరం జిల్లా

### జర్నలిస్టులకు ఇళ్లస్థలాలు ఇవ్వాలి

భారతదేశ ప్రజాస్వామ్యవ్యవస్థలో ప్రభుత్వం, ప్రజల మధ్య జర్నలిస్టులది కీలకపాత్ర. నిత్యంప్రజాక్షేత్రంలో ఉంటూ ప్రజాసమస్యలుసర్కారు దృష్టికితీసుకెళ్లి పరిష్కారానికికృషి చేస్తారు. జనంకోసం ఎల్లప్పుడూ నిస్వార్థ సేవలు అందిస్తారు. అలాంటి జర్నలిస్టుల అందరికీ తెలంగాణ ప్రభుత్వం ఇళ్ల స్థలాలు ఇస్తామని గతంలోనూ, ప్రస్తుతమూ తీపికబురు అందించింది. అయితే స్థలాల పంపిణీని ఆయా నియోజకవర్గ పరిధిలోని స్థానిక ఎమ్మెల్యేలకు బాధ్యత అప్పగించింది. పంపిణీలో చిన్నా పెద్ద పత్రికలు, మీడియా ఛానల్‌లు అనే తేడా లేకుండా ప్రతి ఒక్క జర్నలిస్టుకుపట్టాలు అందచేయాలి. కొందరికిఇచ్చి మిగతా వారికి ఇవ్వకుండా వాళ్లని పక్కనపెట్టరాదు. అందరికి సామాజిక న్యాయం చేకూర్చి ఆదుకోవాలి.

-తలారి గణేష్, యాదాద్రిజిల్లా

### పర్యాటకరంగంలో విదేశీ పెట్టుబడులు

శ్రీనగర్‌లోజరుగుతున్నజి-20 సదస్సులో పర్యాటకరంగంలో 100శాతం విదేశీప్రత్యక్ష పెట్టుబడులను ఆహ్వానిస్తున్నామని, త్వరలో జాతీయపర్యాటక విధానాన్ని ప్రకటించనుందని పర్యాటక శాఖ మంత్రి కిషన్‌రెడ్డి ప్రకటించడం హర్షణీయం. ఎన్నోఅందమైనప్రదేశాలు, ఆధ్యాత్మిక క్షేత్రాలు, వారసత్వ నిర్మాణాలతో ఎంతో జీవవైవిధ్యం కలిగిన మన దేశంలో పర్యాటకుల సంఖ్యపెరగడం వల్ల విదేశీ ద్రవ్యం పెరగడమే కాకుండా ఉద్యోగ అవకాశాలు పెరుగుతాయి.

-డి.జె.మోహన్‌రావు, శ్రీకాకుళంజిల్లా

### వన్యప్రాణులను కాపాడాలి

వన్యప్రాణులుప్రకృతిసంపదలో ఒకభాగం. వన్యప్రాణులు అనగా వన్యప్రాణులను మాత్రమే కాకుండా పక్షులు, కీటకాలు మొక్కలు, సూక్ష్మజీవులతోసహా అన్ని పెంపుడు జంతువులను కూడా కలిగిఉంటుంది. ఈ భూమిపై ఆరోగ్యకరమైన పర్యావరణ సమతుల్యతను కాపాడుకోవడానికి అన్ని జీవరాశులను మానవుల వలె ముఖ్యమైనదిగా పరిగణించాలి. కాబట్టి వన్యప్రాణులను కాపాడుకోవాలి. ఈభూమిపైఉన్న ప్రతిజీవికి పర్యావరణ వ్యవస్థలో పాత్ర ఉంది. కానీ దురదృష్టవశాత్తు ప్రపంచంలోని అనేక జంతువులు నివాస నష్టం, అక్రమ వేట, వేట మొదలైన వాటి కారణంగాక్రమంగా అంతరించిపోతున్న సంఖ్యను పెంచుతున్నాయి. వన్యప్రాణుల వలన ప్రకృతికి మానవాళికి దోహదపడే అంశాలు ఎన్నో, ఎన్నెన్నో ఉన్నాయి. మన వన్యప్రాణులను రక్షించడానికి ఎటువంటి కఠినమైన చర్యలు తీసుకోకపోతే మన జంతువుల, ఆవాసాలుఅంతరించిపోవడంమానవ జాతిపై కూడా ఘోరమైన ప్రభావం చూపుతుంది.

-దండంరాజు రాంచందర్‌రావు, హైదరాబాద్

### బహు నాయకత్వంతో సమస్యలు

ఇద్దరు నాయకుల మధ్య ఉన్న పోటీ వారి మధ్య ఏర్పడిన గొడవలు, విబేధాలకారణంగా మధ్యప్రదేశ్‌లో కాంగ్రెస్ ప్రభుత్వం పతనమైంది. ఇలాంటి కారణాలతోనే పంజాబ్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ గెలవలేకపోయింది. రాజస్థాన్‌లో ఇద్దరు నాయకుల మధ్య గొడవలు. మనస్పర్థలు ఆరాష్ట్రంలో ప్రభుత్వం ఏర్పడినమొదటి నుంచిఉన్నాయి. ఇప్పుడు అవి తీవ్రరూపం దాల్చాయి. కర్ణాటకలోనూ అదేసమస్య. ఇద్దరు బలమైన నాయకులను ఒప్పించి బుజ్జగించి లాలించవలసి వచ్చింది. ఆరాష్ట్రంలో ప్రభుత్వం ఏర్పాటు చేయడానికి కాంగ్రెస్ అధిష్టానం కిందామీద పడవలసి వచ్చింది. ఇక తెలంగాణ రాష్ట్రంలో అయితే ఇద్దరు ముగ్గురుకాదు ముఖ్యమంత్రి పదవి కోసం పోటీపడే నాయకుల సంఖ్య లెక్కకి మించి ఉంది. నాయకుడు ఒక్కడే ఉంటే ఎన్నిక ఏకగ్రీవం అవుతుంది.

-ఎం.శ్రీనివాస్, హైదరాబాద్

### దళితుల సమస్యలపై దృష్టి పెట్టండి

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దళితుల సంక్షేమం కోసం కృషి చేస్తుంది. అందులో దళితులకు ఉన్న భూములకు సరిహద్దులు, సర్వే నంబర్లు, రైతుకు పాసుబుక్కులు, వారసత్వచట్టాలు, అసైన్మెంట్ భూముల యాజమాన్య హక్కుల గురించి నూతనచట్టాలు అమలుచేయాలి. దళితుల భూములను వారికే చెందేలా చట్టాలు

- వెంకటేశ్వర్లు, వరంగల్‌జిల్లా

ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# కాంగ్రెస్‌లో స్వేచ్ఛే ఎదుగుదలకు ఆటంకమా?

**కాంగ్రెస్ పార్టీ క్షీణతకు ఇడి,సిబిఐ, ఐ.టి దాడుల ప్రభావంతో కాంగ్రెస్‌వాదులు, నాయకులు తమ ఆస్తులను, అక్రమ సంపాదనపై దాడులు,అరెస్టులు తప్పించుకోనేందుకు ఇతరపార్టీలో చేరారు.దానితో కాంగ్రెస్ పాలితరాష్ట్రాలను అధికారంలో ఉన్నపార్టీ అక్రమంగా లాక్కొని తమ ప్రభుత్వాలను ఏర్పరచడంతో కాంగ్రెస్ మరింత బలహీనపడింది. ఆ బలహీనతల నుండి కాంగ్రెస్‌ను విడిపించే నాయకులు కరవైనారు.రాహుల్ గాంధీ కాంగ్రెస్ నాయకత్వానికి దూరంకావడంతో తిరిగి సోనియా గాంధీ, పాత కాంగ్రెస్ నాయకులే శరణ్యమని మల్లికార్జున ఖార్గేను కాంగ్రెస్‌పార్టీకి అధ్యక్షుడిగా శశిథరూర్‌పై ఆధిక్యం పొందారు. ఖార్గే నాయకత్వం ఐసియులో ఉన్న కాంగ్రెస్‌ను బయటకుతీసుకురాలేకపోగా పాత నాయకత్వం, హైకమాండే కాంగ్రెస్ నిర్ణయాలు తీసుకోవడంతో రాహుల్ గాంధీ కాంగ్రెస్ పార్టీకి అతీతంగా, విద్వేషరాజకీయాలకు వ్యతిరేకంగా భారత్‌జోడో యాత్రను కన్యాకుమారి నుండి కాశ్మీరు వరకు పాదయాత్రను జరిపి తన ఇమేజ్‌ను వ్యక్తిగతంగానూ, పార్టీ పరంగానూ పెంచుకొన్నారు.**

కాంగ్రెస్‌లోనున్న స్వేచ్ఛే పార్టీ ఎదుగుదలను హరించి వేసింది. అంటే కాంగ్రెస్ పార్టీలో 140 సంవత్సరాల నుండి అంతర్గత ప్రజాస్వామ్యం, స్వేచ్ఛ ఎక్కువ. ఎప్పుడైనా రావొచ్చు, పోవచ్చు. ఎవరు పట్టించుకోరు అనే నానుడి ఉంది. కాంగ్రెస్‌పైనున్న నాయకత్వం అంతాశిష్టవర్గాలది. వీరికి పార్టీ వాస్తవాలు తెలియవు. ఐదవ తరం నాయకత్వం నడుస్తుంది. ఈ నాయకత్వం బంగారు స్పూన్‌తో నాయకత్వం చేపట్టినవారు. అవసరానికి సమయానుకూలంగా నడిచే తీరులేదు. 2017లో ఈశాన్య రాష్ట్రాలు కాంగ్రెస్ చేజారిపోవడానికి కాంగ్రెస్ హైకమాండే కారణం. అస్సాం ముఖ్యమంత్రి సోనోవాల్‌తో వ్యవహరించిన తీరు, మూకుమ్మడిగా బిజెపి పార్టీలో చేరడానికి కారణమయింది. దానితో అత్యంత అవినీతిపరుడైన ఆరోగ్యమంత్రిని ఆనాడే తొలగించి ఉంటే కాంగ్రెస్ అసోంలో నిలదొక్కుకునేది. సకాలంలో నిర్ణయం తీసుకొనకపోవడంతో ఆరోగ్యమంత్రి పునీతుడై బిజెపికే ముఖ్యమంత్రి అయ్యాడు. ఆ విధంగా హైకమాండ్ తగిన సమయంలో నిర్ణయాలు తీసుకోకపోవడంతో గోవా, మణిపూర్, మధ్యప్రదేశ్‌లలో నిలబడలేకపోయింది. గాంధీ కుటుంబాన్ని నమ్ముకున్న వ్యక్తులే కాంగ్రెస్‌కు ద్రోహం చేయడం కద్దూ. కాంగ్రెస్ ఇన్‌ఛార్జ్, నాయకులు జయరామ్ రమేష్, దిగ్విజయ్‌సింగ్‌లు అనాలోచితంగా చర్యలు తీసుకొని తెలంగాణ కాంగ్రెస్‌పార్టీ నిలకడ స్థితిని గమనించకుండా నిర్ణయాలు తీసుకొని కాంగ్రెస్ ఓడిపోవడానికి కారణమయ్యారు. కేవలం తెలంగాణలోనేకాక దాని ప్రభావం దేశం మొత్తం కాంగ్రెస్ మీద పడింది. అంటే కాంగ్రెస్ హైకమాండ్ నమ్ముకొన్నవారే కాంగ్రెస్‌కు ద్రోహం చేయడం వల్లనే ప్రస్తుతం కాంగ్రెస్ క్షీణదశకు చేరుకొంది. 2014లో బిజెపికి ఫైనాన్స్ చేస్తున్న ఒక కంపెనీ కాంగ్రెస్‌పై జి2, రక్షణశాఖలో అవినీతిపై దుష్ప్రచారం చేయడం, ఆ అబద్దాలను నిజాలుగా సోషల్ మీడియాలో ప్రొజెక్టు చేయడం వలన కాంగ్రెస్ ఓడిపోయింది. ఆనాటి నుండి కాంగ్రెస్ ముక్త్ భారత్‌ను మోడీ-అదానీల ద్వయం ప్రచారంతో కాంగ్రెస్‌కు ఉన్న దేశవ్యాప్త మద్దతు 49 శాతం నుండి 29 శాతానికి పడిపోయింది. 2019 జనరల్ ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ చేసిన ఇండియా అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో విఫలమయింది. ఇందుకు రాహుల్ గాంధీ నాయకత్వమే కారణం. కాంగ్రెస్ పార్టీ కూడా రాహుల్‌కు స్వేచ్ఛనీయకుండా సోనియాగాంధీ రాష్ట్రాల నాయకత్వాలను నిర్ణయించడంతో కేంద్ర నాయకత్వం, రాష్ట్రాల నాయకత్వాల మధ్య సమన్వయం లేక

డాక్టర్ కె.ఆసయ్య,ఐఐఎస్

కాంగ్రెస్ ఓడిపోయింది. అంతేగాక కొంత మంది స్వార్థపరులైన నాయకులు కాంగ్రెస్‌లోనే ఉంటూ వారికి సేఫ్‌ప్లేస్ చూసుకొని జంప్ అయిపోతున్నారు. ఉదా. కోమటిరెడ్డి బ్రదర్స్ తెలంగాణ. అంటే తెలంగాణ నుండే కాంగ్రెస్ పతనం జరిగింది. దానితో నేటికి కాంగ్రెస్ తిరిగి కోలుకోలేని దెబ్బతింది. దీనికి రాహుల్ గాంధీ అంటిముట్టని కాంగ్రెస్ నాయకత్వమే కారణం. ఆ స్థితి నుండి బయటకు రావడానికి కాంగ్రెస్‌కు మూడు సంవత్సరాలు పట్టింది. అదే సమయంలో కొవిడ్-19 వలన రెండు సంవత్సరాలు కాంగ్రెస్ పార్టీ ప్రచారాన్ని వదులుకుంది. బిజెపి అదనంగా పుంజుకొంది. అదే సమయంలో కాంగ్రెస్ మిత్రపక్షాలైన సిపిఐ, సిపిఐఎంలు, తమ పాపులారిటీ పడిపోగా జాతీయ స్థాయి పార్టీ



హోదాను కోల్పోయాయి. కొవిడ్-19 అధిగమించడానికి గోపూజ, పురాతన వైద్యపద్ధతులు ముందుకు తెచ్చి కేంద్రంలో అధికారంలో ఉన్న పార్టీ మూఢనమ్మకాలను ప్రజల్లో చొప్పించి లౌకికవాదుల మీద దాడిచేయించడం వల్ల లౌకికవాదపార్టీ కాంగ్రెస్‌కు పెద్ద దెబ్బ తలిగింది. కాంగ్రెస్ పార్టీ క్షీణతకు ఇడి,సిబిఐ, ఐ.టి దాడుల ప్రభావంతో కాంగ్రెస్‌వాదులు, నాయకులు తమ ఆస్తులను, అక్రమ సంపాదనపై దాడులు,అరెస్టులు తప్పించుకొనేందుకు ఇతరపార్టీలో చేరారు. దానితో కాంగ్రెస్ పాలితరాష్ట్రాలను అధికారంలో ఉన్నపార్టీ అక్రమంగా లాక్కొని తమ ప్రభుత్వాలను ఏర్పరచడంతో కాంగ్రెస్ మరింత బలహీనపడింది. ఆ బలహీనతల నుండి కాంగ్రెస్‌ను విడిపించే నాయకులు కరవైనారు. రాహుల్ గాంధీ కాంగ్రెస్ నాయకత్వానికి దూరంకావడంతో తిరిగి సోనియా గాంధీ, పాత కాంగ్రెస్ నాయకులే శరణ్యమని మల్లికార్జున ఖార్గేను కాంగ్రెస్‌పార్టీకి అధ్యక్షుడిగా శశిథరూర్‌పై ఆధిక్యం పొం దారు. ఖార్గే నాయకత్వం ఐసియులో ఉన్న కాంగ్రెస్‌ను బయటకుతీసుకురాలేకపోగా పాత నాయకత్వం, హైకమాండే కాంగ్రెస్ నిర్ణయాలు తీసుకోవడంతో రాహుల్ గాంధీ కాంగ్రెస్ పార్టీకి అతీతంగా, విద్వేషరాజకీయాలకు వ్యతిరేకంగా భారత్‌జోడో యాత్రను కన్యాకుమారి నుండి కాశ్మీరు వరకు పాదయాత్రను జరిపి తన ఇమేజ్‌ను వ్యక్తిగతంగానూ, పార్టీ పరంగానూ పెంచుకొన్నారు. ఇదేసమయంలో జరిగిన కొన్నిరాష్ట్రాల ఎన్నికల్లో కాంగ్రెస్ పుంజుకోలేదు. కానీ దేశ ప్రజలలో భారత్ జోడోయాత్రకు పాపులారిటీని సంపాదించగలిగారు. రాహుల్‌గాంధీ కాంగ్రెస్‌కు ప్రజల మద్దతు పెరిగిందనేది కర్ణాటక ఎన్నికల్లో నిరూపించారు. అదే సమయంలో రాహుల్ గాంధీ బిజెపి పన్నిన వలలో చిక్కుకొని అదాని, మోడీల స్నేహాన్ని బయటికి లాగి 10 లక్షల కోట్లు ఇండియా నష్టపోవడం, రెండువేల కోట్లు మోడీ అదాని కంపెనీలకు దోచిపెట్టిందని పార్లమెంటు, లోక్‌సభలలో రాహుల్ గాంధీ లేవనెత్తడంతో రాహుల్ గాంధీ ఎంపి పదవిని, ఇంటిని కోల్పోయేటట్లు బిజెపి చేయడంతో కాంగ్రెస్‌కు, రాహుల్‌కు మరింత సింపతీ పెరిగింది. ఇవి అన్నీ కర్ణాటక ఎన్నికల్లో ప్రభావితం చూపినట్లే 2024 సాధారణ ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ తన సంఖ్యా బలం పెంచుకొనే అవకాశం ఉంటుందని రాజకీయనిపుణులు ఆశపడుతున్నారు. బిజెపి వాస్తవంగా కాంగ్రెస్ ముక్త్ భారత్‌ను అమలు చేస్తూ రాహుల్‌ను లోక్‌సభ నుండి అనర్హుడిని చేసింది. ముందు ముందు కాంగ్రెస్‌మీద బిజెపి ఏ అస్త్రాన్ని ప్రయోగించినా నిలబ డగలదనే బలం ప్రజలు కాంగ్రెస్‌కు ఇస్తున్నారు. లౌకిక రాజకీయాలకు ఇండియాలో కాలం చెల్లిందని, మూఢనమ్మకాలు, అబద్ధప్రచారం ప్రజల ముందుకు తెచ్చి ముచ్చటగా మూడోసారి బిజెపి అధికారాన్ని కోరుకుంటుంది. మూడోసారి బిజెపి నాయకుడెవరు? అనేది స్పష్టత లేదు. కానీ మూడోసారి బిజెపి అధికారానికి రావడమనేది అనుమానమే. కాంగ్రెస్ నాయకత్వంలో యుపిఏ పార్టీలు కలిసి పనిచేస్తాయా? లేదా? కాంగ్రెస్ అంటే భయపడే స్థితి కనుక వస్తే 2024 ఎన్నికల తరువాత యుపిఏ లౌకిక ప్రభుత్వం ఏర్పాటు జరుగుతుంది. ఎన్నికల ముందు వీరి మధ్య సయోధ్య సంభవం కాదు. కనుక కాంగ్రెస్ 120 ఎంపి సీట్లు పొందితే తప్పక సెక్యులర్ ప్రభుత్వం ఏర్పడగలదు. అందుకు ప్రపంచం, అమెరికాలు కూడా ఎదురుచూస్తున్నాయి. అమెరికా గతంలోవలె ఇతర దేశాలలో ప్రభుత్వాలను మార్చేస్థితి కోల్పోయింది. కనుక బిజెపి యుపిఏకాంగ్రెస్‌ల మధ్యపోటీ 2019లో వలె జోష్ కనిపించదు. ఎన్నికల సంఘం నిష్పక్షపాతంమీదే రేపటి భారత్ భవిష్యత్తు, కాంగ్రెస్ ఫ్యూచర్ ఆధారపడి ఉంది. ●

# ప్రమాద ఘంటికలు మోగిస్తున్న పొగాకు వాడకం!

ప్రపంచ మానవాళికి పెనుశాపంగా పరిణమించిన ఈ పొగాకు వాడకం మూలాన ప్రపంచవ్యాప్తంగా యేటా 80 లక్షల మంది మరణించడమే కాదు. వీరిలో 12 లక్షల మంది పరోక్ష ధూమపానం వల్ల కూడా మృత్యువాతపడుతున్నారని ప్రపంచ ఆరోగ్య సంస్థ గణాంకాలు తెలియచేయడంతో వీటి వాడకం ఎంతటి ప్రమాద ఘంటికలు మోగిస్తున్నాయో మనం ఇట్టే ఊహించవచ్చు. మానవాళికి ఇంతటి తీవ్ర నష్టాన్ని భరించలేని నొప్పిని కలుగచేస్తున్న ఈ పొగాకు వాడకానికి కళ్లెం వేయడానికి 1968లో జరిగిన సమావేశంలో ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రతి సంవత్సరం మే 31 తేదీని పొగాకు వ్యతిరేక దినంగా జరుపుకోవాలని నిర్ణయించడం, తద్వారా పొగాకు వాడకం మానవాళికి ఎంతటి నాశనాన్ని కలుగచేస్తుందో తెలియచేసే ఒక హెచ్చరికను తెలియచేయడం ఎంతైనా హర్షణీయం. ముఖ్యంగా ప్రపంచ మానవాళి విలువైన ప్రాణాలను అనంత వాయువుల్లో కలిపివేస్తున్న ఈ పొగాకు విషవాయువులో భాగమైన హుక్కా, చుట్టా, బీడీ, సిగరెట్, ఖైనీ వాడకం మూలాన అవి మన ఆరోగ్యంపై పలు విధాలా దుష్పరిణామాలు చూపుతుండటం అత్యంత ఆందోళనకరమైన విషయం. అంతేకాకుండా పొగాకు వాడకంలో భారతదేశం రెండవస్థానంలో ఉండటం, పొగాకు నుంచి వెలువడే పొగలో 40వేలకుపైగా హానికరమైన రసాయనాలు

బి.మధుసూదనరెడ్డి

ఉండటం, అందులో 70కిపైగా అత్యంత అపాయకరమైన కేన్సర్ కారకాలు ఉండటం మనల్ని ఎంతో గగ్గుర్పాటుకు, ఒకింత భయాందోళనలకు గురిచేస్తుంది అనడంలో ఎలాంటి సందేహం లేదు. అదేవిధంగా పొగాకు వాడకంలో ఒక భాగమైన ధూమ



పానం చేసే వారికే కాకుండా పక్కన ఉండి ఆ పొగపీల్చే వారికి కూడా పెను ప్రమాదం పొంచి ఉండటం తీవ్రంగా ఆలోచించాల్సిన విషయం. ఇంకా చెప్పుకుంటూపోతే ధూమపానం వల్ల వచ్చే కేన్సర్‌లలో ఊపిరితిత్తుల కేన్సర్లు, నోటి కేన్సర్లు, అన్నవాహిక, కడుపు, మూత్రాశయం, మూత్రపిండాల కేన్సర్లు ముఖ్యమైనవిగా ప్రపంచ ఆరోగ్యసంస్థ నిపుణులు నిర్ణయించినసేపథ్యంలో యావత్ ప్రపంచ మానవాళి ఈపొగాకు వాడకం విషయంలో ఎంతటి అప్రమత్తాన్ని పాటించాలో, వాటిని ఎంత దూరం పెట్టి మన విలువైన ఆరోగ్యాలను కాపాడుకోవాలో అంతా మన వివేకంపై ఆధారపడి ఉంటుంది. ఏదిఏమైనా పొగాకులో ఉండే కేన్సర్‌కారక రసాయనాలవల్ల కేవలం ఒకే రకమైన కేన్సర్ వచ్చే ప్రమాదమేగాక 36రకాల కేన్సర్లు సైతం వచ్చే అవకాశాలుపొంచి ఉండడంతో ఈ పొగాకు విషవాయువు ఏ స్థాయిలో మానవాళి ప్రాణాలతో చెలగాటమాడుతుందో మనం ఇట్టే ఊహించవచ్చు. ఏమైనా మనం పొరపాటున కూడా ఈ పొగాకు వాడకానికి అలవాటు పడ్డామంటే మన రోగనిరోధక శక్తి తగ్గడంతోపాటు గుండెపోటు, బ్రెయిన్ స్ట్రోక్, ఊపిరితిత్తుల వ్యాధి, మూత్రపిండాలు చెడిపోవడం, టిబి వ్యాధులు, మధుమేహం, కంటి, వినికిడి సమస్యలు, చిగుర్లకు సంబంధించిన సమస్యలు తలెత్తే అవకాశాలు మెండుగా ఉంటాయి. మనకు ఒకవేళ ఈ పొగాకు వాడకం అలవాటుఉంటే ఎలాగైనా ఈ పొగాకు వాడకానికి గుడ్‌బై చెప్పాల్సిందే. లేదంటే మన అమూల్యమైన ఆరోగ్యాన్ని కోరికోరి మనమే పాడుచేసుకున్న వారమవుతాం. తద్వారా మరణం సంభవించడానికి మనంతకు మనమే రాచబాట ఏర్పరచుకొన్నవారమవుతాం. పొగాకు వాడకానికి చరమగీతం పాడదాం. మన ఆరోగ్యాన్ని, ప్రాణాలను పది కాలాలపాటు కాపాడుకుందాం. ●

# కుక్కల దాడుల నియంత్రణకు చర్యలేవి?

మొన్న అంబర్‌పేట్‌లో, నిన్న కాజీపేటలో వీధికుక్కల దాడులతో చిన్నారులు వణికిపోతున్నారు. ఎప్పుడు ఏవైపు నుంచి కుక్క దూసుకొస్తుందోనని జంకుతున్నారు. తెలంగాణలో వీధి కుక్కల స్వైరవిహారం రోజురోజుకు పెరిగిపోతుంది. ఏదైనా ప్రమాదం జరిగినప్పుడే అధికారులు తూతూ మంత్రంగా స్పందించి వదిలేస్తున్నారు. అంబర్‌పేటలో కుక్కల దాడిలో నాలుగేళ్ల చిన్నారి బలైపోయాడు. ఆ వెంటనే చైతన్యపురిలో మరోనాలుగేళ్ల బాలుడిని కుక్కలు గాయపరిచాయి. నిన్న కాజీపేటలో ఉపాధి కోసం ఉత్తరభారతదేశం నుంచి వచ్చిన కార్మికుడి కుమారుడిపై కుక్కలు దాడి చేసి చంపాయి. ఇలా రోజూ ఏదో ఒక చోట చిన్నారుల ప్రాణాలకు ముప్పు పొంచిఉంది. అధికారులు సరైన ప్రణాళికలు అమలు చేస్తే వీధి కుక్కల నుంచి ఎలాంటి హాని ఉండదు. కానీ ఘటన జరిగిన రెండు మూడు రోజులు మాత్రమే హడావిడి చేసి ఆ తర్వాత గాలికొదిలేస్తే ఇలాంటి సంఘటనలే తలెత్తుతాయని విమర్శలు వస్తున్నాయి. కుక్కల అరుపులతో వీధుల్లో నడవడానికి పలువురు భయాందోళన చెందుతున్నారు. ఏక్షణాన ఏ కుక్క వచ్చి మీదపడుతుందోనన్న బెంగ స్థానికులను కుంగదీస్తోంది. కుక్కల బెడద లేకుండా చూడాలని వారు కోరుతున్నారు. కుక్కలు స్వైర విహారం చేస్తున్నాయి. దీంతో స్థానికులు బెంబేలెత్తిపోతున్నారు. వీటి సంఖ్య రోజురోజుకూ పెరిగిపోవడంతో గ్రామస్తులు హడలిపోతున్నారు. రాత్రి సమయంలో ఒంటరిగా వచ్చిన వాహనదారులపై దాడి చేస్తున్నాయి. పలువురు గాయాలపాలైన సంఘటనలు ఉన్నాయి. పాలు పోసేవారు, పేపర్ బాయ్స్, వాకింగ్‌కు వెళ్లేవారు కుక్కల గుంపు చూసి భయపడిపోతున్నారు. బయటకు రావాలంటేనే భయమేస్తోందని చెబుతున్నారు. అధికారులకు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొన్ని కుక్కలకు చర్మం ఊడిపోయి వ్యాధుల బారినపడుతున్నాయని, ఒక కుక్క నుంచి మరో కుక్కకు వ్యాపించడంతో అవి మనుషులను కరిస్తే ప్రమాదకరమని అంటున్నారు. అధికారులు వాటి నిర్మూలనకు చర్యలు తీసుకోవాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు. పలు గ్రామాల్లో ప్రతిరోజు వీధి కుక్కల వీరవిహారం చేస్తున్నాయి. మొరిగే కుక్క కరవదు అంటారు. కానీ మొరగని కుక్కలే కాదు మొరిగేవి కూడా పిక్కపట్టుకొని పీక్కుతింటున్నాయి. రాత్రి, పగలు అని తేడా లేకుండా వెంటపడి మరీ కరుస్తున్నాయి. పాదచారులనే కాదు ద్విచక్ర వాహనాలపై వెళ్లే వారిని సైతం వదలడం లేదు. శునకాల దెబ్బకు ఇంటి నుండి బయటకు రావాలంటే భయపడే పరిస్థితి అనేక గ్రామాలలో నెలకొని ఉంది. కుక్కల బెడద రోజురోజుకి పెరిగిపోతుంది. పలు గ్రామాల్లో, మండలాల్లో, పట్టణాల్లోని ప్రతి గల్లీలో ప్రతిరోజు వీధి కుక్కలు వీరవిహారం చేస్తున్నాయి. ఒకప్పుడు కుక్కకాటుకి మాన

మోటె చిరంజీవి

వుడి బొడ్డుచుట్టూ ఇంజక్షన్లు వేసేవారు. ప్రస్తుతం ఆ పరిస్థితి లేకపోవడంతో కుక్కకాటు బాధితులు కొంత ఊపిరి పీల్చుకుంటున్నారు. ప్రస్తుతం కుక్కకాటుకి నాలుగైదు ఇంజక్షన్లు వేస్తే సరిపోతుంది. శునకాలు ఘర్షణ పడుతూ ఒక్కొక్కసారి పాదచారులపై కూడా పడుతున్నాయి. కొన్ని సందర్భాల్లో ద్విచక్ర వాహనాలు దారులపై కూడా మరీ వెంటబడి కరుస్తున్నాయి. జంతు పరిరక్షణ చట్టం వల్ల వీధి కుక్కల సంఖ్య పెరిగి వాటి వీర విహారం కూడా పెరిగిపోయింది. గతంలో గ్రామపంచాయతీలు కుక్కల నియంత్రణకు ఏదో ఒక నియంత్రణ చర్యలు చేపట్టేవారు. కానీ ప్రస్తుతం ఏ గ్రామపంచాయతీ కూడా నియంత్రణకు చర్యలు తీసుకోవడం లేదు. కుక్కల సంఖ్య కూడా రోజురోజుకు పెరుగుతూ వాటి బాధితుల సంఖ్య కూడా పెరిగిపోతూనే ఉంది. ఇప్పటికైనా ప్రభుత్వం గ్రామాలలో వీధి కుక్కల నియంత్రణకు వెంటనే చర్యలు తీసుకోవాలి. కొత్త వ్యక్తులు గ్రామాల్లో కనిపిస్తే చాలు పరుగెత్తించి కరవడమే కాక పొలాలకు వెళ్లే రైతులు, వ్యవసాయ కూలీలపై, ఆడుకునే పిల్లలపై మీదపడి గాయపరుస్తున్నాయి. అదే విధంగా సాధు జంతువులైన కోళ్లు, ఆవుదూడలను గాయపరుస్తున్నాయి. ఈ కుక్కల సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్లినా నియంత్రణ చర్యలు చేపట్టడంలో అలసత్వం వహిస్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. కుక్కకాటు వల్ల వచ్చే రేబిస్ వ్యాధితో ప్రతీ సంవత్సరం సుమారు 55వేల మంది మరణిస్తున్నారని ప్రపంచ ఆరోగ్యసంస్థచెబుతోంది. ఆసియా, ఆఫ్రికాల్లో కుక్కకాటుకు సంబంధించిన కేసులు ఎక్కువగా కనిపిస్తాయి. భారతదేశంలో దాదాపు 30 నుంచి 60 శాతం రేబిస్ కేసులు, మరణాలు 15ఏళ్లలోపు పిల్లల్లోనే కనిపిస్తున్నాయి. కుక్కకాటు కేసుల్లో చాలావరకు అభద్రతాభావం కారణంగా జరుగుతాయి. ప్రతి కుక్క కొంతప్రాంతాన్ని తనదిగా భావిస్తుంది. ఇప్పుడు ఓవైపు మానవ జనాభా పెరిగిపోతుంది. మరోవైపు కుక్కలసంఖ్య కూడా వేగంగా పెరుగుతోంది. ఇలాంటి పరిస్థితుల్లో కుక్కలు తమదిగా భావించే ప్రాంత విస్తీర్ణం తగ్గిపోతోంది. దీంతో వాటిలో



అభద్రతాభావం పెరుగుతుంది. మానవులు, తమ ప్రాంతాన్ని ఆక్రమిస్తున్నారని వాటికి అనిపిస్తుంది. అలాంటి సందర్భంలో అవి దూకుడుగా ప్రవర్తిస్తా యి. కొన్నిసార్లు ప్రజల్ని భయపెట్టడానికి ప్రయత్నిస్తాయి. కుక్కలు మొరిగినప్పుడు పరుగెడితే అవి కరిచే ప్రయత్నం చేస్తాయి. అంతేకాకుండా ఉష్ణోగ్రతలు పెరగడం, తిండి దొరక్కపోవడం, పెద్ద శబ్దాలు, ప్రకాశవంతమైన లైట్లు కారణంగా కూడా వీధుల్లో ఉండే కుక్కలు దూకుడుగా ప్రవర్తిస్తాయి. పెంపుడు కుక్కలు, వీధి కుక్కలు కరవడంతో తేడాలను చూస్తే సాధారణంగా పెంపుడు కుక్కలకు తప్పుచేశామని గ్రహించే గుణం ఉంటుంది. అందుకే ఒకసారి కరవగానే అవివెనక్కితగ్గుతాయి. అదే వీధికుక్కలు ఇలా ఉండవు. వాటికి వేటాడే గుణంఉంటుంది. పెంపుడు కుక్కలకు వ్యాక్సిన్లు ఇప్పిస్తారు. కానీ వీధికుక్కలకు ఎలాంటి టీకాలువేయరు. కాబట్టి వీధి కుక్కలు కరిస్తే రేబిస్ వ్యాధివచ్చే అవకాశం చాలా ఎక్కువ. రేబిస్‌లో రెండు రకాలు ఉంటాయి. మొదటిది డంబ్ రేబిస్, ఇది సోకితే కుక్క శరీరంలోని నరాలు బలహీనమవుతాయి. అది కదల్లేక ఎప్పుడూ ఒక దగ్గరే కూర్చొని ఉంటుంది. తర్వాత పక్షవాతంతో నాలుగురోజుల్లోనే చనిపోతుంది. రెండోది ఫ్యూరియస్ రేబిస్. ఇది సోకితే కుక్క మరణించడానికి పదిరోజులు పడుతుంది. ఈ సమయంలో అది మరింతగా కోపంగా, దూకుడుగా మారుతుంది. లాలాజలం మింగలేకపోతుంది. గొంతులోని నరాలు పక్షవాతానికి గురవుతాయి. కుక్క కరిచినప్పుడు ప్రథమ చికిత్సలో భాగంగా మొదటగాయాన్ని కనీసం పదినిమిషాల పాటు శుభ్రంగా కడగాలి. తర్వాత బీటాడిన్ క్రీమ్ రాయాలి. సాధారణంగా పెంపుడు కుక్కలకు టీకాలు ఇస్తారు కాబట్టి రేబిస్ వచ్చే ప్రమాదం ఉండదు. అందుకే దాన్నొక మామూలు గాయం లాగే పరిగణించాలి. ఒకవేళ వీధికుక్క కరిస్తే దాన్ని తప్పకుండా గమనించాలి. అది మరణిస్తే ఖచ్చితంగా యాంటీ రేబిస్ ఇంజెక్షన్ తీసుకోవాలి. తర్వాత పది రోజులపాటు వైద్యుల పర్యవేక్షణను కొనసాగిస్తుండాలి. కుక్క కరిచిన రోజుతోపాటు మూడో రోజు, ఏడోరోజు, పధ్నాలుగో రోజు, 28వ రోజు ఇలా మొత్తం అయిదు ఇంజెక్షన్లు తీసుకోవాలని డాక్టర్లు చెబుతున్నారు. యాంటీ రేబిస్ ఇంజెక్షన్‌కు ముందు కంటే 'ఇమ్యునోగ్లోబులిన్' అనే మరోఇంజెక్షన్ కూడా ఇస్తారు. ప్రభుత్వాస్పత్రుల్లో దీన్ని ఉచితంగా అందచేస్తారు. కుక్కలు బయటికి రాకుండా, దాడి చేయకుండా ఉండాలంటే ఎవరు సాదే కుక్కను వారే జాగ్రత్తగా సమయానికి తిండిపెట్టి, వాటి ఆలనాపాలనా చూసుకున్నట్లయితే ఎటువంటిహాని జరగదు. అలాకాకుండా వాటికి సరిగ్గా తిండిపెట్టక, రోడ్లపై మీదకు వదిలిస్తే అవి ఇతరులపై దాడి చేస్తాయి. కుక్కలను పెంచుకునేవారందరూ వాటిని రోడ్లమీదకు వదలకుండా చూస్తే కుక్కల్ని కట్టడి చేయవచ్చు. వీధి కుక్కల సంఖ్య పెరగకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. ●





# విశాఖ లీగల్ మెట్రోలజీ కేంద్ర సలహా కమిటీ సభ్యులుగా హరిబాబు

విశాఖపట్నం, మే 24, ప్రభాతవార్త

విశాఖపట్నం లీగల్ మెట్రోలజీ కేంద్ర సలహా కమిటీ సభ్యులుగా హరిబాబు కేంద్ర ప్రభుత్వ లీగల్ మెట్రోలజీ రూల్స్ 2011 చట్టం అమలుచేయడానికి ఏర్పాటుచేసిన కేంద్ర కమిటీ మెంబెర్‌గా డాక్టర్ చదలవాడ హరిబాబుకి సబ్బారాజు చక్రపాణికి స్థానం లభించడం పట్ల సిసిఐ ఆంధ్రప్రదేశ్ చాప్టర్ ప్రసిడెంట్ ఏ.గోవిందరావు, బుధవారం ఒక హోటల్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి హర్షం వ్యక్తం చేశారు. ఉప్పటికి హరిబాబు సిసిఐ జాతీయ ప్రెసిడెంట్‌గా బిఎష్ఐ మెంబర్‌గా ఉన్నారని తెలుగు వారికి జాతీయ సలహా కమిటీలో చోటు దక్కడం అభినందనీయమని అన్నారు. వైజాగ్ సీసీఐ చాప్టర్ అధ్యక్షులు ముత్యాల బాలాజీ మాట్లాడుతూ ఈ కమిటీ సూచనలు మేరకు రూల్స్ అమలు చేయడం జరుగుతుందని సామాన్య వినియోగదారులకు ఈ 2011 చట్టం చాలా ఉపయోగకరం ఉంటుంది అన్నారు. ఈ సమావేశంలో స్టేట్ పిఆర్ఓ హెచ్ ఎస్ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# రెవెన్యూ లోటు భర్తీని సాధించిన సీఎం జగన్

## -రూ. 10.461 కోట్ల రెవెన్యూ లోటును విడుదల చేసిన కేంద్ర ప్రభుత్వం

## ఎంపీ విజయసాయిరెడ్డి

విశాఖపట్నం, మే 24, ప్రభాతవార్త



రాష్ట్ర విభజన చట్టంలోని ముఖ్యమైన హామీ అయిన 2014-15 ఆర్థిక ఏడాది రెవెన్యూ లోటు భర్తీని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి సాధించారని రాజ్యసభ సభ్యులు, వైఎస్ఆర్‌సీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి విజయసాయిరెడ్డి అన్నారు. కేంద్ర ప్రభుత్వంలో భాగస్వామిగా ఉండి కూడా గత చంద్రబాబు సర్కారు తేలేకపోయిందన్నారు. సీఎం జగన్మోహన్‌రెడ్డి కేంద్రానికి చేసిన విజ్ఞప్తులుకు కేంద్రం సానుకూలంగా స్పందించి రూ. 10,461కోట్ల రెవెన్యూ లోటును విడుదల చేసిందని చెప్పారు. సోషల్ మీడియా వేదికగా బుధవారం ఆయన పలు అంశాలు స్పందించారు.

**జనరంజకంగా సాగుతున్న జగన్ పాలన:**

రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం ఎన్ని ఇబ్బందులు మిగతా 7లో

# కేంద్రం మెడలు వంచుతానని చెప్పి ఢిల్లీ వెళ్ళినప్పుడల్లా సీఎం జగన్ తల ఎత్తడం లేదు

## మహానాడు పోస్టర్ ఆవిష్కరణ : మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావు

విశాఖపట్నం, మే 24, ప్రభాతవార్త

కేంద్రం మెడలు వంచుతానని చెప్పి ఢిల్లీ వెళ్ళి నప్పుడల్లా ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి దించిన తల ఎత్తడం లేదని ఉత్తర నియోజకవర్గం ఎమ్మెల్యే, మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావు ఎద్దేవా చేశారు. రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా జగన్‌మోహన్‌రెడ్డి అధికారం చేపట్టిన నాలుగు ఏళ్లలో అనేక అభివృద్ధి చేశారని వైసీపీ నేతలు గొప్పలు చెబుతున్నారని అధికారంలోకి విచ్చ ఇప్పటి వరకు ఏమి చేయకుండా ప్రత్యేక హోదా, పోలవరం, విశాఖ రైల్వే జోన్ పక్కన పెట్టి నవరత్నాలని అమలు చేస్తున్నారని అన్నారు. బుధవారం జిల్లా టిడిపి కార్యాలయంలో ఆయన మహానాడు పోస్టర్ ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యోగులు సీపీయస్ మీద ఎమ్మెల్యేలను కలిసి వినతి ప త్రం ఇస్తున్నారని అయితే ముఖ్యమంత్రిని కలిసే అవకాశం ఇవ్వకుండా 12 డిమాండ్‌లు పెట్టారని తెలిపారు. ఉద్యోగులు ఆడుక్కునే పరిస్థితి దాపురించిందన్నారు. సంపూర్ణ మాధ్యపాన నిషేధంపై మాట తప్పి కల్తీ సారా, జే బ్రాండ్ మద్యం ద్వారా వేల కోట్ల రూపాయలను సంపాదిస్తూ 81మంది ప్రాణాలు కోల్పోయేలా చేశారన్నారు. ఎన్నికల మిగతా 7లో



# అనకాపల్లి నూకాంబిక అమ్మవారిని దర్శించుకున్న మంత్రి అమర్నాథ్




7లో

# విశాఖలో రిజర్వ్ ఇన్స్పెక్టర్ల బదిలీలు

విశాఖ క్రైమ్, మే 24, ప్రభాతవార్త



విశాఖ నగర పోలీస్ కమిషనరేట్ పరిధిలో విధులు నిర్వహిస్తున్న ఏడుగురు రిజర్వ్ ఇన్స్పెక్టర్లను బదిలీ చేస్తూ పోలీస్ కమిషనర్ త్రివిక్రమ వర్మ బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. అడ్మిన్‌గా ఉన్న బురడా సీతారామును వెల్ఫేర్ విభాగానికి, సీ.ఎస్.డబ్ల్యూలో ఉన్న టి.రమేష్ ని సీటీసీకి, వెల్ఫేర్ విభాగంలో ఉన్న కె.రవి కుమార్‌ను సీ.ఎస్.డబ్ల్యూకు, హోమ్‌గార్డ్స్ ఆర్.ఐగా ఉన్న టి.భగవాన్‌ను అడ్మిన్ ఆర్.ఐ గాను, సీటీసీలో ఉన్న స్వర్ణలతను హోమ్ గార్డ్స్ ఆర్.ఐ గాను. ఎమ్.టి.ఓ లో ఉన్న వెంకటేశంను క్యూ.ఎమ్‌కి, అక్కడ ఉన్న శ్రీనివాసరావును ఎమ్.టి.ఓకి బదిలీ చేశారు.

# బంగారం కొనుగోళ్లు భారీగా పెరిగితే డాలర్ ప్రాధాన్యం కోల్పోతుందనుకోవడం సరైన అంచనా కాదేమో



విశాఖపట్నం, మే 24 ప్రభాతవార్త

'అంతరాజతీయ డబ్బు సంబంధిత వ్యవహారాల్లో నిన్న మొన్నటి వరకూ తిరుగులేని రాజైన అమిరికా డాలర్ నెమ్మదిగా తన పట్టు కోల్పోతున్నట్టు కినిపిస్తోంది. 2022 మార్చి నాటికి ప్రపంచ వ్యాప్తంగా పలు దేశాల సెంట్రల్ (కేంద్రీయ) బ్యాంకులు పాత ఆనవాయాతీకి విరుద్ధంగా డాలర్లకు బదులు తమ బంగారం నిల్వలను విపరీతంగా పెంచుకుంటున్నాయి. ఒక్క 2022 సంవత్స రంలోనే ఈ సెంట్రల్ బ్యాంకులు తమ ఖజానాలకు అదనంగా 1126 టన్నుల బంగారాన్ని కొని తరలించాయి. 1950 తర్వాత ఇంత మొత్తంలో బంగారం కొనుగోళ్లు చేయడం ఇదే మొదటిసారి. ఇంతకన్నా మరో ఆశ్చర్యకర విషయం ఏమంటే అనేక దేశాలు తమ మధ్య వాణిజ్యాన్ని, పెట్టుబడులను మిగతా 7లో

# ప్రభుత్వం ప్రజలకు మధ్య సారధులు వాలంటీర్లు అంటున్న ముత్తంశెట్టి




7లో

# సక్రమంగా విధులు నిర్వహించకుంటే ఛార్జ్ మెమోలే

## - ప్రజలకు మరింత మెరుగైన సేవలందించండి

## - కంచరపాలెం పోలీస్ స్టేషన్‌ను సందర్శించిన సీపీ త్రివిక్రమ వర్మ


6లో




# నేడు అల్లం అప్పారావు అంత్యక్రియలు



విశాఖపట్నం, మే 24, ప్రభాతవార్త

హైదరాబాద్ నుంచి విశాఖపట్నంకు ఉదయం 10 గంటలకు అల్లం అప్పారావు భౌతికకాయం చేరుకుంటుంది. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల మధ్య విశాఖపట్నంలోని లాసన్స్ బే కాలనీలోని పోస్టాఫీసు రోడ్డులో సందర్శకుల కోసం ఉంచుతారు. అనంతరం ఇంట్లో మధ్యాహ్నం 2 నుంచి 3 గంటల మధ్య ఉంచుతారు. అనంతరం 3 గంటలకు జ్ఞానాపురం చావులమదం వద్ద శ్మశానవాటికకు బయలుదేరుతుంది. మధ్యాహ్నం 3.40 నిమిషాలకు దహనం ఈ కార్యక్రమాన్ని కుటుంబ సభ్యులు వెల్లడించారు.

# భూకబ్జాలపై ఉమ్మడి విచారణకు సిద్ధమా

## గవర కార్పొరేషన్ చైర్మన్ బొడ్డేడు ప్రసాదు



అనకాపల్లి, మే 24, ప్రభాతవార్త

దొంగే దొంగ అన్నట్టు ఉంది అనకాపల్లి మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ తీరు అని వైసీపీ నాయకులు రాష్ట్ర గవరకార్పొరేషన్ చైర్మన్ బొడ్డేడ ప్రసాద్ విమర్శించారు. బుధవారం స్థానిక విజయారెసిడెన్సి ఆవరణలో విలేకరుల సమావేశం నిర్వహించారు. బయ్యావరం భూములు విషయంలో మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ చేసిన అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు అసలైన భూముల దొంగ పీలా గోవింద సత్యనారాయణనే అని ఘాటు వ్యాఖ్యలు చేశారు. బయ్యావరం భూములతో పాటు దేవిపురం, పెందుర్తి ముదపాక గుర్రంపాలెం, నామవరం, ఆనందపురం, ప్రాంతంలో ఉన్న సుమారు వెయ్యి ఎకరాలు బంజారు డి పట్టా భూములపై న్యాయ విచారనకి మేము సిద్ధం నువ్వు సిద్ధం అని మాజీ ఎమ్మెల్యే పీలా గోవిందసత్యనారాయణకు ఈ సందర్భంగా సవాల్ విసిరారు. ఎవరు తప్పులు చేసారో ఎవరో భూకబ్జాలకు పాల్పడ్డరో న్యాయ విచారణలో తెలుతుందన్నారు. తాము ఏ తప్పు చేయలేదని బయ్యావరం ప్రాంతంలో ఎలాంటి బినామీలతో భూములతో భూములు కబ్జా చేయలేదని బయ య్యవరం ప్రాంతంలో ఎలాంటి మిగతా 7లో

# ఫుల్ కౌంట్‌తో దొరికారు..!

## - పేకాట డెన్‌పై టాస్క్‌ఫోర్స్ పోలీసుల దాడి

## - గజదొంగ వెంకటేష్ నిర్వాహణలో అర్ధరాత్రి జూదం

## - 20 మంది అరెస్ట్... రూ. 1,01,190లు స్వాధీనం


6లో

## ఏయూ కెవి గోపాలస్వామి ఆడిటోరియం సందర్శించిన నటుడు ఆర్ నారాయణమూర్తి

విశాఖపట్నం, మే 24, ప్రభాతవార్త



ఏయూ ని ప్రముఖ సినీ నటుడు దర్శకుడు ఆర్.నారాయణమూర్తి వంంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఏయూ వీసీ ఆచార్య పివిజిడి ప్రసాదరెడ్డి తో మర్యాద పూర్వకంగా భేటీ అయ్యారు అనంతరం ఏయూ అభివృద్ధ చేస్తున్న కె వి గోపాలస్వామి ఆరుబయట రంగస్థలాన్ని సందర్శించారు. చారిత్రక ప్రాధాన్యత కలిగిన ఈ ఓపెన్ ఎయిర్ ఆడిటోరియంను పూర్తిస్థాయిలో ఆధునీకరించి తీరిచ దిద్దుతున్న విధానాన్ని ప్రత్యక్షంగా పరిశీలించారు. కళలకు నాటక రంగాన్ని పెద్దపీట వేసే విధంగా ఆంధ్రవిశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య పివిజిడి ప్రసాదరెడ్డి పనిచేస్తున్నారు. ఏయూ పేరును తీసుకువచ్చే విధంగా అధికారులు చేస్తున్న కృషిని మనస్ఫూర్తిగా అభినందించారు. కార్యక్రమంలో ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య వి కృష్ణమోహన్ అంబేద్కర్ చైర్ ప్రొఫెసర్ ఆచార్య ఎం జెమ్స్ స్టీఫెన్‌లు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే గొల్లకు తమలపాకు సాగురైతుల సమస్యలు



పాయకరావుపేట రూరల్, మే 24 ప్రభాతవార్త

పాయకరావుపేట మండలం సత్యవరం గ్రామంలో బుధవారం ఎమ్మెల్యే గొల్ల బాబూరావు ఆధ్వర్యంలో గడప గడపకు మనప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. గడప గడపకు వెళ్ళి ప్రభుత్వ పథకాలు సక్రమంగా అందుతున్నాయో లేదో లబ్ధిదారులను స్వయంగా అడిగితెలుసుకున్నారు. సత్యవరం గ్రామంలో అనేకమంది రైతాంగం తమలపాకు తోటలసాగు ఆధారంగా జీవనోపాధి గడుపుకుంటున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో తమలపాకు తోటలకు చీడపీడతెగుళ్ళసోకి తోటలు నాశనమైపోతున్నాయని తోటలమీదే ఆధారపడి బ్రతుకుతున్న రైతాంగం పరిస్థితి అగమ్యగోచరంగా ఉన్నట్లు రైతులు ఎమ్మెల్యే గొల్ల బాబూరావుకు తమ సమస్యలు తెలియచేసి ఆదుకోవాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో విశాఖ, అనకాపల్లి ఉమ్మడిజిల్లాల వ్యవసాయసలహా మండలికమిటీ చైర్మన్ చిక్కాల రామారావు, జెడ్పీటిసి లంకసూరిబాబు, పేటమండలపార్టీఅధ్యక్షులు ధనిశెట్టిబాబూరావు, జగతాశ్రీను. కేశనకుర్తి సత్తిబాబు తదితరులు ఉన్నారు.

## ఎన్టీపిసి సింహాద్రి ఆధ్వర్యంలో పండ్ల మొక్కలు పంపిణీ

పరవాడ,మే23, ప్రభాతవార్త



రైతులు తమ పొలాల్లో పండ్లమొక్కలు వేయడానికి మంచి నాణ్యమైన మొక్కలు పంపిణీ చేయనున్నామని ఎన్టీపిసి జిజియం సంజయ్‌కుమార్ సిన్హా అన్నారు. ఎన్టీపిసి సింహాద్రిలో జరిగిన ఒక కార్యక్రమంలో ముత్యాలమ్మపాలెం సర్పంచ్ చింతకాయాల సుజాత ముత్యాలు, జివియంసి కార్పొరేటర్ సూర్యకుమారిలకు కొబ్బరి, జామ,మామిడి, సపోటా,గులాబిజాయ,తదిత మొక్కలను పంపిణీ చేసారు. ఈకార్యక్రమంలో ఎన్టీపిసి ఇడి డిపార్టుమెంటు ఎజియం దశరధ,తదితరులు పాల్గొన్నారు.

## వాలెంటీర్లకు అవార్డులు అందజేత



పరవాడ,మే24, ప్రభాతవార్త

వాలెంటీర్లు గొప్ప సేవకులని పెందుర్తి ఎమ్మెల్యే అదీప్‌రాజ్ అన్నారు. బుధవారం మండలంలో ఆవార్డులు పొందిన వాలెంటీర్లకు ఆవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఆవార్డులు పొందిన వాలెంటీర్లకు ఎమ్మెల్యే అదీప్ రాజ్ శాలువాలు కప్పి ప్రశంశాపత్రాలు, షీల్డులు,అందజేసారు. ఈకార్యక్రమంలో ఎంపిపి పైల వెంకటపద్మలక్ష్మి శ్రీనివాస్, జెడ్‌పిటిసి పైల సన్యాసిరాజు,వెన్నలపాలెం సర్పంచ్ వెన్నల అప్పారావు, ఎండిఓ హేమసుందరరావు, పంచాయితీ కార్యదర్శి వరలక్ష్మి, పలువురు వైసిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పాడేరు శ్రీ మోదకొండమ్మ అమ్మవారికి నైవేద్యం సమర్పించిన

### పాడేరు వ్యాపారి బూరెడ్డి నాగేశ్వరరావు

పాడేరు,మే 24,ప్రభాతవార్త



ఉత్తరాంధ్ర జిల్లాల ఆరాధ్య దేవత,మన్య ప్రజల ఇలవేల్పు పాడేరు శ్రీ మోదకొండమ్మ తల్లి అమ్మవారికి పాడేరు పట్టణ ప్రముఖ వ్యాపారి బూరెడ్డి నాగేశ్వరరావు వివిద రకాల స్వీట్లతో పండ్లతో నైవేద్యం సమర్పించారు.పాడేరు పట్టణ వ్యాపారి బూరెడ్డి నాగేశ్వరరావు గత 18 సంవత్సరాలుగా పాడేరు శ్రీ మోదకొండమ్మఅమ్మవారికి అమ్మవారి ఉత్సవాలు జరిగిన మరు వారంలో అమ్మవారికి నైవేద్యం పెడుతూ వస్తున్నారు.ఇందులో భాగంగా అమ్మవారికి నైవేద్యం పెట్టడానికి వ్యాపారి ఇంటి నుంచి ఊరేగింపుగా అమ్మవారి ఆలయం వరకూ కుటుంబ సమేతంగా వచ్చి అమ్మవారి పేరటి ప్రత్యేక పూజలు నిర్వహించి నైవేధ్యాన్ని పెట్టారు.ఈ కార్యక్రమంలో అమ్మవారి ఆలయ కమిటీ గౌరవ అధ్యక్షులు ఎపి మెడికల్ కౌన్సిల్ మెంబర్ డాక్టర్ తమర్భ నరసింగరావు,ఆలయ కమిటీ ప్రధానకార్యదర్శి కొట్టగుళ్లి సింహాచలంనాయుడు,బూరెడ్డి నాగేశ్వరరావు కుటుంబ సభ్యులు బూరెడ్డి కృష్ణారావు,కొండలరావు,అన్నదాన ట్రస్ట్ ప్రతినిధులు శివరాత్రి శ్రీనివాస్‌కుమార్,ఉప్పల వెంకటరత్నం,వెయ్యాకులు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



## ఉపాధిహామీ పనులు తనిఖీ : ఎండ జాగ్రత్తలను పాటించాలి : ఏపిఓ సురేష్‌కుమార్

రాజవొమ్మంగి, మే 24, ప్రభాతవార్త



ఎండ బారినపడకుండా కొలతలు ప్రకారం ఉపాధిహామీ పనులను చేసుకొని దినసరి వేతనం రూ.272లు లబ్ధిని పొందాలని రాజవొమ్మంగి మండల ఉపాధిహామీ ఏపిఓ సురేష్‌కుమార్ వేతనదారులకు సూచించారు. బుధవారం మండలంలో సూరంపాలెం, దాకరాయి, యస్.వణకరాయి గ్రామాల్లో జరుగుతున్న ఉపాధిహామీ పథక పనులను పరిశీలించి మస్తర్లను చూసారు. అప్పన్నపాలెం గ్రామంలో ఉపాధిహామీ పథకంలో 90 రోజులు పనిదినాలతో ప్రభుత్వ పథకంలో నిర్మించుకున్న ఇంటిని చూసారు. లోదొడ్డి గ్రామంలో ఒక వేతనదారుడు వందరోజులు పనిదినాలను పూర్తి చేసుకున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో టిఏలు శ్రీనివాస్‌రెడ్డి, తులసి తేజస్విని, ఫీల్డ్అసిస్టెంట్ సోముల వెంకటేష్, మేట్లు, వేతనదారులు పాల్గొన్నారు.

## రైతుల్ని ఇబ్బంది పెడితే సహించేది లేదు

### అధికార పార్టీ నేతలపై ఎంపీ జీవిఎల్ ఆగ్రహం

విశాఖపట్నం, మే 24, ప్రభాతవార్త



రైతుల్ని ఇబ్బంది పెడితే సహించేది లేదని రాజ్యసభ సభ్యులు జీవీఎల్ నరసింమారావు అధికార పార్టీ నేతల్ని హెచ్చరించారు రెవెన్యూ రికార్డుల్ని తారుమారు చేసి తరాలకుగా జాము సాగు చేస్తున్న భూముల్నినేతల అక్రమించే ప్రయత్నం చేస్తున్నారని స్థానిక వైసీపీ నేతలపై భీమిలి మండలం నారాయణరాజు పేట రైతులు జీవీఎల్ కు ఫిర్యాదు చేశారు. అనేక రఅక్రమాలకు పాల్పండుతూ రెవెన్యూ అధికారులతో కుమ్మకైవు తున్నారంటూ అధికార పార్టీ నేతలపై వారంతా అగ్రమం వ్యక్తం చేశారు. తరాలుగా తామునుభవిస్తున్న భూముల్ని అక్రమించుకుంటూ తమను తవ్ర అన్యాయానికి గురి చేస్తున్నారని రైతులు జీవీఎల్ ఎదుట వాపోయారు తమ అజ్ఞానాన్ని నిస్సహాయతను ఆసరాగా చేసుకుని మోసం చేస్తున్న వైసీపీ నేతలకు రెవెన్యూ అధికారులు కూడా సహకరించడమేంటంటూ కన్నీటి పర్యంతమయ్యారు. జీవీఎల్ స్పందిస్తూ రైతులకు తీవ్ర అన్యాయం జరిగిన విషయం స్పష్టం తెలుస్తుందని తాను వెంటనే సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో భీమిలి బీజేపీ కోఆర్డినేటర్ రామానాయుడు పార్టీ యువమోర్చా జాతీయ కార్యవర్గ సభ్యుడు వంశీ యాదవ్, రవికుమార్ స్థానిక పార్టీ నేతలు తదితరులు పాల్గొన్నారు.

## 30న గురుకులం బోధనేత సిబ్బందికి బదిలీల కౌన్సెలింగ్ : ఐటిడిఏ పిఓ వి.అభిషేక్

పాడేరు, మే 24, ప్రభాతవార్త

గురుకులం విద్యా సంస్థలలో విధులు నిర్వహిస్తున్న బోధనేతర సిబ్బందికి బదిలీలకు ఈనెల 23వ తేదీ నుండి 25వ తేదీ సాయంత్రం 5 గంటల లోపు గిరిజన సంక్షేమ ఉప సంచాలకులు కార్యాలయానికి దరఖాస్తు చేయాలని ఐటిడిఏ పి.ఓ, వి.అభిషేక్ బుధవారం ఒక ప్రకటనలో వెల్లడించారు. విశాఖపట్నం జిల్లా, అనకాపల్లి, అల్లూరి సీతారామ రాజు జిల్లా పరిధిలో విధులు నిర్వహిస్తూ ఏప్రిల్ 30 నాటికి రెండు సంవత్సరాలు సర్వీసు పూర్తి చేసుకున్న బోధనేతర సిబ్బంది బదిలీకి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఏప్రిల్ 30 నాటికి 5సంవత్సరాలు పూర్తి చేసుకున్న సిబ్బందికి తప్పనిసరిగా బదిలీ చేయడం జరుగుతుందన్నారు. ఈనెల 26వ తేదీన తాత్కాలిక మెరిట్ జాబితాను ప్రచురిస్తామన్నారు. 27వ తేదీన అభ్యంతరాలు స్వీకరిస్తారని, 29వ తేదీన తదుపరి జాబితా ప్రకటించడం జరుగుతుంద న్నారు.30న ఐటిడిఏ సమావేశ మందిరంలో బదిలీలకు కౌన్సిలింగ్ చేయడం జరుగుతుందని పేర్కొన్నారు.

## రంపచోడవరం జెఏసి నాయకులు అక్రమ అరెస్టు ఆపాలి

### హంతకుడి కోసం ఆదివాసులను నిర్భందిస్తారా? ఎఎస్సార్ జిల్లా ఆంధ్రప్రదేశ్ ఆదివాసీ జాయింట్ యాక్షన్ కమిటీ

పాడేరు, మే 24,ప్రభాతవార్త

అల్లూరి జిల్లా రంపచోడవరం ఏజెన్సీ కేంద్రంగా అనంతబాబు కొనసాగిస్తున్న అరాచకాలు ఇకనుంచి సాగనివ్వబోమని, హంతకుడి అభినందనసభను అడ్డుకున్నరన్న నేపంతో అరెస్టు చేసిన జెఏసి నాయకులను బేషరతుగా విడుదల చేయాలనీ ఎఎస్సార్ జిల్లా ఆంధ్రప్రదేశ్ ఆదివాసీ జాయింట్ యాక్షన్ కమిటి ఆదివాసి జెఏసి రాష్ట్ర ప్రచార కార్యదర్శి కిల్లు గంగన్న పడాల్, జెఏసి రాష్ట్ర సలహాదారులు రొబ్బా నాగభూషణం రాజు, ఎఎస్సార్ జిల్లా కన్వీనర్ రామారావు దొర, పలాసి కృష్ణ రావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముఖి శేషాద్రి, శ్రీనివాస్ పడాల్, సోమేలి సింహాచలం, రాష్ట్ర కార్యదర్శి సోనాయి గంగరాజు, శెట్టి శాంతి కుమారి, రెగం సూర్యనారాయణ, కుర్తాడి రామారావు, పాడేరు మండల కన్వీనర్ వనుగు దేముడు బుధవారం విడుదల చేసిన ప్రకటనలో డిమాండ్ చేశారు. దొంగ ఎస్టీ సర్టిఫికెట్‌తో ఆదివాసులకు దక్కవలసిన రాజకీయ పదవులు అనుభవించడమే కాకుండా, ఒక దళిత యువకుడి హత్యకేసులో జైలు జీవితం గడిపిన ప్రధాన నిందితుడిని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టి సమర్ధిం చడం విడ్డురంగా ఉందన్నారు. బెయిల్‌పై బయటకువచ్చి తన అక్రమ వ్యాపార సామ్రాజ్యాన్ని విస్తరించ డానికి రాజకీయంగా వాడుకుంటున్నా అనంతబాబుని ఆ పార్టి సమర్ధిస్తూ వస్తుందని ఇది దారుణ మన్నారు. అంతేకాకుండా ప్రభుత్వ లాంచనాలతో అభినందన సభలు ఏర్పాటు చేయడం ఏమిటని జేఏసి ప్రశ్నించారు. అక్రమ మైనింగ్, గంజాయి వంటివి అక్రమ వ్యాపారాలు కొనసాగిస్తున్నట్టు ఆరోపణలు ఎదుర్కొంటున్న అనంతాబాబు ఎఎస్సార్ పదవిని అడ్డం పెట్టుకుని ఏజేన్సీని సాశించాలని చూస్తున్నాడని, ఇకపై ఇతగాడి అక్రమ దందాలు ఆదివాసి జెఏసి సగానివ్వబోదని, జెఏసి నాయకులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి జెఏసి రాష్ట్ర ప్రచార కార్యదర్శి కిల్లు గంగన్న పడాల్, జెఏసి రాష్ట్ర సలహాదారులు రొబ్బ నాగభూషణం రాజు, ఎఎస్సార్ జిల్లా కన్వీనర్ రామారావు దొర, పలాసి కృష్ణరావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముఖి శేషాద్రి, శ్రీనివాస్ పడాల్, సోమేలి సింహాచలం, రాష్ట్ర కార్యదర్శి సోనాయి గంగరాజు, శెట్టి శాంతి కుమారి, రెగం సూర్యనారాయణ, కుర్తాడి రామారావు, పాడేరు మండల కన్వీనర్ వనుగు దేముడులు పాల్గొన్నారు.

## ఫుల్ కౌంట్‌తో దొరికారు..!

(విశాఖ క్రైమ్ -ప్రభాతవార్త)

విశాఖ నగరంలో గత కొన్ని రోజులుగా వరుసగా పేకాట స్థావరాలపై దృష్టి సారించి కొరడా ఝుళిపిస్తున్న సిటీ టాస్క్ ఫోర్స్ పోలీసులు తాజాగా ఓ గజ దొంగ నిర్వహణలో నడుస్తున్న పేకాట స్థావరంపై మెరుపు దాడి చేశారు. పోలీస్ కమిషనర్ త్రివిక్రమ వర్మ ఆదేశాల మేరకు టాస్క్ ఫోర్స్ ఏసిపి త్రినాధరావు ఆధ్వర్యంలో సీటీఎస్ సిబ్బంది ఎయిర్పోర్ట్ పీఎస్ పరిధిలో ఎఫ్ బ్లాక్, శాంతి నగర్, గర్గమ్మ ఆలయం వెనుక కొండ వద్ద పేకాట డెన్ పై మంగళవారం అర్ధరాత్రి దాడి చేశారు. ఈ మేరకు అక్కడ పేకాట ఆడుతున్న ప్రధాన నిందితుడు గజ దొంగ వెంకటేష్‌తో పాటుగా మరో 19 మందిని అదుపులోకి తీసుకొన్నారు. వారి నుండి రూ.1,01,190లు, ఆటో, ఆరు బైకులు, 22 సెల్ ఫోన్లు, ప్లేయింగ్ కార్డులను స్వాధీనం చేసుకొన్నారు. తదుపరి విచారణ నిమిత్తం నిందితులను ఎయిర్పోర్ట్ పోలీసులకు అప్పగించారు. పలు చోరీ కేసుల్లో నేరస్తుడైన వెంకటేష్ అర్ధరాత్రుళ్లు కొండ వాలు ప్రాంతాల్లో పేకాట డెన్‌లను ఏర్పాటు చేసి జూదం ఆడిస్తున్నట్టు పోలీసుల దర్యాప్తులో తేలింది.

## సక్రమంగా విధులు నిర్వహించకుంటే ఛార్జ్ మెమోలే

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

సక్రమంగా విధులు నిర్వహించకుంటే ఛార్జ్ మెమోలు ఇవ్వడం ఖాయమని విశాఖ నగర పోలీస్ కమిషనర్ సిఎం త్రివిక్రమ వర్మ సిబ్బందిని హెచ్చరించారు. బుధవారం కంచరపాలెం పోలీస్ స్టేషన్ ను ఆయన సందర్శించారు. పోలీస్ స్టేషన్ నిర్వహణ, పోలీసుల పనితీరు, స్టేషన్ రికార్డులను తనిఖీ చేశారు. కేసుల వివరాలు, శాంతి భద్రతల ఆంశలపై పోలీసు అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రధానంగా విధినిర్వహణలో రాణించడంతో పాటు ప్రజలకు మరింత మెరుగైన సేవలందించాలన్నారు. పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించారు. సమస్యల పరిష్కారం కోసం ఫిర్యాదు చేసేందుకు వచ్చే బాధితుల ఫిర్యాదులపరిష్కారానికి అవసరమైన చట్టపరమైన చర్యలు త్వరితగతిన చేపట్టాలని సూచిం చారు. ఫిర్యాదుదారులతో మాట్లాడి వారి సమస్యలను సానుకూలంగా విని సత్వర పరిష్కారం చూపాలని కంచరపాలెం ఎస్.హెచ్.ఓను ఆదేశించారు. పోలీస్ స్టేషన్ సందర్శనలో సీపీతో పాటుగా డిసిపి-2 ఆనందరెడ్డి, వెస్ట్ జోన్ ఏసిపి నర్సింహమూర్తి తదితరులు ఉన్నారు.

### కురపల్లి గ్రామంలో గల జగనన్న కాలనీలో జరిగిన

## అక్రమాలను పరిశీలించిన బిజెపి రాజ్యసభ ఎంపీ జీవీఎల్



పద్మనాభం, మే 24, ప్రభాతవార్త

విశాఖపట్నం జిల్లా పద్మనాభం మండలం పాండ్రంగి పంచాయతీలో ఉన్న కూరపల్లి గ్రామంలో గల జగనన్న కాలనీలో గల అక్రమాలను బుధవారం రాజ్యసభ ఎంపీ జీవీఎల్ పరిశీలించడం జరిగింది. ఈ కాలనీలో జరిగిన అక్రమాలపై పద్మనాభ మండల బిజెపి ప్రధాన కార్యదర్శి మహంతి అప్పల రమణ జీవీఎల్‌కు వివరించారు. జరిగిన పలు అక్రమాలపై 15న విశాఖపట్నం జిల్లా కలెక్టర్ వారి కార్యాలయం నందు స్పందనలో పాండ్రంగి గ్రామ ప్రజలు ఇచ్చిన పిర్యాదుపై నేటికీ ప్రభుత్వం అధికారులు స్పందించిక పోవడం దారుణమని తెలియపరచగా దీనిపై రాజ్యసభ ఎంపీ జీవీఎల్ స్పందిస్తూ ఈ విషయమే మరలా జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లి జరిగిన అక్రమాల గురించి తెలియపరచి బాధిత ప్రజలకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు ఈ పర్యటనలో బిజెపి భీమిలీ నియోజకవర్గ కన్వీనర్ రామానాయుడు బిజెపి వైద్య విభాగ కన్వీనర్ రూపాకుల రవికుమార్ పద్మనాభ మండల బిజెపి నాయకులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభోగంగా శ్రీ సీతారాముల ఆలయ శంకుస్థాపన కార్యక్రమం

పద్మనాభం, మే 24, ప్రభాతవార్త




విశాఖపట్నం జిల్లా పద్మనాభ మండలం పాండ్రంగి పంచాయితీలో ఉన్న సామయ్య వలస గ్రామంలో బుధవారం సీతారామ లక్ష్మణ హనుమాన్ సమేత ఆలయ నిర్మాణానికి అంగరంగ వైభోగంగా భూమి పూజ కార్యక్రమం చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శ్రీ విజయ దుర్గ ఆస్థాన మహా పీఠాధిపతులు శ్రవణ చైతన్యానంద చిన్నస్వామి, విజయ దుర్గ ఆస్థాన పీఠాధిపతులు పత్ర వీరబ్రహ్మయ్య స్వామి హాజరయ్యారు. ముందుగా గ్రామ ప్రజలు అందరితో కలిసి, వేద పండితులు గణపతి పూజ నిర్వహించారు. తర్వాత శ్రీరామ వారి పూజ చేసి పీఠాధిపతులు ఆలయ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఆ తర్వాత వాస్తు హెూమం జరిపించడం చేశారు. ఈ కార్యక్ర మానికి గ్రామంలో ఉన్న ప్రజలందరూ ఎంతో భక్తి శ్రద్ధలతో పూజలు జరిపారు. శ్రావణ చైతన్యానంద స్వామి భక్తులకు భక్తి భావాలను ఉపదేశించారు. ఈ కార్యక్రమానికి గ్రామ ప్రజలు ప్రజాప్రతినిధులు గ్రామ పెద్దలు పాల్గొనగా శ్రీరామ సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహించారు.

## పాడి పశువులకు డాక్టర్ వైఎస్సార్ పశు బీమా పథకం

పద్మనాభం, మే 24 ప్రభాతవార్త



విశాఖపట్నం జిల్లా పద్మనాభం మండలం పాండ్రంగి పశు వైద్యాధికారి డాక్టర్ అనుపమ త్వరలో పశువులకు డాక్టర్ వైఎస్సార్ బీమా పథకం వర్తిస్తుందని తెలియపరిచారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పాడి రైతులు తమ విలువైన పశువులకు ప్రమాదవశాత్తు మరణించినప్పుడు నష్టం రాకుండా ఉండడానికి మరియు పాడి రైతులకు ఆర్థిక భరోసాగా ప్రభుత్వము డాక్టర్ వైఎస్సార్ పశు బీమా పథకంను త్వరలో రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభమవుతుందని తద్వారా పథకం అమలులోకి వస్తుందని తెలియపరుస్తూ బీమాకు అర్హత ఉన్న పశువులు కనీసం ఒకసారి ఈనీన ఆవులు గేదలలో ఆవులు రెండు సంవత్సరముల నుండి 10 సంవత్సరంలో వయసు కలవి గేదెలు 3-12 సంవత్సరములు గలవి దుక్క పశువులు1.1/2-రెండు సంవత్సరముల గలవి (విదేశీ జాతులు) రెండు నుండి పది సంవత్సరములు కలవి (స్వదేశీ జాతులు) గొర్రెలు మేకలలో ఆరు నెలలు పైబడి గొర్రెలకు మేకలకు బీమా వర్తిస్తుందని తెలియపరిచారు. పశువుల ధర విషయంలో దేశవాళీ ఆవులు గేదెలు దుక్క పశువులకు రూ.15వేలు సంకరజాతి మేలు జాతి ఆవులు గేదెలకు రూ.30వేలు గొర్రె మేక ఒక్కంటికి రూ.6వేలు నిర్ధారించబడినదిని తెలిపారు. ఇదే విధంగా ఒక కుటుంబానికి ఐదు పశువులకు 50 గొర్రె మేకలకు బీమా సదుపాయం ఉంటుందని పాడి రైతులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని డాక్టర్ అనుపమ ఈ సందర్భంగా తెలియపరిచారు.

## వైఎస్సార్ పార్టీ నుండి గోపి బాబుని వెనువెంటనే తొలగించాలి



పద్మనాభం, మే 24,ప్రభాతవార్త

విశాఖపట్నం జిల్లా భీమిలి ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు అభివృద్ధి ధ్యేయంగా గత 20సం.ల నుండి ప్రజలతో మమేకమై నియోజకవర్గాన్ని అభివృద్ధి కార్యక్రమాలతో నియోజకవర్గం అభివృద్ధి చేస్తూ నిరంతరం ప్రజల మధ్యనే ఉంటూ ప్రజలతో మమేకమై ఉంటున్న ముత్తంశెట్టిని కించపరుస్తూ వైఎస్సార్ పార్టీకి భంగం కలిగించే విధంగా ప్రకటనలు చేస్తూ ఉన్న మాజీ ఎంపీపీ గోపి బాబుని తక్షణమే పార్టీ నుండి సస్పెండ్ చేయాలని కోరుతూ ఉత్తరాంధ్ర వైఎస్ పార్టీ కో-ఆర్డినేటర్ వైవి సుబ్బారెడ్డికి పద్మనాభం మండల పార్టీ అధ్యక్షులు కోరాడ లక్ష్మణరావు ఎంపీపీ కే రాంబాబు జడ్పిటిసి ఎస్ గిరిబాబు ఆధ్వర్యంలో పలు గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు వైవి సుబ్బారెడ్డికి సంతకాలతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. గోపిబాబు గత పది సంవత్సరాలుగా పార్టీకి దూరంగా ఉంటూ ఎక్కడో జీవన ఉపాధి కోసం వలస వెళ్లిన ఆయన ప్రస్తుత వైఎస్సార్ పార్టీ నాయకులపైన పార్టీని మునుగడ దెబ్బతీసే విధంగా పత్రికా ప్రకటనలు చేయడం హాస్యాస్పదంగా ఉందని ఫిర్యాదులో పేర్కొన్నారు. అలాగే 2014లో జరిగిన సార్వత్రిక ఎన్నికలలో గాని తర్వాత జరిగిన ఎంపీటీసీ జడ్పిటిసి పంచాయితీ ఎన్నికలలో గాని వైఎస్సార్ పార్టీ అభ్యర్థుల ఓటమికి చాప కింద నీరులా రాజకీయం చేశారని ఫిర్యాదులో పేర్కొన్నారు. సదరు గోపిబాబు వ్యవహార శైలి వైఎస్ఆర్ పార్టీ నాయకుల్లోనూ కార్యకర్తల్లోనూ మనోభావాలకు దెబ్బతీసే విధంగా ఉన్నాయని వీటన్నిటినీ పరిగణలోకి తీసుకొని వైఎస్ఆర్ పార్టీ నుండి గోపిబాబుని తొలగించాలని వారు ఆ వినతిపత్రంలో విజ్ఞప్తి చేశారు.

## వడదెబ్బ రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన

పీఎం పాలెం, మే 24, ప్రభాతవార్త



మధుర వాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలో ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు వడదెబ్బరాకుండా, వచ్చిన తర్వాత తీసుకోవాల్సిన జాగ్రత్తలపై, ఓఆర్ఎస్ ద్రావణం తయారు చేయడం, వినియోగం గురించి ప్రజల్లో అవగాహన కల్పింస్తున్నారని ప్రతీ సచివాలయాల్లో, అంగన్వాడీ కేంద్రాల్లో, చలివేంద్రాల్లో ఓఆర్ఎస్ ప్యాకెట్స్ స్టాకు ఉంచామని ఈ అవకాశాన్ని ప్రజలు వినియోగించుకోవాలని, ఎవరైనా వడదెబ్బ లక్షణలతో బాధపడుతుంటే వెంటనే ఆరోగ్య సిబ్బందిని సంప్రదించి వెంటనే ఆసుపత్రికి తీసుకెళ్లాలని మధురవాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి ఎస్.ప్రశాంతి అన్నారు. వైద్యాధికారి మాట్లాడుతూ కొద్దిరోజులుగా ఉష్ణోగ్రతలు బాగా పెరుగుతున్న కారణంగా ప్రజలందరూ వడదెబ్బ తగలకుండా, వచ్చిన తర్వాత జాగ్రత్తలు గురించి కేంద్ర సూచించిన సలహాలు పాటించాలని ఆమె తెలిపారు. సరైన సమయంలో చికిత్స తీసుకోకపోతే ప్రాణాంతకమే అవుతుందని వడదెబ్బ అనగా వేసవికాలంలో ఎక్కువగా కనిపించే ప్రమాదకరమైన వ్యాధి అని శరీర ఉష్ణోగ్రత 105.1 డిగ్రీల కంటే ఎక్కువగా ఉండి నీరసించి పోవడం జరుగుతుందని ఇది జ్వరం కంటే భిన్నమైందన్నారు. అంతే కాకుండా తీవ్రమైన తలనొప్పి, నీరంగా ఉంటూ తడబడటం, చర్మం పొడిబారడం, చెమట పట్టకపోవడం, మూత్రం గాఢ పసుపు రంగులో ఉండి మంటగా రావడం, సొమ్మసిల్లి పోవడం, వణుకు పుట్టడం, కలవరింతలు లేదా మగత నిద్ర, ఫిట్స్ లేదా పాక్షికంగా అపస్మారక స్థితి, తదితర సమస్యలు ఉంటాయన్నారు. నీరు తక్కువగా తీసుకోవడం, మత్తుపానీయాలు ఎక్కువగా సేవించడం, ఎండలో ఎక్కువగా తిరగడం, విశ్రాంతి లేకుండా ఎండలో పనిచేయడం, ఆహారం సరిగా తీసుకోకపోవడం, ఎండల్లో ఎక్కువగా తిరగరాదని, కాటన్ వస్త్రాలు ధరించాలని, రెండు పూటలా స్నానం చేయాలని, పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇవ్వాలని నలుపు దుస్తులు మందంగా ఉన్న దుస్తులు ధరించరాదని అన్నారు. వడదెబ్బ సోకిన వ్యక్తిని చల్లని నీడ ఉన్న ప్రదేశానికి తరలించాలని, శరీర ఉష్ణోగ్రత తగ్గించడానికి చల్లని తడిగుడ్డలో పలుమార్లు తుడవాలని గాలి వచ్చేటట్లు చూడాలని వడ దెబ్బ తగిలిన వ్యక్తికి తెలివి ఉన్నట్లయినా ఎక్కువ ద్రవ పదార్థాలు ఇవ్వాలని అపస్మాకర స్థితిలో ఉన్న వ్యక్తికి ఎటువంటి ద్రవ పదార్థాలు ఇవ్వరాదని తెలిపారు. వృద్దులు, గర్భిణులు, బాలింతలు గుండె జబ్బులు ఉన్నవారు, కిడ్నీ సమస్య ఉన్నవారు, రక్తపోటు మధుమేహం ఉన్నవారు జాగ్రత్తగా ఉండాలని, ప్రభుత్వం వారు సరఫరా చేసి ఓఆర్ఎస్ ప్యాకెట్ ఒక లీటర్ నీటిలో బాగా మరిగించి చల్లార్చిన తర్వాత ప్యాకెట్ మొత్తం కలపాలని ఈ ద్రావణాన్ని ఒక్క రోజులో తాగేయాలని ఆమె తెలిపారు.

# మీ సేవలకు వెలకట్ట లేము...

### వాలంటీర్ల సత్కారాల్లో ఎమ్మెల్యే బాబూరావు

### ఎండివో దెందుకూరికి అభినందనలు



నక్కపల్లి, మే 24, ప్రభాతవార్త

గ్రామాల్లో పేదబడుగు బలహీన వర్గాలకు నిత్యం అందిస్తున్న సేవలకు ఏమిచ్చినా పూర్తిస్థాయిలో వారిని ఆనందింపజేయలేమని, కాని రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి వారి సేవలకు తగ్గట్టు గౌరవించాలనే ఏకైక లక్ష్యంతో ప్రోత్సహిస్తున్నారని ఎమ్మెల్యే, ఎస్సీ, ఎస్టీ అసెంబ్లీ వెల్ఫేర్ కమిటీ చైర్మన్ గొల్లబాబూరావు అన్నారు. ఎండివో దెందుకూరి సీతారామరాజు ఆధ్వర్యంలో గొడిచెర్ల సొసైటీ పరిధిలో ఏర్పాటు చేసి గ్రామ, వార్డు వాలంటీర్ల సేవా మిత్ర అవార్డుల కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. అర్హులైన వారు సంతోషంతో ఉన్నారంటే దానికి కారణం వాలంటీర్లేనని, ఆ వాలంటీర్లు రానున్న కాలంలో ప్రభుత్వానికి వారధులుగా పని చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం సచివాలయాల వారీగా వాలంటీర్లను ఎమ్మెల్యే గొల్ల బాబూరావు, రాష్ట్ర మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ ప్రభుత్వ డైరెక్టర్ వీసం రామకృష్ణ, ఎంపీపీ ఏనుగుపల్లి రత్నం, జెడ్పీటీసీ గోసల కాసులమ్మ, వైస్ ఎంపీపీలు వీసం నానాజీ, వెలగా ఈశ్వరరావు, ఆయా గ్రామాల సర్పంచ్, ఎంపీటీసీల చేతుల మీదుగా సత్కరించి వారికి సేవా మిత్ర, సేవా రత్న, వజ్రాలు ఇచ్చి అభినందించారు. ముఖ్యమంత్రి ఇచ్చిన స్ఫూర్తితో బాధ్యతగా పనిచేయాలని, ప్రభుత్వానికి పేరు తీసుకురావాలని ఎమ్మెల్యే కోరారు. అనంతరం వైకాపా నాయకులు, ఇటీవల చనిపోయిన మాజీ సర్పంచ్ కరణం చినకృష్ణమూర్తి గొడిచెర్ల హైస్కూలుకే కాకుండా మెరక ప్రాంతపు అభివృద్ధికి కృషి చేశారని, ఆయన పేరు ఈ హైస్కూలుకి పెట్టేటట్టు కృషి చేస్తానని, అందుకు జిల్లా అధికారులతో మాట్లాడుతానని చెప్పగా సభలో ఉన్న మెరక ప్రాంతానికి చెందిన ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు. మండల పరిషత్ ఉపాధ్యక్షులు వీసం నానాజీ, సర్పంచ్ చందిన కొండలరావులు మెరక ప్రాంతాలకు విద్యుత్ సమస్య అధికంగా ఉందని, గాలులు వస్తే చాలు గ్రామాలన్ని ఒకటి రెండురోజులు అంధకారంలో ఉండిపోతున్నాయని ఎమ్మెల్యే బాబూరావు దృష్టికి తీసుకువచ్చారు. ఉపమాక సబ్ స్టేషన్ నుంచి చినదొడ్డిగల్లు, అక్కడ నుంచి అప్పల పాయకరావుపేట మీదుగా మెరక ప్రాంతాలైన 15 గ్రామాలకు విద్యుత్ సరఫరా జరుగుతుందని, కాని గొడిచెర్లలో సబ్ స్టేషన్ ఉండి సరఫరా ఇవ్వలేకపోతున్నామని వీసం నానాజీ ఆవేదన వ్యక్తం చేశారు. ప్రధానంగా గొడిచెర్ల వద్ద రైల్వే ట్రాక్స్ వల్ల సాధ్యం కావడంలేదని, వారితో మాట్లాడి ఈ సమస్య పరిష్కారం చూపితే మెరక ప్రాంతానికి విద్యుత్ సమస్య ఉండదని నానాజీ ఎమ్మెల్యేకి వివరించగా స్పందించిన ఆయన అటు రైల్వే, ఇటు విద్యుత్ అధికారులతో మాట్లాడుతానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల, జిల్లా పార్టీ నాయకులు సర్పంచ్, ఎంపీటీసీలు, సింహాచలం బోర్డు ప్రత్యేక ఆహ్వానితురాలు జనపరెడ్డి శేషారత్నం, బచ్చలరాజు, పకుర్తి వెంకటరమణ, సాదిరెడ్డి శ్రీను, కర్రి శ్రీను, అల్లు పార్వతి, గొర్ల రాఘవకుమారి, పొడగట్ల వెంకటేశ్వరరావు, కోమర్తి కన్నారావు, శ్రీను లతో పాటు మాజీ ఎంపీపీ బొల్లం బాబ్జీ, మండల పార్టీ అధ్యక్షులు పొడగట్ల పాపారావు, శీరం నర్సింహమూర్తి, కర్రి చిన్నబ్బాయి, గండేపల్లి ప్రకాష్‌రావు, గొర్ల నర్సింహమూర్తి, మనబాల తాతారావు, మాజీ డిసిఎంఎస్ ఉపాధ్యాక్షులు అయినంపూడి మణిరాజు, గొర్లబాబూరావు, ఇవో ఆర్టీ వెంకటనారాయణ, కార్యదర్శులు సాయిలక్ష్మి, సర్పంచ్ భర్త అల్లు రమణ, నల్లల రామకృష్ణ, ఎంపీటీసీ నిట్ల గోవిందులతో పాటు పలువురు ఉన్నారు.



## అనకాపల్లి నూకాంబిక అమ్మవారిని దర్శించుకున్న మంత్రి అమర్నాథ్

అనకాపల్లి, మే 24, ప్రభాతవార్త

అనకాపల్లిలోని నూకాంబిక అమ్మవారిని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ బుధవారం దర్శించుకున్నారు. మంత్రి అమర్నాథ్‌కి అధికారులు, అర్చకులు, ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అనంతరం ఆయన అమ్మవారి మధ్యాహ్నం హారతి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన వేద పండితులు విశేష పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో మంత్రి అమర్నాథ్‌కి అర్చకులు వేద ఆశీర్వచనం చేసి అమ్మవారి ప్రసాదాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి అమర్నాథ్ అమ్మవారి ఆలయ పునర్నిర్మాణ పనులకు సంబంధించిన వివరాలను ఆలయ ఈవోను అడిగి తెలుసుకున్నారు. పనులలో నాణ్యత లోపం లేకుండా మాడాలని త్వరితగతిన పనులు పూర్తి చేయాలని మంత్రి అమర్నాథ్ అధికారులను ఆదేశించారు.

## రెవెన్యూ లోటు భర్తీని సాధించిన సీఎం జగన్

5వ పేజీ తరువాయి

ఉన్నపాటికి సంక్షోభ సమయంలో సైతం సంక్షేమ కార్యక్రమాలతో ప్రజలను ఆదుకుంటూ ప్రజల మన్ననలు పొందుతోందని జగన్ పాలన జనరంజకంగా సాగుతోందని చెప్పారు. అన్ని రంగాలలో రాష్ట్రాన్ని దేశానికి దిక్సూచిలా జగన్‌మోహన్‌రెడ్డి నిలిపారని చెప్పారు.

**పేదలకు పెద్ద చదువులే లక్ష్యం:**

పేద విద్యార్థులను కూడా పెద్ద చదువులు చదివించాలన్న ఉన్నత లక్ష్యంతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి శ్రీకారం చుట్టిన జగనన్న విద్యాదీవెన కార్యక్రమంలో భాగంగా జనవరి-ఫిబ్రవరి-మార్చి 2023 త్రైమాసికానికి బుధవారం నాడు నిధుల జమ చేశారని చెప్పారు. గత ప్రభుత్వం కంటే భిన్నంగా పూర్తి ఫీజు రీయింబర్స్‌మెంట్ చెల్లింపులు చేశారని విజయసాయిరెడ్డి అన్నారు.

## కేంద్రం మెడలు వంచుతానని చెప్పి ఢిల్లీ వెళ్ళినప్పడల్లా సీఎం జగన్ తల ఎత్తడం లేదు

5వ పేజీ తరువాయి

ముందు రాజధాని అమరావతి అని ఇప్పుడు మార్చేసి మూడు రాజధానులుగా చేశారని మండి పడ్డారు. రానున్న ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని హడావిడిగా భోగాపురం ఎయిర్‌పోర్ట్ మూలపేట పోర్ట్ ఆదానీ డేటా సెంటర్ల ప్రారంభోత్సవాలు అంటున్నారని ఇవన్నీ గతంలో టీడీపీ హయాంలో చేసిన వాటికి తూతూ మంత్రంగా శంకుస్థాపనలు చేశారని విమర్శించారు. అమరావతికి భూములు ఇచ్చిన రైతులు నిరాహార దీక్షలు చేస్తుంటే పట్టించు కోవడం లేదని అన్నారు. విశాఖలో భూములు కబ్జా చేస్తూ మరోపక్క ప్రభుత్వ ఆస్తులు తనఖా పెడుతున్నారన్నారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు మాట్లాడుతూ ఏడుసార్లు విద్యుత్ చార్జీలు పెంచి కరెంటు కోతలు విధిస్తున్నారన్నారు. అవినాష్‌రెడ్డి అరెస్ట్ ఒక డ్రామా కొనసాగింది అనిపిస్తోందని సీబీఐ అధికారులు జిల్లా ఎస్పీని బతిమిలాడుకోవడం విడ్డూరంగా ఉందన్నారు. ఈ కేసులో జగన్మోహన్‌రెడ్డి హస్తం వుందని డీజీపీ ఇవ వార్ట్ అయి అవినాష్‌రెడ్డిని అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఎమ్మెల్సీ చిరంజీవి, టిడిపి పార్లమెంటు సభ్యులు పాసర్ల ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## బంగారం కొనుగోళ్లు భారీగా పెరిగితే డాలర్ ప్రాధాన్యం కోల్పోతుందనుకోవడం సరైన అంచనా కాదేమో

5వ పేజీ తరువాయి

తమ సొంత లేదా థర్డ్ పార్టీ కరెన్సీలతో నిర్వహించుకుంటున్నాయి,' ఈ తరహా వార్తలు గడచిన మూడు నాలుగు నెలలుగా మీడియాలో కనిపిస్తున్నాయి. అయితే, అంతర్జాతీయ మారకం కరెన్సీగా డాలర్ భవితవ్యంపై అమెరికా కాని, ఇతర ధనిక, పారిశ్రామిక దేశాలు గాని ఎక్కువగా దిగులు పడడం లేదు. అమెరికా 21వ శతాబ్దంలో తనకు అవసరమైనప్పుడల్లా తన ఆర్థిక వ్యవస్థకు జవసత్వాలు పెంచడానికి ఎడాపెడా తన కరెన్సీని ప్రింట్ చేసి విడుదల చేస్తోందనీ, దీని వల్ల ఇతర ఆర్థిక వ్యవస్థలు ముఖ్యంగా వర్ధమాన దేశాలపై ప్రతికూల ప్రభావం పడుతోందనేది కొందరు అంతర్జాతీయ నిపుణులు, కొన్ని పారిశ్రామిక దేశాల ఆరోపణ. అత్యవసర పరిస్థితుల్లో ఏ దేశమైనా తన సొంత కరెన్సీని తాత్కాలికంగా పరిమితికి మించి ప్రింట్ చేయడం తప్పేమీ కాదనే సిద్ధాంతం కూడా ఎప్పటి నుంచో ఉంది. ఈ నేపథ్యంలో ప్రపంచంలో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ అయిన అమెరికా ఎప్పటిలాగానే అంతర్జాతీయ ఆర్థిక వ్యవహారాల్లో మరోసారి దర్శనీయాంశంగా మారింది.

**అంతర్జాతీయ కరెన్సీగా డాలర్ కథ 1944లో మొదలైంది.**

ఈ నేపథ్యంలో ప్రపంచంలో అత్యంత పాత మారకపు కరెన్సీ అయిన బ్రిటిష్ పౌండ్ స్టెర్లింగ్ స్థానంలో అమెరికా డాలర్ ఎలా వచ్చిందీ ఓసారి గుర్తుచేసుకుందాం. రెండో ప్రపంచయుద్ధం తర్వాత 1944లో అమెరికాలో బ్రెటన్ వుడ్స్‌లో జరిగిన అనేక దేశాల అంతర్జాతీయ సమావేశ నిర్ణయాల ఫలితంగా బ్రిటిష్ పౌండు స్థానంలో అమెరికా డాలర్ అంతర్జాతీయ మారకపు కరెన్సీగా వేగంగా అవతరించింది. ఈ యుద్ధంలో ఇంగ్లండ్ సహా అనేక ఐరోపా దేశాలు ఆర్థికంగా దివాలా స్థితికి రావడంతో డాలర్ ప్రపంచ వాణిజ్యంపై పట్టు అప్పటి నుంచి అలా నిలిచిపోయింది. మధ్యలో కొన్ని సార్లు అమెరికా ఆర్థిక ఇబ్బందుల వల్ల డాలర్ బలహీనపడిన మాట నిజమే గాని ప్రతిసారి అది పుంజుకుని తన పూర్వ స్థానం నిలబెట్టుకుంటూనే ఉంది. మరో ముఖ్య విషయం ఏమంటే బంగారానికి (ఈ లోహానికి ఉన్న అనేక సుగుణాల వల్ల) ప్రపంచవ్యాప్తంగా ప్రాచీనకాలం నుంచి విలువ ఉంది. కాలంతో పాటు మనుషులకు ఈ లోహంపై మోజు మరీ పెరిగిపోయింది. డాలర్ మారకం విలువ తగ్గినప్పుడల్లా బంగారం కొనుగోళ్లు భారీగా పెరుగుతుంటాయి. ఈ కారణంగా ప్రపంచంలో బంగారం కొనుగోళ్లు విపరీతంగా జరిగినప్పుడల్లా డాలర్ పని ఇక అయిపోయిందనే మాటలు, పుకార్లు వినిపిస్తాయి. అత్యంత ఆధునిక ఆయుధాలు, టెక్నాలజీతోపాటు అంతర్జాతీయ ఆర్థిక వ్యవహారాల్లో అమెరికాకు ఉన్న ఆధిపత్యం కారణంగా ఈ దేశానికి ఆర్థిక సంక్షోభాలు తాత్కాలికమేననీ, మారకద్రవ్యంగా డాలర్‌కు ఉన్న ప్రాధాన్యానికి ఎదురయ్యే సవాళ్లు కొన్ని మాసాలకు మాత్రమే పరిమితమని గడచిన దాదాపు 75 ఏళ్ల చరిత్ర చెబుతోంది. ప్రసిద్ధ ఆర్థికవేత్తలు సైతం ఇప్పట్లో అమెరికా డాలర్ అంతర్జాతీయ మారకపు కరెన్సీగా తన హోదాను కోల్పోయే ప్రమాదమేమీ లేదని గట్టిగా వాదిస్తున్నారు. అనేక ఇతర కారణాల వల్ల బంగారానికి డిమాండు పెరగడానికి, దాని ధర బాగా పైకి ఎగబాకడానికి అవకాశాలున్నాయి గాని అమెరికా డాలర్ పతనం నిరంతరాయంగా జరగదని పలువురు ఆర్థిక శాస్త్రవేత్తలు ధీమా వ్యక్తం చేస్తున్నారు.

## ప్రభుత్వం ప్రజలకు మధ్య సారధులు వాలంటీర్లు అంటున్న ముత్తంశెట్టి

విశాఖపట్నం, మే 24, ప్రభాతవార్త

భీమిలి నియోజకవర్గం జీవీఎంసీ 1 నుంచి 4 వార్డులకు సంబంధించిన వాలంటీర్లను సత్కార అభినందన కార్యక్రమం చిట్టివలస బంతాట మైదానంలో భీమిలి నియోజకవర్గం ఎమ్మెల్యే మాజీ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగింది. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి సంక్షేమ పథకాలు అమలు పాలన నేటితో నాలుగుసంవత్సరాలు సంపూర్ణంగా పూర్తి చేసుకున్న సందర్భంగా రెండో వార్డు వైఎస్సార్సీపీ పార్టీ ప్రధాన కార్యదర్శి శిల్లా వంశీరెడ్డి ఆధ్వర్యంలో కేక్ కటింగ్ చేసి వైఎస్సార్సీపీ శ్రేణులు సంతోషంతో అందిపుచ్చడం జరిగింది. ఈ కార్యక్రమ ఉద్దేశించి ముత్తంశెట్టి శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రభుత్వానికి ప్రజలకు మధ్యవారధిగా అందించే సారధులు అయిన వాలంటీర్లు సేవలను గుర్తించి ఈ మాత్రో ఏదైనా కూడా ఆర్థిక సత్కారించకుండా పాలన సంతోషంగా ఉందని ఈ వేడుకలు నెలరోజులు పాటు ఉంటాయని ఈ సత్కారాలు ఇచ్చే వజ్ర రత్న సేవ మాత్ర మూడు కేటగిరిలో ఉంటాయని కొంత మందికి వచ్చి కొంతమందికి రాలేదు అంటున్న దానికి అసలు కారణం అటెండెన్స్ సర్వేలు ఆన్‌లైన్ అప్లోడ్ చేసే విధానం లో ముందుండే వాలంటీర్లకు ఎంపిక చేయడం జరిగింది. ఈ విషయంలో నాయకుల ప్రమేయం ఏమాత్రం లేదని మీరంతా స్వచ్ఛంద సేవకులైన రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి మానస పుత్రిక పుత్రులు కరోనా సమయంలో మీరు అందించిన సేవలు ఎనలేనివని జగన్ మోహన్‌రెడ్డి ఆలోచన ఒకటే పేదలందరికీ మంచి పాలన అందించాలని అది కూడా నేరుగా వారి గడప వద్దకే వెళ్లి అందించాలని అంత వర్కని ఆలోచన నుంచి పుట్టిందే ఈ వాలంటీర్ వ్యవస్థ అని ఇన్ని ఏళ్ళ రాష్ట్రాల ముఖ్యమంత్రులు సైతం ఈ వాలంటీర్ సచివాలయం వ్యవస్థ ఏర్పాటు చేసి అనసరించేలా చేసి నవశకపాలన నిర్మాణంకి శ్రీకారం చుట్టిన ఏకైక ముఖ్యమంత్రి దేశంలో ఒక్క జగనన్న అనే ఈ రోజు భీమిలి జీవీఎంసీ పరిధిలో సేవా రత్న 8మందికి సేవా వజ్ర 1313 మందికి సేవామిత్రలకు ఎంపిక కావడం జరిగిందని మాటలతో కోటలు కట్టే ప్రభుత్వాలు గతంలో ఉండేవని వైసీపీ ప్రభుత్వం ప్రాంతం పార్టీ చూడకుండా ఎలాంటి వివక్ష చూపకుండా ప్రజలకు ఉపయోగపడు 26రకాల సంక్షేమ పథకాలు అమలు చేయడం రాజన్న బిడ్డ జగనన్నకే దక్కిందని ఆయనకు పేదల కళ్ళల్లో ఆనందం చూడటమే లక్ష్యంగా పనిచేస్తున్నారని మహిళా సాధికారిత విషయంలో ఎన్నో నూతన సంస్కరణలు తీసుకువచ్చి వారికి అన్నింటా పెద్ద పీట వేసారని రాబోయే 2024 ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా వాలంటీర్లు ప్రభుత్వం అందించేపథకాలు అమలు పాలనను ప్రజల్లోకి విస్తృతంగా ప్రచారం చేయాలని వార్డులలో ఇంకా ఏమైనా సమస్యలు ఉంటే నా దృష్టికి తీసుకురావలని నాయకులు, కార్యకర్తలు, వాలంటీర్లు సచివాలయం కన్వీనర్లు గృహ సారధులు ఇంతమందిని ఓ సైన్యం గా చేసుకున్నది ప్రజలకు మరిని సేవలుఅందించాలని తప్ప ఇఒదులో ఎలాంటి రాజకీయ కోణం లేదని ఆయన అడుగు అలోచన ప్రతీది ప్రజల కోసమే ప్రజల దీవెనలతో రాబోయేది వైసీపీ ప్రభుత్వం కనుక మీరంతా మరింత బాధ్యత తో పని చేయాలని వైసీపీ శ్రేణులుకు పిలుపునిస్తూ మాట్లాడారు అనంతరం ముత్తంశెట్టి శ్రీనివాసరావు చేతులమీదుగా 1నుంచి 4వార్డుల వార్డు కార్పొరేటర్ లు వార్డు సమన్వయకకర్తలు వార్డు ప్రెసిడెంట్ లు ఆయా పదవుల్లో ఉన్న వార్డు సచివాలయం కన్వీనర్లు గృహసారధులు, కార్యకర్తలు, సచివాలయం సిబ్బంది వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

## మిషన్ వాత్సల్యకు 152 అర్జీలు : సిడిపిఓ ఎల్.దేవమణి

రాజవొమ్మంగి, మే 24, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండలం పరిధిలో గల అన్ని గ్రామాలు నుండి మిషన్ వాత్సల్య పథకానికి 152 మంది అర్జీలు చేసుకున్నట్లు సిడిపిఓ ఎల్. దేవమణి బుధవారం తెలిపారు. అర్జీలను జిల్లా పిడి కార్యాలయానికి పంపుతామన్నారు. అక్కడ జిల్లా కమిటీ వారు అర్హుల జాబితాను గుర్తిస్తారని సిడిపిఓ వెల్లడించారు. ఈకార్యక్రమంలో సిడిపిఓ ఎల్ దేవమణి, సీనియర్ అసిస్టెంట్ ఏ సత్యకుమారి, ఆఫీసు సిబ్బంది పాల్గొన్నారు.

## భూకబ్జాలపై ఉమ్మడి విచారణకు సిద్ధమా

5వ పేజీ తరువాయి

బినామీలతో భూములు కబ్జా చేయలేదని స్పష్టం చేశారు. మంత్రి అమర్నాథ్ బినామీ పేర్లతో భూకబ్జాలకు పాల్పడ్డారనే చౌకబారు ఆరోపణల అనకాపల్లి ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని అన్నారు. టిడిపి అధినేత నారా చంద్రబాబునాయుడు మెప్పుకోసమే పీలా అవస్తవాలు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. అనకాపల్లి సీటు బుద్ధనాగజగదీష్ ఎక్కడ తన్నుకు పోతారో అని చంద్రబాబునాయుడును మెప్పించడం కోసం లేనిపోని ఆరోపణలు చేస్తూ దిగజారు రాజకీయాలకు పీలా తెర టిడిపి అధినేత చంద్రబాబు 840అయితే పీలా గోవింద సత్యనారాయణ 420 అని విమర్శించారు. అనకాపల్లి ప్రెస్ క్లబ్ సాక్షిగా న్యాయ విచారణకు సిద్ధమని తాము తప్పు చేసామని రుజవైతే ఏ శిక్షకైనా సిద్ధమని ప్రకటించారు పీలా గోవిందులాంటి మోసగాడు మాయలోడు మాటలు నమ్మవద్దని అనకాపల్లి ప్రజలకు విజ్ఞాప్తి చేశారు. బయ్యవరం భూములకు సంబంధించి 1979లోనే అప్పటి ప్రభుత్వం జిరాయితీ భూములుగా ఇచ్చిన ప్రొసీడింగ్ పత్రాలను ప్రదర్శించారు. 2002 టిడిపి ప్రభుత్వం రంగు బోను గడ్డ రిజర్వాయర్లు 47ఎకరాలు భూసేకరణ చేసి రైతుల నుంచి భూములను కొన్న పత్రాలను ప్రదర్శించారు ప్రభుత్వ భూములు అయితే రైతులకు ప్రభుత్వం ఎందుకు పేమెంట్ చేస్తుందని ప్రశ్నించారు. 2017లో పీలా గోవింద సత్యనారాయణ ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు 33మంది రైతులు సంబంధించిన భూములనున సబ్ డివిజన్ చేసిన పత్రాలను ప్రదర్శించారు జురాయితీ భూములను అమ్ముకునే హక్కు రైతులకు లేదా అని ప్రశ్నించారు. ఒక అబద్ధాన్ని పదేపదే చెబితే నిజం అయిపోయిందని ఎద్దేవా చేశారు. ఆనందపురం భూములను కబ్జా చేసి 420 కేసు నమోదు చేయించుకుని ఎన్నికల అఫిడివిట్లో సైతం ఒప్పుకున్న పీలా ఈరోజు నీతి వాక్యలు చెప్పడం హాసా ్యద్పదంగా ఉందన్నారు. పీలా గోవింద సత్యనారాయణ ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు వ్యాపారలను ఎంత ఇబ్బంది పడ్డారో అందరికీ తెలిసిన విషయమే అన్నారు. ఇప్పటికైన వాస్తవాలు గ్రహించాలని అనకాపల్లి ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో వైసీపీ నాయకులు మందపాటి జానికిరామరాజు జూజుల రమేష్, మలకారవి, మలాల కిషోర్ తదితరులు పాల్గొన్నారు.



ఆంధ్రప్రదేశ్ సివిల్ సప్లై చైర్మన్ ద్వారపూడి భాస్కర్‌రెడ్డిని విజయవాడ ఆయన నివాసంలో ఏపీ సివిల్ సప్లై డైరెక్టర్ భోగాది సన్యాసి రావు బుధవారం మార్యద పూర్వకంగా కలిశారు. పుష్పగుచ్ఛం అందజేసి ఆయనకు కృతజ్ఞతలు తిలిపారు విశాఖపట్నం, ప్రభాతవార్త

# శబ్దకాలుష్యంతో అనారోగ్య సమస్యలు

## అవగాహనా లోపం - అధికారుల అలసత్వం

విశాఖపట్నం, ప్రభాతవార్త

పల్లెలతోపాటు నగరాలలో కూడా శబ్దకాలుష్యం రోజు రోజుకీ నరకాలను చూపిస్తున్నాయని పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దీనికి అధికారుల అలసత్వం, పార్టీలపేరిట కొన్నివర్గాలవారే కారణమని వీరు అరోపిస్తున్నారు. ప్రభుత్వం కాలుష్యనియంత్రణకు ప్రత్యేకంగా ఒక మండలిని ఏర్పాటుచేసినా, సదరు మండలి అధికారులుగాని, సభ్యులుగాని ఎటువంటి చర్యలు తీసుకోవడంలేదని వీరు అగ్రహం వ్యక్తంచేస్తూన్నారు. శబ్దకాలుష్యాలబారిన పడి చాలామంది వినికిడి శక్తిని కోల్పోవడంతోపాటు పలు అరోగ్యసమస్యలకు గురవుతున్నారని వెల్లడవుతుందని వీరు ఉదహరిస్తున్నారు. శబ్దకాలుష్యంవల్ల ఏర్పడే వివిధ అంశాలను గురించి తెలుసుకుందాం దీనికి సంబంధించిన వివరాలిలా ఉన్నాయి. ఈ సమస్య గురించి, దీనివలప ఏర్పడుతున్న అరోగ్యసమస్యలను గురించి ఒక్కసారి పరిశీలిద్దాం. మన నిత్యజీవితంలో శబ్దం అనేది ఒక సాధారణాంశం. శబ్దం లేకుండా జీవించడమనేది కష్టం. ఈ అంశం మనకు సమాచార చేరవేతకు, వినోదానికి ఉపకరిస్తుంది.ఇది మనకు పలు సందర్భాలలో తట్టిలేపేందుకు కూడా ఉపకరిస్తుంది. అయితే అది శృతిమించకూడదుకదా? గత మూడు దశాబ్దాల క్రితంవరకు పరిశ్రమల వలన,రవాణావాహనాల వలన, బహిరంగసభలవలన, వ్యవసాయ మోటార్లవలన, చిన్న చిన్న చిన్నతరహా పరిశ్రమల వలన, అటోమోబైల్ షాపులవలన ఈ శబ్బకాలుష్యం ఉండేది. ఈ నేపథ్యంలో ప్రభుత్వాలుకూడా అయా రంగాలనుబట్టి వారికి నివాసప్రాంతాలకు దూరంగా ఏర్పాటు చేసుకునేందుకు అనుమతులు జారీచేసేవారు. ప్రస్తుతం రోడ్డుమీదకు వెళితే బస్సుల మోత కన్నా అటోలలో ఏర్పాటు చేస్తున్న స్పీకర్ల వలనే ఎక్కువుగా శబ్దకాలుష్యం ఏర్పడుతుంది. ముగ్గురితో ప్రయాణించాల్సిన అటోలు పది నుంచి పదిహేనుమందితో ప్రయాణించడమే ఒక తప్పిదమయితే, దానిలో చిన్నపాటి మైకు సెట్‌ల స్థాయిలో శబ్దాలతో పాటలు వేస్తుండడంతో అందులో ప్రయాణించే వారితో పాటు, వాటివెనుక వెళ్తున్న వారికి కూడా దాని ప్రభావం పడుతుంది. కొన్ని సమయాలలో వెనక వెళ్తున్న భారీ వాహనాల డ్రయివర్లు హరన్ కొట్టినా వినిపించక వాటికి అడ్డంగా రావడంతో





ప్రమాదాలకు గురై వారితోపాటు ప్రయాణికులనుకూడా మృత్యువాతన పడేలా చేస్తున్నారు. అదేవిధంగా ప్రస్తుతం మనం సమాజంలో మన వినికిడికి కావాల్సిన శబ్దంకన్నా వందరెట్లు ఎక్కువుగా వినవల్సివస్తుంది. పెళ్ళి ఉన్నా, గృహప్రవేశం ఉన్నా, పుట్టినరోజు ఉన్నా చివరకు ప్రార్దనలపేరిట కూడా రోజులుతరబడి అధిక శబ్దాలతో మైకులుమోతతో అదరగొడు తున్నారు. ఎవరైనా శబ్దం తగ్గించమని అడిగితే వారితో తగాదాలకు దిగుతున్నారు. వీటికి తోడు రానున్నవి ఎన్నికల సీజన్ కావడంతో వీటి గోల మరింతపెరిగి ఎక్కడ తమకు ప్రాణసంకటంగా మారుతాయోనన్న అందోళనను పలువురు వ్యక్తం చేస్తున్నారు. వీటన్నిటికి పోలీసు, కాలుష్యమండలి అధికారుల, ప్రజాప్రతినిధుల అలసత్వమే కారణమని వీరు అరోపిస్తున్నారు. ఒక మైకుసెట్ ఏర్పాటు చేయాలంటే పోలీసు అధికారుల అనుమతి తీసుకోవాలని, రాత్రి 10గంటలకల్లా అపివేయాలని, పాఠశాలలకు, అసుపత్రులకు, చిన్న పిల్లలతో కూడిన గృహాలకు సమీపంలో మైకు సెట్‌లు ఏర్పాటు చేయకూడదనే నిబంధనలు ఉన్నా అధికారులు వాటి అమలుకు, అధిగమించేవారిపై చర్యలు తీసుకున్న దాఖలాలు కానరావడంలేదని వీరు అవేదన వ్యక్తం చేస్తున్నారు. సంతోషంకోసం మ్యూజిక్ ఏర్పాటు చేసుకోవడానికి ఎవరూ అభ్యంతరం చెప్పరని, కాని ఎదుటవారు మానసిక,శారీరక రుగ్మతలకు గురికాకుండా అవి ఉండాలని వీరు గుర్తు చేస్తున్నారు.కనుక ఇప్పటికైనా పోలీసు అధాకారులు అటోల యజమానులతోను, మైక్‌సెట్ల యజమానులుతోను సమావేశం ఏర్పాటు చేసి, వారికి చైతన్య పరచాలని, అతిక్రమిస్తే కఠినచర్యలు తీసుకోవడం, వారి మైక్ సెట్లను, స్పీకర్‌బాక్స్‌లను సీజ్ చేసి కోర్టులో హాజరుపరచాలని కోరుతున్నారు.

**శబ్దకాలుష్యం వలన కలిగే అరోగ్యపరమైన అనర్దాలు**

శబ్దకాలుష్యం వలన పలు అరోగ్య సమస్యలు ఏర్పడతాయని వైద్యనిపుణులు చెబుతున్నారు. వాటిని గురించి తెలుసుకోవడం ఎంతైనా అవసరమని వీరు చెబుతున్నారు. వాటి గురించి ఒక్కసారి పరిశీలిద్దాం. శబ్దకాలుష్యం వలన మెదడులోని సున్నితమైన నరాలు ఒత్తిడిగి గురై తలనొప్పి ప్రారంభమవుతుంది. ఈ శబ్దాల ఒత్తిడి మరింతగా పెరిగితే తలలోని నరాలు చిట్లి రక్తస్రావంతోపాటు, మరణానికి కూడా దారి తీయవచ్చని వైద్యులు చెబుతున్నారు. అదేవిధంగా శబ్దాల తీవ్రత పెరిగేకొలది గుండె స్పంన పెరిగి గుండెపోటుకు, మరణానికి దారితీమవచ్చని అభిప్రాయపడుతున్నారు. అదేవిధంగా శబ్దాల ఒత్తిడివలన రక్తంలోని కొలస్ట్రాల్ శాతం ఒక్కసారిగా పెరిగే అవకాశం ఉందని హెచ్చరిస్తున్నారు. రక్తప్రసరణ వేగం తగ్గిపోయే అవకాశం ఉంటుందని సూచిస్తున్నారు. అదేవిధంగా గుండెలో నొప్పి ప్రారంభమై, గుండెపోటుకు దారితీసే ప్రమాదంకూడా ఉందంటున్నారు.ఈ రక్తప్రసరణలో మార్పు రావడంతో కళ్ళకు అందాల్సిన రక్తం అందక కంటిచూపుపై రాత్రి సమయాలలో ప్రభావం చూపే అవకాశం ఉందని హెచ్చరిస్తున్నారు. అదేవిధంగా జ్ఞాపకశక్తిపై ప్రభావం చూపే అవకాశం ఉంటుందని హెచ్చరిస్తున్నారు. కండరాలపై కూడా ప్రభావం చూపే అవకాశంకూడా లేకపోలేదని హెచ్చరిస్తున్నారు. నిద్రలేమికి కూడా దారి తీసే అవకాశముందంటున్నారు. ఈ నేపథ్యంలో అందరూ ఈ విషయాలపై అవగాహన పెంపొందించుకొని, వారి గృహాలలో గోడగడియారాలు, టెలిఫోను, కాలింగ్ బెల్‌ల శబ్ద తరంగాలపై కూడా శ్రద్ద తీసుకుని, వాటి శబ్దాల పరిమితి తగ్గించుకోవాలని సూచిస్తున్నారు.

# తీర ప్రాంతాలకు ఉప్పు నీటితో ముప్పు

విశాఖపట్నం, ప్రభాతవార్త

సాగరనగరంగా, స్మార్టుసిటీగా పిలవబడే విశాఖకు అదే సాగరం(సముద్రం)తో ముప్పు తప్పేటట్టులేదని పలువురు అందోళన వ్యక్తంచేస్తున్నారు. తాగునీరు లభ్యంకాని పరిస్థితేనని వీరు వివరిస్తున్నారు. ఈ పరిస్థితికి ప్రత్యక్షంగా ప్రకృతే కారణమైనా, పరోక్షంగా ప్రజలేనని, వీరు చేసే మానవ తప్పిదాలే ఎక్కువగా ఈ పరిస్థితికి దారితీస్తుందని వీరు హెచ్చరిస్తున్నారు. అభివృద్ధి పేరిట ప్రభుత్వాలు చేసే పనులు, అవిచేసే చట్టాలను తమ చుట్టాలుగా చేసుకుని అ క్రమణలకు, అత్యుత్సాహాలకు పోయి నాయకగణం చేసే పనులు ప్రజలకు త్రాగునీరు లేకుండా, ఉప్పునీరే దొరికేలా చేస్తున్నాయని వీరు అక్షేపిస్తున్నారు. ఈ ప్రమాద పరిస్థితికి గల మూలకారణాలను ఒక్కసారి పరిశీలిద్దాం.



ప్రకృతిసిద్దంగా ఎండ,గాలి,వర్షం,నేల ఏర్పడిన విషయం అందరికి తెలిసిందే. వీటికి కొన్ని సమయాలలో ప్రకృతి సిద్దంగాను, ఎక్కువశాతం మానవచర్యలవలన ఏర్పడే ముప్పు చేరడంతో పంచభూతాలుగా మారిన విషయం తెలిసిందే. ఇవన్నీ ఒక చక్రీయ పద్దతిలో తిరుగుతూ, మన జీవనానికి ఉపయోగపడుతున్నాయి. నేలపై ఉన్న తేమ ఎండవేడిమికి అవిరిగా మారుతుంది.అవి మేఘాలుగా ఏర్పడి, వాటిపై గాలిప్రభావం పడడంతో వర్షపు చినుకులుగా కురుస్తుంది. అచినుకులుతో, నేల తడిసి ప్రకృతిసిద్దంగా చెట్లు మొలిసి మనకు చల్లదనాన్ని, పచ్చదనాన్ని పంచుతున్నాయి. అవి నేల కోతకు గురికాకుండా కాపాడుతున్నాయి. వర్షపు నీరు పల్లపు ప్రాంతాలలోకి చేరి అవి వాగులుగా, చెరువులుగా మారి, అనీరు భూమిపొరలలోకి ఇంకి, అవసరమైన సమయంలో మనకు దాహాన్ని తీరుస్తున్నాయి. అయితే ఈ ప్రకృతి సంపద జనాలు పెరిగి, వారు స్వార్దాలు మరిగి ప్రకృతిని నాశనం చేసేపరిస్థితిని కల్పిస్తున్నాయి.

భూగర్బ పొరలలో మంచినీరు ఎందుకు లభ్యంకావడంలేదు.: పది సంవత్సరాల క్రితంవరకు విశాఖ నగరంలోకూడా అక్కడక్కడా చిన్నచిన్న చెరువులు, కొండవాగులు ఉండేవి. దీనితో ఏమాత్రం వారకురిసినా ఎంతోకొంత నీరు వాటిలోకి చేరి, భూగర్బపొరలలోకి ఇంకేది. అదేవిధంగా నగరం చుట్టూ విస్తరంగా చెట్లు ఉండడంతో వర్షాలు విస్తరంగా కురిసేవి. ఏమాత్రం వర్షం కురిసినా, కొండవాగులుద్వారా నీరు మేఘాద్రిగెడ్డ, ముడసర్లోవ గంభీరం రిజర్వాయర్లలోకి చేరేది. అయితే 2005లో హుదూద్ మహమ్మారి పచ్చదనాన్ని తుడిచిపెట్టివేయడంతో పచ్చదనం పూర్తిగా పోయి నగరప్రాంతం కొంతవరకు బోసిపోయింది. అదేవిధంగా భూఆక్రమణదారులు, విద్యాసంస్థల అధినేతలు కొండప్రాంతానే ఎంచుకోవడంతో కొండవాగులు పూర్తిగా కప్పివేయబడ్డాయి. దీనితో నగరానికి నీటివనరులుగా ఉన్న ముడసర్లోవ , గంభీరం, మేఘాద్రిగెడ్డ వంటివి నామమాత్రంగా మారి, వాటి గర్బాలలోనే తడికి నోచుకోని దుస్థితికి చేరుకున్నాయి. అదేవిధంగా రియల్ ఎస్టేట్లు పేరిట ఎక్కడపడితే అక్కడ వెంచర్లువేసి, మొక్కలను నరికివేస్తుండడంతో పచ్చదనం పోయి, తద్వారా వర్షాలకు చోటులేకుండా పోయింది. అదేవిధంగా అభివృద్ధి పేరిట ఎక్కడబడితే అక్కడ సిమ్మెంటు రోడ్లు , సిసి డ్రయినేజీలు నిర్మించివేస్తుండడంతో వర్షపునీరు భూమిలోకి ఇంకేందుకు అవకాశం లేకుండా పోతోంది. కనీసం అనీటినైనా భూమిలోకి ఇంకేలా ఎటువంటి చర్యలు తీసుకున్న చర్యలు కానరాలేదు. దీంతో ప్రజలకు నోరుతడపాల్సిన భూదేవత, తానే గుక్కెడు నీటికోసం ఎదురుచూస్తుంది.

సముద్రపునీరు భూపొరలలోకి ఎలాచేరుతుంది: సాధారణంగా భూగర్బపొరలలో మంచినీటి సంపద ఉన్నన్నాళ్ళూ సముద్రజలాలలు రాకుండా అడ్డుకుంటుంది.ఈపరిస్థితుల్లో ప్రభుత్వ అధికారుల పర్యవేక్షణ లేక, వాల్టాచట్టం అమలుకాక, ఎక్కడపడితే అక్కడ వందల అడుగుల లోతు బోరింగులు తవ్వివేస్తుండడంతో భూగర్బంలోని నీటిఛాయలు మరీపాతాళానికి జారిపోతున్నాయి. అసలే వర్షాలు పడని పరిస్థితిలో వందలాది బోర్లను తవ్వి మోటార్లతో తోడివేస్తే నీటినిల్వలు ఎన్నాళ్ళు సరిపోతాయో అలోచించాలి. ఈ రకంగా ఎప్పుడైతే అమంచినీటి ఛాయలు తగ్గిపోతాయో, సముద్రజలాలలు చాపకిందనీరులా అభూగర్బ పోరలలోకి చేరి శ్వాశ్వత స్థావరాన్ని ఏర్పరుచుకుంటాయి. ఉప్పునీటిలో ఉన్న క్లోరైడ్, సుద్ద భూపొరలను కప్పివేయడంతో అప్రాంతంలో వర్షాలు పడినపుడు అనీరు భూపొరలలోకి చేరకుండా అడ్డుతగులుతాయి. దీంతో వర్షపునీరు భూమి పైపొరలలోనే ఉండిపోయి, మరలా ఏమాత్రం ఎండకాసినా భూమివేడెక్కి అరిపోతోంది. ఒకవేళ భూపొరలలోకి చేరినా ఉప్పునీటిశాతం ఎక్కువుగా ఉండడంతో, ఈనీరుకూడా ఉప్పునీటిగా మారిపోతోంది. ఈరకంగా భూపొరలు ఉప్పునీటితో నిండిపోవడంతో అభూమి నిస్సారంగా మారిపోయి, భవనాలు కూడా చాలా త్వరగా శిధిలావస్థకు చేరుకుంటాయి. నగరంలో ఒక్కొక్క ప్రాంతంలో ఒకలా నీరు ఎందుకు ఉంటుంది: దాదాపుగా భీమిలి నుంచి విశాఖ పాతనగరంవరకు 70శాతం సముద్రతీరానికి 5కిలోమీటర్ల వరకు ఉప్పునీటి బోర్లే పడుతున్నాయని పరిశోధకులు చెబుతున్నారు. దీనికి ప్రధానకారణం అయా ప్రాంతాలలో భూగర్బపొరలలో మంచినీరు పూర్తిగా అరిపోయి ఖాళీ ఏర్పడడంతో సముద్రపు నీరు అప్రాంతంలోకి చేరుకుందని వీరు అభిప్రాయపడుతున్నారు. గృహస్తులు తమ ఇళ్ళలోని అవసరాలకు నీరుతోడివేయడంలో చూపిన అసక్తి, వృధాగా ఉన్న నీరును తిరిగి భూగరంబ పొరలలోకి చేర్చేందుకు ప్రయత్నించకపోవడంమే ఈగడ్డుపరిస్థితికి కారణమని వీరు అరోపిస్తున్నారు. అయితే కైలాసగిరి, పాండురంగాపురం, దసపల్లాహిల్స్,మరికొన్ని కొడలతోకూడిన ప్రాంతాలలో కొండరాయిపొర నగరంవైపునుంచి సముద్రతీరంవైపు ఏటవాలుగా ఉండడంతో ఒకవేళ సముద్రపునీరు నగరంవైపు వచ్చినా, అది భూపొరలలోకి ఇంకేందుకు అవకాశం లేకపోవడంతో ఇంకా అప్రాంతాలలో సమృద్ధిగా మంచినీరు లభ్యమవుతుందని పరిశోధకులు అభిప్రాయపడుతున్నారు. అయితే ఇప్పుడిప్పుడు అప్రాంతాలలో కూడా తరచూ ఎవరోఒకరు బోరుభావుల పేరిట రిగ్గర్లతో తవ్వడానికి ప్రయత్నిస్తున్నారని, దానివలన వరంగా ఉన్న రాతిపొరకు పగుళ్ళ ఏర్పడుతున్నాయని, సముద్రపునీరు భూగర్బపొరలలోకి చేరేందుకు అవకాశం కల్పిస్తున్నారని అందోళన వ్యక్తంచేస్తున్నారు. ఇదే జరిగితే ఈప్రాంతానికి కూడా ఉప్పునీరే గతవుతుందని వీరు హెచ్చరిస్తున్నారు.

ఉప్పు నీటికి, మంచి నీటికి తేడా ఏమిటి: మంచినీటిలో ఎలక్ట్రికల్ కనక్టివిటీ 6వందల నుంచి 7వందల మైక్రాన్లువరకు ఎటువంటి తేడా లేకుండా మంచినీటిగానే ఉంటుంది. అది ప్రస్తుతం 4వేల మైక్రాన్లుకు చేరుకుంటుందని, ఇది ఒకరకంగా ప్రమాదకర ఘటికగానే చెప్పుకోవచ్చని హెచ్చరిస్తున్నారు.మెగ్నీషియం, క్లోరైడ్ నిష్పత్తి 5శాతానికి మించితే అది తాగేందుకు ఉపయోగపడదని వీరు చెబుతున్నారు. అదే సముద్రపునీరు విషయానికొస్తే సముద్రపునీటిలో బ్రోమైడ్ పరిమాణం ఎక్కువుగా ఉంటుంది. ప్రస్తుతం తీరప్రాంతములో నీటిలో 60గ్రాములవరకు నమొదవుతుందని వీరు అందోళన వ్యక్తంచేస్తున్నారు. ఈపరిస్తితి నగర నడిబొడ్డున 7నుంచి 9శాతంవరకు ఉంటే, అక్వాపరిశ్రమలు ఉన్న ప్రాంతములో 15నుంచి 20శాతంవరకు ఉంటుందని వీరు హెచ్చరిస్తున్నారు.

ఈ పరిస్థితులను అధిగమించాలంటే ఏమిచేయాలి: విశాఖనగరం ఈ పరిస్థితినుంచి బయటపడాలన్నా, మరలా మంచినీరు మిగిలిన ప్రాంతాలలోనైనా విస్తృతంగా లభించాలన్నా అధికారులు, ప్రజాప్రతినిధులు, స్వచ్చందసంస్థ సభ్యులు, విద్యావంతులు, కళాశాలల,పాఠశాలల విద్యార్దులు మూకుమ్మడిగా పచ్చదనాన్ని పెంచేందుకు, నీటినిల్వలను భూగర్బపొరలలో చేర్చేందుకు కృషిచేయాలి. వీటికొరకై విస్తరంగా మొక్కలు నాటాలి. ప్రతిఇంటికి ఒక ఇంకుడుగుంత ఉండేలా గృహస్తులను చైతన్యపరచాలి. వాల్టాచట్టాన్ని నిర్బంధంగా అమలు చేయాలి. రాజకీయ,ప్రాంతీయ బేధాలను ప్రక్కనపెట్టి అందరూ నాసైతం అన్న నినాదంతో కృషిచేయాలి. లేకుంటే మరో దశాబ్దకాలంతర్వాత నగరం వదిలి పల్లెలకు పలాయనం చిత్తగించాల్సిందేనని వీరు హెచ్చరిస్తున్నారు. వాల్టా చట్టం ఏమిచెబుతుంది:అంధ్రప్రదేశ్ వాటర్,లాండ్ అండ్ ట్రీ యాక్ట్(వాల్టా) విధానం గురించి తెలుసుకుందాం. నీటిసంరక్షణ మరియు చెట్టు కవచాన్ని ప్రోత్సహించడానికి మరియు నీటివనరులు,భూమి మరియు పర్యావరణము మరియు దానితో అనుసంధానించబడిన విషయాల యొక్క సంరక్షణ మరియు పరిరక్షణకోసం ఈ వాల్టా చట్టాన్ని రూపొందించారు.భూగర్బజలాలు మరియు ఉపరితలాల జలాల దోపిడీ మరియు నియంత్రించేందుకు వాల్టా చట్టం ఎంతగానో ఉపకరిస్తుంది. ఈ చట్టం యొక్క విశిష్ట లక్షణాలు : ఈ చట్టం ప్రకారం ప్రభుత్వం ప్రభుత్వ, ప్రయివేటు బావులను నమోదు చేయాల్సి ఉంటుంది. అదేవిధంగా ప్రజానీకం నివాసం ఉండే ప్రాంతాలలో నీరు పంపింగ్‌ను నిషేధించడం జరిగింది. త్రాగునీటి బావులును కప్పివేయడానికి అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలి. కొన్ని ప్రాంతాలలో వ్యాపారంకోసం ఇష్టానుసారంగా బోరుబావులను తవ్వడం, వాటిద్వారా మోటారులను విస్తారంగా వినియోగించి నీరుతోడివేయడం కూడా నిషేధం. తాగునీటి బోరుల తవ్వకాలకు కూడా రిగ్గర్లకు అనుమతులు తప్పనిసరి. చట్టంకు వ్యతిరేకంగా ఏమైనా బావులుంటే వాటిని మూసివేయడం. వర్షపు నీటిని నిల్వచేసేలా ఇంకుడు గుంతలు తవ్వేలా అందరినీ చైతన్యపరచడం, త్రాగునీటిగా తప్ప వ్యాపారేతర పనులకు గ్రామాలలోని,నగరాలలోని నివాసప్రాంతాలలో బోరునీటిని వినియోగించకూడదనే నిబంధనను తూచాతప్పకుండా అమలు చేయాలి.

## ఎంపీటీసీ నిధులతో ఏర్పాటు చేసిన చేతి బోరు ప్రారంభం

మునగపాక, మే 24, ప్రభాతవార్త



మండల కేంద్రమైన మునగపాక తంపరమూల రైతు సంఘం ప్రాంతంలో ఎంపీటీసీ నిధులతో ఏర్పాటు చేసిన చేతి బోర్ను ఎంపీపీ మళ్ల జయమ్మ, ఎంపీటీసీ సూరిశెట్టి రాము ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి పెంటకోట స్వామి సత్యనారాయణ, గ్రామ సర్పంచ్ దిమ్మలప్పారావు, ఎంపీటీసీ బోడకుర్తి గణేష్, మార్కెట్ కమిటీ చైర్మన్ పిల్లి కనకలక్ష్మీ అప్పారావు, పిఏసిఎస్ చైర్‌పర్సన్ కోనపల్లి రామ్మోహన్ రావు, వైఎస్‌ఆర్‌సిపి గ్రామ శాఖ అధ్యక్షుడు బొడ్డేడ మహేష్, తంపరమూల రైతు సంఘం ప్రెసిడెంట్ కాండ్రేగుల మణికంఠ, మూల సంఘం సభ్యులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## మునగపాకలో కొనసాగుతున్న మజ్జిగ చలివేంద్రం

### మజ్జిగ వితరణ దాత పిల్లి కనకలక్ష్మీ అప్పారావు

మునగపాక, మే 24, ప్రభాతవార్త



మండల కేంద్రమైన మునగపాక ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం భవనం వద్ద 38వ రోజు మజ్జిగ చలివేంద్రం కార్యక్రమం కొనసాగించారు. మునగపాక గ్రామానికి చెందిన యలమంచిలి మార్కెట్ కమిటీ చైర్మన్ పిల్లి కనకలక్ష్మీ అప్పారావు దంపతుల ఆర్థిక సహకారంతో మజ్జిగ చలివేంద్రాన్ని బుధవారం ప్రారంభించారు. ఉదయం 10గం.ల నుండి మధ్యాహ్నం 1గంట వరకు పాదచారులకు, ప్రయాణీకులకు దాహార్తిని తీరుస్తున్నారు. ఈ కార్యక్రమంలో దాడి ముసలి నాయుడు, పిఏసిఎస్ అధ్యక్షులు కోనపల్లి రామ్మోహన్‌రావు, టెక్కలి పరశురాం, వెలగ మురళి, బొడ్డేడ మహేష్, సరిసా శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## బడి..గుడి..ఒడి.. ద్వారా ధ్యాన ప్రచారం

మునగపాక, మే 24, ప్రభాతవార్త



బడి.. గుడి.. ఒడి.. ద్వారా ధ్యాన విస్తృత ప్రచారం చేయాలని చంద్రశేఖర్ మహాస్వామి పిరమిడ్ ధ్యాన కేంద్రం నిర్ణయించింది. మూడు రోజులు పాటు నాగులపల్లిలో జరిగిన చంద్రశేఖర్ మహాస్వామి పిరమిడ్ ధ్యాన కేంద్రం 5వ వార్షికోత్సవం బుధవారంతో ముగిసింది. ఈ సందర్భంగా ధ్యానగురువు సుజాత మాట్లాడుతూ బడులిలో ఉండే ఉపాధ్యాయులు పిల్లల ద్వారాను, దేవాలయాలకు వచ్చే భక్తులు పూజారులతోనూ, అంగన్వాడీ కేంద్రాలకు వచ్చే బాలింతలు గర్భిణులు చిన్నపిల్లలతో ధ్యానం ప్రాముఖ్యత గురించి విస్తృతంగా వివరించి వారికి అలవాటు చేయాలని నిర్ణయించారు. దీనికోసం ప్రణాళికలు సిద్ధం చేయడం జరిగిందన్నారు. ఐదవ వార్షికోత్సవంలో సేవలు అందించిన ధ్యానులకు, కార్యక్రమంలో పాల్గొన్న అతిరథ మహారథులకు మొక్కలు పుస్తకాలు పంపిణీ చేసి ఆదర్శంగా నిలిచారు. ఈ కార్యక్రమంలో సోమేశ్వరమ్మ, వాణి, కే.ప్రసాదరావు, శ్రావణి, శశికళ, అచ్యుత, విజయ, జానకి, ఆదారి సత్యనారాయణ, బాబురావు తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుంచి కేజేపురం వెంకన్న వార్షిక కళ్యాణ మహోత్సవాలు

మాడుగుల, మే 24, ప్రభాతవార్త





మాడుగుల మండలం కేజే పురం జంక్షన్‌లో వెలసిన శ్రీ కళ్యాణ వెంకటేశ్వరస్వామి దేవాలయంలో ఈనెల 25 నుంచి 13వ వార్షిక కళ్యాణ మహోత్సవాలు నిర్వహించనున్నారు. దీనిలో భాగంగా 25 న ఉదయం పెండ్లి రాటతో ప్రారంభం అవుతుందని తెలిపారు. 30న పుట్ట మట్టి తెచ్చుట, నవకలస స్నపణం, నిజరూప దర్శనం అంకురార్పణ కార్యక్రమాలు నిర్వహించబడునని ఆలయ వ్యవస్థాపనకు ధర్మకర్త ఆర్.రామ కొండలరావు బుధవారం తెలిపారు. అలాగే 31న బుధవారం ఉదయం 8గం.లు నుండి ఎదురు సన్నాహం అనంతరం శ్రీ వెంకటేశ్వరస్వామి వారి తిరు కళ్యాణం, మధ్యాహ్నం 12గం.లు నుండి అన్నసమారాధన, దేవాలయం కమిటీ సభ్యులు, దాతలు, భక్తులు అందరి సహకారం ప్రోత్సాహంతో అత్యంత వైభవంగా నిర్వహించబడునని చెప్పారు. జూన్ 4న ఉదయం 8గం.ల నుండి సదస్యోత్సవం, రాత్రి 7గం.ల నుండి స్వామి వారి ఊంజల్ సేవ, పవళింపు సేవలు జరుగుతాయన్నారు. కాబట్టి భక్తులు యావన్మంది ప్రజలు పాల్గొని కార్యక్రమం జయప్రదం చేయాలని కోరుతున్నారు.

## ఐఏఎస్ సాధించడమే లక్ష్యం : సివిల్స్ ర్యాంకర్ హేమంత్

మాడుగుల, మే 24, ప్రభాతవార్త



జీవితంలో ఐఏఎస్ సాధించడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నానని సివిల్స్ ర్యాంకర్ బొద్దు హేమంత్ చెప్పారు. చీడికాడ మండలం తురువోలు గ్రామానికి చెందిన బొద్దు సత్తిబాబు బాల దంపతుల కుమారుడైన బొద్దు హేమంత్ మంగళవారం విడుదలైన సివిల్స్ ఫలితాల్లో జాతీయ స్థాయిలో 469వ ర్యాంకు సాధించి టిఆర్ఎస్‌కు ఎంపికయ్యారు. అయితే ఐఏఎస్ సాధించడమే లక్ష్యంగా మరింత శిక్షణ పొందుతానని ఆయన మాట్లాడుతూ చెప్పారు. ఈ సందర్భంగా తమ కుమారుడికి తల్లిదండ్రులు శుభాకాంక్షలు తెలియజేసి మిఠాయిలు తినిపించారు. హేమంత్ తండ్రి ఉద్యోగరీత్యా విశాఖ స్టీల్ ప్లాంట్‌లో పనిచేస్తుండగా తల్లిబాల ఎస్ఎన్ఆర్‌బిలో ప్రొఫెసర్‌గా పనిచేస్తున్నారు. ఇతడు పదో తరగతి వరకు గుడివాడలో విద్యనభ్యసించారు, ఇంటర్మీడియట్ విజయవాడ శ్రీ చైతన్యలో చదివాడు. తదుపరి బీటెక్ బొంబాయి ఐఐటీలో ఎలెక్ట్రికల్ ఇంజనీర్ గా విద్యను అభ్యసించాడు. తదుపరి ఢిల్లీలో రెండేళ్లపాటు సివిల్స్‌లో శిక్షణ పొందాడు. ఈ నేపథ్యంలో మంగళవారం వచ్చిన సివిల్స్ పరీక్ష ఫలితాల్లో 469 సాధించి ఐఆర్ఎస్‌కు ఎంపికయ్యాడు. ఈ సందర్భంగా హేమంత్ మాట్లాడుతూ ఐఏఎస్ సాధించడమే తన చిరకాల వాంఛగా చెబుతూ తల్లిదండ్రులు అనేక ఆశయాలు నెరవేర్చడమే పిల్లలు లక్ష్యంగా చేసుకోవాలని భావితరాలకు పలికారు. హేమంత్ సోదరుడు బొద్దు హరి కూడా గౌహతిలో సివిల్స్ లో శిక్షణ పొందుతున్నారు. కాగా సివిల్స్‌లో హేమంత్ ర్యాంకు సాధించడం పట్ల మాజీ ఉపకులపతి ముద్దు ముత్యాలనాయుడు విద్యార్థిని అభినందించారు.

## వాసవి క్లబ్ ఆధ్వర్యంలో మజ్జిగ చలివేంద్రం

చోడవరం, మే 24, ప్రభాతవార్త



చోడవరం వాసవి క్లబ్, వనిత క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో చోడవరం కొత్త ఊరు జంక్షన్‌లో బుధవారం వాసవి క్లబ్ సభ్యుల సహకారంతో మజ్జిగ చలివేంద్రం కార్యక్రమం నిర్వహించారు. అలాగే వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ వారు రూపొందించిన పేదలకు పెన్షన్ స్కీం ప్రకారం పేదలకు ఒక్కొక్కరు పేదవానికి రూ.200ల చొప్పున పెన్షన్ కూడా అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన అంతర్జాతీయ వాసవి క్లబ్ ప్రతినిధి కలగర్ల శేష మజ్జిగ చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ ప్రెసిడెంట్ పసుమర్తి శేష అశోక్, సెక్రటరీ పుల్ల సరేష్, ట్రెజరర్ భోగిపల్లి గణేష్, పీఎస్ వి.లక్ష్మణరావు, పసుమర్తి మల్లిక్, రీజనల్ చైర్మన్ కందుకూరి నాగేశ్వరరావు, చిట్టూరి నాని, నాలం సత్యనారాయణమూర్తి, డైరెక్టర్ రేపాక ఆదినారాయణ, యూత్ క్లబ్ కమిటీ మణికుమారు, కేతవరపు రామకృష్ణ, పూసర్ల కిరణ్ పాల్గొన్నారు.

## ఐటిఐ ధృవపత్రాల ధృవీకరణకు కౌన్సెలింగ్

చింతపల్లి, మే 24, ప్రభాతవార్త



ఐటిఐలో మొదటి కౌన్సిలింగ్ కొరకు దరఖాస్తు చేసుకున్న వారు ధృవపత్రాల ధృవీకరణకు హాజరు కావాలని ప్రిన్సిపల్ కె.రాజారావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ధృవపత్రాలు ధృవీకరించిన వారికే కౌన్సెలింగ్ నిర్వహించడం జరుగుతుందన్నారు. జికెవీధి, చింతపల్లి, కొయ్యూరు, జి.మాడుగుల తదితర మండలాల వారు నేరుగా చింతపల్లి ఐటిఐకు వచ్చి ధ్రువ పత్రాలు ధృవీకరించుకోవాలని వారికి మాత్రమే కౌన్సిలింగ్ అరకు ఐటిఐ నందు ఉంటుందని ఆయన ఆ ప్రకటనలో పేర్కొన్నారు. మరిన్ని వివరాలకు 98661 68607, 9494377833 నంబర్లకు సంప్రదించాలని ఆయన కోరారు.

## సంతోషిమాత ఆలయంలో అన్నదానం

### చైర్మన్ కృషితో స్వచ్ఛందంగా వస్తున్న దాతలు

మాడుగుల, మే 24, ప్రభాతవార్త



మాడుగుల మండలం కేజేపురం జంక్షన్‌లో వేంచేసి యున్న శ్రీ సంతోషిమాత ఆలయంలో సుమారు పాతిక సంవత్సరాలుగా నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమం నేటికీ విజయవంతంగా ముందుకు సాగుతుంది. అప్పట్లో ఈ ప్రాంతంలో ఉన్న ఒకే ఒక సంతోషిమాత ఆలయం కావడంతో మండలంలో గల అనేక మంది మహిళలు అమ్మవారిని దర్శించుకుని పూజలు నిర్వహించేవారు. ముఖ్యంగా అమ్మవారికి ప్రీతికరమైన శుక్రవారం రోజున వందల సంఖ్యలో మహిళలు వచ్చి పూజలు నిర్వహించేవారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చే భక్తులు ఇబ్బంది పడరాదన్న ఉద్దేశంతో 2005లో ప్రతి శుక్రవారం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం ప్రారంభించారు. నాటినుంచి నేటి వరకు కూడా ఆలయ కమిటీ అధ్యక్షుడు కాళ్ళ అమ్మతల్లి నాయుడు ఆధ్వర్యంలో కమిటీ ప్రత్యేక కృషి చేస్తూ అన్నదాన కార్యక్రమాన్ని నేటికీ కూడా కొనసాగిస్తున్నారు. అయితే సుమారు 15 మాసాల నుంచి ఇక్కడ నిత్యాన్నదానాన్ని ప్రారంభించారు. ప్రతిరోజు ఒకదాత పేరుతో ఎంతమందికి అయినా సరే అన్నదానం చేసే కార్యక్రమానికి ప్రణాళిక రూపొందించి కార్యక్రమాలకు ఆటంకం లేకుండా ఆలయ కమిటీ చైర్మన్ ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారు. పుట్టినరోజులు, పెళ్లి రోజులు, పర్వదినాలు ఇంకా ఏమైనా ప్రత్యేక కార్యక్రమాలు ఉంటే దాతలు ముందుకు వచ్చి ఆయా రోజుల్లో వారి అన్నదాన కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. దీంతో నిత్యం అన్నదానం చేసే దాతలు వివరాలు కూడా సోషల్ మీడియాలో, వాట్సాప్ గ్రూపులో వచ్చే విధంగా చేస్తుండడంతో ఈ కార్యక్రమానికి మరింత ప్రోత్సాహం లభిస్తుందని కమిటీ చైర్మన్ అమ్మ తల్లి నాయుడు బుధవారం చెప్పారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమ్మవారి ఆలయం వద్ద నిత్య అన్నదాన కార్యక్రమానికి విశేష స్పందన లభిస్తుందని ఒక రోజు ఎంత మంది వచ్చినా అన్నం పెట్టేందుకు సిద్ధంగా ఉన్నామని చెప్పారు. ముఖ్యంగా నిత్యం తేజ పురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చే రోగులకు, బాటసారులకు, అమ్మవారి భక్తులకు ఎంతగానో ఉపయోగపడుతుందని చెప్పారు. ఇది అమ్మవారి ప్రసాదంగా భావించి అవకాశం ఉన్న ప్రతి ఒక్కరు స్వీకరిస్తున్నారని అన్నారు. ఈ నేపథ్యంలో నిత్య అన్నదాన కార్యక్రమానికి మరింత ప్రోత్సాహం లభించగలదన్న ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ఉపముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడు, ప్రభుత్వ విప్పు కరణం ధర్మశ్రీ వంటి ప్రముఖులు హాజరయ్యారని, అలాగే మాజీ మంత్రి రెడ్డి సత్యనారాయణ, మాజీ ఎమ్మెల్యే గవిరెడ్డి రామానాయుడు వంటి వారు కూడా అప్పట్లో హాజరయ్యారని వివరించారు.

## బి.కింతాడలో వాలంటీర్లకు వందనం

మాడుగుల, మే 24, ప్రభాతవార్త



మాడుగుల నియోజకవర్గ పరిధిలో గల దేవరాపల్లి మండలం బోయిల కింతాడ గ్రామంలో గ్రామ సచివాలయం వద్ద బుధవారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఏర్పాటు చేసిన వాలెంటీరులకు వందనం కార్యక్రమంలో దేవరాపల్లి మండల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, గ్రామ సర్పంచ్ బూరె బాబురావు అధ్యక్షతన వాలంటీర్లకు వందనం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల ప్రత్యేక అధికారిగా దేవరాపల్లి మండల గ్రామీణ మంచినీటి సరఫరా, పారిశుధ్యం శాఖ అసిస్టెంట్ ఇంజనీర్ చంద్రశేఖర్ వాలెంటీరు మిత్రులను శాలువాతో సత్కరిస్తూ వారికి వందనం తెలియజేసే అభినందన పత్రాలు అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ గ్రామ ప్రజలకు జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమాన్ని అభివృద్ధిని మీ ద్వారా నేరుగా అందజేస్తూ అటు ప్రజలకు ఇటు ప్రభుత్వానికీ వారధిగా ఉంటూ చక్కని సేవలు అందిస్తూ సమస్యలు పరిష్కారం చూపుతున్న మీ అందరకి శుభాకాంక్షలు తెలియజేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సచివాలయం సిబ్బంది, గ్రామ వోలేంటీరులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## వేధిస్తున్న విద్యుత్ సిబ్బంది కొరత

హుకుంపేట, మే 24, ప్రభాతవార్త



హుకుంపేట మండలంలో విద్యుత్ సిబ్బంది కొరత వేధిస్తుండడంతో మారుమూల గ్రామల సైతం కరెంటు కష్టాలు ఎదుర్కోక తప్పలేదు. పెనుగాలులు ఇతర ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు వాటి పునరుద్ధరణకు రోజుల తరబడి ఎదురు చూడక తప్పడంలేదని క్షేత్రస్థాయిలో పనులు చేసే సిబ్బంది లేక పర్యవేక్షించే అధికారులు లేక ఎన్నో ఇబ్బందులు ఎదుర్కోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఏఈలు, లైన్మమెన్లు, అసిస్టెంట్లు, జూనియర్ లైన్మెన్లు మండలంలో సరిపడాంతగా లేకపోవడంతో విద్యుత్ సరఫరాలో అంతరాయాలు ఏర్పడుతున్నాయని అధికారులు చేతులెత్తేస్తున్నారని విద్యుత్ సరఫరాలో అంతరాయాలు ఏర్పడినప్పుడు అధికారులకు సిబ్బందికి అవస్థలు తప్పడం లేదని అదే కాక పని భారం ఎక్కువ కావడంతో పనులు కూడా వేగవంతంగా జరగటంలేదని మండలంలో 33 పంచాయితీలకు గాను 372 గ్రామాలు ఉంటే సుమారు 17 వరకు మాత్రమే సిబ్బంది ఉన్నారని వర్షాకాలంలో ఈదురుగాలుల సంభవించిన సమయంలో సిబ్బంది పడే బాధలు వర్ణనాతీతమని సచివాలయంలో ఎనర్జీ అసిస్టెంట్లుగా పిలిచే గ్రేడ్-2, లైన్ మాన్ పోస్టు 10 భర్తీ చేశారు. కానీ వారు ఆశించిన సేవలు అందించడంలో విఫలమయ్యారని తెలుస్తోందని స్థానికులు అంటున్నారు. సాధారణంగా ఒక మండలంలో 50కు మించి రెవెన్యూ గ్రామాలు ఉంటాయి కానీ సరిపడే లైన్‌మేన్లు ఉండకపోగా పదుల సంఖ్యలో గ్రామాలకు బాధ్యతలు నిర్వహిస్తుండడంతో కొత్త విద్యుత్, కనెక్షన్లు మొండి బకాయి వసూలు, విద్యుత్ మరమ్మతులు, సరఫరా వంటి పనులు వారే నిర్వహిస్తున్నారని ఎక్కువ పనిభారంతో పనులు నిర్వహిస్తున్నామని విద్యుత్ సిబ్బంది ఆవేదన వ్యక్తం చేస్తున్న సందర్భాలు లేకపోలేదు. మండల కేంద్రంలో ఒక్క లైన్మెన్ ఉండటం కాకుండా రెండు రూరల్ పంచాయితీలు చూడవలసి వస్తుందని మండల కేంద్రంలో తప్పనిసరిగా ఇద్దరు లైన్‌మేన్లు ఒక జూనియర్ ఒక అసిస్టెంట్ ఉండాలని అప్పుడే పర్యవేక్షణ సక్రమంగా జరుగుతుంది. మండలంలో సరిపడా సిబ్బంది ఏర్పాటు విషయంలో అధికారులు చొరవ తీసుకోకపోతే చీకటి గ్రామాలలో గిరిజనులు బిక్కుబిక్కుమంటూ ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని జీవనం సాగిస్తూ అడవి మృగాల దాడులకు బలిగొనక తప్పదని పలువురు గిరిజనులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## జనసేన పార్టీకి కార్యకర్తలే పట్టుకొమ్మలు : ఇన్‌చార్జ్ సందీప్ పంచకర్ల

ఆనందపురం, మే 24, ప్రభాతవార్త

ఆనందపురం మండలంలో నూతనంగా స్థాపించిన జనసేన పార్టీ రూరల్ కార్యాలయంలో భీమిలి ఇన్‌చార్జ్ డాక్టర్ సందీప్ పంచకర్ల ఆధ్వర్యంలో ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేశారు. ఆనందపురం నాయకులతో తదుపరి కార్యాచరణ కోసం ముఖ్య నాయకులతో చర్చించి అనంతరం ఈ సమావేశంలో మాట్లాడుతూ ఆనందపురం, భీమిలి, పద్మనాభం, సంబంధించి పార్టీ రూరల్ కార్యాలయాన్ని ఏర్పాటు చేయడం చాలా ఆనందంగా ఉందని జన సైనికుల్లో నూతన ఉత్సాహాన్ని రెట్టింపు చేసి గ్రామాల్లోకి మరింత బలంగా పార్టీని తీసుకెళ్లే విధంగా పార్టీ కార్యకర్తలు కృషి చేయాలన్నారు. భీమిలిలో జనసేన తప్పక విజయం సాధించింది అని ఆయన తెలిపారు. వచ్చే నెలలో కమిటీల ప్రక్రియ జరగబోతుందని పార్టీ కోసం కష్టపడిన ప్రతి ఒక్కరికి అవకాశం ఉంటుందని ఇంకా అనేక కార్యక్రమాలు చేస్తూ జనసేన పార్టీని బలంగా ముందుకు తీసుకెళ్లాలని కోరారు. ఈ కార్యక్రమంలో భీమిలి ఇన్‌చార్జ్ సందీప్ పంచకర్ల, శాఖరి కరి శ్రీనుబాబు, కృష్ణయ్య మండల నాయకులు మజ్జి శ్రీను, తాడివాడ శివకృష్ణ, ప్రశాంత్ కుమార్ నాయుడు, బొద్దాపు గోవిందు, మూర్తి, బాలు, నాని, రాజు, మీసాల నాగేశ్వరరావు, అభి, బంగారు నాయుడు, తదితర నాయకులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ రూల్స్ పాటిస్తే ప్రమాదాల నివారించవచ్చు : ఎస్సై రఘురాం

ఆనందపురం, మే 24, ప్రభాతవార్త



రోడ్డు భద్రతా నియమాలు పాటించినట్లయితే ప్రమాదాలు నివారించవచ్చునని ఆనందపురం ట్రాఫిక్ ఎస్ఐ రఘురాం పేర్కొన్నారు బుధవారం పాలవలస గ్రామంలో ట్రాఫిక్ నిబంధనాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. వాహనంతో రోడ్డు ఎక్కితే రోడ్డు భద్రతా నియమాలు పాటించాలన్నారు. అందరూ విధిగా హెల్మెట్ ధరించాలని, మద్యం సేవించి వాహనం నడపకూడదని, ముగ్గురు ఒకే వాహనం మీద వెళ్ళకూడదని, సెల్‌ఫోన్ డ్రైవింగ్ చెయ్యకూడదని, రోడ్డు దాటేటప్పుడు నిదానంగా దాటాలని, మైనర్లకి వాహనం ఇవ్వకూడదని, లైసెన్స్ వున్న వాళ్లు మాత్రమే వాహనం నడపాలని, స్పీడ్, ర్యాష్ డ్రైవింగ్ వాళ్ళ యువత ప్రాణాలు కోల్పోతున్నారని, అందువలన యువత స్పీడ్ డ్రైవింగ్ చెయ్యకూడదని, అందరూ ట్రాఫిక్ రూల్స్ పాటిస్తే రోడ్డు ప్రమాదాలను నివారించవచ్చునన్నారు ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.

## వాలంటీర్లే సంక్షేమ సారథులు వాలంటీరుగా సేవలందించడం గిరిజన ప్రాంతంలో కష్టతరం

### వాలంటీర్లకు వందనం కార్యక్రమంలో పాడేరు శాసనసభ్యులు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి -చింతపల్లి మండలంలో 219 మంది పురస్కారాలు అందజేత -ఐదుగురికి సేవా రత్న, ఇద్దరుకు సేవా వజ్ర అవార్డులు

చింతపల్లి, మే24, ప్రభాతవార్త



వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజలకు ఒక నమ్మకం, విశ్వాసం ఏర్పడిందంటే దానికి కారణం గ్రామ వాలంటీర్లు అందించిన సేవలేనని పాడేరు శాసనసభ్యులు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి అన్నారు. వాలంటీర్లుగా సేవలందించడం మిగిలిన ప్రాంతాల్లో సులభమైనా గిరిజన ప్రాంతంలో మాత్రం చాలా కష్టంతో కూడిన పని అని, ప్రజల కోసం వాలంటీర్లు అందిస్తున్న సేవలు ప్రశంసనీయమని అందుకే వారి సేవలకు వందనమని, వాలంటీర్లే సంక్షేమ సారథులన్నారు. చింతపల్లి మండలంలో ఉత్తమ సేవలందించిన వాలంటీర్లకు వందన కార్యక్రమం బుధవారం ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె పురస్కారాలు పొందిన వాలంటీర్లను సత్కరించి నగదు బహుమతులు అందజేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ చింతపల్లి మండలంలో 419 మంది వాలంటీర్లు ఉంటే వారిలో 219 మందికి సేవా మిత్ర పురస్కారం లభించడం జరిగిందని భాగ్యలక్ష్మి చెప్పారు. ఐదుగురు సేవా రత్న మరో ఇద్దరుకు సేవా వజ్ర పురస్కారాలకు ఎంపికయ్యారని చెప్పారు. ఏడాది సర్వీస్ పూర్తి చేసుకున్న వాలంటీర్లు 190 మంది ఉన్నారని వారికి కూడా ఈ పురస్కారాలు రావాల్సి ఉందని, ఆ ప్రక్రియ పూర్తి చేసేందుకు తాము కృషి చేస్తామన్నారు. ప్రభుత్వం అందిస్తున్న ప్రతి సంక్షేమ కార్యక్రమాన్ని కూడా ప్రజలకు చేరవేయడంలో చాలా చురుకైన పాత్ర పోషిస్తున్నందుకు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి తరపున, తన తరపున వాలంటీర్లకు ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధులుగా ఉండేటువంటి ఇదే వ్యవస్థను స్థాపించిన ముఖ్యమంత్రికి మనమందరం ధన్యవాదాలు తెలపాలన్నారు. గతంలో ఎవరెవరికి సంక్షేమ పథకాలు అందేవి అనే విషయంలో అవగాహన లేని పరిస్థితులు ఉండేవన్నారు. ఎవరెవరు అర్హులు అనే విషయాన్ని స్పష్టంగా తెలియజేసేటువంటి ఈ వ్యవస్థ రూపకర్త జగన్ మోహన్‌రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. గిరిజన ప్రాంతాల్లో మారుమూల ప్రాంతాలకు వెళ్లి కూడా సంక్షేమ పథకాల అందించినటువంటి పరిస్థితి ఇది వరకు ఎప్పుడూ లేదని అన్నారు. నవరత్నాలు పేరుతో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేయడంలో క్రియాశీలకంగా వ్యవహరిస్తున్నటువంటి మీ పని తీరును పట్ల ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ముఖ్యమంత్రి సంతోషం వ్యక్తం చేస్తున్నారని అన్నారు. తాము ఎప్పుడైనా గడపగడపకు గాని వేరే కార్యక్రమానికి గాని గ్రామాలకు వెళ్ళినప్పుడు ముందుగా మాకు గుర్తకొచ్చేది అక్కడ వాలంటీర్లు మాత్రమేనని, తర్వాత సచివాలయ సిబ్బందిని తెలిపారు. ఇచ్చిన మాట కోసం ఆర్థిక ఇబ్బందులను అధిగమించి మనోధర్యంతో ముందుకు వెళ్తున్న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిపై స్థాయి నుంచి కింది వాలంటీర్లు స్థాయి వరకు ప్రతి ఒక్కరూ అండగా నిలవాలని ముందుండి నడిపించడంలో క్రియాశీలక పాత్ర పోషించాలని ఈ సందర్భంగా ఆమె కొరారు. వ్యవస్థలో ఏ స్థాయిలో పొరపాట్లు జరిగినా అది ప్రభుత్వానికే చెడ్డ పేరు వస్తుందని అటువంటి పొరపాట్లు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవడంలో నిర్లక్ష్యం వహించొద్దని చెప్పారు. కమ్యూనికేషన్ వ్యవస్థలేని ఎర్ర బొమ్మలు, గొందుపాకలు వంటి గ్రామాలలో కూడా వాలంటీర్లు క్రియాశీలకంగా పని చేయడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎం.పి.డి.ఒ లాలం సీతయ్య,కార్యదర్శి శ్రీనువాస్ ఎంపీపీ అనూష దేవి, జడ్పిటిసి పోతురాజు బాలయ్య, వైస్ ఎంపీపీలు గోపీ నాయక్ శారదా, వెంగళరావు, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు దురియా పుష్పలత, స్థానిక ఎంపీటీసీలు పద్మ, జయలక్ష్మి, పార్లమెంటరీ కార్యదర్శి గుణబాబు, కో-ఆప్షన్ నాజర్ వలీ, పార్టీ మండల ప్రెసిడెంట్ మోరి రవి, సర్పంచ్, ఎంపీటీలు, సీనియర్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పారదర్శకంగా అంగన్వాడీ సిబ్బంది ఇంటర్వ్యూలు

పాడేరు మే 24,ప్రభాతవార్త



పారదర్శకంగా అంగన్వాడీ సిబ్బంది ఇంటర్వ్యూలు పూర్తి చేశామని ఇన్‌చార్జి సబ్ కలెక్టర్, ఐటిడిఏ పిఓ వి.అభిషేక్ అన్నారు. బుధవారం స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయపు సమావేశ మందిరంలో అంగన్వాడీ సిబ్బంది పోస్టుల భర్తీకి ఇంటర్వ్యూలు నిర్వహించారు. అంగన్వాడీ వర్కర్ 1 పోస్టు, మినీ అంగన్వాడీ వర్కర్స్ 2, అంగన్వాడీ సహాయకులు 7 పోస్టులకు ఇంటర్వ్యూలు నిర్వహించామన్నారు. ఈ కార్యక్రమంలో ఐసిడి ఎస్ పిడి సూర్యలక్ష్మి, పలువురు సిడిపిఓలు తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేదలకు అండ జయశాలి ఎడ్యుకేషన్ ట్రస్ట్

### అడిషనల్ డిప్యూటీ డైరెక్టర్ పి.జీవన్‌బాబు



చింతపల్లి, మే 24, ప్రభాతవార్త

మండలంలోని లోతుగెడ్డ పంచాయితీ మేడూరు గ్రామంలో ఏఐటిసిసి, జయశాలి ఎడ్యుకేషన్ ట్రస్ట్ పేరిట ఒక్క రోజు బైబిల్ తరగతులు నిర్వహించారు. ఇందులో భాగంగా అల్లూరి జిల్లా ఉమెన్స్ కమిటీ సభ్యులు వస్త్రదాన కార్యక్రమం నిర్వహించారు. అడిషనల్ డిప్యూటీ డైరెక్టర్ పి.జీవన్‌బాబు, బౌవి, ఎస్.వేణు, సీబీటి ప్రధానాచార్యులు, అశ్విన్, చిన్ని, కరుణాకర్, ముఖ్య అతిథులుగా విచ్చేశారు. ఈ కార్యక్రమంలో పి.రాజమ్మ, ఎస్.ఉషారాణి, వి.విజయ కుమారి, సిహెచ్ సరోజ, సిహెచ్ దీనవల్లి, మేడూరు గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఇళ్ల స్థలాలపై ఇదెక్కడి సంస్కృతి ముఖ్యమంత్రి గారూ...

### - టిడిపి రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు

భీమునిపట్నం, మే 24, ప్రభాతవార్త



రాష్ట్ర ప్రభుత్వం ఇళ్ల స్థలాల ముసుగులో పేదలకు ఇస్తున్న సెంటు భూమిపై రాష్ట్రమంతా చర్చ జరుగుతున్నా ముఖ్యమంత్రి జగన్ రెడ్డి ఎందుకు మౌనం వహిస్తున్నారని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి, పెందుర్తి నియోజకవర్గం పరిశీలకులు గంటా నూకరాజు అన్నారు. పేదలకు ఇస్తున్న సెంటు భూమి ఇళ్ళకోసం ఎక్కడ సరిపోతుందని, కాపురం చేయడానికి కూడా సరిపోదని సాక్షాత్తు వైకాపా ఎమ్మెల్యే నల్లపురెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డి పలుమార్లు స్పందించినా మౌనం వహించిన రాష్ట్ర ప్రభుత్వం అదే విషయాన్ని ప్రతిపక్ష నాయకులు ప్రస్తావిస్తే ఎందుకు పూనకం వచ్చినవారిలా ఊగిపోతున్నారని గంటా నూకరాజు ప్రశ్నించారు. తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉండగా రాష్ట్ర రాజధాని కోసం 33 వేల ఎకరాలు కేటాయించారని గుర్తు చేశారు. అందులో పేదల ఇండ్లకు కూడా ఒక జోన్ కేటాయించారని, నాడు ప్రతిపక్ష నేతగా ఉన్న జగన్ రెడ్డి కూడా దీనిని అంగీకరించారని అన్నారు. వైకాపా అధికారంలోకి వచ్చిన తరువాత అమరావతిని నాశనం చేసే ఉద్దేశ్యంతో ఆడిన ఆటలో భాగంగా మూడు ముక్కలాటకు తెరతీశారని అన్నారు. ఇప్పుడు రాజదాని అమరావతిలో పేదల కోసం కేటాయించిన ఇళ్ల స్థలాల్లో కాకుండా కమర్షియల్ జోన్లో ఇళ్ల స్థలాలు ఇవ్వడం, అదీకూడా చాలీచాలని సెంటు భూమి ఇచ్చి ఇంత విధ్వంసం సృష్టించడం దేనికి సంకేతమని అన్నారు. అమరావతిని నాశనం చేయడానికే కాదా..? అని నిలదీశారు. పేదల కోసం కేటాయించిన స్థలంలో కాకుండా వేరే దగ్గర పేదలకు ఇళ్ల స్థలాలు కేటాయించడం సరైన నిర్ణయం కాదని అన్నారు. అయినా అమరావతికి సంబంధించి కోర్టులో కేసులు ఉండగా ఇంత దూకుడు రాష్ట్ర ప్రభుత్వానికి ఎందుకని ప్రశ్నించారు. బుధవారం అమరావతి రైతులు చేస్తున్న న్యాయమైన పోరాటంలో భాగంగా వారిని బెదిరించడం, మహిళలు అని చూడకుండా వారిపై పోలీసులు దౌర్జన్యం చేయడం చూస్తుంటే ఈ రాష్ట్రంలో ప్రజా స్వామ్యం బ్రతికుందా అని అనిపిస్తుందని అన్నారు. విచక్షణ కోల్పోయి రాజధాని రైతులపై రాష్ట్ర ప్రభుత్వం చేయిస్తున్న ఆరాచకాలకు ఫుల్ స్టాప్ పెట్టాలని, లేదా రాష్ట్ర మంతా తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో నిరసనలు తెలియజేసి అమరావతి రైతులకు అండగా ఉంటామని గంటా నూకరాజు రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

## అల్లూరి మ్యూజియం నిర్మాణం వేగవంతం చేయాలి



చింతపల్లి, మే24, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు మ్యూజియం కొరకు రూ.35 కోట్లు మంజూరు చేసి రూ.7.5 కోట్లు విడుదల చేసిన నిధులు వెంటనే విడుదల చేసి నిర్మాణ పనులు వేగవంతంగా చేపట్టాలని బీజేపీ రాష్ట్ర గిరిజన మోర్చా అధ్యక్షులు కురుసా ఉమామహేశ్వరరావు డిమాండ్ చేశారు. అల్లూరి సీతారామరాజు పాడేరు జిల్లా చింతపల్లి మండలంలోని తాజంగి పంచాయితీ తాజంగి గ్రామంలో బీజేపీ చింతపల్లి మండల అధ్యక్షులు సాగేని బాలకృష్ణ ఆధ్వర్యంలో బీజేపీ బృందం బీజేపీ రాష్ట్ర గిరిజన మోర్చా అధ్యక్షులు కురుసా ఉమామహేశ్వరరావు సమక్షంలో పర్యటన చేసి అల్లూరి సీతారామరాజు మ్యూజియం కొరకు నిర్మాణ పనులను పరిశీలించారు. మ్యూజియం నిర్మాణ పనుల్లో మొదటి దశలో ఉందని ఎటువంటి పురోగతి చెందలేదని వెంటనే రాష్ట్ర ప్రభుత్వం ఏదైతే కేంద్ర ప్రభుత్వం మ్యూజియం నిర్మాణ కొరకు విడుదల చేసిన రూ 7.5 కోట్లు నిధులు విడుదల చేసి త్వరితగతిన అల్లూరి సీతారామరాజు మ్యూజియం పూర్తిస్థాయిలో నిర్మాణ చేయాలని బీజేపీ రాష్ట్ర గిరిజన మోర్చా అధ్యక్షులు కురుసా ఉమామహేశ్వరరావు డిమాండ్ చేశారు. అలాగే జీ-20 సమావేశంలో కేంద్ర పర్యాటక శాఖ మంత్రి కిషన్ రెడ్డి విశాఖలో రూ.75 కోట్లు నిధులు ఏజెన్సీ ప్రాంతంలో లమ్మసింగి, అరకు పర్యటన ప్రాంతానికి, అన్నవరం, శ్రీశైలం ఆలయాలు అభివృద్ధి కొరకు నిధులు రాష్ట్ర ప్రభుత్వం సక్రమంగా వినియోగించి ప్రాంతాలు అభివృద్ధి చేయాలని కోరడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర గిరిజన మోర్చా అధ్యక్షులు కురుసా ఉమామహేశ్వరరావు, రాష్ట్ర గిరిజన మోర్చా కార్యవర్గ సభ్యులు బోనంగి బాలయ్య పడల్, కదుళ్ళు శ్రీను వాసు, కాకరి చిన్నయ్య, రాష్ట్ర యువ మోర్చా కార్యవర్గ సభ్యులు మినుముల గోపాల్ పాత్రుడు, జిల్లా యువ మోర్చా ప్రధాన కార్యదర్శి పాంగి కొండబాబు, జిల్లా గిరిజన మోర్చా కార్యవర్గ సభ్యులు గొల్లి కామేశ్వరరావు, మండల అధ్యక్షులు సాగేని బాలకృష్ణ, మండల నాయకులు మూర్తి, కొండబాబు పాల్గొన్నారు.

పార్వతీపురం మన్యం విజయనగరం వార్త
25 Glorious years
గురువారం, 25 మే 2023

## వాలంటీర్లు ప్రతీ కుటుంబానికి సంక్షేమ సారథులు



**గుర్ల, మే 24 ప్రభాతవార్త :** వాలంటీర్లు ప్రతీ కుటుంబానికి సంక్షేమ సారథులని జిల్లా వైఎస్సార్ పార్టీ ప్రధాని కార్యదర్శి కె.వి.సూర్య నారాయణ రాజు, ఎంపిపి ప్రతినిది పొట్నూరు సన్యాసి నాయుడులు కొనియాడారు. బుధవారం గుజ్జంగివలస, గూడెం, పాలవలస, జమ్ము గ్రామాల్లో ఏర్పాటు చేసిన వాలంటీర్ల సన్మాన కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హుల ముంగిట్లోకి తీసుకెళ్తున్న వాలంటీర్ల యొక్క సేవలు గుర్తించి ప్రభుత్వం వారిని సత్కరించేందుకు వాలంటీర్లకు వందనం పేరుతో ప్రతి ఏటా మూడు రకాల పురస్కారాలను వారికి అందిస్తుందని పేర్కొన్నారు. వాలంటీర్లు ప్రతి కుటుంబానికి సంక్షేమ సారథులుగా సేవలందిస్తున్నారని అలాంటి వారికి సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి పాలనలో సముచిత గౌరవం లభిస్తుందన్నారు. గత నాలుగేళ్ళల్లో వాలంటీర్లు చేస్తున్న సేవలను గుర్తించి వారి కోసం 800 కోట్లు ఖర్చు చేసిందని గుర్తుచేశారు. వాలంటీర్లు చేస్తున్న సేవలు అమోఘమని వారిని ఉద్దేశించి కొనియాడారు కష్ట నష్టాలు ఓరుస్తూ ప్రతి నెల ఒకటో తేది ఉదయాన్నే ఇళ్లకు వెళ్లి పింఛన్ పంపిణీ చేస్తున్నారన్నారు. ఏసమస్య వచ్చినా ఆ కుటుంబ సభ్యులు వారికి తెలియజేస్తే సమస్య పరిష్కరించడానికి ప్రయత్నం చేస్తున్నారన్నారు. ఇలాంటి సేవలు అందించే వ్యవస్థ మన దేశంలో మన రాష్ట్రంలోనే ఉన్నదని హర్షం వ్యక్తం చేశారు. అనంతరం సేవా రత్న అవార్డులు వచ్చిన వాలంటీర్ మన్నెల వెంకట రావును సత్కరించారు. ఈ కార్యక్రమం లో డీఎల్ డిఎ చైర్మెన్ బంగారు నాయుడు, గూడెం సొసైటీ చైర్మెన్ రెడ్డి మురళీధరరావు, మాజీ ఎంపిపి అట్టాడ రామక్రిష్ణ, గ్రామ పెద్దలు రెడ్డి అప్పలనారసయ్య, అట్టాడ అప్పల రాజు, అట్టాడ లక్ష్మనాయుడు, ఎంపిడిఓ కళ్యాణి, గ్రామ పెద్దలు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

## గ్రామ దేవతలను దర్శించుకున్న బేబినాయన



**రామభద్రపురం, మే 24 ప్రభాతవార్త :** మండల పరిధిలో గల కోట సిర్లం గ్రామంలో గ్రామ దేవతల పండుగ ఈ నెల 22,23,24 తేదీల్లో పండగ జరుగుతున్న నేపథ్యంలో ఈ గ్రామ దేవత పండుగకు గ్రామస్తులు పెద్ద ఎత్తున పండుగను నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా బేబీ నాయనను ఆహ్వానించారు. ఈమేరకు బేబీనాయన గ్రామం చేరుకొని మొక్కులు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ పండుగ ఎంతో ఘనంగా భక్తి శ్రద్ధలతో, పూజ పునస్కారాలతో జరుపుక్కన్నారని, వేల కొలది భక్తులు మొక్కులు తీర్చుకుని దేవతల ఆశీస్సులు పొందారన్నారు. టీడీపీ రాష్ట్ర కార్యవర్గ కార్యదర్శి శ్రీకాకుళం జిల్లా పరిశీలకుడు, చింతల రామకృష్ణ, టీడీపీ మండల అధ్యక్షుడు కరణం విజయ్ భాస్కరరావు, మండల స్థాయి నాయకులు మడక తిరుపతిరావు, గ్రామ సర్పంచి లక్ష్మి శ్రీనివాసరావు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## విత్తనాలు, ఎరువులు అధిక ధరలకు విక్రయిస్తే చర్యలు



**బొబ్బిలి, మే 24 ప్రభాతవార్త :** బొబ్బిలి గ్రామంలో ఎరువులు, పురుగు మందులు, విత్తనాల విక్రయాలు తదితర అంశాలపై డీలర్లకు జిల్లా వ్యవసాయ అధికారి రామారావు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. చట్టాలపై అవగహన, అధిక ధరలకు అమ్మినట్లయితే చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అందరూ నిబంధనలు పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అన్నపూర్ణ, బొబ్బిలి సహాయ వ్యవసాయ సంచాలకులు మజ్జి శ్యాం సుందర్, మండల వ్యవసాయ అధికారులు పాల్గొన్నారు.

## విద్యార్థిని చదువు కోసం ఆర్థిక సాయం



**విజయనగరం టౌన్, మే 24 ప్రభాతవార్త :** తూర్పు కాపు సామాజిక వేదిక భవనంలో మీసాల కావ్య (డాటర్ ఆఫ్ మీసాల రాధ) తూర్పు కాపు సామాజిక వేదిక విజయ నగరం జిల్లా తరఫున కావ్య చదువు నిమిత్తం సామాజిక వేదిక పెద్దలందరూ కలిసి పదివేల రూపాయలను చెక్ రూపంలో అందజేయడం జరిగింది. మరియు తూర్పు కాపు సోదరులు తూర్పు కాపు సామాజిక వేదిక సభ్యులు మీసాల కావ్య ఫోన్ పే ద్వారా సుమారు లక్ష ఐదు వేలు రూపాయలు (1,05000) వేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లా అధ్యక్షులు రొంగలి రామారావు మాట్లాడుతూ కావ్య చదువు మధ్యలో ఆగిపోకుండా ఉండాలనే దూర ఆలోచనతో సంఘ సభ్యులు యావన్మంది నీకు అన్ని విధాలా సహాయ సహకారాలు అందజేయగలమని, బాగా చదువుకొని మంచి ఉద్యోగం సాధించి కులానికి మంచి పేరు తీసుకురావాలన్నారు. ఎప్పుడు ఏ సహాయ సహకారాలు కావాలనే సంఘం నీ వెనుక ఉందని మర్చిపోవద్దని తెలియజేశారు. ఇదేవిధంగా ఏ విద్యార్థి చదువు మధ్యలో అయిపోకుండా ఉండాలని, విజయనగరం సామాజిక వేదిక ఎల్లప్పుడూ కులం కోసం పనిచేస్తుందని తెలియజేశారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యక్షులు అంబళ్ల అప్పల నాయుడు, ముఖ్య సలహాదారు పిన్నింటి సూర్యనారాయణ, లీగల్ అడ్వైజర్ చందక చిన్ని ప్రభాకర్, ట్రెజరర్ తట్టికాల వెంకటరమణ, రాష్ట్ర ఉపాధ్యక్షులు మజ్జి అప్పారావు, రాష్ట్ర కార్యదర్శి మంత్రి రమణమూర్తి, సంఘ సభ్యులు గోనపు రుషికేశ్ మాస్టారు, సత్యనారాయణ, హరి, ప్రధాన కార్యదర్శి ముడిలి నాగభూషణరావు పాల్గొన్నారు.

## గ్రీన్ అంబాసిడర్లకు పెండింగ్ జీతాలు చెల్లించాలి



**బలిజిపేట, మే 24 ప్రభాతవార్త :** స్వచ్ఛభారత్‌లో భాగంగా గ్రామ పంచాయతీలలో పారిశుద్ధ్య పనులు చేస్తున్న గ్రీన్ అంబాసిడర్లుకు సుమారు 15 నెలల నుండి గౌరవ వేతనం ప్రభుత్వ నుండి అందడం లేదని మండల గ్రీన్ అంబాసిడర్ల సంఘం అధ్యక్షులు శ్రీను తెలిపారు. బుధవారం నాడు మండల అభివృద్ధి అధికారి కార్యాలయం ముందు మండలంలో ఉన్న గ్రీన్ అంబాసిడర్ లందరూ నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా తాము గ్రామంలో చేపడుతున్న పారిశుద్ధ్య పనులు, కాలువలలో బ్లీచింగ్ చల్లడం మొదలగు విషయాలు గురించి తెలుపుతూ తాము ఎదుర్కొంటున్న సమస్యల పట్ల ఒక వినతిపత్రాన్ని మండల అభివృద్ధి అధికారి భానుమూర్తికి అందజేశారు. సకాలంలో గౌరవ వేతనాలు అందనప్పటికీ పారిశుధ్య పనులు గ్రామాల్లో చేపడుతున్నామని జీతాలు లేక నానా అవస్థలు పడుతున్నామని కనీసం ఉపాధి హామీ పథకంలో పనులైన తమకు ఇప్పించి ఆదుకోవాలని కోరారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి, గ్రీన్ అంబాసిడర్ల సంఘం గౌరవ అధ్యక్షులు యమ్మల మన్మధరావు మాట్లాడుతూ వీరితో వేకువజమున 4 గంటల నుండి గ్రామాలలో వెట్టి చాకిరి చేయించుకున్నట్లుగా ఉందని గ్రామాలు పరిశుభ్రంగా ఉండడానికి కారణం వీరేనని అటువంటివారిని ప్రభుత్వం జీతాలు ఇవ్వకుండా నిర్లక్ష్యం చేయడం తగదని తక్షణమే వారి బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మండల అభివృద్ధి అధికారి ఉపాధి హామీ పనులు ఇప్పించడానికి అధికారులతో మాట్లాడి తనవంతు కృషి చేస్తానని గ్రీన్ అంబాసిడర్ లకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండలంలో గల గ్రీన్ అంబాసిడర్ లందరూ పాల్గొన్నారు.

## ఆర్టీసీ బస్సు ఢీకొని వృద్ధురాలికి గాయాలు



**సాలూరు, మే 24 ప్రభాతవార్త :** సాలూరు పట్టణంలో ఆర్టీసీ బస్సు డ్రైవర్ నిర్లక్ష్యంతో ఒక వృద్ధురాలు తీవ్ర గాయాలు పాలైన ఘటన బుధవారం ఉదయం చోటు చేసుకుంది. టౌన్ ఎస్ఐ నారాయణరావు తెలియజేసిన వివరాలు ప్రకారం స్థానిక జైపూర్ రోడ్డు జాతీయ రహ దారి పక్కన ఉన్న పోస్ట్ ఆఫీస్ జంక్షన్ బస్ స్టాప్ వద్ద ఆర్టీసీ బస్సు సాలూరు నుండి పార్వతీపురం వెళుతుందని కారెడ్ల. చినతల్లి (55) అనే వృద్ధురాలు బస్సు ఎక్కుతుందన్నారు. బస్ డ్రైవర్ పెద్దపల్లి మురళీ (43) ఆజాగ్రత్తగా నిర్లక్ష్యంతో బస్సును ముందుకు నడపడంతో బస్సు ఎక్కుతున్న వృద్ధురాలి రెండు కాళ్ల పై నుండి బస్సు వెనుక చక్రాలు పోవడంతో తీవ్ర గాయాలు పాలైంది. వెంటనే స్థానికులు 108 వాహనానికి ఫోన్ చేయగా వృద్ధురాలిని ప్రభుత్వాసుపత్రికి తరలించారని, వైద్య సిబ్బంది చికిత్స అందించారన్నారు. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలియజేశారు.

## గర్భస్థ పిండ లింగ నిర్ధారణ నిషేధం



**పార్వతీపురం, మే 24 ప్రభాతవార్త :** గర్భస్థ పిండ లింగ నిర్ధారణ నిషేధమని, ఎవరైనా అతిక్రమిస్తే చట్ట చట్టపరమైన చర్యలు తప్పవని జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి(డిఐఒ) డాకర్ టి. జగన్మోహనరావు అన్నారు. తనిఖీలలో బాగంగా బుధవారం పార్వతీపురంలో స్కానింగ్ కేంద్రాలను జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి (డిఐఒ) ఆకస్మికంగా తనిఖీ చేశారు. మాన్యశ్రీ డయాగ్నోస్టిక్స్, శ్రీ సాయిరాం మెడికల్ డయాగ్నోస్టిక్స్ స్కానింగ్ కేంద్రాల్లో రికార్డులను, స్కానింగ్ యంత్రాలను పరిశీలించారు. గర్భిణీ స్కానింగ్, ఇతర స్కానింగ్‌లకు వేర్వేరుగా రికార్డులు ఉండాలని, వివరాలు స్పష్టంగా ఉండాలని సిబ్బంది ఆదేశించారు. స్కానింగ్ చేయు తేదీలు, రిఫర్ చేయుచున్న వైద్యుల వివరాలు నమోదు చేయాలన్నారు. స్కానింగ్ చేసిన జాబితాను ప్రతి నెలా విధిగా వైద్య ఆరోగ్య కార్యాలయానికి పంపాలన్నారు. స్కానింగ్ పూర్తైన కొంత మంది వివరాలను రికార్డులో పరిశీలించి సిబ్బందికి తగు సూచనలు చేశారు. స్కానింగ్ యంత్రాలను, రిజిస్ట్రేషన్ రెన్యువల్ గడువు తేదీలను ఆయన పరిశీలించారు. గర్భిణీలు ఆమోదం పొందిన ఫారం తీసుకొనుట, పూర్తి చిరునామా వ్రాయుట, ఫార్మ్ ఎఫ్ ఆన్లైన్ నమోదు చేసి ప్రతినెలా జిల్లా ఆరోగ్య కార్యాలయానికి పంపాలన్నారు. అనంతరం లింగ నిర్ధారణ నిషిద్ధ చట్టం అవగాహన పోస్టర్లను పరిశీలించి, స్కానింగ్ చేసుకోడానికి వచ్చిన గర్భిణీలతో మాట్లాడారు. లింగ నిర్ధారణ పరీక్షలు సమాచారం తెలిస్తే 104 టోల్ ఫ్రీ నంబరు కు ఫోన్ చేయాలని సూచించారు. తనిఖీల్లో ఆయనతో పాటు డెప్యూటీ డెమోలు వి.సన్యాసిరావు, వై.యోగీశ్వర రెడ్డి, సూపర్ వైజర్ జయగౌడ్ ఉన్నారు.

## వాలంటీర్ల సేవలు ప్రశంసనీయం : ఎమ్మెల్యే శంబంగి



**తెర్లాం మే 24 ప్రభాతవార్త :** గ్రామ వాలంటీర్లు ప్రజలకు చేస్తున్న సేవలు ప్రశంసానీయమని బొబ్బిలి ఎమ్మెల్యే శంబంగి వెంకట చిన్నప్పలనాయుడు అన్నారు. మండలంలోని బుధవారం విజయరాంపురం గ్రామంలో నిర్వహించిన వాలంటీర్లకు వందనం కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. గతంలో టిడిపి ప్రభుత్వం జన్మభూమి కమిటీల ద్వారా చేసిన అవినీతిని అడ్డుకట్ట వేసి పారదర్శకంగా, అవినీతి రహితంగా ప్రజలకు వాలంటీర్లు సేవలు అందిస్తున్నారని తెలియజేశారు. ప్రభుత్వ పథకాలను నేరుగా ప్రజల వద్దకే చేరువేర్చేందుకు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి వాలంటీర్ల వ్యవస్థను రూపొందించారని పేర్కొన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా వాలంటీర్ల ద్వారా తలుపు తట్టి లబ్ధిదారులకు పింఛన్లు అందజేస్తున్న ఏకైక ప్రభుత్వం వైసీపీ ప్రభుత్వమని కొనియాడారు. అనంతరం వాలంటీర్లకు ఆయన చేతుల మీదుగా అవార్డులు ప్రధానం చేసి దుస్సాలువతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ గర్భాపు లుర్థు, వైస్ ఎంపీపీ చెపేన సత్యనారాయణ, సర్పంచ్ ప్రతినిది భూరి మధు, మండల పార్టీ అధ్యక్షుడు నర్సుపల్లి బాబ్జిరావు, ఎంపీడీఓ శంబంగి రామకృష్ణ, సర్పంచులు, ఎంపీటీసీలు, వైసీపీ నాయకులు తెంటు సత్యంనాయుడు, బోను అప్పలనాయుడు, గర్భాపు రామారావు, అప్పలరాజు పాల్గొన్నారు.

## పేదల సంక్షేమమే వైకాపా ప్రభుత్వ ధ్యేయం



**గరివిడి, మే 24 ప్రభాతవార్త :** పేదల సంక్షేమమే సిఎం జగన్మోహన్ రెడ్డి ధ్యేయమని మాజీ ఎ.ఎం.సి చైర్మన్ మీసాల విశ్వేశ్వరరావు అన్నారు. పేద ప్రజల అభ్యున్నతికి నిరంతరం కృషి చేస్తున్న జగన్మోహన్‌రెడ్డికి ప్రజలు ఆశీర్వదించి అండదండలు అందివ్వాలని కోరారు. మండలంలోని వెదుళ్ళవలస గ్రామంలో వైఎస్సార్ ఆసరా మూడో విడత లబ్ధిదారులకు బయోమెట్రిక్ చేయించిన ఆయన సిఎం సందేశాన్ని గ్రామస్తులకు వినిపించారు. అనంతరం జగనన్న మాభవిష్యత్ స్టిక్కర్లను అతికించి ప్రజలకు పంపిణీ చేశారు. గడపగడపకు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ ఫలాలను ఆయన ఈ సందర్భంగా వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ గొర్లె బాస్కరరావు, వైఎస్సార్ క్రాంతి పథం ఎంపిఎం లోపింటి పద్మ, వైస్ ఎంపిపి జి.శ్రీరాములు నాయుడు, వెదుళ్ళవలస సర్పంచ్ తమ్మినాయుడు, అర్తమూరు సర్పంచ్ పొన్నాడ కుమార్ పాల్గొన్నారు.

## నవధాన్యాల సాగుతో భూసారాన్ని పెంచుకోవాలి




**వేపాడ, మే 24 ప్రభాతవార్త :** రైతులందరూ నవధాన్యాల పంటలను సాగు చేసి భూసారాన్ని పెంచుకోవాలని చినగుడిపాల సర్పంచ్ బోజంకి రాము నాయుడు కోరారు. బుధవారం వేపాడ మండలం చినగుడిపాల రామాలయం వద్ద రైతులకు నవధాన్యాలకిట్లు సర్పంచ్ చేతుల మీదుగా పంపిణీ చేశారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులందరూ తప్పనిసరిగా వరి వేసే ప్రధాన పొలంలో నవధాన్యాలను సాగు చేసుకోవాలని సూచించారు . ప్రస్తుతం కురుస్తున్న వర్షాలకు పొలంలో దుక్కు చేసి వెద జల్లుకొని 45 రోజులు నుండి 50 రోజులకు వచ్చిన నవధాన్యాల పచ్చరొట్టను నేలలో కలియుదున్నుకోవాలి. దీంతో నేలలో అనేక రకాల సూక్ష్మజీవులు వృద్ధిచెంది పంటకు తగిన పోషకాలు లభిస్తాయి. కలుపు మొక్కలు తగ్గుతాయి. రైతుకు యూరియా డిఏపి లాంటి రసాయనక ఎరువులు ఖర్చు పురుగుమందులు ఖర్చు తగ్గుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతు భరోసా కేంద్రం ఏఏ ప్రసాద్, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, గ్రామ పెద్దలు వేచలపు నాయుడు బాబు, రామక్రిష్ణ, రైతులు పాల్గొన్నారు.

## వాలంటీర్స్ ప్రజలకు అధికారులకు వారధి లాంటి వారు



**కురుపాం, మే 24 ప్రభాతవార్త :** గ్రామ వాలంటీరీలు ప్రజలకు అధికారులకు వారధి లాంటి వారిని కురుపాం మండల అధ్యక్షురాలు శెట్టి పద్మావతి అన్నారు. బుధవారం స్థానిక వెలుగు కార్యాలయంలో ఎంపీడీవో వి.వి.శివరామప్ప అధ్యక్షతన వాలంటీర్స్ సన్మాన కార్యక్రమం జరిగింది దీనికి ముఖ్య అతిథిగా హాజరైన ఎంపీపీ పద్మావతి మాట్లాడుతూ గ్రామ వాలంటీర్స్ బాధ్యతతో పనిచేసి ప్రభుత్వ పథకాలు ప్రజల వద్దకు మరింత చేరువ చేయాలని పిలుపునిచ్చారు. మండలంలో సేవా రత్న అవార్డుకు ఎంపికైన వాలంటీర్స్ ను ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో జెడ్పీటీసీ గొర్లె సుజాత, సర్పంచ్ గార్ల సుజాత, వైస్ ఎంపీపీలు అన్నజీరావు, రంగారావు ఎంపీటీసీలు, సర్పంచులు, డైరెక్టర్స్ సురేష్, విజయ్ సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## వాలంటీర్లకు పురస్కారాల ప్రధానోత్సవం



**శృంగవరపుకోట, మే 24 ప్రభాతవార్త :** మండలంలోని దర్మవరం గ్రామ సచివాలయం పరిధిలో జరిగిన గ్రామ వలంటీర్ల సేవలకు పురస్కారాల ప్రధానోత్సవం సచివాలయ స్థాయి కార్యక్రమంలో జరిగింది. ముఖ్య అతిథిగా ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం తీసుకున్న వలంటీర్ల వ్యవస్థ వైపు దేశం మొత్తం చూడటం మనందరికీ గర్వకారణమన్నారు. వివక్ష, లంచం, అవినీతిలకు తావులేకుండా కులమత రాజకీయాలు పట్టించుకోకుండా ఒక వ్యవస్థ కోసం మన ముఖ్యమంత్రి కలగన్నారని, వలంటీర్ వ్యవస్థ ద్వారా ఆ కల సకారమైందన్నారు. తాము ఎంత సేవ చేస్తున్నామో చూసుకుని పేదల కళ్లలో సంతోషాన్ని, సంతృప్తిని చూడటానికి వలంటీర్లు కష్టడపతున్నారన్నారు. గ్రామాల్లో ప్రతి యాభై ఇళ్లకు వలంటీర్‌ను నియమించి వివక్షకు తావులేకుండా పథకాలను ప్రభుత్వం అందిస్తున్నదని, ప్రభుత్వ పనుల కోసం ప్రజలు కార్యాలయాల చుట్టూ తిరగాలన్న భ్రమను తొలగించి, లంచాలిస్తే తప్ప పనులు జరగవనే అపవాదుకు పాతర వేసే పారదర్శకమైన పాలన అందిస్తున్న ఘనత మన ముఖ్యమంత్రికి దక్కుతుందన్నారు. అనంతరం ఉత్తమ సేవలందించి సేవా వజ్ర, సేవారత్న, సేవామిత్ర అవార్డు పొందిన గ్రామ వలంటీర్లకు శాలువలతో సత్కరించి, సర్టిఫికేట్ల ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి సండి సోమేశ్వరరావు, జడ్పీటీసీ మమ్ములూరి వెంకటలక్ష్మి, వైస్ ఎంపిపి ఇందుకూరి రఘురాజు, వేములాపల్లి సర్పంచ్ సూర్యనారాయణ, మామిడిపల్లి మాజీ సర్పంచ్ రమణ, దర్మవరం స్కూల్ కమిటీ చైర్మన్ రమణ, స్థానిక నాయకులు బుజ్జి, లగుడు సత్యారావు, గోవింద, కృష్ణ, మండల పరిషత్ కార్యాలయ పర్యవేక్షకులు శ్రీనివాసరావు, సచివాలయ సిబ్బంది, గ్రామవలంటీర్లు, ప్రజలు పాల్గొన్నారు.

## జగనన్న విద్యా దీవెన నిధులు మంజూరు

### జిల్లాలో 41,616 మంది విద్యార్థులకు 31.72 కోట్ల రూపాయలు లబ్ధి

### ప్రతి పేద విద్యార్థి చదువుకోవాలన్నదే ముఖ్యమంత్రి సంకల్పం

### జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాస రావు






**విజయనగరం, మే24 (ప్రభాత వార్త) :** కళాశాలల్లో చదువుతున్న ప్రతి అర్హత ఉన్న విద్యార్థికి పూర్తి ఫీజును ప్రభుత్వమే భరించే జగనన్న విద్యా దీవెన పథకాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి బుధవారం తూర్పుగోదావరి జిల్లా కొవ్వూరు నుండి బటన్ నొక్కి విద్యార్థుల తల్లుల ఖాతాల్లో జమ చేశారు. ఈ కార్యక్రమాన్ని వీడియో కాన్ఫరెన్స్ ద్వారా లైవ్ టెలికాస్ట్ చేయగా విజయనగరం నుండి జిల్లా పరిషత్ ఛైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి, డీసీఎంఎస్ చైర్‌పర్సన్ డా.అవనాపు భావన పాల్గొని వీక్షించారు. అనంతరం లబ్ధిదారులకు మెగా చెక్కును అందించారు. ఈ కార్యక్రమంలో సోషల్ వెల్ఫేర్ డిడి రత్నం, మైనారిటీ సంక్షేమ అధికారి లావణ్య, విద్యార్థులు, తల్లులు పాల్గొన్నారు. కార్యక్రమం అనంతరం జిల్లా పరిషత్ చైర్మన్ మీడియాతో మాట్లాడుతూ జిల్లాలో 41,616 మంది విద్యార్థులకు 31,72,67,500 రూపాయలను విద్యార్థుల ఖాతాలలో ముఖ్యమంత్రి జమ చేసారని తెలిపారు. ఇందులో బిసి, ఎస్.సి, ఈ.బిసి, కాపు, ఎస్.టి, ముస్లిం, క్రిస్టియన్‌కు చెందిన విద్యార్థులు ఉన్నారని, వీరందరికి పూర్తి ఫీజును ప్రభుత్వమే చెల్లించి ఇచ్చిన మాటకు కట్టుబడిన ముఖ్యమంత్రిగా జగన్ మోహన్ రెడ్డి పేదల గుండెల్లో శాశ్వతంగా నిలిచి ఉంటారని పేర్కొన్నారు. పేదవారికి ఉచిత విద్యను అందజేసి ప్రతి పేద విద్యార్థి పెద్ద చదువులు చదువుకోవాలనే సంకల్పంతో ముఖ్యమంత్రి ఉన్నారన్నారు. విద్యార్థుల తల్లిదండ్రుల ఆశీస్సులను ఎల్లప్పుడూ ముఖ్యమంత్రికి అందించాలని ఈ సందర్భంగా కోరారు.

## ఈదురు గాలులకు దెబ్బతిన్న విద్యుత్ స్తంభాలు



**మక్కువ మే 24 ప్రభాతవార్త :** మక్కువ మండలంలో భారీ వర్షం ఈదురు గాలుల వలన అనేక విద్యుత్ స్తంభాలు విరిగిపోయి నేలకి ఒరిగిపోయాయి తెగిపోయిన విద్యుత్ వైర్లను చెడిపోయిన ట్రాన్స్ఫార్మర్లను సిబ్బంది మరమ్మత్తు చేస్తున్నారు. మరమ్మతుకు గురైన సామాగ్రిని సిబ్బంది అంచనా వేస్తున్నారు. మరమ్మతులు చేసి అవకాశం ఉన్న గ్రామాలకు విద్యుత్ ఇవ్వటానికి ఏఈ పోలాకి శాంతారాం యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపడుతున్నారు.

## పురుగుల మందు తాగి గిరిజన విద్యార్థి మృతి



**పాచిపెంట, మే 24 ప్రభాతవార్త :** అగ్రికల్చరల్ డిప్లమా పరీక్షల్లో తప్పిపోయినందుకు గిరిజన విద్యార్థిపురుగుల మందు తాగి మృతి చెందినట్లు ఎస్సై మావిడి వెంకటరమణ విలేకరులకు తెలిపారు. పోలీసులు వివరాలు ప్రకారం.. పార్వతీపురం మన్యం జిల్లా పాచిపెంట మండలం కర్రివలస పంచాయతీలో గల అమ్మవలస గ్రామానికి చెందిన జెట్ల రాము పెద్ద కుమారుడైన జట్ల హేమంత్ కుమార్ సాలూరు మండలం, నెల్లిపర్తి గ్రామంలో గల అగ్రికల్చర కళాశాలలో డిప్లమా పబ్లిక్ పరీక్షల్లో తగ్గిపోయినందుకు తండ్రి తిడతారని భయంతో మంగళవారం ఉదయం తన ఊరు పక్కన ఉన్న చెరువు దగ్గరకు వెళ్లి పురుగుల మందు తాగి అపస్మారక స్థితిలో పడిపోయాడని, తమ్ముడు అన్న హేమంత్ కుమార్ ఇంటికి రాలేదని వెతకడంతో చెరువు గట్టుమీద అన్న ఉన్నాడని గమనించడంతో కుటుంబ సభ్యులకు చెప్పడంతో పురుగుల మందు తాగిన హేమంత్ కుమార్‌ను సాలూరు ఆసుపత్రికి తరలించారు. మెరుగైన వైద్యం కోసం వైద్యులు సలహా మేరకు విజయనగరం మహారాజా ఆసుపత్రికి చికిత్స తరలించినప్పటికీ ప్రయోజనం లేకపోయిందని, తన కుమారుడు చనిపోయినట్లు తండ్రి ఫిర్యాదు చేశారని ఎస్ఐ తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## వాలంటీర్ల వ్యవస్థతోనే పాలన సులభతరం



**నెల్లిమర్ల, మే 24 ప్రభాతవార్త :** వాలంటీర్ల వ్యవస్థతోనే సంక్షేమ పాలన సులభతరమైందని మండలంలోని చినబూరాడపేట సర్పంచ్ బెల్లాన రామారావు, కొండవెలగాడ పిఎసిఎస్ చైర్మన్‌కోట్ల పైడినాయుడు, ఎంపీటీసీ సంగంరెడ్డి జగన్నాథం అన్నారు. చినబూరాడపేట గ్రామంలో బుధవారం వలంటీర్లకు వందనం కార్యక్రమాన్ని నిర్వహించి ఉత్తమ సేవలు అందిస్తున్న వలంటీర్లను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా రామారావు, పైడినాయుడు, జగన్నాథం మాట్లాడుతూ వలంటీర్ల సేవల ద్వారా ప్రభుత్వ పాలన పారదర్శకంగా సాగుతున్నదని అన్నారు. సంక్షేమ ఫలాలను ఇంటి వద్దనే లబ్ధిదారులకు అందించడంలో వలంటీర్ల సేవలు ప్రశంసనీయమని అన్నారు. వృద్ధులు, వికలాంగులు తదితర లబ్ధిదారులకు వలంటీర్లును దేవుళ్లలా భావిస్తున్నారని అన్నారు. పింఛన్ల సొమ్ము పంపిణీతో పాటు పలు రకాల సంక్షేమపథకాల అమలులో వలంటీర్ల పాత్ర కీలకమన్నారు. సిఎం జగన్మోహనరెడ్డి ప్రవేశ పెట్టిన వాలంటీర్ల వ్యవస్థ దేశంలోనే ప్రతిష్టాత్మకమైన కార్యక్రమం అని రామారావు, పైడినాయుడు, జగన్నాథం అన్నారు. ఈ కార్యక్రమంలో పారసాం మాజీ సర్పంచ్ కడగల మజ్జారావు, నడిపల్లి అచ్చింనాయుడు, ఎడ్ల రాజేష్, లోగిశ సత్యనారాయణ, కోట్ల కృష్ణ, సంగంరెడ్డి రామునాయుడు, కార్యదర్శి భాస్కరరావు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## వైకాపా ప్రభుత్వం అన్నింటా విఫలం

### మాజీ ఎమ్మెల్యే కె.ఎ.నాయుడు



**గజపతినగరం, మే 24 ప్రభాతవార్త :** రాష్ట్రంలోని వైకాపా ప్రభుత్వం అన్ని రంగాల్లో వైఫల్యం చెందిందని మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి డాక్టర్ కె.ఎ.నాయుడు అన్నారు. బుధవారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం ద్వారా ప్రజల నుంచి తెలుసుకున్న సమస్యల నివేదికను రాష్ట్ర పార్టీకి పంపనున్నట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వైకాపా ప్రభుత్వం అన్ని రంగాలను నిర్వీర్యం చేసిందన్నారు. గ్రామాల అభివృద్ధికి నోచుకోలేదన్నారు. సంక్షేమం అంతంత మాత్రంగానే ఉందన్నారు. అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిన ఘనత జగన్మోహన్ రెడ్డికి దక్కుతుందన్నారు. విద్యా ప్రమాణాలు పోయాయిన్నారు. ఉపాధి అవకాశాలు లేక యువత చెడు చెడు వ్యసనాలకు బానిస అవుతుందన్నారు. ప్రతి గ్రామంలో గంజాయి విచ్చలవిడిగా దొరికే పరిస్థితి ఏర్పడిందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి బండారు బాలాజీ, మండల పార్టీ అధ్యక్షులు అట్టాడ లక్ష్మ నాయుడు , టిడిపి నాయకులు వైకుంఠం ప్రదీప్ కుమార్, జి గోవింద, లంక బంగారు నాయుడు, కోడి సతీష్, కన్నబాబు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో జగనన్న విద్యాదీవెన నిధులు జమ




**పార్వతీపురం, మే 24 ప్రభాతవార్త :** జగనన్న విద్యా దీవెన పథకం క్రింద 2022-23 త్రైమాసికమునకు సంబంధించి 2వ విడతగా సుమారు 12.90 కోట్ల రూపాయల చెక్కును జిల్లాకలెక్టరు నిశాంత్ కుమార్ లబ్దిదారులకు అందజేసారు. బుధవారం జిల్లా కలెక్టరు కార్యాలయ సమావేశ మందిరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా కలెక్టరు పాల్గొన్నారు. తూర్పుగోదావరి జిల్లా కొవ్వూరులో ఏర్పాటుచేసిన జగనన్న విద్యా దీవెన పథకం రాష్ట్రస్థాయి కార్యక్రమంలో జిల్లాలో గల కళాశాలలలో చదువుతున్న 17,903 మంది విద్యార్థిని, విద్యార్థులకు వారి తల్లుల బ్యాంకు ఖాతాలోనికి సుమారు 12.90 కోట్లరూపాయల నిధులను ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి బటన్ నొక్కి నేరుగా జమచేసారు. జగనన్న విద్యా దీవెన పథకం ద్వారా ఎస్.సి., ఎస్.టి., బి.సి., ఇబిసి, ముస్లిం, కాపు, క్రిస్టియన్ విద్యార్థుల చదువుకు అయ్యే పూర్తి ఖర్చు/ఫీజులు ప్రభుత్వమే భరిస్తుంది. కార్యక్రమంలో జిల్లా కలెక్టరు మాట్లాడుతూ ఈ సంవత్సరం పదవతరగతి ఉత్తీర్ణత శాతంలో రాష్ట్ర స్థాయిలో ప్రథమస్థానం సాధించిందని, ప్రతి విద్యార్థి చక్కగా చదువుకొని మంచి ఉపాధి పొందాలన్నారు. ప్రతి పేద విద్యార్థికి చదువుకునే అవకాశం కల్పించాలని, ఫీజులు చెల్లించలేని కారణంగా చదువులు ఆగకూడదని రాష్ట్ర ప్రభుత్వం విద్యా దీవెన పథకాన్ని అమలు చేస్తున్నదని, విద్యార్థుల ఫీజులను నేరుగా వారి తల్లుల ఖాతాలలోనికి జమచేస్తున్నారని తెలిపారు. విద్యకలిగిన సమాజం అభివృద్ధి చెందుతుందని, ప్రతి ఒక్కరు చక్కగా చదువుకోవాలన్నారు. జిల్లాలో పార్వతీపురం నియోజకవర్గంలో 4,940 మంది విద్యార్థులకు 3,91,72,562రూపాయలు, కురుపాం నియోజకవర్గంలో 4,894 మంది విద్యార్థులకు 3,29,36,049 రూపాయలు, పాలకొండ నియోజకవర్గంలో 4,520 మంది విద్యార్థులకు 3,09,09,378 రూపాయలు, సాలూరు నియోజకవర్గంలో 3,549 మందికి 2,90,06,610 రూపాయలు చెల్లించారు. విద్యాదీవెన నిధులు విద్యార్థుల తల్లుల ఖాతాలో జమచేసారు. కార్యక్రమంలో సాంఘిక సంక్షేమ అధికారి మహమ్మద్ గయాజుద్దీన్, ఇన్‌ఛార్జి బి.సి.వెల్ఫేర్ అధికారి ఎస్. సాంబయ్య, గిరిజన సంక్షేమ ఉప సంచాలకులు బి. సూర్యనారాయణ, వివిధ కళాశాలల విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

### నల్ల అప్పలస్వామి భౌతికకాయనికి

# నివాళులర్పించిన ఎమ్మెల్యే శంబంగి



**రామభద్రపురం, మే 24 ప్రభాతవార్త :** రామభద్రపురానికికు చెందిన నల్ల అప్పలస్వామి గత కొన్నిరోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ మంగళవారం రాత్రి తుదిశ్వాస విడిచారు. విషయం తెలుసుకున్న స్థానిక ఎమ్మెల్యే శంబంగి వెంకట చిన అప్పలనాయుడు హుటాహుటిన గ్రామానికి చేరుకొని అప్పలస్వామి భౌతికకాయానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన వెంట ఎంపీపీ చొక్కాపు లక్ష్మణరావు, బుడా ప్రతినిది ఇంటి గోపాలరావు, పిఎసిఎస్ అధ్యక్షుడు కిర్ల చంద్రశేఖర్, వైసీపీ నాయకులు ఉన్నారు.

# శుభ్రత ఆరోగ్య పరిరక్షణకు తొలిమెట్టు



**గరివిడి, మే 24 ప్రభాతవార్త :** విద్యార్థులు ఆరోగ్య పరిరక్షణలో భాగంగా అనునిత్యం శుభ్రత పాటించాలని ప్రాథమికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుని గొర్లె పద్మావతి కోరారు. పరిసరాలు పరిశుభ్రత ఎంతముఖ్యమో దేహశుభ్రత అంతే ముఖ్యమన్నారు. శుభ్రతతో ఆరోగ్యం, మనసు చురుకుదనంగా ఉందని ఆమె పేర్కొన్నారు. వేసవి ప్రత్యేక శిక్షణా తరగతుల్లో భాగంగా గరివిడి శాఖా గ్రంథాలయంలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో పాల్గొన్న పద్మావతి విద్యార్థులను ఉద్దేశించి ప్రత్యేక బోదన చేశారు. వ్యక్తిత్వ వికాసం, మనోవికాసంకి సంబంధించి పలు అంశాలు వివరించారు. డ్రాయింగ్ పేపరు, క్రాఫ్ట్స్, స్పోకెన్ ఇంగ్లీషు, స్టోరీ టెల్లింగ్, బుక్ రీడింగ్‌పై ప్రత్యేక శిభిరంలో ఆసక్తి కనబరచడం పట్ల పద్మావతి విద్యార్థులకు అభినందించారు. కార్యక్రమంలో ఎస్.సూర్యనారాయణరాజు, శాఖగ్రంథాలయ అధికారి ఎం.ఉషారాణి, విద్యార్థులు పాల్గొన్నారు.

# హ్యాండ్‌లూమ్ టెక్నాలజీలో డిప్లొమా కోర్సులో ప్రవేశాలు

**విజయనగరం, మే24 (ప్రభాత వార్త) :** వచ్చే విద్యా సంవత్సరానికి(202324) హ్యాండ్‌లూమ్ టెక్నాలజీలో మూడేళ్ల డిప్లొమా కోర్సులో ప్రవేశానికి అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్టు నెల్లూరు జిల్లా వెంకటగిరిలోని శ్రీ ప్రగడ కోటయ్య మెమోరియల్ ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హ్యాండ్‌లూమ్ టెక్నాలజీ ప్రత్యేక అధికారి జి.వెంకటరామ్ తెలిపారు. పదో తరగతి లేదా తత్సమాన పరీక్షల్లో ఉత్తీర్ణులై జూలై 1, 2023 నాటికి 15 నుంచి 23 సంవత్సరాల వయస్సు గల వారు ఈ కోర్సులో ప్రవేశానికి అర్హులని పేర్కొన్నారు. షెడ్యూల్డు కులాలు, తెగల అభ్యర్థులకు 25 సంవత్సరాల వరకు ప్రవేశానికి అనుమతిస్తారని తెలిపారు. ఏపిలోని వెంకటగిరిలో వున్న 53 సీట్లతో పాటు, తమిళనాడులోని సేలంలో 12, కర్ణాటకలోని గడగ్‌లో 4, ఒడిశాలోని బర్గర్‌లో వున్న 9 సీట్లు కలసి మొత్తం 78 సీట్లు అందుబాటులో వున్నట్లు పేర్కొన్నారు. డిప్లొమా కోర్సులో లేటరల్ ఎంట్రీ కింద ఇంటర్ ఎంపిసి, ఇంటర్ ఒకేషనల్(టెక్స్‌టైల్స్), ఐటిఐ కోర్సుల్లో ఉత్తీర్ణులైన అభ్యర్థులకు నేరుగా రెండో సంవత్సరంలోకి ప్రవేశం కల్పిస్తారని తెలిపారు. ఈ కోర్సులో 52 సీట్లలో ప్రవేశానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్టు పేర్కొన్నారు. దరఖాస్తుల విక్రయాన్ని మే 17వ తేదీ నుంచి ప్రారంభించామని, జూన్ 26వ తేదీలోగా ఈ కోర్సులకు దరఖాస్తులు చేసుకోవలసి వుంటుందని పేర్కొన్నారు. ఇతర సమాచారం వివరాల కోసం www.iihtvgr.com వెబ్‌సైట్‌ను సందర్శించాలని, 086252 95003 ఫోన్ నెంబరులో, 9399936873, 9866169908, 9010243054 మొబైల్ నెంబర్లలో సంప్రదించాలని కోరారు.

# శ్రీ వేంకటేశ్వర అరుంధతి కళ్యాణ మండపం ప్రారంభోత్సవం



**కురుపాం, మే 24 ప్రభాతవార్త :** మండలంలో స్థానిక కస్పా గదబవలస గ్రామంలో ఉన్న శ్రీ వెంకటేశ్వర దేవాలయం వద్ద అరుందతి కళ్యాణ మండపం ప్రారంభోత్సవం జరిగింది. బుధవారం కురుపాం వ్యాపార వేత్త కీ.శే.గుడ్ల రాజు, అరుంధతి దంపతుల జ్ఞాపకార్థం వారి కుమారులు గుడ్ల చిరంజీవి రావు,గుడ్ల నాగ భూషణం,గుడ్ల రమేష్ వర ప్రసాద రావు దంపతులు వారి సొంత నిధులతో స్థానిక కస్పా గదబవలస గ్రామంలో గల శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయ ప్రాంగణం లో పేద ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా కళ్యాణ మండపాన్ని నిర్మించి వీరికి ఉన్న భక్తి ని నిరూపించు కున్నారు.దేవుని పూజలు భక్తి శ్రద్ధలతో వైభంగా జరిపించి చుట్టు ప్రక్కల గ్రామాల భక్త ప్రజానీకానికి అన్న సమారాధన జరిపించారు. ఈ కార్యక్రమానికి గ్రామ పెద్దల, భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై దేవుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

# సంక్షేమ పథకాలతో ప్రజలు సంతృప్తి

### - ఎమ్మెల్యే శంబంగి



**రామభద్రపురం, మే 24 ప్రభాతవార్త :** నాలుగేళ్ళ పాలనలో ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం తూచా తప్పకుండా అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతో ప్రజలు సంతృప్తిగా ఉన్నారని స్థానిక ఎమ్మెల్యే శంబంగి వెంకట చిన అప్పలనాయుడు అన్నారు. బుధవారం రామభద్రపురం మండలం పాతరేగ గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ఆయన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ప్రతి ఇంటికి వెళ్లి సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా?, సీఎం జగన్మోహన్ రెడ్డి పరిపాలన పట్ల సంతోషంగా ఉన్నారా లేదా అని ప్రజలను ఆరా తీశారు. సంక్షేమం అభివృద్ధి ధ్యేయంగా తమ ప్రభుత్వం పనిచేస్తుందని తెలిపారు. గత ప్రభుత్వాల మాదిరిగా కాకుండా పార్టీలకతీతంగా అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందిస్తున్న ఏకైక ప్రభుత్వం వైయస్సార్సీపి అని కొనియాడారు.ప్రతి ఇంటికి ప్రభుత్వం నుండి చేకూరిన లబ్ధిని వివరిస్తూ ప్రభుత్వం ముద్రించిన బుక్ లెట్లను లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే సోదరులు శంబంగి వేణుగోపాలనాయుడు, జడ్పీటీసీ అప్పికొండ సరస్వతమ్మ, సర్పంచ్ గొట్టాపు రాజు, ఎంపీటీసీ పెద్దింటి రామినాయుడు, మాజీ సర్పంచ్ గొర్లె శ్రీనివాసరావు, ఎంపీడీఓ రామమణి, వైసీపీ నాయకులు పెద్దింటి పైడిపు నాయుడు, గొట్టాపు పైడిపు నాయుడు, ప్రభుత్వ అధికారులు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, తదితరులు పాల్గొన్నారు.

# జగనన్న విద్యాకానుకలను పరిశీలించిన సబ్ కలెక్టర్



**కురుపాం, మే 24 ప్రభాతవార్త :** మండలానికి మంజూరైన జగనన్న విద్యా కానుకలను మన్యం జిల్లా పాలకొండ డివిజన్ సబ్ కలెక్టర్ నురూల్ కుమార్ పరిశీలించారు. బుధవారం కురుపాం మోడల్ స్కూల్‌లో ఉన్న జగనన్న విద్యాకానుక మండల స్టాక్ పాయింట్‌ను సందర్శించారు. జెవికెకి సంబంధించి ఇంతవరకు మండల పాయింట్‌కి 32,512 పాఠ్య పుస్తకాలు, గర్ల్స్ యూనిఫాం 3511, బాయ్స్ యూనిఫామ్ 4153 వచ్చినట్లు మండల విద్యాశాఖాధికారి నిమ్మక సత్యన్నారాయణ వివరించారు. ఈ కార్యక్రమంలో సిఆర్‌పిలు, ఐఈఆర్‌టీసీలు పాల్గొన్నారు. అలాగే మండలంలో మొండెంఖల్ సచివాలయాన్ని సందర్శించారు. సచివాలయం సిబ్బంది హాజరు, వారి పనితీరును పరిశీలించారు.

# నేటి నుండి వాలంటీర్లకు సత్కారాలు

**వేపాడ, మే 24 ప్రభాతవార్త :** వేపాడ మండలంలోని గ్రామ సచివాలయాల వాలంటీర్లకు నేటి నుండి 31వ తేదీ వరకు సత్కరించి, ప్రోత్సాహకాలు అందజేస్తామని ఎంపీడీవో బి.ఎస్.కె.ఎన్.పట్నాయక్ తెలిపారు. ఈనెల 25న సోంపురం, సింగరాయి, ఆతవ గ్రామా సచివాలయాల్లోనూ, 26న కొండగంగు బూడి, బొద్దాం, పాటూరు గ్రామాల్లోనూ, 27న రామస్వామిపేట, జాకీరు, దబ్బిరాజుపేట గ్రామాల్లోనూ, 29న వావిలపాడు, వీలుపర్తి, నల్లబిల్లి గ్రామాల్లోనూ 30న కొమ్ముపల్లి, బల్లంకి, బాణాది గ్రామాల్లోను, 31న నీలకంఠ రాజపురం, వేపాడ, వల్లంపూడి గ్రామాల్లోనూ గ్రామసభలు నిర్వహించి ఉత్తమ వాలంటీర్లకు ప్రోత్సాహకాలు అందజేయడం జరుగుతుందని ఆయన తెలిపారు.

# పారిశ్రామికవాడలో ప్లాస్టిక్ వ్యర్థాలపై క్లీనింగ్ డ్రైవ్



**విజయనగరం, మే24 (ప్రభాత వార్త) :** నగరంలోని వి.టి.అగ్రహారం పారిశ్రామికవాడలో రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి, ఏపీ పారిశ్రామిక మౌలిక సదుపాయాల సంస్థ ఆధ్వర్యంలో బుధవారం ప్లాస్టిక్ వ్యర్థాల ఏరివేత కార్యక్రమం నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వ పిలుపు మేరకు మిషన్ లైఫ్‌లో భాగంగా పారిశ్రామిక సంఘాలు, మున్సిపల్ కార్పొరేషన్, ఇండస్ట్రియల్ ఏరియా లోకల్ అథారిటీ, పరిశ్రమల యాజమాన్యాల ప్రతినిధులు ఈ కార్యక్రమంలో పాల్గొని వ్యర్థాలను తొలగించారు. ఈ సందర్భంగా పర్యావరణహిత జీవనశైలిని అనుసరిస్తామని అందరితో ప్రతిజ్ఞ చేయించారు. కాలుష్య నియంత్రణ మండలి పర్యావరణ ఇంజనీర్ టి.సుదర్శనం, ఏపిఐఐసి జోనల్ మేనేజర్ సి.యతిరాజులు, ఐలా అసిస్టెంట్ జోనల్ మేనేజర్ బి.రామకృష్ణ, పారిశ్రామిక వాడ పరిశ్రమల సంఘం అధ్యక్షుడు ఎం.రామలింగయ్య తదితరులు పాల్గొన్నారు. పర్యావరణహితమైన జీవనశైలిని అనుసరించడం ద్వారా పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ తమ వంతు పాత్ర పోషించాలని ఇఇ సుదర్శనం పేర్కొన్నారు. మిషన్ లైఫ్‌లో భాగంగా పర్యావరణంపై అవగాహన కోసం పలు కార్యక్రమాలు చేపడుతున్నామని చెప్పారు.

# సిసి రోడ్లకు ఎమ్మెల్సీ రఘురాజు శంకుస్థాపన



**శృంగవరపుకోట, మే 24 ప్రభాతవార్త :** మండలంలోని వశి గ్రామంలో రూ.2 లక్షల రూపాయల అంచనా విలువతో చేపట్టబోయే సిసి రోడ్డు, కాలువల నిర్మాణ పనులకు ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు శంఖుస్థాపన పనులకు శ్రీకారం చుట్టారు. కార్యక్రమంలో ఎస్.కోట ఎంపిపి ఎస్.సోమేశ్వరరావు, జెడ్పీటిసి ఎం.వెంకటలక్ష్మి, వైస్ ఎంపిపి ఇందుకూరి సుధారాజు, తిమిడి సర్పంచ్ వబ్బిన త్రినాదమ్మ, తిమిడి ఎం.పి.టి.సి పడాల ధర్మారావు, తిమిడి వైస్ సర్పంచ్ బర్ల స్వామినాయుడు, వార్డు సభ్యులు పాపాల జగన్నాథం, వబ్బిన కాటమయ్య, ఆవాల చిన్నయ్య, నాయకులు సతీష్, వశి వెంకటరావు, పంచాయితీ రాజ్ ఇంజనీరింగ్, సచివాలయ సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

# రైతులకు అవగాహన కల్పించండి

### - జిల్లా పదసంచాలకులు లక్ష్మీనారాయణ



**గజపతినగరం, మే 24 ప్రభాతవార్త :** ఉద్యాన వన శాఖ అమలు చేస్తున్న పథకాలపై రైతులకు సంపూర్ణ అవగాహన కల్పించాలని ఆశాఖ జిల్లా పద సంచాలకులు లక్ష్మీనారాయణ అన్నారు. బుధవారం గజపతినగరం వ్యవసాయ డివిజన్ పరిధి లోని రైతు భరోసా కేంద్రాల వ్యవసాయ, ఉద్యాన సహాయకులకు ఈ ఖరీఫ్‌లో ఉద్యాన, బిందు, తుంపర్ల సేద్యం కార్యాచరణ ప్రణాళిక, సంసిద్ధతపై గజపతినగరం-2 ఆర్‌బికె కేంద్రం వద్ద ఒకరోజు శిక్షణ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు పథకాలను సద్వినియోగం చేసుకునేలా చూడాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతులకు అందిస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. బిందు, తుంపర్ల సేద్యం పథకాల మార్గదర్శకాలు, విధివిధానాలపై సంపూర్ణ అవగాహన కల్పించారు. 2023-24 వార్షిక ఉద్యాన ప్రణాళిక తయారి పైన అవగాహన పెంపొందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యాన కార్యాలయ సహాయ సంచాలకులు శైలజ, ఇంజనీరింగ్ అధికారి శ్రీనివాసావు, ఉద్యానవన శాఖ అధికారి ఎ.రాజశేఖర్ పాల్గొన్నారు.

# నేడు పలు ప్రాంతాలకు విద్యుత్ అంతరాయం : ఇఇ

**విజయనగరం రూరల్ ఏప్రిల్ 24 ప్రభాత వార్త:** తోటపాలెంలోని 33/11కెవి విద్యుత్ సబ్ స్టేషన్‌లో కొత్త పవర్ ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు నేపథ్యంలో సబ్ స్టేషన్ పరిధిలో గురువారం పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని ఈపీడీసీఎల్ ఈఈ నాగిరెడ్డి కృష్ణ మూర్తి. తెలిపారు. తోటపాలెంలోని బాలాజీ నగర్, సెంట్రల్ బ్యాంకు నాయుడు కాలనీ బ్యాంకులకు ఉదయం 7 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు విద్యుత్ అంతరాయం ఉంటుందని పేర్కొన్నారు. తోటపాలెం సబ్ స్టేషన్ పరిధిలో గల విద్యుత్ వినియోగదారులు సహకరించాలని ఒక ప్రకటనలో తెలిపారు.

# వాలంటీర్లను సన్మానించిన సర్పంచ్ బత్తుల



**సంతకవిటి, మే 24 ప్రభాతవార్త :** మండలంలో మండా కురిటి గ్రామంలో సచివాలయం పరిధిలో గల వాలంటీర్లు అందరికీ గ్రామ సర్పంచ్ బత్తుల నారాయ ణమ్మ అధ్యక్షతన సన్మాం జరిగింది. బాగా పని చేసిన వాలంటీర్లుకు గుర్తింపునివ్వడం జరిగిందని సర్పంచ్ అన్నారు. ప్రతీ ఒక్కరికీ ప్రభుత్వం అందించే పథకాలను ప్రజలకు అందేటట్లు చూడాలపి ఎంపిడిఒ రఘునాథచారి అన్నారు. ఈ కార్యక్రమానికి ఎంపిడిఒ గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# బాల కార్మికులను నిర్మూలించండి




**విజయనగరం, మే 24 (ప్రభాత వార్త) :** బాల బాలికలతో పనులు, వెట్టిచాకిరీ చేయించరాదని విజయనగరం మండలం, అయ్యన్నపేటలోని చెంచుల కాలనీలో అంతర్జాతీయ తప్పిపోయిన పిల్లలు రోజు సందర్భంగా జరిగిన న్యాయ అవగాహనా సదస్సులో సీనియర్ సివిల్ జడ్జి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె.నాగమణి మాట్లాడారు. మానవ అక్రమ రవాణా చేయరాదని, బాల బాలికలను, స్త్రీ పురుషులను ఒక చోటు నుండి మరొక చోటికి చట్ట వ్యతిరేక కార్యకలాపాలైన బిక్షాటన, వ్యభిచారం వెట్టిచాకిరీ, పనులకు తరలించరాదని, అటువంటి పనులు చేసిన వారిని న్యాయస్థానం కఠినంగా శిక్షిస్తుందని హెచ్చరించారు. విజయనగరం తహశీల్దార్ సి.హెచ్.బంగారు రాజు మాట్లాడుతూ బడి ఈడు పిల్లలు బడిలో ఉండాలని, పెద్దలు పనికిపోవాలని, బాల బాలికలకు ప్రభుత్వం అందించే సంక్షేమ ఫలాలను వినియోగించుకొని ఉన్నత విద్యావంతులుగా ఎదగాలని కోరారు.

### కళ్లేపల్లి వెలుగు బుక్ కీపర్

# మర్డర్ కేసును ఛేదించిన పోలీసులు



**ఎల్.కోట, మే24 (ప్రభాత వార్త) :** మండలంలోని కళ్లేపల్లి గ్రామానికి చెందిన గోకాడ మహేశ్వరి మర్డర్ కేసును అతి తక్కువ సమయంలోనే ఛేదించి నిందితులను పోలీసులు అరెస్ట్ చేసారు. దీనికి సంబంధించి బుధవారం నిందితులను ఎల్.కోట పోలీస్ స్టేషన్‌లో విజయనగరం డిఎస్పీ ఆర్.గోవింద రావు సమక్షంలో ఎస్.కోట సిఐ సింహాద్రినాయుడు, ఎస్ఐ ముకుందరావులు విలేకరుల ముందు ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా డిఎస్పీ హత్య జరిగిన విధానాన్ని వివరించారు. మరణించిన గోకాడ మహేశ్వరీ, గాడి చిన్నతల్లులు ఒకే గ్రామానికి చెంది వెలుగు కేంద్రంలో బుక్ కీపర్‌లుగా పని చేస్తూ స్నేహంగా ఉండేవారని, వీరు మహిళా సమాఖ్యకి చెందిన పొదుపు సంఘాల వారు స్త్రీ నిధి రూపంలో తీసుకున్న అప్పు డబ్బులు ప్రతి నెల బ్యాంకుకు కట్టమని వీరిరువురకు ఇచ్చే వారని, ఆ డబ్బులు బ్యాంకుకు కట్టకుండా సొంతానికి వాడు కున్నారని అలగే మహేశ్వరీ వద్ద చిన్నతల్లి కొంత డబ్బుకూడా అప్పు తీసుకుని తిరిగి ఇవ్వకపోవడం స్త్రీ నిధి డబ్బులు తిరిగి బ్యాంకుకు కట్టేద్దామని మహేశ్వరీ చిన్నతల్లిపై ఒత్తిడి తేవడంతో డబ్బులు తిరిగి ఇచ్చేందుకు చిన్నతల్లి నిరాకరించడంతో ఇద్దరి మధ్య మనస్పర్థలు మొదలయ్యాయి. దీనితో ఈ విషయం మహేశ్వరీ ద్వారా బయటకు వస్తే తన పరువు పోతుందని భావించిన చిన్నతల్లి మహేశ్వరిని చంపేందుకు పథకం రచించింది. దీనితో సమస్యను తన ప్రియుడు అయిన డెంకాడ వాసుకి చెప్పడంతో ఇద్దరు కలిసి ఈమెను హత్య చేసేందుకు పథకం సిద్ధం చేసుకున్నారని, అనుకున్నట్లే ఈ నెల 17వ తేదీన విజయనగరం మీటింగ్ ఉండడంతో ముగ్గురు కలిసి విజయనగరం చిన్నతల్లి ప్రియుడి కార్‌లో విజయనగరం 9 గంటలకు బయలు దేరి వెళుతూ అలమండ సంత వద్ద టిఫిన్ చేసారని, అటు పై కార్‌ను ముందుకు పోనిచ్చి జామి ఫ్లై ఓవర్ బ్రిడ్జి ప్రక్క రూట్‌లోకి కార్‌ని మళ్లించి ఎవరు లేని సమయంలో పథకం ప్రకారం చినతల్లి, డెంకాడ వాసులు కలిసి చున్నీని పీకకి చుట్టి చంపేశారని, అనంతరం చిన్నతల్లి ఆటోలో ఏమి తెలియనట్లు విజయనగరం మహిళా ప్రాంగణంలో జరిగే మీటింగ్‌కి వెళ్లి పోయింది. శవాన్ని మాయం చేసేందుకు డెంకాడ వాసు తన కారులో పలు చోట్ల తిరిగి ఎవరికీ అనుమానం రాకూడదని చివరకు దాసులు పాలెం వెళ్లే రోడ్డులో సమయం 11-12 గంటల ప్రాంతంలో చెరువు ప్రక్కన పొదల్లో పడవేసి వెళ్లిపోయినట్లు విచారణలో నింధితుల తెలిపారన్నారు. వీరిపై అనుమానం పెరుగుతుందని, తెలుసుకొని ఊరి విడిచి పోయేందుకు కళ్లేపల్లి గ్రామానికి చెందిన కోరాడ సాయి కుమార్ సహాయం తీసుకుని ఆటోలో పారిపోతుండగా సమాచారం తెలుసుకున్న ఎస్ఐ ముకుందరావు సిబ్బంది వీరిని గంగుబూడి వద్ద అదుపులోకి తీసుకుని విచారించినట్లు డిఎస్పీ తెలిపారు. ఈ కేసును ఛేదించడంలో తమ ప్రతిభ ఉపోయోగించి నిందుతులను తక్కువ సమయంలో అదుపులోకి తీసుకున్న ఎల్.కోట, వేపాడ ఎస్ఐలను, సిబ్బందిని డిఎస్పీ అబినందించారు.

# మన్యంలో కుండపోత వర్షం..

### ఉక్కబోత నుంచి ఉపశమనం



**సీతంపేట, మే 24 ప్రభాతవార్త** సీతంపేట ఏజేన్సీ ప్రాంతంలో బుధవారం సాయంత్రం కుండపోత వర్షం కురిసింది. ఉదయం నుంచి ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్నప్పటికీ సాయంత్రానికి ఆకాశం ఒక్కసారిగా మేఘామృతమై భారీ వర్షం కురిసింది. కర్తెలు సమయం కావడంతో ఒకపక్క ఎండ వేడి, మరోపక్క ఉక్కపోతతో అల్లాడుతున్న మన్యం వాసులకు బుధవారం కురిసిన వర్షం ఎంతో ఊరటనిచ్చింది. ఇలాగే రోజు విడిచి రోజు అకాల వర్షాలు కురుస్తుంటే వేసవితాపం ఇక ఉండదని మన్యం వాసులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

### యాభై రూపాయలు ఖర్చుతో

# అన్ని పంటల నివారణకు పురుగు మందు



**పాచిపెంట, మే 24 ప్రభాతవార్త :** కేవలం యాభై రూపాయల ఖర్చుతో ఒక ఎకరానికి కావాల్సిన అన్ని పంటలపై పని చేసే పురుగు మందును రైతులు తమ ఇంటి వద్ద తయారు చేసుకోవచ్చని వ్యవసాయ అధికారి కె.తిరుపతిరావు అన్నారు. మండలంలో పి.కొనవలసలో ఐసిఆర్‌పి కుమార్ తయారు చేసిన పంచతంత్ర కషాయం 40 రోజులు తరువాత మాత్రమే అందుబాటులో వస్తుందని కాబట్టి ఇప్పటి నుంచే తయమారు చేసుకుంటే రసాయన పురుగు మందుపై ఖర్చును తగ్గించవచ్చన్నారు. తయారు చేసిన మందుని ఆరు నెలల పాలు నిల్వ చేసి వాడుకోవచ్చన్నారు. వ్యవసాయ అధికారి తిరుపతిరావు మాట్లాడుతూ ఈ సంవత్సరం దీనిని ప్రయోగాత్మకంగా పరీక్షిస్తామని పనిచేసినట్లయితే రైతులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని సాగు ఖర్చులు తగ్గుతాయన్నారు. డివిజనల్ యాంకర్ యశోదమ్మ మాట్లాడుతూ రెండు కేజీల పచ్చిమిర్చి రెండు కేజీల వెల్లుల్లి రెండు కేజీల పొగాకు పొడి పావు కిలో పసుపు పది రకాల చేదు ఉన్న ఆకుల ముద్దలను వేప కానుగా ఉమ్మెత్త, గన్నేరు, జిల్లేడు, జామ, బొప్పాయి, సీతాఫలం తదితర కలిపి 200 లీటర్ల నీటిలో ఐదు లీటర్ల ఆవు మూత్రం వేసి పావు కిలో ఇంగువ కలువుకుని ఉదయం సాయత్రం ఒక నిముషం పాటు సవ్యదిశలో 40 రోజులు పాటు కలుపుతూ ఉండాలని తెలిపారు. ఎంసిఆర్ పి.బాలకృష్ణ మాట్లాడుతూ ఒక ఎకరానికి కేవలం ఆరు లీటర్లు సరిపోతుందని 200 లీటర్లు కషాయం తయారీకి ఐదువందల రూపాయలు మాత్రమే ఖర్చు అవుతుందన్నారు. కాబట్టి అన్ని పంటలలో అన్ని రకాల పురుగులను కేవలం యాభై రూపాయల ఖర్చుతో నివారించుకోవడమే కాకుండా పంట ఎదుగుదలకు కూడా ఉపయోగపడి పర్యావరణానికి ఎలాంటి హాని కలగదన్నారు. ఈ కార్యక్రమంలో ఐపిఆర్ వి.విజయ్, రైతులు పాల్గొన్నారు.

### ఈదురుగాలులతో భారీ వర్షం..

# విద్యుత్ సరఫరాకు అంతరాయం

**వేపాడ, మే 24 ప్రభాతవార్త :** వేపాడ మండలంలోని పలు గ్రామాల్లో బుధవారం సాయంత్రం పెను గాలులతో కూడిన భారీ వర్షం కురిసింది. దీంతో వాతావరణం ఒక్కసారిగా చల్లబడడంతో ప్రజలు వేసవి తాపము నుండి ఉపశమనం పొందారు. అయితే ఈ గాలులకు పలుచోట్ల చెట్లు పడి విద్యుత్ సరఫరాకు తీవ్ర అంతరాయం కలిగింది. అలాగే మామిడి పంటకు గాలుల తాకిడి వల్ల కాయలు నేల రాలి తీవ్ర నష్టం వాటిలిందని పలు గ్రామాల రైతులు ఆందోళన వ్యక్తం చేశారు.

# రహదారి పరిశీలించిన పిఓ కల్పనకుమారి



**సీతంపేట, మే 24 ప్రభాతవార్త :** మండలంలోని మర్రిపాడు నుంచి రేగులగూడ మీదుగా ద్వారాబంధం గ్రామం వరకు నిర్మించే రహదారిని ఐటిడిఎ పిఓ కల్పనకుమారి పరిశీలించారు. బుధవారం అటవీశాఖ డిఎఫ్ఓ ప్రసునతో కలిసి రహదారిని పరిశీలించారు. ఈ సందర్భంగా పీఓ మాట్లాడుతూ రోడ్డు నిర్మాణానికి ఫారెస్ట్ అనుమతులు తీసుకుని వెంటనే పనులు ప్రారంభిం చాలని అన్నారు. సాంకేతిక సమస్యలు ఏమైనా ఉంటే వెంటనే పరిష్కరించుకోవాలని సూచించారు. ఫారెస్ట్ అనుమతులకు సంబంధించిన పనులను వీలైనంత త్వరగా పూర్తి చేయాలని డిఎఫ్ఓకు సూచించారు. ఈ పరిశీలనలో పిఆర్ ఈఈ రాధారాణి, ఫారెస్ట్ అధికారి హరి, ఇతర సిబ్బంది తదితరులు ఉన్నారు.

# బస్సు షెల్టర్ నిర్మాణానికి ఎంపీపీ భూమి పూజ



**వంగర మే24 (మేజర్ న్యూస్) :** మండల కేంద్రమైన వంగరలో బస్సు షెల్టర్ నిర్మాణం కొరకు ఎంపీపీ సురేష్ ముఖర్జీ బుధవారం కొబ్బరికాయ కొట్టి భూమి పూజ నిర్వహించారు. ఈ బస్సు షెల్టర్ నిర్మాణం కొరకు ఎంపీ బెల్లాన చంద్రశేఖర్ రావు 4.95 లక్షల రూపాయల నిధులు మంజూరు చేశారు. బస్సు షెల్టర్ నిర్మాణం పూర్తయితే ప్రయాణికుల కష్టాలు కొంతమేరకు తీరిన ట్లేనని చెప్పాలి. కార్యక్రమంలో పిఆర్ ఏఈ ఆనందరావు, సర్పంచులు, ఎంపీటీసీ పాల్గొన్నారు.

## గ్రామ గ్రామానికి మౌలిక సదుపాయాలను మరింత చేరువ చేస్తాం

### రాష్ట్ర డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు



విశాఖపట్నం, మే 24, ప్రభాతవార్త

చీడికాడ మండలంలోని దిబ్బపాలెం గ్రామంలో గడపకు గడపు మన ప్రభుత్వం కార్యక్రమంలో రెండవ రోజు నాడు రా ష్ట్ర డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు పాల్గొన్నారు. వైసీపీ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పధకాలు ద్వారా దిబ్బపాలెం సచివాలయం పరిధిలో 1,342 మంది లబ్ధిదారులకు 14,49,57,850/-కోట్ల రూపాయల లబ్ధి చేకూరిందని తెలిపారు. భారత రత్న అంబేద్కర్ విగ్రహానికి స్థానిక నాయకులు ప్రజా ప్రతీనిధులతో కలిసి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అంగన్వాడీ కేంద్రాన్ని పరిశీలించి చిన్నారులకు అందిస్తున్న పౌష్టికహారంపై చిన్నారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. అనంతరం వారికి తినుబండారాలు అందించి సరదాగా కాలక్షేపం చేశారు. అంగన్వాడీలో గర్భిణులకు ఏర్పాటు చేసిన సీమంతంలో పాల్గొని వారిని ఆశీర్వదించారు. రెండు రోజులలో 759 నివాసాలను సందర్శించి ప్రభుత ం ముద్రించిన కరపత్రాలను అందించి ఆయా కుటుంబాలకు ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాల గూర్చి వివరించారు. ఇటీవల ప్రమాదవశాత్తు మృతి చెందిన ఆర్మీ జవాన్ మధుమంతి మహేష్ (26) కుటుంబ సభ్యులను మంత్రి పరామర్శించారు. మహేష్ కుటుంబ సభ్యులను ఓదార్చి వారికి సహాయంగా ఉంటానని భరోసా ఇచ్చారు. విద్యుత్ డ్రైనేజీ,సీసీ రోడ్లుకు మరమ్మతులకు కావలిసిన 20లక్షల నిధులు మంజూరు చేస్తున్నట్టు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల జెడ్పీటీసీ మండల గ్రామస్థాయి అధికారులు నాయకులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



## విబి హ్యూమానిటీ ఫౌండేషన్ పేదవాడి ఫౌండేషన్

### వృద్ధురాలైన భానుకు నిత్యావసర సరుకుల పంపిణీ



విశాఖపట్నం, మే 24, ప్రభాతవార్త

విశాఖలో పేదలకు అండగా నిలబడుతూ ఎంతో మంది ఆదరాభిమానాలు పొందిన విబి హ్యూమానిటీ ఫౌండేషన్ సభ్యుల సహకారంతో బుధవారం ఆర్ అండ్ బి ప్రాంతంలో ఉన్నటువంటి ఒక నిరుపేద మహిళ అయినటువంటి మిడదల భానుకు ఒక నెల సరపడ నిత్యవసర సరుకులు అందజేయడం జరిగింది. 80 సంవత్సరాలు వృద్ధురాలు మిడదల భాను కొంతకాలం ముంద నుంచి ఒంటరిగా జీవనం కొనసాగిస్తూ తన ముసలితనాన్ని వెనుకపెట్టి తన కష్టాన్ని నమ్ముకుని పనిచేస్తూ జీవనం కొనసాగిస్తుంది. విబి హ్యూమానిటీ ఫౌండేషన్ సభ్యులు సహకారంతో తనకు రేషన్ ఇవ్వడం ఆనందంగా వుందన్నారు. ఈ ఫౌండేషన్ ప్రతినెల ఒక పేద కుటుంబానికి సేవ చేస్తూ తమ ఉనికిని చాటుకుంటున్నారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు ఫౌండేషన్ మరిన్ని చేస్తామని విబి హ్యూమానిటీ ఫౌండేషన్ వ్యవస్థాపకులు తెలిపారు.

## జగనన్న లబ్ధిదారులకు జియో టాకింగ్



అనకాపల్లి, మే 24, ప్రభాతవార్త

అనకాపల్లి గవరపాలెం 80వ వార్డు పరిధిలోని బుధవారం అర్హులైన నిరుపేదలకు కోడూరు జగనన్న లేఔట్ లో కార్పొరేటర్ కోణతాల నీలి మబాస్కర్ ఆధ్వర్యంలో అందరికీ జియో టాకింగ్ చేశారు. ఈ కార్యక్రమంలో పెంటకోట సన్యాసినాయుడు, కర్రి మోది నాయుడు, పెంటకోట అప్పలనాయుడు, పోలమరశెట్టి నాగు, పెంటకోట సాగర్, పెంటకోట తేజ, కోన శివకృష్ణ హౌసింగ్ డిపార్ట్మెంట్ ఏఈ మరియు సచివాలయ సెక్రటరీస్ తదితరులు పాల్గొన్నారు.

## జగనన్న ఆణిముత్యాలకు నక్కపల్లి కళాశాల విద్యార్థిని ఎంపిక

### పలువురు అభినందనలు



నక్కపల్లి, మే 24, ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన జగనన్న ఆణిముత్యాల అవార్డుకు మండలంలోని నక్కపల్లికి చెందిన జూనియర్ కళాశాల విద్యార్థిని సిరిపల్లి మేరీ ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ శైలజ బుధవారం తెలిపారు. మేరీ 1000 మార్కులకు గాను 864 మార్కులు రావడంతో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రకటించిన ఆణిముత్యాలు అవార్డు ద్వారా రూ.15వేలు నగదుతో అవార్డు అందుకోనున్నది. ఈ అవార్డుకు ఎంపికైన మేరీని కళాశాల అధ్యాపకులతో పాటు అప్పారావు (మాస్టర్) కళాశాల అభివృద్ధి కమిటీ చైర్మన్ మాడెంరాజులు అభినందించారు.

## ప్రారంభమైన ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షలు




నక్కపల్లి, మే 24, ప్రభాతవార్త

ఇంటర్ మొదటి, రెండవ సంవత్సరంలో వివిధ సబ్జెక్టులు తప్పిన వారికి మళ్లీ నిర్వహించే పరీక్షలు బుధవారం ప్రారంభమయ్యాయి. నక్కపల్లి రెసిడెన్షియల్, జూనియర్ కళాశాల సెంటర్లగా విద్యార్థులు పరీక్షలు వ్రాస్తున్నారు. ప్రిన్సిపాల్ శారదా శైలజాలు పర్యవేక్షణలో ఈ పరీక్షలు ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి.

మండలంలోని గొడిచెర్ల పిఎసిఎస్ పరిధిలో ఉన్న గ్రామ వార్డు వాలంటీర్ల సత్కార కార్యక్రమంలో ఎమ్మెల్యే గొల్లబాబూరావు, రాష్ట్ర మున్సిపల్ అడ్మినిస్ట్రేట్ డైరెక్టర్ వీసం రామకృష్ణల చేతుల మీదుగా ఎంపిపి ఏనుగుపల్లి రత్నం సర్పంచ్ అల్లు పార్వతీలను సత్కరించిన దృశ్యం... అనంతరం దోసలపాడు సచివాలయ వార్డు వాలంటీర్లతో ఎండివో దెందుకూరి సీతారామరాజు, డైరెక్టర్ వీసం రామకృష్ణ, ఎంపీపీ





రత్నం జెడ్పీటీసీ గోసల కాసులమ్మ, వైస్ ఎంపీపీ వీసం నానాజీలతో ఉన్నారు. (నక్కపల్లి, ప్రభాతవార్త)

## అత్యవసర పనులకు ప్రాధాన్యత

### జివిఎంసి కమిషనర్ సిఎం సాయికాంత్ వర్మ



విశాఖపట్నం, మే 24, ప్రభాతవార్త

నగరంలో అత్యవసర పనులకు ప్రాధాన్యత ఇస్తున్నట్లు జివిఎంసీ కమిషనర్ సిఎం సాయికాంత్ వర్మ పేర్కొన్నారు. బుధవారం ఆయన జోన్లు 5, 3లోని కైలాసపురం, సాలిగ్రామపురం, డిఎల్బి క్వార్టర్స్ అయ్యప్ప నగర్, శ్రీనివాసనగర్, ఏఎస్ఆర్ నగర్, మురళి నగర్, మాధవధారతో పాటు శివాజీ పార్కు, బీచ్ రోడ్డులోని స్విమ్మింగ్ పూల్ తదితర ప్రాంతాలలో పర్యటించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలో అత్యవసర పనులకు ప్రాధాన్యం ఇస్తున్నామని అలాగే నగరంలో ప్రధాన రహదారులతో పాటు వీధి రోడ్లలో పారిశుధ్య పనులకు ప్రాధాన్యం ఇస్తున్నామని అలాగే నగరంలో ప్రధాన రహదారులతో పాటు వీధి రోడ్లలో పారిశుధ్య పనులు పక్కాగా జరగాలన్నారు. చాలాచోట్ల వీధి, రోడ్లలో వ్యర్థాలు కనిపిస్తున్నాయని ఆయా సచావాలయాల పరిధిలోని శానిటరీ కార్యదర్శులు వీధిలోని వ్యర్థాలపై ప్రత్యేక దృష్టి సారించి చెత్త కుప్పలను ఎప్పటికప్పుడు తొలగించాలని ఆదేశించారు. తదుపరి శివాజీ పార్కును సందర్శించారు. ఈ సందర్భంగా వాకర్స్ అసోసియేషన్ సభ్యులు మరుగుదొడ్ల నడక మార్గం తాగునీరు, విద్యుత్తు సమస్యలు శివాజీ పార్క్లో ఉన్నాయని వాటిని పునరిద్దించాలని కమిషనర్కు తెలియజేయగా కమిషనర్ స్పందిస్తూ అత్యవసర పనులు తర్వతగతిన చేపట్టేందుకు టెండర్లును పిలివాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. అనంతరం బీచ్ రోడ్డులో ఉన్న స్విమ్మింగ్ పూల్ను సందర్శించి పనులను పరిశీలించారు. దాదాపు 70శాతం పనులు పూర్తియ్యాయని మిగిలిన పనులు త్వరగా చేపట్టి ప్రజలకు స్విమ్మింగ్ పూలుని అందుబాటులోకి తీసుకురావాలని అలాగే స్విమ్మింగ్ సంబంధించిన సామాగ్రి అంతా సమకూర్చుకోవాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో జోనల్ కమిషనర్ విజయలక్ష్మీ, డిడిహెచ్ దామోదర్ రావు పర్యవేక్షక ఇంజనీర్ వినయ్ కుమార్ కార్యనిర్వహాక ఇంజనీర్ సుధాకర్ అసిస్టెంట్ ఇంజనీర్లు తదితరులు పాల్గొన్నారు.

## గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంపై ప్రజలు నుంచి విశేష స్పందన

### 46వ వార్డులో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో కెకె రాజు



విశాఖపట్నం, మే 24, ప్రభాతవార్త

గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో భాగంగా విశాఖ ఉత్తర నియోజకవర్గం 46వ వార్డు అతిధి సజీవయ్య కాలనీ సచివాలయం సంజీవయ్య కాలనీ-1 సంతోషనగర్ ప్రాంతంలో విశాఖ ఉత్తర నియోజకవర్గం సమన వ్యయకర్త రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కెకె రాజు డిప్యూటీ మేయర్ కటుమూరి సతీష్తో కలిసి పర్యటించారు ఈ కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి వెళ్ళి ఇప్పటివరకు ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ ఫలాలను వివరిస్తూప్రజలు సమస్యలు తెలుసుకుంటూ పర్యటించారు. ఈ సందర్భంగా కె కె రాజు మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డి పేదల పక్షపాతి అని నాడు ప్రజల కష్టాలను నేరుగా తెలుసుకునేందుకు చేపట్టిన పాదయాత్రలో ప్రజల ఆర్థిక ఇబ్బందులను నేరుగా తీసుకున్నారని దానికి అనుగుణంగా నేడు విద్య, వైద్యం ఉపాధి ప్రతి పేదవాడికి అందేవిధంగా పరిపాలన కొనసాగిస్తున్నారని అన్నారు. రానున్న రోజుల్లో మరల రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్రెడ్డి కొనసాగాలని ప్రజలు కోరుకుంటున్నారని ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో కో-ఆప్షన్ సభ్యులు సేనాపతి అప్పారావు, 42వ వార్డు కార్పొరేటర్ ఆళ్ల లీలావతి, శ్రీనివాసరావు, జిల్లా యువజన విభాగం అధ్యక్షులు ఆళ్ల శివ గణేష్, డైరెక్టర్లు రాయుడు శ్రీను, 46వ వార్డు నాయకులు బి గోవింద్ చిన్నా, దుర్గా భవానీ, శ్రీను అప్పలరెడ్డి యస్ రామారావు తదితరులు పాల్గొన్నారు.



## జగనన్న విద్యాదీవెన విద్యార్థులకు వరం

### - జిల్లాలో 37,348 మంది విద్యార్థులకు రూ. 28.52 కోట్ల జమ

### : జిల్లా కలెక్టర్ రవిపట్టన్ శెట్టి



అనకాపల్లి, మే 24, ప్రభాతవార్త

పేద కుటుంబాల్లోని విద్యార్థులందరూ ఉన్నత చదువులు చదువుకుని ఆయా కుటుండాలు అర్థికంగా పరిపుష్టి సాధించాలనే సంకల్పంతో ప్రభుత్వం పేద విద్యార్థుల ఉన్నత చదువులకు అండగా నిలుసున్నట్లు జిల్లా కలెక్టర్ రవిపట్టాన్ శెట్టి తెలిపారు. బుధవారం జగనన్న విద్యా దీవెన రెండో త్రైమాసిక నిధులు జమ కార్యక్రమాన్ని తూర్పుగోదావరి జిల్లా కొవ్వూరు నుంచి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డి ప్రారంభించగా జిల్లా కలెక్టర్ కార్యాలయం నుంచి జిల్లా వీడియో కాన్ఫరెన్స్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సమాజంలో చదువుకు పేదరికం అడ్డు రాకూడదనే లక్ష్యంతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డి జగనన్న విద్యాదీవెన వసతి దీవెన కార్యమ్రాలను ప్రవేశపెట్టి క్రమం తప్పకుండా నిధులు విడుదల చేస్తూ పేద విద్యార్థులకు అండగా నిలుస్తున్నారన్నారు. జిల్లాలో 37,348 మంది విద్యార్థులకు రూ. 28 కోట్ల 52లోల 9వేల 123లు విద్యార్థుల తల్లుల ఖాతాలకు నేరుగా ముఖ్యమంత్రి జమ చేశారని చెప్పారు. నాడు నేడు జగనన్న విద్యా కానుక, అమ్మఒడి, విదేశీ విద్య వంటి పథకాలతో విద్యాభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తున్నారని చెప్పారు. 36వేల 435 మంది బీసీ విద్యార్థులకు 27,86 కోట్లు 119 మంది ఎసీస విద్యార్థులకు రూ. 15.55 లక్షలు 543ఎస్ టి విద్యార్థులకు రూ. 29.92 లక్షలు 45 మంది క్రిస్టియన్ మైనార్టీలకు రూ. 3.94 లక్షలు 206 ముస్లిం మైనారిటీ విద్యార్థులకు రూ. 16.45 లక్షల లబ్ధి చేకూరుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి అజయ్బాబు, జిల్లా బీసీ సంక్షేమ అధికారి రాజేశ్వరి, ఏటి డబ్ల్యూ ఓ నాగ శిరీష విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ శతజయంతి ఉత్సవాలు జయప్రదం చేయండి : బుద్ధ నాగజగదీష్



విశాఖపట్నం, మే 24, ప్రభాతవార్త

అనకాపల్లి జిల్లా పార్లమెంట్ స్థాయి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశానికి అధ్యక్షత వహించిన అనకాపల్లి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు బుద్ధ నాగ జగదీస్ ప్రధాన కార్యదర్శి లాలం కాశి నాయుడు పత్రిక సమావేశంలో మాట్లాడుతూ ఎన్టీఆర్ శతజయంతి ఉత్సవాల కార్యక్రమాన్ని రేపు అనగా గురువారం సాయంత్రం ఉత్సవాల కార్యక్రమాన్ని ముఖ్యఆహ్వానితులుగా ప్రత్యేక ఆహ్వానితులుగా మాజీ స్పీకర్ ప్రతిభ భారతి పొలిట్ బ్యూరో మెంబర్ వంగలపూడి అనిత, విశాఖ పార్లమెంట్ ఇన్చార్జి భరత్ మాజీ మంత్రి బండారు సత్యనారాయణమూర్తి, కళా వెంకట్రావు ప్రస్తుత ఎమ్మెల్సీ ్సలు వేపాడ చిరంజీవి, దువ్వారపు రామారావు, నియోజక వర్గం ఇన్చార్జిల్ పీలా ౧ ో వి ం ద ్ సత్యనారాయణ, బత్తుల తాతయ్య బాబు, ప్రగడ నాగేశ్వరరావు పీవీజి కుమార్ మాజీ ఎమ్మెల్యేలు గవిరెడ్డి రామానాయుడు పప్పల చలపతి రావు, కె ఎస్ఎన్ఎస్ రాజు, పైల ప్రసాదరావు కార్యక్రమంలో పోల్గొన్నారు. ఈ సమావేశంలో కడిమిశెట్టి నర్సింగరావు ఏపిఎం సత్యనారాయణ, బొలిశెట్టి శ్రీనివాసరావు, కాంద్రేగుల సత్యనారాయణ, కొట్నీ రామకృష్ణ మళ్ళ శివన్నారణ పాల్గొన్నారు.

## కృష్ణ కళాశాలలో జాబ్ డ్రైవ్లో 25 మంది ఎంపిక




విశాఖపట్నం, మే 24, ప్రభాతవార్త

డాక్టర్ విఎస్ కృష్ణ ప్రభుత్వ డిగ్రీ కళాశాల (ఎ)లో హెటోరో డ్రగ్స్ కంపెనీతో కలిసి జాబ్ డ్రైవ్ నిర్వహించారు. దీనిని జవహరనాలెడ్జ్ సెంటర్ ప్లేస్మెంట్ ట్రైనింగ్ సెల్ కెమిస్ట్రీ విభాగం సహకారంతో నిర్వహించింది కోఆర్డినేటర్ డా జి రాజశేఖర్ డ్రైవ్కు హాజరైన 64మదికి గాను 25మంది అభ్యర్థులను ఎంపిక చేసినట్లు తెలిపారు. డాక్టర్ సిహెచ్ విష్ణుమూర్తి డా ఎవి రమేష్,డా పి ఉమామహేశ్వరావు, డా అనురాధ, బి వి రాకేష్ డి ప్రజ్ఞ హాజరయ్యారు.

## అమోజాన్ ఫ్రెష్ భారతదేశంలోని 60కి పైగా నగరాలకు విస్తరిస్తోంది

విశాఖపట్నం, మే 24, ప్రభాతవార్త

నగరాల్లోని కస్టమర్లు ఇప్పుడు పండ్లు కూరగాయలు రోజువారీ కిరాణా సామానుల్లో విస్తృతశ్రేణి నుంచి ఎంచుకోగలుగుతారు. తమకు కావలసిన టైమ్ స్లాట్ లలో తెప్పించుకోగలుగుతారు. అన్ని ఆర్డర్లపై ఉచిత షిప్పింగ్ అన్ని కిరాణా అవసరాల పై సూపర్ వాల్యూ ఆఫర్లు పర్సనలైజ్డ్ విడెట్ల మరలా కొనుగోలు ఆప్షన్ సేవ్ చేసిన ప్రాధాన్యతలు మొదలైన సౌకర్యవంతమైన ఫీచర్లు నేషనల్ మే 2023 ఆమెజాన్ ఇండియా రోజు భారతదేశవ్యాప్తంగా 60కి పైగా నగరాలకు తన పూర్తి బాస్కెట్ గ్రోసరీ సేవ అయిన అమోజాన్ ఫ్రెష్ను విస్తరింపచేస్తున్నాట్లు ప్రకటించింది.మా కస్టమర్లకు సేవలు అందించేందుకు మేము నిబద్దులమైన ఉన్నాము. అంతేకాక ప్రతిరోజు ప్రతిదీ అందించే స్టోర్ కావాలన్న సంకల్పం మాకు స్ఫూర్తిని ఇస్తుంటుంది. సీజన్లో వేసవికి కావలసిన ఉత్పత్తులకు మంచి డిమాండ్లు ఉండటం మేము గమనించాము దేశవ్యాప్తంగా మా వినియోగదారులకు అత్యుత్తమమైన ఆన్లైన్షాపింగ్ అనుభవాన్ని కల్పించుడంపై మా దృష్టిని నిగిడ్చి ఉంచటం కొనసాగిస్తాము.


**తహసీల్దార్ వారి కార్యాలయం, గాజువాక**

ఎస్.ఎల్.నెం.28/2023/జెఎ/యుఎల్సి/తేది.20.02.2023

**పత్రికా ప్రకటన**

గాజువాక మండలం, తుంగ్లం గ్రామ కాపురస్తులు శ్రీమతి బి.అనిత కుమారి, భర్త: బి.డి. ప్రసాదరావు గారు క్రింద పట్టికలో తెలిపిన భూమికి (NOC) నిరభ్యంతర ధృవీకరణ పత్రము మంజూరు చేయవలసినదిగా కోరియున్నారు.

| గ్రామము పేరు | ప్లాట్ నెం. | సర్వే నెం. | విస్తీర్ణం |
|---|---|---|---|
| తుంగ్లం | 128 | 71-2డి2బి | 267 చదరపు గజములు |

పైన తెలిపిన భూమికి 'నిరభ్యంతర ధృవీకరణ పత్రము' మంజూరు చేయుటకు ఎవరికైన ఎటువంటి అభ్యంతరములు ఉన్నచో ఈ ప్రకటన అందిన 15 దినములలోగా శ్రీ తహసీల్దార్, గాజువాక వారికి లిఖితపూర్వకముగా తెలియజేయవలసినదిగా కోరడమైనది.

తహసీల్దార్, గాజువాక

**తహసీల్దార్ వారి కార్యాలయం, గాజువాక**

ఎస్.ఎల్.నెం.29/2023/జెఎ/యుఎల్సి/తేది.20.02.2023

**పత్రికా ప్రకటన**

గాజువాక మండలం, తుంగ్లం గ్రామ కాపురస్తులు శ్రీ బి. రవి, తండ్రి : సూర్యనారాయణ గారు క్రింద పట్టికలో తెలిపిన భూమికి (NOC) నిరభ్యంతర ధృవీకరణ పత్రము మంజూరు చేయవలసినదిగా కోరియున్నారు.

| గ్రామము పేరు | ప్లాట్ నెం. | సర్వే నెం. | విస్తీర్ణం |
|---|---|---|---|
| తుంగ్లం | 129ఎ | 71-2డి2బి | 200 చదరపు గజములు |

పైన తెలిపిన భూమికి 'నిరభ్యంతర ధృవీకరణ పత్రము' మంజూరు చేయుటకు ఎవరికైన ఎటువంటి అభ్యంతరములు ఉన్నచో ఈ ప్రకటన అందిన 15 దినములలోగా శ్రీ తహసీల్దార్, గాజువాక వారికి లిఖితపూర్వకముగా తెలియజేయవలసినదిగా కోరడమైనది.

తహసీల్దార్, గాజువాక

**తహసీల్దార్ వారి కార్యాలయం, గాజువాక**

ఎస్.ఎల్.నెం.30/2023/జెఎ/యుఎల్సి/తేది.20.02.2023

**పత్రికా ప్రకటన**

గాజువాక మండలం, తుంగ్లం గ్రామ కాపురస్తులు శ్రీ వి. వెంకట రామ కుమార్ రావు, తండ్రి : ఆదినారాయణ(లేటు) గారు క్రింద పట్టికలో తెలిపిన భూమికి (NOC) నిరభ్యంతర ధృవీకరణ పత్రము మంజూరు చేయవలసినదిగా కోరియున్నారు.

| గ్రామము పేరు | ప్లాట్ నెం. | సర్వే నెం. | విస్తీర్ణం |
|---|---|---|---|
| తుంగ్లం | 129-బి/130-ఎ | 71-2డి2బి | 200 చదరపు గజములు |

పైన తెలిపిన భూమికి 'నిరభ్యంతర ధృవీకరణ పత్రము' మంజూరు చేయుటకు ఎవరికైన ఎటువంటి అభ్యంతరములు ఉన్నచో ఈ ప్రకటన అందిన 15 దినములలోగా శ్రీ తహసీల్దార్, గాజువాక వారికి లిఖితపూర్వకముగా తెలియజేయవలసినదిగా కోరడమైనది.

తహసీల్దార్, గాజువాక

**తహసీల్దార్ వారి కార్యాలయం, గాజువాక**

ఎస్.ఎల్.నెం.31/2023/జెఎ/యుఎల్సి/తేది.20.02.2023

**పత్రికా ప్రకటన**

గాజువాక మండలం, తుంగ్లం గ్రామ కాపురస్తులు శ్రీ కె. రామకృష్ణారావు, తండ్రి : రాములు గారు క్రింద పట్టికలో తెలిపిన భూమికి (NOC) నిరభ్యంతర ధృవీకరణ పత్రము మంజూరు చేయవలసినదిగా కోరియున్నారు.

| గ్రామము పేరు | ప్లాట్ నెం. | సర్వే నెం. | విస్తీర్ణం |
|---|---|---|---|
| తుంగ్లం | 131-బి | 71-2డి2బి | 200 చదరపు గజములు |

పైన తెలిపిన భూమికి 'నిరభ్యంతర ధృవీకరణ పత్రము' మంజూరు చేయుటకు ఎవరికైన ఎటువంటి అభ్యంతరములు ఉన్నచో ఈ ప్రకటన అందిన 15 దినములలోగా శ్రీ తహసీల్దార్, గాజువాక వారికి లిఖితపూర్వకముగా తెలియజేయవలసినదిగా కోరడమైనది.

తహసీల్దార్, గాజువాక

**తహసీల్దార్ వారి కార్యాలయం, గాజువాక**

ఎస్.ఎల్.నెం.32/2023/జెఎ/యుఎల్సి/తేది.20.02.2023

**పత్రికా ప్రకటన**

గాజువాక మండలం, తుంగ్లం గ్రామ కాపురస్తులు శ్రీమతి ఎన్.లక్ష్మి, భర్త : తిరుపతిరావు గారు క్రింద పట్టికలో తెలిపిన భూమికి (NOC) నిరభ్యంతర ధృవీకరణ పత్రము మంజూరు చేయవలసినదిగా కోరియున్నారు.

| గ్రామము పేరు | ప్లాట్ నెం. | సర్వే నెం. | విస్తీర్ణం |
|---|---|---|---|
| తుంగ్లం | 130/బి-131ఎ | 71-2డి2బి | 200 చదరపు గజములు |

పైన తెలిపిన భూమికి 'నిరభ్యంతర ధృవీకరణ పత్రము' మంజూరు చేయుటకు ఎవరికైన ఎటువంటి అభ్యంతరములు ఉన్నచో ఈ ప్రకటన అందిన 15 దినములలోగా శ్రీ తహసీల్దార్, గాజువాక వారికి లిఖితపూర్వకముగా తెలియజేయవలసినదిగా కోరడమైనది.

తహసీల్దార్, గాజువాక

**GREATER VISAKHAPATNAM MUNICIPAL CORPORATION**

**PUBLIC NOTICE**

**E.File No. 285174, Dt.22.05.2023**

The Greater Visakhapatnam Municipal Corporation, Visakhapatnam has prepared road development plan varying width 50'-0" to 70'-0" wide Road to 100'-0" wide main road connecting from Jail Road Jn., (Indira Gandhi Statue Jn) to Jagadamba Circle Jn., area at old town covering in Ward Nos.28, 29, 30, 31 Zone-IV, GVMC (30 Mts) as per MP2041 covered in TS.No.48, 49, 50, 51, 52 of Waltair Ward, Zone-IV as per G.O.Ms.No.180 MA&UD, Dt:01.10.2020. Hence the general public are hereby informed to submit their objections / suggestions if any. In this regard, within 15 days from the date of publication of this notification GVMC pertaining to the above approval of varying width 50'-0" to 70'-0" wide Road to 100'-0" wide main road connecting from Jail Road Jn., (Indira Gandhi Statue Jn) to Jagadamba Circle Jn., area at old town covering in Ward Nos.28, 29, 30, 31 Zone-IV, GVMC (30 Mts) as per MP2041 covered in TS.No.48, 49, 50, 51, 52 of Waltair Ward, Zone-IV. Failing which it will be considered that there are no objections / suggestions etc., and the above approval of Road Development Plan (RDP) will be processed as per rules.

Sd/- COMMISSIONER,GVMC

## జగనన్న పాలనతోనే పేదలకు సంక్షేమం

### అరకు నియోజకవర్గం వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ వైసీపీ నాయకులు కిరసాని రామదాసు -వైఎస్ఆర్సిపి నాలుగేళ్ల పాలన పూర్తయిన సందర్భంగా ముంచంగిపుట్లో వేడుకలు



ముంచంగిపుట్టు, మే 24, ప్రభాతవార్త

రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పాలనతోనే పేదలకు ఆర్థిక తోడ్పాటు లభించిందని అరకు నియోజకవర్గ వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ వైఎస్ఆర్సిపి నాయకులు కిరసాని రాందాస్ కొనియాడారు. రాష్ట్రంలో వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి నాలుగేళ్లు పూర్తయిన సందర్భంగా ముంచంగిపుట్టు మండల కేంద్రంలోని వైఎస్ఆర్సిపి కార్యాలయంలో బుధవారం పార్టీ శ్రేణులతో కలిసి ఆయన వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ సీనియర్ నాయకులు అరబీరు జగబంధు మరియు వైఎస్సార్ సీపీ ముంచంగిపుట్టు మండల అధ్యక్షుడు మల్లికార్జున్‌తో కలిసి కేక్ కట్ చేసి పార్టీ శ్రేణులకు పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ జగనన్న పాలనలో పేదలకు అత్యధికంగా సంక్షేమ పథకాలు అమలు జరుగుతున్నాయని చెప్పారు. ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందించిన ఘనత వైఎస్ జగన్ కే దక్కుతుందని ప్రశంసించారు. గతంలో ఏ ప్రభుత్వం కూడా పేదలకు సామాన్య మధ్యతరగతి కుటుంబాల వారికి ఈ విధంగా సంక్షేమ పథకాలు అమలు చేయలేకపోయిందని అన్నారు. నవరత్నాల పథకాలు పేదల కుటుంబాల్లో ఆర్థిక చేయూతనిచ్చాయని చెప్పారు. అన్ని వర్గాల వారికి సంక్షేమ పథకాలు అందించిన వైయస్సార్సీపి ప్రభుత్వం మళ్లీ అధికారం లోకి వస్తుందని, రాష్ట్రంలోని యువత మహిళలు అన్ని వర్గాల ప్రజలు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పట్ల మక్కువగా ఉన్నారని, ఈ ఏడాది రాష్ట్రంలో జరగబోయే ఎన్నికల్లో మళ్లీ జగనన్నను గెలిపించుకోవలసిన బాధ్యత పార్టీ నాయకులు కార్యకర్తలపై ఉందని ఆయన పిలుపునిచ్చారు. మండల వైఎస్సార్ సీపీ నాయ కులు ఎస్ తిరుపతిరావు, గోల్లోరి సన్యాసిరావు రోబ్బా రాజారావు, పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## జీసీసీ హమాలీల సమ్మెకు మాజీ మంత్రి మద్దతు

### తక్షణమే హమాలీల సమస్యలను పరిష్కరించాలి : మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్

ముంచంగిపుట్టు, మే 24, ప్రభాతవార్త



అరకు నియోజకవర్గం ముంచంగిపుట్టు మండల కేంద్రంలో జీసీసీ హమాలీల సమ్మెకు తెలుగుదేశం పార్టీ అరకు నియోజకవర్గ ఇన్‌చార్జీ మాజీ మంత్రి కిడారి కిడారి శ్రావణ్ కుమార్ మద్దతుగా దీక్షలో కూచ్చున్ని మద్దతు తెలిపారు. అనంతరం మాట్లాడుతూ జీసీసీ వద్ద రేషన్ బియ్యం సరఫరా చేసే హమాలీలకు సమస్యలను తక్షణమే పరిష్కరించాలని 2022సం. నుండి జీసీసీ హమాలీలకు మూడు జతల బట్టలు ఇవ్వాలని ప్రభుత్వం జీవో విడుదల చేసి ఇవ్వాలేదాని 13నెలలుగా ఏరియర్స్ ఇవ్వలేని దుస్థితి నెలకొందని సంబంధిత అధికారులు తక్షణమే చర్యలు తీసుకుని హమాలీలా సమస్యలను వేంటేనే పరిష్కరించాలని మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు కిల్లో బలరాం, రాష్ట్ర ఎస్టీ సెల్ ఆర్గనైజర్ సెక్రటరీ అడికటియ తిరుపతిరావు, అరకు పార్లమెంట్ ఆర్గనైజర్ సెక్రటరీ పాంగి శాస్త్రిబాబు, అరకు పార్లమెంట్ మహిళ ప్రధాన కార్యదర్శి కిల్లో సన్యాసమ్మ, దారెలా సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి, టీడీపీ సీనియర్ నాయకులు నీలకంఠపాత్రో, పెల్లమల చిరంజీవి, సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.



## ఔట్ పేషెంట్ నేత్ర వైద్య సేవలు ప్రారంభం

పీఎం పాలెం, మే 24, ప్రభాతవార్త

ఉత్తరాంధ్రలో విశేష సేవలు అందిస్తూ అటు ఒరిస్సా ప్రాంతం నుంచి ఇటు ఉభయ గోదావరి జిల్లాల నుండి వచ్చే వారికి నేత్ర వైద్య సేవలు అందించే ప్రభుత్వ ప్రాంతీయ నేత్ర వైద్యశాలలో ప్రభుత్వ ఆదేశాలు మేరకు ఇకనుండి మధ్యాహ్నం 3గం.ల నుండి 4గం.లు వరకు ఔట్ పేషెంట్ సేవలు ప్రారంభిస్తున్నట్లు హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ పి.విశ్వమిత్ర తెలియచేశారు. వివిధ ప్రాంతాల నుండి వచ్చే పేషంట్లకు ఏ రోజు కారోజు పరీక్షలు జరిగేలా వారిని మళ్లీ మళ్లీ తిప్పకుండా చూసేలా అవసరం అయిన వైద్య సిబ్బందిని ఏర్పాటు చేస్తామని ఆ రోజు ఏ యూనిట్ వైద్యులు ఉంటారో అదే యూనిట్ వైద్యులు ఆ రోజు మధ్యాహ్నం కూడా సేవలు అందించేలా చర్యలు చేపట్టామని తెలియచేశారు. ఈ విషయాన్నీ ప్రజలు గమనించి సేవలను పొందుకొగలరని ఆమె తెలియచేశారు.

## పౌర సంక్షేమ సంఘం శ్రీనివాసరెడ్డి కావ్యరెడ్డికి సన్మానం

పీఎం పాలెం, మే 24, ప్రభాతవార్త



పౌర సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో బుధవారం పౌర సంక్షేమ సంఘ ప్రధాన కార్యదర్శి తాతపూడి ప్రదీప్ కుమార్ అధ్యక్షతన కావ్య రెడ్డి శ్రీనివాస్ రెడ్డి వివాహ వార్షికోత్సవ దినోత్సవ సందర్భంగా పౌర సంక్షేమ సంఘం శ్రీనివాసరెడ్డి కావ్య రెడ్డిని నాయుడు జగన్మోహన్ రావు సన్మానించి అనంతరం కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ పౌర సంక్షేమ సంఘం అధ్యక్షులు నాయుడు అలాగే పౌరసంక్షేమ సంఘం కోశాధికారి జగన్మోహన్‌రావు, బాబ్జి, బెల్లపు పాపారావు, పోలిశెట్టి నాగేశ్వరరావు టి.మోహన్ రావు, డాక్టర్ రమేష్, అప్పన్న, ఆశాస్వ రూప్, బైపల్లి సతీష్, కాకి నాగేశ్వరరావు, కరీం, డాక్టర్ బి.ఎన్ రావు, రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## 26న మధురవాడ తదితర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం

పీఎం పాలెం, మే 24, ప్రభాతవార్త

పోలాకి శ్రీనివాసురావు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, ఆపరేషన్, జోన్-3, విశాఖపట్నం, వారి సూచనల మేరకు 26న శుక్రవారం ఉదయం 9గం. నుండి మధ్యాహ్నం 3గం.ల వరకు 11కెవి మధురవాడ ఫీడర్ మరమ్మత్తుల నిమిత్తం మధురవాడ మెయిన్ రోడ్, భగవాన్ దాస్ కాలనీ, ఎంఎస్ఆర్ లే అవుట్, సాయి ప్రియా లే అవుట్, చంద్రం పాలెం, భాస్కర్ నగర్, సంపత్ నగర్, ఉజ్వల హాస్పిటల్ ఏరియా తదితర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని మధురవాడ ఎ.పి.ఈ.పి.డి.సి.ఎల్ ఆపరేషన్ ఏఇఇ ఎస్.వి.ఎస్.రామమూర్తి తెలిపారు.

## భీమ్ నగర్ అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించిన జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి



పీఎం పాలెం, మే 24, ప్రభాతవార్త

జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా.పి.జగదీశ్వరరావు, జ్ఞానాపురం, అల్లిపురం పట్టణ ఆరోగ్య కేంద్రం, భీమ్ నగర్ అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించి సిబ్బందితో సమీక్ష నిర్వహించారు. అల్లిపురం పట్టణ ఆరోగ్య కేంద్రంలో వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమాన్ని సందర్శించి వ్యాక్సిన్ పోటేన్సి గురించి అడిగి తెలుసుకుని, ప్రస్తుతం వేసవి కాలం కనుక వాక్సినేషన్ సాధ్యమైనంత త్వరగా ఉదయాన్నే అయ్యేటట్లు ప్రణాళిక వేసుకోవాలని సూచించారు. అన్ని యూపీహెచ్‌సీల వైద్యులు, సిబ్బంది తమ తమ విధులను సక్రమంగా నిర్వహించాలని ఆదేశించారు. ఎన్‌సిడి సర్వే, గర్భిణులను గుర్తించి టిటి అందజేయాలని, బర్త్ ప్లానింగ్ గురించి, హై రిస్క్ గర్భిణులను గుర్తించి డాక్టర్స్ సలహా నిమిత్తం ఐరన్ ఫోలిక్ మాత్రలు, పోషకాహారం తీసుకునేటట్లు ప్రోత్సహించాలి. కుటుంబ డాక్టర్ విధానం అందరికి తెలియచేసి వైద్యులకు, ఆరోగ్య సిబ్బందికి పలు సూచనలు చేశారు. సమయపాలన పాటించాలని, ఎఫ్ఆర్‌సీ హాజరు వేయాలని ఆదేశించారు. భీమ్ నగర్ అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించి మెనూ ప్రకారం పౌష్టికాహారం అందజేయాలని తెలిపారు. శశి భూషణ్, డిపిఓ, పట్టణ ఆరోగ్య కేంద్ర సిబ్బంది, అంగన్వాడీ సిబ్బంది, నాగభూషణం, ఎంపిహెచ్ఈఓ పాల్గొన్నారు.

## 26న మద్రిపాలెం తదితర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం

మాధవధార, మే 24, ప్రభాతవార్త

మద్రిపాలెం 11కెవి విద్యుత్ ఫీడర్లో మరమ్మత్తు పనులు నిర్వహిస్తున్నందున 26న శుక్రవారం ఉదయం 8గం. నుంచి మధ్యాహ్నం 1గం. వరకు జ్యోతి నగర్, గౌతమి గార్డెన్స్, మహారాణి వీధి, లక్ష్మీనగర్ తదితర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని ఏపీఈపీడీసీఎల్ జోన్ 2, ఆపరేషన్ డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బి.కె.నాయుడు తెలిపారు.

## గిరిజనుల ఆర్థిక పురోగభివృద్ధే జగనన్న లక్ష్యం

### గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాడేరు ఎమ్మెల్యే కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి



గూడెంకొత్తవీధి, మే 24, ప్రభాతవార్త

గిరిజనుల ఆర్థిక పురోగభివృద్ధే జగనన్న లక్ష్యమని పాడేరు శాసనసభ్యులు కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి అన్నారు. సంక్షేమ పథకాల ద్వారా గిరిజనులలో ఆర్థిక సామర్థ్యాలను పెంచాలని ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉందని చెప్పారు. అందుకే అర్హత ప్రామాణికంగా సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని చెప్పారు. జీకేవీధి మండలం రింతాడ గ్రామ సచివాలయం-1 పరిధిలోని ముల్లిమెట్ట, ఊబులపాలెం, చీములబంధ, ఈదురు బయలు గ్రామాలలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా 184 గడపలను సందర్శించారు. ఈ కార్యక్రమానికి పాడేరు శాసనసభ్యులు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి ముఖ్యఅతిథిగా హాజరై గడపగడపను సందర్శిస్తూ ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రజలు శాసనసభ్యులు వారికి తెలియజేసిన సమస్యల పరిష్కారానికి కృషి చేశారు. ఆర్థిక పరమైన సమస్యల పరిష్కారానికి ఉన్నత అధికారులకు సిఫార్సు చేశారు. గడపగడపకు తిరుగుతూ సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించారు. శాసనసభ్యులు భాగ్యలక్ష్మి మాట్లాడుతూ వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి నాలుగేళ్లు పూర్తవుతున్న సందర్భంగా తమను ఆదరించిన గిరిజన ప్రజలందరికీ పేరుపేరున ధన్యవాదాలు తెలిపారు. వైఎస్సార్సీపీకి ప్రజలు పట్టంకట్టి సంక్షేమ పాలనకు స్వాగతం పలికినందుకు శుభాభినందనలు తెలిపారు. సర్పంచ్ బొబ్బిలి లక్ష్మి, ఎంపిటిసి ఓం ప్రకాష్, నాగరాజు, వైఎస్ఆర్సిపి ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు లక్ష్మణ్ ఈ ఎంపీటీసీ పసుపులేటి నాగమణి, సర్పంచ్ కొర్రా సుభద్ర, ఎంపీపీ బోయిన కుమారి, జెడ్పీటిసి కిముడు శివరత్నం, వైస్ ఎంపీపీలు సప్పగడ్డ ఆనంద్, లోత దేవుడు, ఏఎంసీ డైరెక్టర్ త్రిమూర్తులు, కె వీరేంద్ర ప్రసాద్, కేపీ కృష్ణారావు, బొబ్బిలి లక్ష్మి, కిల్లో ఈశ్వరమ్మ, వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు కె నారాయణ, అంజి, ప్రసాద్, రాజేష్, సాంబమూర్తి, రాజులమ్మ, లోవ లక్ష్మి, సీనియర్ నాయకులు అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

## అన్నా క్యాంటీన్‌కు ఎన్నారై రూ.3లక్షలు విరాళం : ప్రగడ నాగేశ్వరరావు



యలమంచిలి, మే 24, ప్రభాతవార్త

నియోజకవర్గ కేంద్రం యలమంచిలిలో 115వ రోజు కొనసాగుతున్న అన్నా క్యాంటీన్ ద్వారా పేదలకు పట్టెడు అన్నం పెట్టేందుకు ఎన్నారై రవి మందలపు ముందుకు వచ్చి రూ.3 లక్షలు విరాళం ప్రకటించడం అభినందనీయమని నియోజకవర్గ ఇన్‌చార్జ్ ప్రగడ నాగేశ్వరరావు అన్నారు. బుధవారం యలమంచిలి టిడిపి ప్రాంతీయ కార్యాలయం వద్ద నిర్వహిస్తున్న అన్నా క్యాంటీన్ల మాజీ ఎమ్మెల్సీ పప్పల చలపతిరావు పర్యవేక్షించారు. ఐదు రూపాయలకే పేదలకు కడుపునిండా రుచికరమైన భోజనం పెట్టడం చారిత్రాత్మకమని అన్నా క్యాంటీన్ సేవలను కొనియాడారు. ఎన్నారై టిడిపి మహిళా విభాగం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అన్నా క్యాంటీన్లో ప్రతిరోజు 200 నుంచి 300 మంది రుచికరమైన విధంగా కడుపు నింపుకుంటున్నారని అన్నారు పేదలకు కడుపు నింపే మహోన్నత కార్యక్రమంలో తమవంతు సహకారం అందించేందుకు ఎన్నారై రవి మందలపు విరాళం ప్రకటించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నేతలు ఆడారి ఆదిమూర్తి ఆడారి రమణబాబు పిల్ల ఆదిబాబు పాల్గొన్నారు.

## ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా వాలంటీర్లు

యలమంచిలి, మే 24, ప్రభాతవార్త




ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా నిలుస్తూ విశేషమైన సేవలందిస్తున్న వాలంటీర్ల సేవలు అభినందనీయమని మునిసిపల్ చైర్‌పర్సన్ రమా కుమారి అన్నారు. బుధవారం మున్సిపల్ కార్యాలయ ఆవరణలో వాలంటీర్లకు అభినందన సభ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజల సంక్షేమానికి ప్రజా రంజక పథకాలు అమలు చేస్తుందన్నారు అభివృద్ధి సంక్షేమమే ధ్యేయంగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి తమదైన రీతిలో పరిపాలన సాగిస్తున్నారన్నారు ప్రజా అభివృద్ధి ప్రభుత్వ ధ్యేయంగా పథకాలను రూపకల్పన చేసి ప్రజలకు అందజేస్తున్నారని ప్రభుత్వ పనితీరును కొనియాడారు. అనంతరం కన్వీనర్ కరిశివ మాట్లాడుతూ ప్రభుత్వం పార్టీలకతీతంగా అందిస్తున్న సంక్షేమ ఫలాలను అర్హులైన వారందరికీ అందించేలా వాలంటీర్లు సేవలు అభినందనీయమన్నారు. ముందుగా గుర్తించిన వాలంటీర్లను ఘనంగా సత్కరించారు. కర్రి శివ, డాక్టర్ త్రినాథ్ దాసరి కుమార్, మున్సిపల్ టౌన్ ప్లానింగ్ అధికారి శ్రీలక్ష్మి ఆర్వో, మున్సిపల్ సానిటరీ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసరావు, మున్సిపల్ కార్పొరేషన్ సిబ్బంది వాలంటీర్లు పాల్గొన్నారు.

## యూత్ రాష్ట్ర స్థాయి బాక్సింగ్ టోర్నమెంట్‌లో 2 స్వర్ణ పతకాలు



నర్సీపట్నం, మే 24, ప్రభాతవార్త

నర్సీపట్నం నుండి సీనియర్ ఉమెన్ బాక్సర్లు పాల్గొనగా అందులో యర్రా తేజస్విని (75కేజీ), బొంతు మౌనిక (80కేజీ)లో విభాగంలో గోల్డ్ మెడల్ సాధించారు. విశాఖ రైల్వే గ్రౌండ్‌లో మే 20 నుండి 23 వరకు జరిగాయని ఇవి ఏపీ బాక్సింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించారని శాప్ కోచ్ అబ్బు తెలిపారు. వీరికి ద్రోణాచార్య అవార్డు వెంకటేశ్వరరావు, సెక్రెటరీ లక్ష్మణ దేవ్ మెడల్స్ వేసి అభినందించారు. డైరెక్టర్స్ వెలగా జగన్నాథ్, పారుపల్లి శ్రీనివాసరావు వెలగా నారాయణ రావు, సుతాపల్లి శ్రీకాంత్, సుతాపల్లి శ్రావణ్ అభినందించారు.

## ఉత్తమ సేవలందించిన వాలంటీర్లకు పురస్కారాలు అందజేత

### వాలంటీర్ల సేవలను కొనియాడిన పాడేరు ఎమ్మెల్యే కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి



గూడెంకొత్తవీధి, మే 24, ప్రభాతవార్త

మండలంలో ఉత్తమ సేవలందించిన వాలంటీర్లను పాడేరు శాసనసభ్యులు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి బుధవారం ఘనంగా సత్కరించి పురస్కారాలు అందజేశారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తరపున జగనన్న సేవకులుగా ప్రజలకు సంక్షేమ వారధులుగా అందించిన సేవలను అభినందించారు. అందులోనూ మారుమూల ప్రాంతాలలో సేవలందించడంలో చురకైన పాత్ర పోషించిన వాలంటీర్లను ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. ఉత్తమ సేవలందించిన వాలంటీర్లు మూడు కేటగిరీల్లో అవార్డులు అందుకున్న వారికి నగదు బహుమతి అందించి ప్రత్యేకంగా సత్కరించారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి వినూత్నంగా ఆలోచన చేసి వాలంటీర్ వ్యవస్థ పునరుద్ధరించడం ద్వారా ప్రతి పేదవాడికి అన్ని సంక్షేమ పథకాలు అందుతున్నాయని దేశానికే ఆదర్శంగా ఆంధ్రప్రదేశ్‌లో వాలంటరీ వ్యవస్థ నిలిచిందని అన్నారు. ఎంపీపీ బోయిన కుమారి, జెడ్పిటిసి కిముడు శివరత్నం, అల్లూరి జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షులు బొబ్బిలి లక్ష్మణ్, వైస్ ఎంపీపీలు సప్పగడ్డ ఆనంద్, లోత దేముడు, ఏఎంసీ డైరెక్టర్ త్రిమూర్తులు, సర్పంచులు కొర్ర సుభద్ర, కే.వీరేంద్ర ప్రసాద్, పీ.కృష్ణారావు, బొబ్బిలి లక్ష్మి, ఎంపీటీసీలు పసుపులేటి నాగమణి, రాజులమ్మ, కిల్లో ఈశ్వరమ్మ, వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు కె.నారాయణ, అంజి, ప్రసాద్, రాజేష్, సాంబమూర్తి, రాజులమ్మ, లోవలక్ష్మి, సీనియర్ నాయకులు అరుణ్ పాల్గొన్నారు.

## రింతాడ ఆర్బికేలో ఎమ్మెల్యే చేతుల మీదుగా విత్తనాల పంపిణీ

### ప్రభుత్వం రాయితీతో ఇస్తున్న విత్తనాలను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలి : పాడేరు ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి

గూడెంకొత్తవీధి, మే 24, ప్రభాతవార్త



మండలంలో రింతాడ రైతు భరోసా కేంద్రంలో పాడేరు నియోజకవర్గ ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి చేతుల మీదుగా రైతులకు విత్తనాలు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి మాట్లాడుతూ రైతులకు మేలు చేకూర్చే విధంగా ప్రభుత్వం 90% రాయితీతో రైతులకు అందిస్తున్న విత్తనాలను అందరూ సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. వర్షాభావ పరిస్థితులను గుర్తించి సకాలంలో విత్తనాలు చల్లుకోవాలని సూచించారు. ఖరీఫ్ 2023-2024 సీజనులకు గాను 1013 క్వింటాళ్ల వారి విత్తనాలు రైతులకు అందించడానికి ప్రతిపాదించడమైనదని ప్రస్తుతం ఆర్జిఎల్ 2537, ఎమ్టియు 1121 రకాల విత్తనాలు మొత్తం 420 క్వింటాళ్లు రావడం జరిగిందని మండల వ్యవసాయ అధికారి మధుసూదన్ రావు తెలిపారు. క్వింటాల ధర రూ.3780లు కాగా 90% రాయితీతో రూ.113.4లకు రైతులకు అందించడం జరుగుతుందని వరి, వేరుశనగ, పచ్చిరొట్ట కావలసిన రైతులు రైతు భరోసా కేంద్రంలో వ్యవసాయ సహాయకులు, ఉద్యాన సహాయకులకు సంప్రదించి పొందవచ్చని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్టీ సెల్ అధ్యక్షులు బొబ్బిలి లక్ష్మణ్, ఎంపీపీ బోయిన కుమారి, జడ్పిటిసి కిముడు శివరత్నం, సర్పంచులు, వైస్ ఎంపీపీలు, ఎంపీటీసీలు, జీకేవీధి సబ్ ఇన్‌స్పెక్టర్ అప్పలసూరి రింతాడ-1 వీహెచ్ఏ జ్యోత్స్న, రింతాడ-2 వివిఏ సంగీత, తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ మద్యం ధ్వంసం : ఏఎస్.పి రాహుల్ మీనా హెచ్చరిక

మోతుగూడెం, మే 24, ప్రభాతవార్త



చింతూరు మండలం మోతుగూడెం పోలీస్ స్టేషన్ పరిధిలో బుధవారం ఏఎస్పి రాహుల్ మీనా తన సిబ్బంది ఆధ్వర్యంలో అక్రమ రవాణా నిర్వహిస్తూ పట్టుబడ్డ మద్యమ సారా నిల్వలను పోలీస్ స్టేషన్ ప్రాంగణంలో ధ్వంసం చేశారు. 150 మద్యం సీసాలను, 80 లీటర్ల నాటు సారాను ధ్వంసం చేసిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఎవరైనా అక్రమంగా ఎవరైనా మద్యం రవాణా చేసిన సారాయి అమ్మడం కాయడం కాని చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో చింతూరు సర్కిల్ ఇన్‌స్పెక్టర్ అప్పలనాయుడు, ఏఎస్ఐ పట్టాభి రామయ్య సోమరాజు, సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

## వనబంధు కళ్యాణ్ యోజన ద్వారా కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన 10 కోట్లు నిధులు

### ఐటీడీఏ, వెలుగు అధికారులు నిర్లక్ష్యంతో వృథా : బీజేపీ రాష్ట్ర గిరిజన మోర్చా అధ్యక్షులు కురుసా ఉమామహేశ్వరరావు

పాడేరు, మే 24, ప్రభాతవార్త



ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో అక్షరాస్యత తక్కువగా ఉన్న ఏజెన్సీ ప్రాంతంలో గిరిజనుల ఆర్థికాభివృద్ధి కోసం 2016లో జీ.మాడుగుల మండలాన్ని ఎంపిక చేసి వన బంధు కళ్యాణ్ యోజన పథకం కింద వివిధ రంగాల్లో గిరిజనులు స్వయం సమృద్ధి సాధించేందుకు రూ.10 కోట్లు మంజూరు చేసిందని బీజేపీ రాష్ట్ర గిరిజన మోర్చా అధ్యక్షులు కురుసా ఉమామహేశ్వరరావు పేర్కొన్నారు. దీనిలో భాగంగా రూ.43 లక్షలలో మంజరి పంచాయితీ కులుపాడు గ్రామంలో స్వయం సహాయక సంఘాల మహిళలలో ఫ్లోరీ కల్చర్ (పూల సాగు) యూనిట్‌ను ఏర్పాటు చేయాలని ఐటీడీఏ, వెలుగు అధికారులు నిర్ణయంచారన్నారు. నాలుగు సార్లు హౌస్‌లు, రెండు భవనాలు (ఒకటి ఫ్లోరీ కల్చర్ నిల్వ చేసేందుకు) నిర్మించారన్నారు. బెంగుళూరు నుంచి పలు రకాల పూల మొక్కలను రప్పించి, పెంపకం చేపట్టారు. పూల సాగుపై స్థానిక గిరిజన మహిళలకు శిక్షణ ఇప్పించారు. కానీ ఫ్లారీ కల్చర్ యూనిట్ వెలుగు, ఐటీడీఏ అధికారుల నిర్లక్ష్యంతో యూనిట్ నిర్లక్షంగా మారిందను కురుసా అన్నారు. యూనిట్‌ను సక్రమంగా నిర్వహిస్తూ పూల దిగుబడి ద్వారా మహిళలు ఆదాయం పొందేలా మళ్ళీ చర్యలు చెప్పట్టాల్సి నదిగా ఐటీ డీఏ, వెలుగు అధికారులకు వినిపిస్తూ బీజేపీ రాష్ట్ర గిరిజన మోర్చా అధ్యక్షులు కురుసా ఉమా మహేశ్వరరావు డిమాండ్ చేశారు. లేని యెడల కేంద్ర ప్రభుత్వం ఏజెన్సీ ప్రాంతాల్లో అభివృద్ధి నిధులు గిరిజన అభివృద్ధి చేయకుండా గిరిజన అభివృద్ధిని నిర్లక్ష్యం చేసిన అధికారులపై కేంద్ర పెద్దలు దృష్టికి తీసుకొనివేళా వారిపై చర్యలు తీసుకొనేటట్లు చేస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో రాష్ట్ర యువ మోర్చా కార్యవర్గ సభ్యులు మినుములు గోపాల్ పాత్రుడు, రాష్ట్ర గిరిజన మోర్చా కార్యవర్గ సభ్యులు కాకరి చిన్నయ్య తదితరులు పాల్గొన్నారు.



## కథ చెబుదాం రండి ...!

నక్కపల్లి, మే 24, ప్రభాతవార్త

నక్కపల్లి మండలం చినదొడ్డిగల్లు శాఖా గ్రంథాలయంలో వేసవి విజ్ఞాన శిబిరం కార్యక్రమంలో భాగంగా బుధవారం గ్రంథాలయ అధికారి కె.జనార్ధన్ ఆధ్వ ర్యంలో విద్యార్థులకు కథల పోటీల కార్యక్రమం నిర్వ హించడం జరిగింది. ఈ కార్యక్రమానికి రిసోర్స్ పర్సన్‌గా ఉపాధ్యాయులు సి.హెచ్.సతీష్ పాల్గొని విద్యార్థులు కథలు ఏ విధంగా చదవాలో చక్కగా వివరించడం జరిగింది. విద్యార్థులు చక్కగా దేశభక్తి కథలు, అక్బర్ బీర్బల్ కథలు చెప్పారు. విద్యార్థులు 16 మంది హాజరయ్యారు. గ్రంథాలయ అభివృద్ధి కమిటి చైర్మన్ ఎ.అప్పలరాజు, స్థానిక యూత్ సభ్యులు, సిబ్బంది వి.రమణమ్మ పాల్గొన్నారు.

## ఎంపిడివో, ఇవోఆర్టీలు తనిఖీలు

### చిన్నారుల పట్ల బాధ్యతగా ఉండండి : ఎండివో



నక్కపల్లి, మే 24, ప్రభాతవార్త

పౌష్టికంగా చిన్నారుల ఎదుగుదల విషయంలో ప్రత్యే కమైన పద్ధతిలో శ్రద్ధ తీసుకుంటే మంచి ఆరోగ్యంతో ఉంటారని ఎండివో దెందుకూరి సీతారామరాజు అంగన్వాడీ నిర్వాహకులకు సూచించారు. మండలంలో జానకయ్యపేటలో ఉన్న అంగన్వాడీ సెంటర్‌ను ఆకస్మికంగా ఇవో ఆర్టీ వెంకటనారాయణతో కలసి తనిఖీ చేశారు. విటమిన్ ట్యాబెట్లు తరచూ చిన్నారులకు, గర్భిణులకు ఇచ్చేటట్లు జాగ్రత్తలు తీసుకోవాలని చెప్పారు. ఇదిలా ఉండగా పోషకాలతో కూడిన ఆహారాన్ని పిల్లలకు ప్రతిరోజు సక్రమంగా ఇస్తున్నారా లేదా అనేది అడిగి తెలుసుకున్నారు. పలు రికార్డులను తనిఖీ చేసి పలు సూచనలు చేశారు. అనంతరం శానిటేషన్ పై గ్రామంలోప్రతి వీధిని క్షుణ్ణంగా పరిశీలించి స్థానికులతో మాట్లాడారు. గొడిచెర్లలో ఉన్న చెత్త సంపదకేంద్రాన్ని పరిశీలించి కార్యదర్శి సాయిలక్ష్మికి పలు సూచనలు చేశారు. గ్రామంలో పారిశుధ్య నిర్మూలనపై కార్యదర్శులు ప్రత్యేకంగా శ్రద్ధ తీసుకోవాలని, ప్రజల ఆరోగ్యాలు ముఖ్యమని ఏ క్షణమైన జిల్లా కలెక్టర్ ఏ గ్రామంలోనైనా పర్యటించే అవకాశాలు ఉన్నాయి కనుక అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. వీరితో పాటు అంగన్వాడీ సూపర్‌వైజర్ నక్కపల్లి కార్యదర్శి పివిపి రాజశేఖర్ ఎఎన్ఎంలు, గ్రామ పంచాయితీ కార్యదర్శి, ఆశా కార్యకర్తలు ఉన్నారు.

## జిసిసి హమాలీలకు ఏరియర్స్ వెంటనే చెల్లించాలి: సీఐటీయూ డిమాండ్

### రెండు రోజులుగా జిసిసి బ్రాంచీలలో కొనసాగుతున్న హమాలీల సమ్మె

పాడేరు, మే 24, ప్రభాతవార్త




పెరిగిన కూలి రేట్లుకు సంబంధించి బకాయి (ఏరియర్స్) చెల్లించాలని గిరిజన సహకార సంస్థలో పనిచేస్తున్న హమాలీలు చేపట్టిన సమ్మె రెండవ రోజు బుధవారం కొనసాగింది. 13 నెలల నుంచి ఏరియర్స్ బకాయిలు చెల్లించని పరిస్థితుల్లో జీసీసీ హమాలీలు తమ విధులను బహిష్కరించి సమ్మెకు ఉపక్రమించారు. పాడేరులో జిసిసి కార్యాలయం ఎదుట సమ్మెలో భాగంగా బైఠాయించిన జిసిసి హమాలీల దీక్ష శిబిరాన్ని సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు ఎల్.సుందరరావు బుధవారం సందర్శించి హమాలీల సమ్మెకు మద్దతు తెలిపారు. అనంతరం మాట్లాడుతూ 2022 జనవరిలో పెరిగిన ఎగుమతి, దిగుమతి కూలి క్వింటకు రూ.3 పెంచినప్పటి నుండి నేటి వరకు బకాయి చెల్లించాలని పలుమార్లు అధికారులకు విన్నవించిన పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. మూడు జతల బట్టలు పంపిణీ చేయాల్సి ఉన్న అందించలేదన్నారు. హమాలీలకు ఈఎస్ఐ, ఇన్సూరెన్స్ సదుపాయం కల్పించాలని డిమాండ్ చేశారు. సమస్యల పరిష్కారం అయ్యేంతవరకు సమ్మె కొనసాగుతుందని స్పష్టం చేశారు ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించే బకాయి వేతనాలు చెల్లించాలని, కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని, యూనిఫామ్ అలవెన్స్ ఇవ్వాలని అన్నారు. సమస్యల పరిష్కారం చేయకపోతే ఆందోళన ఉధృతం చేస్తామని ఈ సందర్భంగా హెచ్చరించారు. ఈ కార్యక్రమానికి జిసిసి హమాలీల నాయకులు కుమార్, దేవుడు, గౌరి నాయుడు, భాస్కర్ రావు, బుజ్జి కార్మికులు పాల్గొన్నారు.

## సకాలంలో జెవికె కిట్లు పంపిణీ చేయండి

### గిరిజన సంక్షేమ శాఖ ఉప సంచాలకులు ఐ.కొండలరావు

పాడేరు, మే 24, ప్రభాతవార్త

జగనన్న విద్యా కానుక కిట్లు సకాలంలో విద్యార్థులకు పంపిణీ చేయాలని గిరిజన సంక్షేమ శాఖ ఉప సంచాలకులు ఐ.కొండల రావు స్పష్టం చేశారు. బుధవారం కలెక్టర్ కార్యాలయం సమావేశ మందిరంలో సచివాలయం వెల్ఫేర్ అసిస్టెంట్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్టాక్ పాయింట్‌లో ఉన్న విద్యా కానుక కిట్లను ప్రతీ విద్యార్థికి పంపిణీ చేయడానికి వెల్ఫేర్ అసిస్టెంట్లు బాధ్యతలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వం తల్లులు ఖాతాలకు జమ చేసిన జగనన్న విద్యాదీవెన నగదును కళాశాలలు ఫీజులు చెల్లించాలని అన్నారు. విద్యార్థుల బయోమెటిక్ అథెంటికేషన్ వేగంగా పూర్తి చేయాలని చెప్పారు. ఎన్‌పిసిఐ పోర్టల్‌లో విద్యార్థి తల్లి ఆధార్ నంబర్లతో అనుసంధానం చేయాలని చెప్పారు. డ్రాపౌట్లు లేకుండా విద్యార్థులందరూ పాఠశాలలకు వచ్చే విధంగా తలిదండ్రులను చైతన్యవంతం చేయాలన్నారు. ప్రభుత్వం అందిస్తున్న విద్యా సదుపాయాలు, విద్య ఆవశ్యకతపై అవగాహన కల్పించాలని చెప్పారు. పాఠశాలలు తెరిచేనాటికి విద్యార్థులందరూ పాఠశాలలో ఉండే విధంగా కృషి చేయాలన్నారు. ఈ సమావేశంలో ఎటిడబ్ల్యూఓలు ఎల్.రజని, క్రాంతి కుమార్, వెంకటరమణ, మల్లిఖార్జున, సూపరింటెండెంట్ శ్రీనివాస రెడ్డి, వెల్ఫేర్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

## విద్యా దీవెనను సద్వినియోగం చేసుకోండి : జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్

పాడేరు, మే 24, ప్రభాతవార్త




రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న జగనన్న విద్యా దీవెనను విద్యార్థులు సద్వినియోగం చేసుకుని ఉన్నతంగా చదువుకోవాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ అన్నారు. బుధవారం రాష్ట్ర ముఖ్య మంత్రి తూర్పు గోదావరి జిల్లా కొవ్వూరు నుండి ప్రారంభించిన జగనన్న విద్యాదీవెన కార్యక్రమం ప్రత్యక్ష ప్రసారాన్ని కలెక్టర్ కార్యాలయపు సమావేశ మందిరం నుండి వీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎఎస్ఆర్ జిల్లాలో 13 వేల 558 మంది విద్యార్థినీ, విద్యార్థులకు రూ.7 కోట్ల 27 లక్షల 66 వేల 636 లను విద్యార్థుల తల్లుల ఖాతాలకు జమ చేయడం జరిగిందన్నారు. ప్రభుత్వ ఆశయాల మేరకు ప్రతీ విద్యార్థి ఉన్నతంగా చదువు కోవాలని సూచించారు. గిరిజన సంక్షేమ శాఖ ద్వారా 11,612 మంది గిరిజన విద్యార్థులకు రూ.5 కోట్ల 78 వేలు, సాంఘిక సంక్షేమ శాఖ ద్వారా 16 మంది ఎస్సీ విద్యార్థులకు రూ.1 లక్ష 90 వేలు, వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ద్వారా 1431 మంది బిసి విద్యార్థులకు రూ 1.కోటి 4 లక్షలు, 143 మంది ఇ బిసిలకు 15 లక్షల 67 వేలు, 296 మంది కాపు విద్యార్థులకు రూ.21 లక్షల 77 వేలు, మైనారిటీ సంక్షేమ శాఖ ద్వారా 11 మంది క్రిస్టియన్ విద్యార్థులకు రూ.1లక్ష 64 వేలు, 49 మంది ముస్లిం మైనారిటీల విద్యార్థులకు రూ.4 లక్షల66 వేలు జమ చేయడం జరిగిందన్నారు. ఈ సమావేశంలో ట్రైకార్ చైర్మన్ శతక బుల్లిబాబు, గిరిజన సంక్షేమ శాఖ ఉప సంచాలకులు ఐ.కొండలరావు, ఎంపిపి సొనారి రత్నకుమారి, ట్రైకార్ డైరెక్టర్ సుమర్ల సరస్వతి, చింతల వీధి సర్పంచ్ వంతల సీతమ్మ, ఎటిడబ్ల్యూ ఓలు ఎల్.రజని, క్రాంతి కుమార్, వెంకటరమణ, మల్లిఖార్జున రావు, పలువురు తల్లులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ అరెస్టులకు నిరసనగా నేడు ఏజెన్సీలో నిరసన కార్యక్రమాలు



పాడేరు, మే 24,ప్రభాతవార్త

రంపచోడవరంలో ఆదివాసీ జెఎసి నాయకుల అక్రమ అరెస్టులను అఖిలభారత గిరిజన ఉద్యోగుల సంఘం, ఆదివాసీ జెఎసి తీవ్రంగా ఖండిస్తోంది. ఈ అరెస్టులను నిరసిస్తూ ఈ నెల 25వ తేదీ గురువారం నిరసన కార్యక్రమం చేపడుతున్నట్టు అఖిల భారత గిరిజన ఉద్యోగుల సంఘం అధ్యక్షులు, జేఏసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముఖి శేషాద్రి గిరిజన ఉద్యోగుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బోయపల్లి సింహాచలం పేర్కొన్నారు. రంపచోడవరం ఎమ్మెల్సీ అనంతబాబు తన డ్రైవర్‌ను హత్య చేసినందుకు బెయిల్ మీద ఉన్నారని ఎమ్మెల్సీ అనంత బాబుని వెంటనే ఎమ్మెల్సీ పదవ నుండి బర్తరఫ్ చేయాలని, ఆయన బెయిల్‌ను వెంటనే రద్దుచేసి అరెస్టు చేయాలని ఆదివాసి జేఏసీ రాష్ట్ర కమిటీ డిమాండ్ చేసింది. శాంతియుతంగా నిరసనను వ్యక్తం చేస్తున్న ఆదివాసి జెఎసి నాయకులను అక్రమంగా అరెస్టు చేయడాన్ని ఆదివాసి జేఏసీ రాష్ట్ర కమిటీ తీవ్రంగా ఖండిస్తోందన్నారు. జేఏసీ నాయకుల అక్రమ అరెస్టులకు నిరసనగా నేడు పాడేరులో సాయంత్రం మూడు గంటలకు నిరసన కార్యక్రమం జరుగుతుంది. ఈ నిరసన కార్యక్రమం ఏజెన్సీలోని పాడేరు, చింతపల్లి, అరకువేలి, పెదబయలు ముంచంగిపుట్ మండల కేంద్రాల్లో జరుగుతుం దన్నారు. ఈ నిరసన కార్యక్రమంలో జెఎసి నాయకులు, ప్రజలు, ఉద్యోగులు, ప్రజాప్రతినిధులు విద్యార్థినీ, విద్యార్థులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని నిరసన కార్యక్రమం విజయవంతం చేయాలని అఖిల భారత గిరిజన ఉద్యోగుల సంఘం అధ్యక్షులు, జేఏసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముఖి శేషాద్రి గిరిజన ఉద్యోగుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బోయపల్లి సింహాచలం కోరారు. ఈ నిరసన కార్యక్రమానికి అన్ని మండలాల గిరిజన ఉద్యోగుల సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు జేఏసీ మండల కమిటీ అధ్యక్ష కార్యదర్శులు బాధ్యత తీసుకొని కార్యక్రమంలో విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జేఏసీ రాష్ట్ర నాయకులు కె.గంగన్నపడాల్, జేఏసీ జిల్లా కన్వీనర్ రామారావు దొర, సొనాయి గంగరాజు, ఆర్ నాగభూషణ్ రాజు, పల్లసి కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

25-05Pg7exHMNWJQE:Layout 1 5/25/23 12:57 AM Page 1





ఔరంగాబాద్‌లో ప్రమాదంలో మృతి చెందిన నలుగురు సోదరులు (ఫైల్)

## కడసారి చూపులకు వచ్చి కడతేరిపోయిన సోదరులు

### అహ్మదాబాద్‌రోడ్డు ప్రమాదంలో చౌటపల్లికి చెందిన నలుగురు సోదరులు మృత్యువాత

### చౌటపల్లి గ్రామంలో విషాదం

**హుస్నాబాద్,మే24,ప్రభాతవార్త:** అంతర్రాష్ట్రం అహ్మదాబాద్ ప్రాంతం ఔరంగాబాద్‌లో జరిగిన ఓ దుర్ఘటన సిద్దిపేట జిల్లాలోని అక్కన్నపేట మండలం చౌటపల్లి గ్రామంలో తీవ్ర విషాదాన్ని నింపింది. ఈ ప్రమాద దుర్ఘటనలో ఒకే కుటుంబానికి చెందిన నలుగురు సోదరులు తాము ప్రయాణిస్తున్న వాహనం ప్రమాదానికి గురై అక్కడికక్కడే మృత్యువాతపడ్డ సంఘటన ఇది. గత ఐదు రోజుల క్రితం చౌటపల్లి గ్రామంలో మృతి చెందిన ఎరుకల కనకయ్య పార్థివదేహాన్ని దర్శించుకునేందుకు గుజరాత్ రాష్ట్రంలోని సూరత్ నుండి చౌటపల్లి గ్రామానికి అన్నదమ్ముల పిల్లలు తమ కుటుంబాలతో సహా విచ్చేసారు. అనంతరం ఐదవరోజున తిరిగి గుజరాత్‌కు వెళ్లి దశదినకర్మ రోజున తిరిగి వస్తామని చెప్పి తమ కుటంబీకులను చౌటపల్లి గ్రామంలోనే వదిలేసి అన్నదమ్ములు గుజరాత్‌కు మంగళవారం రాత్రి బయలుదేరి వెళ్ళారు. ఈ క్రమంలో బుధవారం తెల్లవారుఝామున తాము ప్రయాణిస్తున్న వాహనం ప్రమాదానికి గురై నలుగురు అన్నదమ్ములు కడతేరిపోయారు. ఈ సంఘటనతో చౌటపల్లి గ్రామం ఉలిక్కిపడింది. ఈ ప్రమాదంలో ఒకరి సోదరుని కుమారులు ఇద్దరు కృష్ణ, సంజీవ్, సురేష్, వాసులు సంఘటనాస్థలంలోనే మృతి చెందగా వారికి చెందిన వారి పదేళ్ళ కుమారుడు ఒక్కరే బతికిఉన్నట్లు సమాచారం. వీరంతా గత కొన్నేళ్ళ కిందటే గుజరాత్‌కు బతుకుదెరువు నిమిత్తం వెళ్ళి అక్కడే స్థిరపడినట్లు సమాచారం. అపుడపుడు పండుగలకు, పబ్బాలకు వస్తుంటారని గ్రామస్థులు చర్చించుకుంటున్నారు. వీరి మృతి సంఘటనతో వారి కుటుంబాలు సైతం చెల్లాచెదురయ్యాయని చెప్పవచ్చు. ఇందులో ఒక సోదరుడి భార్య కుటుంబీకులు అక్కడే మహారాష్ట్ర లేక గుజరాత్‌కు చెందిన వారేనని తెలుస్తోంది.

## విద్యార్థినిపై బ్లేడుతో దాడి

### పోలీసుల అదుపులో నిందితుడు

**సంగారెడ్డి టౌన్, మే 24, ప్రభాతవార్త:** జిల్లా కేంద్రమైన సంగారెడ్డిలో ఓ విద్యార్థినిపై బ్లేడ్‌తోదాడి చేసిన ప్రేమోన్మాది సంఘటన బుధవారం చోటు చేసుకుంది. ఇందుకు సంబంధించి పూర్తి వివరాలు ఇలాఉన్నాయి. పట్టణంలోని తారా డిగ్రీ కళాశాలలో అఖిలఅనే విద్యార్థిని డిగ్రీలో రెండవ సంత్సరం చదువుతోంది. అదే కళాశాలలో డిగ్రీరెండవసంసత్సరం చదువుకుంటున్న ప్రవీణ్ కొంతకాలంగా ప్రేమిస్తున్నానని, నన్నుపెళ్లి చేసుకోవాలని ఆమెను వేధిస్తున్నట్లు తెలుస్తోంది. బుధవారం కళాశాలలో పరీక్ష రాసేందుకు వచ్చిన అఖిల దగ్గరకు ప్రవీణ్ వెళ్లి తనను పెళ్లి చేసుకోవాలని, లేదంటే చంపేస్తానంటూ బ్లేడ్‌తో దాడి చేసేందుకు యత్నించగా అటుగా ఉన్న విద్యార్థులు పరిస్థితిని గమనించి వెంటనే షీ-టీంకు ఫోన్‌చేయగా షీ-టీం కళాశాలకు చేరుకుని ప్రవీణ్‌ను అదుపులోకి తీసుకుని పోలీసు ఠాణాకు తరలించారు. విద్యార్థిని అఖిలను పరీక్ష రాసేందుకు పరీక్షా కేంద్రానికి పంపించారు.



బుధవారం జరిగిన వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న అదనపు కలెక్టర్ వీరారెడ్డి, అధికారులు

## ధాన్యం కొనుగోళ్లను క్షేత్రస్థాయిలో పర్యవేక్షించాలి

### వీడియో కాన్ఫరెన్స్‌లో మంత్రి గంగుల కమలాకర్

**సంగారెడ్డి బ్యూరో, మే 24, ప్రభాతవార్త:** క్షేత్రస్థాయిలో ధాన్యం సేకరణ ప్రక్రియను పర్యవేక్షించాలని రాష్ట్ర పౌర సరఫరాలు, వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ మంత్రి గంగుల కమలాకర్ జిల్లాల కలెక్టర్లకు సూచించారు. బుధవారం మంత్రి జిల్లా కలెక్టర్లతో ధాన్యం కొనుగోళ్లు, కస్టమ్ మిల్లింగ్ రైస్ తదితర అంశాలపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష జరిపారు. ధాన్యం సేకరణ, రైస్ మిల్లులకు వాటి తరలింపు గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. రైతులు దళారులను ఆశ్రయించి మోసపోవద్దన్న ఉద్దేశ్యంతో ప్రభుత్వం ఈ సీజన్‌లో ముందస్తుగానే ధాన్యం కొనుగోలు కేంద్రాలను అందుబాటులోకి తెచ్చిందని మంత్రి గుర్తు చేశారు. గతేడాది 28.5 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సేకరించగా ఈ ఏడాది ఇప్పటికే పది లక్షల మెట్రిక్ టన్నుల వరకు ధాన్యం కొనుగోలు చేశామని వివరించారు. ఈ సారి 4.55 లక్షల మంది రైతుల వద్ద ధాన్యం సేకరించామని తెలిపారు. ధాన్యం దిగుబడులకు అనుగుణంగా అదనంగా 400కొనుగోలు కేంద్రాలను సైతం అందుబాటులో ఉంచడంజరిగిందన్నారు. అకాల వర్షాలు, వడగళ్ల వానల వల్ల రంగుమారిన, తడిసినధాన్యాన్ని కూడా ప్రభుత్వం కొనుగోలుచేస్తూ రైతులకు ఊరట నందించిందన్నారు. 21శాతం తేమ కలిగిన ధాన్యాన్ని సైతం కొనుగోలు చేశామన్నారు. కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, పౌరసరఫరాలు, వివిధ శాఖల అధికా రులు, సిబ్బంది, ప్రజాప్రతినిధులు, సహకారసంఘాల పాలకవర్గాలతోడ్పాటుతోనే ఇంత పెద్ద ఎత్తున ధాన్యంనిల్వలను కొనుగోలుచేయడం సాధ్యపడిందని మంత్రి ఈ సందర్భంగా వారిని అభినందించారు. ఎలాంటిఇబ్బందులు లేకుండా ధాన్యంకొనుగోలు చేస్తూ, వాటిని భద్రపరిచేందుకువీలుగా అవసరమైనచోట గిడ్డంగులనుగుర్తించాలని సూచించారు.



మంత్రి గంగుల కమలాకర్‌కు వినతిపత్రం ఇస్తున్న ఆర్.కృష్ణయ్య, గుజ్జకృష్ణ తదితరులు

## రాష్ట్రంలో 'బిసి బంధు' పెట్టండి

### లక్ష రుణం అన్నికులాలకు అందేలా చర్యలు తీసుకోండి

### మంత్రి గంగుల కమలాకర్‌కు ఆర్.కృష్ణయ్య వినతి

**హైదరాబాద్,మే 24,ప్రభాతవార్త:** గతంలో సిఎం కెసిఆర్ ప్రకటించిన విధంగా బిసిబంధు పథకం ప్రవేశపెట్టి ఒక్కో కుటుంబానికి రూ.10లక్షలు మంజూరు చేయాలని అలాగే ఇటీవల ప్రకటించిన లక్షరూపాయల రుణం పథకాన్ని బిసి జాబితాలోని 130కులాలకు వర్తించేలా చర్యలు తీసుకోవాలని ఎంపి.ఆర్.కృష్ణయ్య బిసి సంక్షేమ శాఖమంత్రి గంగుల కమలాకర్‌ను కోరారు. ఈమేరకు బుధవారం సెక్రటేరియట్‌లోని మంత్రి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి రాష్ట్రం వ్యాప్తంగా బిసిలలో ఉన్న 15 ప్రధాన డిమాండ్లపై చర్చించి వినతిపత్రం అంద జేశారు. ఈసందర్భంగా ఆర్.కృష్ణయ్య మాట్లాడుతూ బిసిబంధు, లక్షరుణంతోపాటు పెండింగ్‌లో ఉన్న 5లక్షల 47వేల దరఖాస్తులకు రుణాలు మంజూరు చేయాలని మంత్రిని కోరినట్లు తెలిపారు. అలాగే విద్యార్థులు స్కాలర్‌షిప్‌లు పూర్తి ఫీజులు చెల్లించాలని, పెరిగిన ధరలకు అనుగుణంగా స్కాలర్‌షిప్, మెస్‌ఛార్జీలు పెంచాలని కోరామన్నారు. అలాగే ఈసంవత్సరం అధనంగా ప్రతినియోజకవర్గంలో రెండు బిసిగురుకులాలను ఏర్పాటు చేయాలని కోరినట్లు తెలిపారు. ఈసందర్భంగా మంత్రి స్పందిస్తూ తమ డిమాండ్లను ముఖ్యమంత్రితో చర్చించి బిసిలలోని అన్నికులాలకు న్యాయం జరిగేలా కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు కృష్ణయ్య పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో జాతీయ కన్వీనర్ గుజ్జకృష్ణ, జిల్లపల్లి అంజి, వేముల రామకృష్ణ, టి.నందగోపాల్, రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణను ప్రపంచానికే విత్తన భాండాగారంగా తీర్చిదిద్దాలి

### వ్యవసాయ విత్తన మేళా-2023ను ప్రారంభించిన సభలో మంత్రి నిరంజన్ రెడ్డి

**మైలార్‌దేవ్‌పల్లి, మే 24 ప్రభాతవార్త:** తెలంగాణాని ప్రపంచానికే విత్తన బాండాగారంగా తీర్చిదిద్దడానికి శాస్త్రవేత్తలు కృషి చేయాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి పిలుపు నిచ్చారు. ఇప్పటికే రాష్ట్రం కొన్ని రకాల విత్తనాలను దిగుమతి చేసుకుంటున్నదని భవిష్యత్తులో దీన్ని అధిగమించాలని ఆయన తెలిపారు. ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం రాజేంద్రనగర్‌లో నిర్వహించిన విత్తన మేళా 2023ను మంత్రి నిరంజన్‌రెడ్డి బుధవారం ప్రారంభించారు. రాష్ట్రంలోని పలువురు రైతులకు ఆయన లాంఛనంగా విత్తనాలు అందించారు. ఈ సం దర్భంగా ఆయన మాట్లా డుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిరంతరం రైతాంగ సంక్షేమం కోసం అనేక కార్యక్రమాలను అమలు చేస్తున్నదని ఆయన తెలియజేశారు. తెలంగాణ ప్రాంతం విత్తనోత్పత్తికి చాలా అనుకూలమైందని, రైతులు ఈ విషయంపై దృష్టిని పెట్టాలని ఆయన తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో తయారవుతున్న విత్తనాలకు ఇతర రాష్ట్రాలలో విపరీతమైన ఆధరణ ఉందని, భవిష్యత్తులో తెలంగాణ రాష్ట్రం ప్రపంచానికంతటికి విత్తనాలు సరఫరా చేసే స్థితికి చేరుకోవాలని మంత్రి నిరంజన్‌రెడ్డి సూచించారు. అధునాతన టెక్నాలజీని ఉపయోగించి భూసారాన్ని పరిరక్షిస్తూనే అధిక ఉత్పత్తి ఉత్పాదకతలను సాధించాలని ఆయన తెలియజేశారు. ఈ విషయాలపై రాష్ట్రంలోని రైతులకు శాస్త్రవేత్తలు అవగాహన కల్పించవలసిన అవసరం ఉందని, అదే విధంగా పశుపోషణకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని ఆయన తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఆహార శుద్ధి పరిశ్రమలకు అధిక ప్రాధాన్యమిస్తూ ప్రత్యేక ఫుడ్ ప్రాసెసింగ్ జోన్‌లను ఏర్పాటు చేయటానికి తగు చర్యలు చేపట్టిందని ఆయన తెలియజేశారు. విత్తన మేళాలో పిజెటిఎస్ఎయుతో పాటు ఐసిఎఆర్అనేక జాతీయ, రాష్ట్ర స్థాయి సంస్థలు వ్యవసాయ అనుబంధ విశ్వ విద్యాలయాలు స్టాల్స్ ను ఏర్పాటు చే శాయి. వ్యవసాయ విశ్వవిద్యాల యంలో ఏర్పాటు చేసిన విత్తన మేళాను రాష్ట్ర నలు మూలలు నుంచి వచ్చిన రైతులు తిలకించి విత్తనాలను కొనుగోలు చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర విత్తన సంస్థ కార్పొరేషన్ చైర్మన్ కొంగ బాల కోటేశ్వరరావు, ఎమ్మెల్సీ వాణి సురభి దేవి, రాష్ట్ర వ్యవసాయ శాఖ ప్రత్యేక కమిషనర్ కె.హనుమంతు, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ సుధీర్ కుమార్, పరిశోధన సంచాలకులు డాక్టర్ ఎం.వెంకట రమణ, విస్తరణ సంచాలకులు డాక్టర్ సుధారాణి, విత్తనాల సంచాలకులు డాక్టర్.పి.జగన్మోహన్ రావుతో పాటు పలువురు శాస్త్రవేత్తలు పాల్గొన్నారు. కాగా వివిధ వంగడాలపై వ్యవసాయ విశ్వవిద్యాలయం రూపొందించిన అనేక కరపత్రాలను మంత్రి నిరంజన్‌రెడ్డి విడుదల చేశారు.



బుధవారం జరిగిన విత్తనమేళా సమావేశంలో మాట్లాడుతున్న రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్‌రెడ్డి

### మంత్రి హరీష్ రావు పేరిట వసూళ్ల పర్వం

## టాస్క్‌ఫోర్స్‌కు చిక్కిన ఇద్దరు కేటుగాళ్లు

**హైదరాబాద్, మే 24, ప్రభాతవార్త:** హైదరాబాద్ మహానగరంలో మోసాలకు పాల్పడుతున్న కేటుగాళ్ల ఆఖరుకు మంత్రులను కూడా వదలడం లేదు. ఈ క్రమంలోనే రాష్ట్ర వైద్య, ఆరోగ్య, ఆర్థిక మంత్రి హరీష్‌రావుతో వున్న కొద్దిపాటి పరిచయాన్ని అడ్డం పెట్టుకుని వసూళ్ల పర్వానికి పాల్పడేందుకు యత్నించిన ఇద్దరు కేటుగాళ్లను టాస్క్‌ఫోర్స్ పోలీసులు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా వీరి వద్ద నుంచి నాలుగు సెల్‌ఫోన్లు, హరీష్ అన్నా సేవసమితి పేరిట ముద్రించిన చిన్నపాటి రసీదుపుస్తకాలను జప్తు చేశారు. దీనికి సంబంధించిన వివరాలను టాస్క్‌ఫోర్స్ డిసిపి రాధాకిషన్‌రావు బుధవారం మీడియాకు వెల్లడించారు. నగర శివార్లలోని దుండిగల్ ప్రాంతానికి చెందిన పేర్ల వెంకటేష్ అలియాస్ వెంకటేశ్వరరావు ఊరఫ్ వెంకట్ (26)చిరు వ్యాపారి. ఇతని అనుచరుడు అదే ప్రాంతంలోని బౌరంపేట్‌కు చెందిన గడ్డమీది రాజేష్ కుమార్ (42) డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. వీరికి మంత్రి హరీష్‌రావుతో కొద్దిపాటి పరిచయం వుంది. పలు కార్యక్రమాల సందర్భంగా ఆయనతో కలిసిదిగిన ఫోటోలు కూడా వుండడంతో ఇదే అదనుగా వసూళ్ల పర్వానికి శ్రీకారం చుట్టారు. హరీష్ అన్నా సేవసమితి పేరిట కూకట్‌పల్లికాలనీలోని వివేకానందనగర్‌కాలనీలో ఒక ఇంటిని అద్దెకు తీసుకుని హరీష్ అన్నా సేవసమితి పేరిట ఒక కార్యాలయాన్ని స్థాపించారు. అనంతరం దీని పేరిట చిన్నపాటి రసీదు పుస్తకాన్ని ముద్రించారు. దీనికి గుండాల మల్లేష్ అనే వ్యక్తిని అతనికి తెలియకుండానే అధ్యక్షుడిగా ఖరారు చేశారు. పేర్ల వెంకటేష్ ఉపాధ్యక్షుడుగానూ, రాజేష్ కుమార్ ప్రధాన కార్యదర్శిగా వున్నట్లు ఆ రసీదు పుస్తకాలపై ముద్రించుకుని తమ సెల్ నంబర్లను వేసుకున్నారు. అనంతరం ఐదు రోజుల క్రితం నగరంలోని బడా బిల్డర్లు, పారిశ్రామికవేత్తల నుంచి లక్షలాది రూపాయలను వసూలు చేయాలని నిర్ణయించుకున్నారు. దీని తరువాత కొందరు బిల్డర్ల దగ్గరికి వెళ్లి తమను తాము పరిచయం చేసుకుని తమ సంస్థ గురించి వివరించి, దీనికి మంత్రిహరీష్‌రావుతో పాటు పలువురు మంత్రులు, బిఆర్ఎస్ నాయకులు భారీగా విరాళాలు ఇచ్చినట్లు చెప్పారు. వాస్తవానికి ఈ సంస్థకు ఎవరూ ఇప్పటి వరకు విరాళాలు ఇవ్వలేదు. అయితే తమకు చాలా మంది పెద్ద మొత్తంలో విరాళాలు ఇచ్చారని, మీరు కూడా ఇవ్వాలని, ఇలా వచ్చిన డబ్బులతో సమాజానికి సేవ చేస్తామని కల్లబొల్లి కబుర్లు చెప్పారు. అయితే వీరి గురించి సమాచారం అందుకున్న ఉత్తర మండల టాస్క్‌ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ శ్రీనాథ్ రెడ్డి నేతృత్వంలోని పోలీసు బృందం, పంజాగుట్ట పోలీసులు మంగళవారం రాత్రి పంజాగుట్ట ప్రాంతంలో దాడిచేసి ఇద్దరిని పట్టుకున్నారు. అనంతరం వీరిని విచారించగా తమది గోల్‌మాల్ సంస్థగా అంగీకరించారు. వసూళ్ల పర్వానికి పాల్పడి దండిగా దండుకోవాలనే తాము ఇలాంటి పనికి సిద్ధపడ్డామని తెలిపారు. వీరి వద్ద నుంచి నాలుగు సెల్‌ఫోన్లు, హరీష్ అన్నా సేవసమితి పేరిట ముద్రించిన 69 చిన్నపాటి రసీదు పుస్తకాలును జప్తు చేశారు. పట్టుబడ్డ నిందితులను తదుపరి విచారణ నిమిత్తం పంజాగుట్ట పోలీసులకు అప్పగించారు.



టాస్క్‌ఫోర్స్‌కు చిక్కిన కేటుగాళ్లు

### సంస్కృతి, సంప్రదాయాలు కోల్పోతున్నవేళ..

## బాలసాహిత్య సమ్మేళనాలు ఎంతో అవసరం

### తెలంగాణ ప్రభుత్వ సలహాదారు డా. కె.వి.రమణాచారి

### నాలుగురోజులపాటు సారస్వత పరిషత్తు 80వసంతాల వేడుకలు

**హైదరాబాద్ (నాంపల్లి), మే 24 ప్రభాతవార్త :** జాతి ఉత్తమ సంస్కృతి, సంప్రదాయాలు కోల్పోతున్న వేళ ప్రభుత్వం, సారస్వత పరిషత్తు వంటి సంస్థలు ముందుకొచ్చి బాలసాహిత్య సమ్మేళనాలు నిర్వహించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్న తెలంగాణ ప్రభుత్వ సలహాదారు డా. కె.వి.రమణాచారి తెలంగాణ సారస్వత పరిషత్తుతన 80ఏళ్ల వేడుకలను పురస్కరించుకొని ప్రతిష్టాత్మకంగా నిర్వహించడం, అందుకు శాంతా బయోటెక్నిక్స్ అధ్యక్షుడు పద్మభూషణ్ డా.కె.ఐ.వరప్రసాదరెడ్డి తన తల్లి స్మృత్యర్థం సంపూర్ణ సహకారం అందించడం శ్లాఘనీయమన్నారు. పిల్లలు, విద్యార్థులు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపు చ్చుకుంటూనే అపసవ్వాల జోలికిపోకుండా మన సంప్రదాయాలు, భాషా సాహిత్యాలు, కళా సంస్కృతులను, సంప్రదాయాలను, దేశభక్తి, దైవభక్తిలపట్ల అభిరుచిని ఒంటపట్టించుకోవాల్సిన అవసరముందని స్పష్టం చేశారు. ఈరోజు సారస్వత పరిషత్తు ఆవిష్కరింపజేసిన బాలకథా సౌరభం పుస్తకం, బాల సాహి త్య సమ్మేళనాలు అసలు తామేమిటో తెలుసుకొని మెలగడానికి ఉపకరిస్తాయని అభిప్రాయపడ్డారు. బొగ్గులకుంట తెలంగాణ సారస్వత పరిషత్తు ఆధ్వర్యంలో పరిషత్తు ప్రాంగణంలోని డా. దేవులపల్లి రామానుజరావు కళామందిరంలో పరిషత్తు అధ్యక్షుడు ఆచార్య ఎల్లూరి శివారెడ్డి సభాధ్యక్షతన జరిగిన ఈ రెండురోజుల బాలసాహిత్య సమేళనం ప్రారంభోత్సవ కార్యక్రమ ప్రారంభకులు డా. కె.ఐ.వరప్రసాదరెడ్డి తన తల్లినుంచే తెలుగుభాష, సాహిత్యంపట్ల అభిరుచి కలిగాయని, ముఖ్యంగా పద్యం ఆమె నుంచే నేర్చుకున్నానని తెలిపారు. పరిషత్తు ప్రధాన కార్యదర్శి డా. జె.చెన్నయ్య స్వాగతోపన్యాసంలో ఈ రెండు రోజుల సమ్మేళనంలో బాలసాహిత్యానికి సంబంధించిన వివిధ అంశాలపై సదస్సులు, చర్చాగోష్టులు సాగుతాయని, వందమందికిపైగా ప్రతినిధులు, వక్తలు పాల్గొంటున్నారని వివరించారు. ఆచార్య ఎల్లూరి శివారెడ్డి అధ్యక్షోపన్యాసంలో డా. కె.ఐ.వరప్రసాదరెడ్డి అందించిన విరాళంతో బాలసాహిత్య సమ్మేళనం తో పాటు బాలల కోసం అద్భుతమైన గ్రంథాలను పరిషత్తు ముద్రించి అందిస్తుందని పేర్కొన్నారు. ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్ మాట్లాడుతూ ఇక్కడ పెద్దలు కూర్చొని పిల్లల్లో సాహిత్యం సాహిత్యం గురించి ఆలోచించే మంచి సందర్భాన్ని సారస్వత పరిషత్తు రచించడం అరుదైన గొప్పవిషయమన్నారు. ఈ సందర్భంగా దేశపతి శ్రీనివాస్, రమణాచారి తదితరుల చేతులమీదుగా పరి షత్తు ముద్రించిన బాలకథా సౌరభం పుస్తకాన్ని ఆవిష్కరించారు. కేంద్రసాహిత్య అకాడమీ బాలసాహిత్య పురస్కారగ్రహీత డా. పత్తిపాక మోహన్ సమన్వ యంలో జరిగిన ఈ కార్యక్రమంలో డా. ఎం. భూపాల్, కన్నెగంటి అనసూయ, సాహిత్యవేత్తలు గరిపెల్లి అశోక్, మంజులూరి కృష్ణకుమారి, పైడిమర్రి రామకృష్ణ, డా. అమ్మిన శ్రీనివాసరాజు, డా. అమరవాది నీరజ, రచయిత్రి వి.శాంతి ప్రబోధ, జీవిఎన్.రాజు, తిరునగరి వేదాంత సూరి, పలువురు బాల రచయితలు, రచయితలు పాల్గొన్నారు. అనంతరం మధ్యాహ్నం నుండి రాత్రి వరకు బాలసా హిత్యం-మౌలికాంశాలపై మొదటి సదస్సు; బాలసాహిత్యం నాడు-నేడుపై చర్చాగోష్టి రెండవ సదస్సులో; బాలల కోసం వివిధ నైపుణ్యాలు అంశంపై మూడవ సదస్సు; బాలల కథారచన మెళకువలుపై నాలుగోసదస్సులు విజయ వంతంగా సాగాయి. రేపు గురువారం ఉదయం 9.30 నుండి సాయంత్రం 5.30వరకు సదస్సులు, తర్వాత సమాపనోత్సవం జరుగుతాయని ప్రధాన కార్యదర్శి చెన్నయ్య తెలిపారు.



బాల కథా సౌరభాన్ని ఆవిష్కరిస్తున్న రమణాచారి, దేశపతిశ్రీనివాస్, శివారెడ్డి, చెన్నయ్య, మోహన్ తదితర అతిథులు

## యూనివర్సిటీ కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్లను రెగ్యులరైజ్ చేయాలి

### ఉన్నత విద్యా మండలి కార్యాలయం ముందు కాంట్రాక్ట్ ప్రొఫెసర్ల ధర్నా




బుధవారం హైదరాబాద్‌లోని ఉన్నతవిద్యామండలి కార్యాలయం ముందు ధర్నా చేస్తున్న కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్లు

**హైదరాబాద్, మే24, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలోని 12 విశ్వవిద్యాలయాల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్లను రెగ్యులరైజ్ చేయాలని ఉస్మానియా యూనివర్సిటీ కాంట్రాక్ట్ టీచర్స్ జాయింట్ యాక్షన్ కమిటీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. తమను రెగ్యులరైజ్ చేయాలని కోరుతూ 12 యూనివర్సిటీలకు చెందిన కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్లు బుధవారం తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యా మండలి కార్యాలయం ముందు ధర్నా చేపట్టారు. ఈ కార్యక్రమంలో జేఏసీ చైర్మన్ డాక్టర్ పరుశురాం, కన్వీనర్ డాక్టర్ ధర్మతేజ, కో కన్వీనర్లు డాక్టర్ రామేశ్వర్, డాక్టర్ వేల్పుల కుమార్, శ్రీధర్ కుమార్ లోథ్, సురేష్, రాజేష్ ఖన్నా, శివారెడ్డి, భూమయ్య, వినితా పాండే, ఉపేందర్, దశరథం తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జేఏసీ నాయకులు మాట్లాడుతూ 12 యూనివర్సిటీల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్లను రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి కేసీఆర్ యూనివర్సిటీ కాంట్రాక్ట్‌టీచర్లను రెగ్యులరైజ్ చేస్తామని పలుసందర్భాల్లో చెప్పడం జరిగిందన్నారు. కానీ కొందరు ప్రభుత్వఅధికారులు, యూనివర్సిటీల వీసీలు అడ్డుపడుతున్నట్టు వారుఆరోపించారు. జీవోనంబర్ 16ప్రకారం అన్ని నియమ నిబంధనలతో రెగ్యులరైజ్‌చేయడానికి తాముఅర్హులుగా ఉన్నామని వారు స్పష్టం చేశారు. యూజీసీ నిబంధనలకు అనుగుణంగా అన్ని విద్యా ర్హతలు ఉన్నాయని కావున ప్రభుత్వ డిగ్రీ, జూనియర్, పాలిటెక్నిక్ కాలేజీల్లోని కాంట్రాక్ట్ లెక్చరర్లను రెగ్యులరైజ్ చేసినట్టే 12 యూనివర్సిటీల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్లను వెంటనే రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేశారు. అలా చేయకపోతే యూనివర్సిటీ విద్యను ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందని భావించాల్సి వస్తుందని జేఏసీ నేతలు అభిప్రాయపడ్డారు.

12 యూనివర్సిటీల్లో రెగ్యులర్ కంటే ఎక్కువ మంది కాంట్రాక్ట్న అసిస్టెంట్ ప్రొఫెసర్లే ఉన్నారని తెలిపారు. తెలంగాణ ఉద్యమంలో తాము పాల్గొన్నామని, అలాగే రాష్ట్రం వచ్చిన తరువాత కూడా అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొంటున్నామని తెలిపారు. గత 9యేళ్లుగా రెగ్యులరైజ్ అవుతామని వేయి కళ్లతో ఎదురు చూస్తున్నామని.. ఉన్నత విద్యా మండలి ఛైర్మన్ ప్రొఫెసర్ ఆర్ లింబాద్రి చొరవ తీసుకొని ప్రభు త్వంతో చర్చించి తమను రెగ్యులరైజ్ చేయించేలా చూడాలని కోరారు.

## బెయిలా.. జైలా?

≫ సర రాద్ధంతం కారణంగానే ఈ వ్యవహారంలో ఉద్రిక్తత పెరిగిందని విమర్శలు చేశారు. ఏది ఏమైనా గురువారంతో ఈ హైడ్రామా ముగుస్తుందా లేదా అన్నదే ఆసక్తికరం.

వైయస్ అవినాష్ రెడ్డి అరెస్ట్ విషయంపై తీవ్ర ఉత్కంఠ నెలకొన్న విషయం తెలిసిందే. వైఎస్ వివేకానంద రెడ్డి హత్య కేసులో నిందితుడిగా ఉన్న కడప ఎంపీ అవినాష్ అరెస్ట్ అయితే కస్టడీ.. విచారణ... సాక్షాల తారుమారు... తదితర కారణాలతో సిబిఐ అధికారులు కొన్ని నెలల పాటు అతనికి బెయిల్ రాకుండా కోర్టులో అడ్డుకుంటారనడంలో సందేహం లేదు. దీంతో ఎట్టి పరిస్థితుల్లో అరెస్టు కాకుండా ముందస్తు బెయిలుతో తప్పించుకోవాలని అవినాష్ వర్గం పథకం రచించింది. ఆ మేరకు ఆయన తల్లి అనారోగ్యాన్ని అడ్డుపెట్టుకొని కర్నూలు నగరంలోని విశ్వభారతి ఆసుపత్రిలో హై డ్రామ నడిపిస్తున్నారు. అందుకు కర్నూలు జిల్లాలోని వైఎస్సార్సీ నాయకులు, కార్యకర్తలతో పాటు కడప, అనంతపురం జిల్లాలో చెందిన వారు కూడా కర్నూలు ఆసుపత్రి వద్దకు చేరుకొని సిబిఐ అధికారులను అడ్డుకున్నారు. పోలీసులు అక్కడికి రాకుండా కట్టడి చేయగలిగారు. ఈ క్రమంలో కొనసాగిన డ్రామా గురువారంతో ముగుస్తుంది. తెలంగాణ హైకోర్టు ఆయన బెయిల్ పిటిషన్‌ను తిరస్కరించే అవకాశాలు చాలా తక్కువ అని న్యాయనిపుణులు చెప్తున్నారు. ముందస్తు బెయిల్ తిరస్కరించాలంటే ప్రధాన కారణం 'పారిపోతాడేమో అన్న అనుమానాల' నే పరిగణనలోకి తీసుకుంటారని న్యాయనిపుణులు చెబుతున్నారు. అయితే ఆ సిట్టింగ్ ఎంపీ కావున పారిపోతాడనే వాదనకు బలం లేదన్నారు. కావున బెయిల్ వస్తుందని చెబుతున్నారు. బెయిల్ వస్తే ఇక ఆసుపత్రిలో నాటకం కొనసాగించాల్సిన అవసరం ఉండదు. అదికాక కోర్టు బెయిల్ నిరాకరిస్తే... ఇప్పటికే దాదాపు వారం రోజులుగా కొనసాగిన హై డ్రామ ఇంకా కొనసాగితే ప్రజల్లో వ్యతిరేకత వచ్చే అవకాశం ఉంది కావున డ్రామాను మరో అంశానికి మార్చే అవకాశం ఉంది. బెయిల్ రాని పక్షంలో సిబిఐ అధికారులు ఆసుపత్రిలోకి చొరబడే అవకాశం ఉంది. కావున బెయిల్ వచ్చినా... రాకపోయినా ఆసుపత్రిలో నడుస్తున్న హైడ్రామా మాత్రం ముగిసిపోతుంది అనే వాదన బలంగా వినిపిస్తుంది. బుధవారం ఎపిసోడ్లో ప్రధాన అంశాలు పెద్దగా లేవు. వైఎస్సార్ సోదరి విమలమ్మ మీడియా ముందుకొచ్చారు. సంచలన వ్యాఖ్యలు చేశారు. విశ్వభారతి ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న అవినాశ్ రెడ్డి తల్లి ఆరోగ్య పరిస్థితి తెలుసుకోవటానికి వచ్చానని తెలిపారు. ఈ సందర్భంగా వివేకాను చంపివారు బయటే తిరుగుతున్నారని.. అవినాశ్ ఏ తప్పూ చేయలేదని అన్నారు.

అవినాశ్ కు ధైర్యం చెప్పటానికి.. అతని తల్లి ఆరోగ్య పరిస్థితి తెలుసుకుని ఆమె కోసం దేవుడిని ప్రార్థించటానికి తాను కర్నూలు వచ్చానని తెలిపారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డి కుటుంబం కష్టాల్లో ఉందని చెప్పుకొచ్చారు. అవినాశ్ తల్లి తన కుమారుడిని ఎప్పుడు అరెస్ట్ చేస్తారో అనే ఆందోళనతో కృంగిపోయారని ఆమెకు, అవినాశ్ కు ధైర్యం చెప్పటానికివచ్చాన్నారు. ఈకేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న అవినాశ్ త్వరలోనే బటయపడతారని అన్నారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డి జీవించి ఉన్న కాలంలో మా కటుంబాలు అన్నీ చాలా సంతోషంగా ఉండేవని.. కానీ ఇప్పుడా పరిస్థితిలేదని వాపోయారు. ఇప్పుడు మా కుటుంబాల్ని చాలా భయంకరమైన స్థితిలో ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కాగా రెండవ అంశం రొటీన్ విషయమే. ఆసుపత్రి ముందు రోడ్డుపై కార్పెట్లు వేసుకొని వైసిపి నాయకులు అలాగే కూర్చుని తమ నిరసన కొనసాగిస్తున్నారు. నిరసన అంటే ఉదయం నుంచి రాత్రి వరకు.... రాత్రి అంతా ఆందోళన చేయడం కాదు. రోడ్డంతా పరచిన కార్పెట్లపై గుంపులు గుంపులుగా కూర్చుని ముచ్చట్లాడుకోవడం. ఓపిక లేని వాళ్ళు కార్పెట్లపై అలాగే పడుకోవడం. పెద్ద నాయకులు లేకపోతే అక్కడే దమ్ము కొట్టడం. అక్కడే టిఫిన్ లాంటివి చేస్తున్నారు. మధ్య మధ్యలో ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్యే స్థాయి కీలక నాయకులు వచ్చారంటే వాళ్లతో కలిసి కూర్చొని కొద్దిసేపు ప్లకార్డులు పట్టుకొని సిబిఐ అరెస్టును వ్యతిరేకిస్తూ నినాదాలు చేయడం. తర్వాత మళ్లీ రొటీన్ పిచ్చాపాటీతో టైం పాస్ చేయడం జరుగుతుంది. అయితే మంగళవారం వరకు ఉన్న జనాల్లో బుధవారం సగం మంది మాత్రమే ఉన్నారు. చాలామంది బెయిల్ వస్తుందన్న నమ్మకంతో కడప జిల్లాకు వెళ్లిపోయారు. దీంతో కొంత ఉద్రిక్తత తగ్గిందని చెప్పవచ్చు. అంతేగాక బుధవారం రోజు వివిధ ప్రాంతాల వైసిపి నాయకులు అవినాష్ రెడ్డిని ఆసుపత్రిలో కలిసి ఆయనతో మాట్లాడారు. రక్షణగా నిలుస్తామని ఆయనకు హామీ ఇచ్చారు. అయితే సిబిఐ అధికారులు మాత్రం పెద్దగా కనిపించలేదు. వారు బస చేసిన గెస్ట్ హౌస్ వద్ద గాని, ఆసుపత్రి వద్ద గాని వారి సంచారం కనిపించలేదని చెప్పవచ్చు, బుధవారం రోజు మాత్రం మీడియా వారిని పెద్దగా వ్యతిరేకించకుండా మీడియాతో ఆసుపత్రి ముందున్న నాయకులు మాట్లాడారు. వారిలో ప్రధానంగా కర్నూలు నగరం మేయర్ డి వై రామయ్య ఆసుపత్రి ముందు మీడియాతో మాట్లాడారు. తల్లి ఆరోగ్యం చూసుకుంటున్న కొడుకును అరెస్టు చేయడం అంత అత్యవసరమా.. ఈ కేసులో ఆలస్యం జరిగితే మరేదైనా విపత్కారాలు చోటు చేసుకునే అవకాశం ఉందా... కనీసం మానవత్వం అనేది చూపించాలని ఆయన డిమాండ్ చేశారు. అంతేగాక ఇంతటి ఉత్కంఠకు కారణం మీడియానే అంటూ ఆయన నిందించారు. మీడియాలో వచ్చిన వివిధ రకాల కథనాలు అబద్ధమని అసందర్భమని ఆయన వ్యాఖ్యానించారు. కొన్ని మీడియాలు పనిగట్టుకుని వ్యతిరేక ప్రచారం చేయడం వల్లనే ఇంతటి టెన్షన్ నెలకొందని ఆయన అన్నారు. అవినాష్ రెడ్డి ఎక్కడికి పోడని, విచారణ సంస్థలకు సహకరిస్తారని చెప్పారు. తల్లి అనారోగ్య కారణమేగాని పారిపోయే ఉద్దేశం లేదన్నారు.

## కౌలు చేసి కాజేయాలనుకున్న కౌన్సిలర్..

### భూ వివాదంలో కౌన్సిలర్ చందర్‌నాయక్ అరెస్టు



చందర్ నాయక్

**వికారాబాద్, మే 24, ప్రభాతవార్త:** భూమిని కౌలు చేసి కాజేయాలను కున్నాడు. నకిలీ డాక్యుమెంట్లు సృష్టించి భూమిని అమ్మజూపాడు. ఈ పని చేసింది ఎవరో కాదు..అధికార బిఆర్ఎస్ పార్టీకి చెందిన కౌన్సిలర్. బాధితుడి ఫిర్యాదుతో ఆ కౌన్సిలర్ జైలుపాలయ్యాడు. ఈ సంఘటన వికారాబాద్ జిల్లా కేంద్రంలో చోటు చేసుకుంది. సీఐ టంగుటూరి శ్రీను తెలిపిన వివరాలిలా ఉన్నాయి. వికారాబాద్ మున్సిపల్ పరిధిలోని 6వ వార్డుకు చెందిన చందర్‌నాయక్ శివారెడ్డిపేట్ శివారులోని నగరానికి చెందిన జమునాబాయికి సంబం ధించిన 5.20ఎకరాల భూమిని చాలా సంవత్సరాల నుంచి కౌలుకు చేసు కుంటున్నారు. 2009లో నకిలీ అగ్రిమెంట్ ఆఫ్ సేల్ సేల్ డాక్యుమెంట్ తయారు చేసి తాండూరు కు చెందిన ఓ వ్యక్తి అమ్మ చూపాడు. జమునాబాయి కుమారుడు గోపీచందర్ వికారాబాద్ పోలీస్‌స్టేషన్‌లో ఈ విషయమై ఫిర్యాదు చేశాడు. బాధితుడు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తుచేపట్టగా..కౌన్సిలర్ చందర్‌నాయక్ నకిలీ డాక్యుమెంట్లు సృష్టించి జమునాబాయి వద్ద భూమి కాజేశారని విచారణలో తేలింది. ఈ మేరకు కౌన్సిలర్ చందర్‌నాయక్‌ను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు సీఐ టంగుటూరు శ్రీను తెలిపారు.

## 2.22 లక్షల టన్నుల సిఎంఆర్ బియ్యం రికవరీకి చర్యలు

**హైదరాబాద్, మే 24, ప్రభాతవార్త:** తెలంగాణలో గత వానాకాలం సీజనుకు సంబంధించి రైస్ మిల్లర్ల వద్ద పెండింగ్‌లో ఉన్న 2.22 లక్షల టన్నుల కస్టమ్ మిల్డ్ రైస్ (సీఎంఆర్) బకాయిలపై చర్యలు తీసుకోవాలని రాష్ట్ర సర్కార్ నిర్ణయించింది. వీటిని రాష్ట్రంలోని 494మిల్లర్ల నుండి రికవరీ చేయాల్సి ఉంటుంది. సీఎంఆర్ బకాయిల్లో అసలుతోపాటు, 25 శాతంగా మొత్తం 125 శాతాన్ని డిఫాల్ట్ (సీఎంఆర్ బకాయిలు ఉన్న) రైస్ మిల్లర్ల నుండి వసూలు చేసేందుకు అధికారులకు ఆదేశాలు ఇచ్చింది. ధాన్యం సేకరణ, సీఎంఆర్ కోసం గతంలో విడుదల చేసిన మార్గదర్శకాల మేరకు ఈ రైస్ మిల్లర్ల నుండి రికవరీ చేయనుంది. 2023-24 వానాకాలం సీజన్ లోపు పెండింగ్‌లో ఉన్న సీఎంఆర్‌లో 100శాతం పూర్తి చేయాల్సి ఉంటుందని తెలంగాణ ప్రభుత్వం స్పష్టం చేసింది. సీఎంఆర్ బకాయిలు ఉండి డిఫాల్ట్ అయిన మిల్లర్లు ముందుగా 25శాతం చెల్లించాల్సి ఉంటుంది. మిగిలిన 100 శాతం బకాయిలను 12శాతం పెనాల్టీతో నాలుగు సమానవాయిదాల్లోవసూలు చేయనున్నారు.

### తెలంగాణలో రెండు రోజుల పాటు వర్షాలు: ఎల్లో అలెర్ట్ జారీ

**హైదరాబాద్, మే 24, ప్రభాతవార్త:** తెలంగాణలో రెండు రోజుల పాటు వర్షాలు కురియనున్నాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. ఈ మేరకు వివిధజిల్లాలకు ఎల్లో అలెర్ట్ జారీ చేస్తూ నిర్ణయం తీసుకుంది. కొత్తగూడెం, ఖమ్మం, వనపర్తి, గద్వాల, నారాయణ్‌పేట్, నాగర్‌కర్నూలు, మహబూబ్‌నగర్, మహబూబాబాద్, సూర్యాపేట్, నల్లగొండ జిల్లాల్లో అక్కడక్కడా వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలియచేసింది. అంతేకాకుండా కొన్ని చోట్ల ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం పడే వీలుందని వెల్లడించింది.

# రానా, తేజ కాంబినేషన్‌లో భారీ చిత్రం

హీరో రానా, ప్రముఖ దర్శకుడు తేజ కాంబినేషన్‌లో వచ్చిన నేనే రాజునేనేమంత్రి.సినిమా ఎంతటి సంచలన విజయం సాధించిందో తెలిసిందే. ఇపుడు మళ్లీ ఆ కాంబినేషన్ రిపీట్ కాబోతోంది.. వీరి కలయికలో రాబోతున్న సినిమా త్వరలో షూటింగ్ ప్రారంభం కానుంది... నేనే



రాజు నేనే మంత్రి సినిమాలో రానా చేసిన జోగేంద్ర పాత్రకు మరింత బలంగా ఈసినిమాలోరానా క్యారెక్టరైజేషన్ ఉండబోతుంది.. పవర్‌ఫుల్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా ఈసినిమాను తీర్చిదిద్దబో తున్నారు దర్శకుడు తేజ,. గోపీనాథ్ ఆచంట ఈచిత్రాన్ని నిర్మించబోతున్నారు. మలయాళ స్టార్ హీరో నటించబోతున్నారు. మరిన్ని వివరాలు త్వరలో తెలియజేయనున్నామని మేకర్స్ తెలిపారు.

# అభిమానుల ఆకలి తీర్చేలా ఉంటుంది: దర్శకుడు వంశీ



అభిషేక్ అగర్వాల్ ఆర్ట్స్, మాస్ మహారాజా రవితేజ కాంబినేషన్‌లో రవితేజ టైటిల్ రోల్‌లో పోషిస్తున్న మరోపాన్‌ఇండియా మూవీ టైగర్ నాగేశ్వరరావు.. ఈచిత్రానికి వంశీ దర్శకత్వం వహించారు.. అభిషేక్ అగర్వాల్ ఆర్ట్స్‌పై అభిషేక్ అగర్వాల్ గ్రాండ్‌గా నిర్మిం చారు.. ఈచిత్రం ప్రమోషన్‌లు వినూత్నంగా ప్రారంభ మయ్యాయి.. మేకర్స్ ఫియర్స్, మెజెస్టిక్ ఫస్ట్‌లుక్ పోస్టర్, ఆసక్తికరమైన కాన్సెప్ట్ వీడియోను విడుదల చేశారు.. రాజ మండ్రిలోని ఐకానిక్‌హేవ్‌లాక్ బ్రిడ్జి (గోదావరి) వద్ద గ్రాండ్‌గా ఫస్ట్‌లుక్ లాంచ్ ఈవెంట్ నిర్వహించారు.. గ్రాండ్ ఫస్ట్‌లుక్ లాంచ్ కోసం మేకర్స్ రైలును హైర్‌చేసు కున్నారు.. పోస్టర్‌లో రవితేజ ఫెరోషియస్ టైగర్‌లా రగ్గడ్ గెటప్‌లో కన్పించారు. ఇది కేవలం పోస్టర్ అయినప్పటికీ అతని కళ్లలోకి చూడాలంటే భయంగా ఉంది.. రవితేజ బార్స్ వెనుక ఇంటెన్స్ లుక్‌లో కన్పిస్తు న్నారు.. దర్శకుడు వంశీ మాట్లాడు తూ, ఫస్ట్‌లుక్‌ని ఇంత గ్రాండ్‌గా లాంచ్



చేసిన నిర్మాతలకు కృతజ్ఞతలు అన్నారు. ఇలాంటి ఈవెంట్స్ ఇంకా చాలా ఉన్నాయన్నారు.. రవితేజ గారి అభిమానులకు, ప్రేక్షకులకు ధన్యవాదాలు అన్నారు.. అభిమానుల ఆకలి తీరేలా ఈసినిమా ఉంటుందన్నారు. అక్టోబర్ 20న సినిమాను మిస్ కావద్దని అన్నారు. నిర్మాత అభిషేక్ అగర్వాల్, మయాంక్, తదితరులు మాట్లాడారు.


# 'బ్రహ్మాచారి' రిలీజ్‌కు రెడీ

అద్వితీయ ఎంటర్‌టైనర్స్, పొడిచేటి మూవీ మేకర్స్ సంయుక్త నిర్మాణంలో నర్సింగ్ దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రం బ్రహ్మాచారి... ఈచిత్రం సెన్సార్‌కు చేరింది. త్వరలో విడుదల కానుంది.. ఈ మూవీ కథ టూకీగా పరిశీలిస్తే.. దుబాయ్‌కి వెళ్లి వచ్చిన ఒక అబ్బాయి పెళ్లిచేసుకుందామనుకున్న




టైంలో అమ్మాయి దొరక్క ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కొన్నాడు. .. చివరికి ఏంజరిగింది అనేది కథగా ఉంది.. వెండితెరకు దర్శకుడిగా పరిచయం కాబోతున్న కొత్త కెరటం నర్సింగ్ దర్శకత్వంలో నూతన నటీనటులతో , బి.రాంభూపాల్‌రెడ్డి నిర్మిస్తున్నారు. పక్కా తెలంగాణ కామెడీ చిత్రంగా ఉండబోతోంది.. త్వరలో అన్ని కార్యక్రమాలు పూర్తిచేసుకుని ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.

# విఎన్‌ఆర్ క్రియేషన్స్ తొలిచిత్రం ప్రారంభం



ఎనర్జిటిక్ హీరో సాయిరామ్ శంకర్ హీరోగా విఎన్‌ఆర్ క్రియేషన్స్ ప్రొడక్షన్స్ నెం1 లాంఛనంగా ప్రారంభమైంది.. పోలవరం బంగారమ్మ అమ్మవారి గుడిలోచిత్ర పూజా కార్యక్రమాలు గ్రాండ్‌గా జరిగాయి.. ప్రకాష్ జూరెడ్డి ఈచిత్రంతో దర్శకుడిగా పరిచయం అవుతున్నారు.. 90ల్లో జరిగిన యదార్థ సంఘటన ఆధారంగా విలేజ్ యాక్షన్ డ్రామా గా రూపొందుతోంది.. ఈచిత్రాన్ని రమణి జూరెడ్డి నిర్మిస్తున్నారు... తొలి సన్నివేశంలో గంగ తలపై ఉన్నంత వరకే శివుడు.. చల్లగా ఉంటాడు.. కంటోల్లోంచి గానీ జారిందా శివ మెత్తుతాడు.. అనే సాయిరామ్ శంకర్ చెప్పిన డైలాగ్ ఆకట్టుకుంది.. ఇళయరాజా సంగీతం అందిస్తున్నారు. అఫీషియల్‌గా హైదరాబాద్‌లో గ్రాండ్‌గా ఓపెనింగ్ నిర్వ హించి ఈచిత్రానికి సంబంధించిన మిగతా వివరాలు వెల్లడిస్తామని మేకర్స్ తెలిపారు.



# తిరుపతిలో ప్రీరిలీజ్ ఈవెంట్‌కు సన్నాహాలు

పాన్‌ఇండియా సూపర్‌స్టార్ ప్రభాస్ తాజా చిత్రం 'ఆదిపురుష్'.. ఓంరౌత్ దర్శకత్వం వహించారు. ఈచిత్రాన్నిరామాయణ ఇతిహాసంలోని ఓ ఘట్టంగా తెరకెక్కించారు.. ప్రభాస్ రాఘవుడిగా, కృతిసనన్ సీతగా నటించారు. ఈచిత్రంలో సన్ని సింగ్ హనుమంతుడిగా , సైఫ్ ఆలీఖాన్ రావణుడు పాత్రలో నటించారు. ఇప్పటికే ప్రపంచ వ్యాప్తంగా మోస్ట్ అవైటెడ్ అన్పించుకున్న ఈమూవీ ట్రైలర్‌కు మంచి స్పందన వచ్చింది..జూన్ 16న ప్రపంచ వ్యాప్తంగా 70 దేశాల్లో భారీస్థాయిలో విడుదల కాబోతోంది.. ఈచిత్రం ప్రీరిలీజ్ ఈవెంట్‌ను జూన్6న తిరుపతిలో అత్యంత వైభవంగా నిర్వహించబో తున్నారు.. ఈ తర్వాత దేశవ్యాప్తంగా మరికొన్ని ప్రీరిలీజ్ ఈవెంట్స్‌ను జరపనున్నామని మేకర్స్ తెలిపారు..కాగా తిరుపతిలో ఇందుకు సంబంధించి భారీ ఏర్పాట్లు చేస్తున్నారు.

**వెండితెరపై వైవిధ్యమైన ప్రేమకథలను ఆవిష్కరించి ఘన విజయాలను సాధించిన క్రియేటివ్ జీనియస్ డైరెక్టర్ తేజ.. అభిరామ్ అరంగేట్రం చేస్తున్నయూత్ లవ్, యాక్షన్ ఎంటర్‌టైనర్ అహింస.మూవీతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు.. ఆనంది ఆర్ట్ క్రియేషన్ బ్యానర్‌పై పి.కిరణ్ ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు.. గీతికా తివారీ హీరోయిన్‌గా నటిస్తోంది.. జూన్2న ఈచిత్రం ప్రపంచ వ్యాప్తంగా విడుదల కానుంది.. ఈ నేపథ్యంలో హీరోయిన్ గీతికా తివారీతో ఇంటర్వ్యూ విశేషాలు మీ కోసం..**




**మీ నేపథ్యం గురించి చెప్పండి?**
మాది మధ్యప్రదేశ్... జబల్పూర్ . గ్రాడ్యుయేషన్ తర్వాత కెరీర్ స్టార్ట్ చేశాను.. కొన్ని కమర్షియల్ యాడ్స్ చేశాను. తర్వాత సినిమాల్లోకి రావాలని డిసైడ్ అయ్యాను. నాకు టాలీవుడ్ సినిమాలంటే చాలా ఇష్టం.. ఇక్కడ ఆడిషన్‌స ఇచ్చే క్రమంలో తేజగారిని కలిశాను.. ఈసినిమా ఆడిషన్‌కు పిలిచారు.. సెలక్ట్ అయ్యాను. కొత్తవారిని పరిచయం చేయటంలో తేజగారిది లక్కీ హ్యాండ్ .. ఆయన సినిమా ద్వారా లాంచ్ కావటం అదృష్టంగా భావిస్తున్నా.

**తేజ 'అహింస' కథ చెప్పినపుడు మిమ్మల్ని ఆకర్షించిన అంశాలు ఏంటి?**
తేజగారు కథ అంతా చెప్పలేదు. పేరాగ్రాఫ్ చెప్పారు.. నేను చేసిన అహల్య పాత్ర గురించి చెప్పారు.. చాలా కీలకమైన పాత్ర తను చాలా కష్టాలు ఎదుర్కొంటుంది.. ఆ పాత్ర ప్రయాణం నాకు చాలా నచ్చింది. .చాలెంజ్‌గా అన్పించింది.. తేజగారు హీరోయిన్‌ని చాలా అద్భుతంగా చూపిస్తారు.. ఇందులో హీరోయిన్ పాత్ర కూడ తేజగారి మార్క్‌లో ఉంటుంది

**'అహింస'లో మీ పాత్ర ఎలా ఉంటుంది?**
ఇందులో నా పాత్ర పేరు అహల్య.. అమాయకత్వం నంచి స్ట్రాంగ్ అండ్ పవర్‌ఫుల్‌గా ఎదిగిన పాత్ర.. తనకి ప్రేమపై నమ్మకం ఉంటుంది.. ఈసినిమా కుటుంబం, కల్చర్, నేచర్‌తో కనెక్ట్ అయి ఉంటుంది. అహింస ఫ్యామిలీ ఓరియెంటెడ్ మూవీ.

**అభిరామ్‌తో వర్క్‌చేయటం ఎలా అన్పించింది?**
అభిరామ్ మల్టీ టాలెంటెడ్. చాలా హార్డ్‌వర్క్ చేస్తారు.. తేజగారు, ఎన్ని టేక్స్ తీసుకున్నా సరే.. పర్ఫెక్ట్‌గా వచ్చే వరకు చాలా ఓపికతో ఉంటారు. అభిరామ్ గుడ్ కోస్టార్.

**ఆర్పీపట్నాయక్ సంగీతం గురించి?**
ఈచిత్రంలో వండర్‌ఫుల్ మ్యూజిక్ ఉంది.. ఇందులో నాలుగు పాటలున్నాయి. పాటలన్నీ చాలా బాగావచ్చాయి.. ఇందులో నీతోనే నీతోనే పాట నా ఫేవరేట్.. నాకు డాన్స్ అంటే ఇష్టం.

**ఈచిత్రాన్ని విలేజ్‌లో చిత్రీకరించారా?**
షూటింగ్ 90శాతం మధ్యప్రదేశ్‌లోని అటవీ ప్రాంతంలో జరిగింది.. చాలా ఇంటెన్స్ లొకేషన్స్ ఇందులో కన్పిస్తాయి.. యూనిట్ అంతా నన్ను ఎంతోజాగ్రత్తగా చూసుకున్నారు..

**సహజంగా హీరోయిన్లుకు కమర్షియల్ పాత్రలు చేయాలని ఉంటుంది.. మీ ప్రాధాన్య ఏంటి?**
ఒక నటిగా అన్నిరకాల పాత్రలు చేయాలని ఉంటుంది.. ఒక్క జోనర్‌కి పరిమితం కాకుండా అన్ని రకాల సినిమాలు , పాత్రలు చేయాలని ఉంది.




# నాగశౌర్య 'రంగబలి' ఫస్ట్ సింగిల్

యంగ్ అండ్ ప్రామిసింగ్ హీరో నాగశౌర్య ప్రస్తుతం విలేజ్ బ్యాక్‌డ్రాప్‌లో సాగే ఎంటర్‌టైనర్ రంగబలిలోనటిస్తున్నారు.. నూతన దర్శకుడు పవన్ దాసంశెట్టి ఈచిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు.. వైవిధ్యమైన కాన్సెప్ట్‌తో యూనిక్ చిత్రాలను రూపొందించటంలోమంచి అభిరుచి ఉన్న ఎస్ఎల్‌వి సినిమాస్‌పై సుధాకర్ చెరుకూరి గ్రాండ్‌గా నిర్మిస్తున్నారు... ఈచిత్రంలో నాగశౌర్యకు



జోడీగా యుక్తి తరేజ నటిస్తోంది... పవన్ సిహెచ్ సంగీతం అందిస్తున్నారు.. ఫస్ట్ సింగిల్ మన ఊరిలో ఎవడ్రా ఆపేది పాట విడుదలైంది... జానీమాస్టర్ అద్భుతమైన కొరియోగ్రఫీ చేశారు. ఈ సినిమాలో నాగశౌర్య విభిన్నమైన పాత్రలో నటిస్తున్నారు...ఈ సినిమా కోసం మేకోవర్ అయ్యారు. పవన్ సిహెచ్‌సంగీతం అందిస్తున్నారు.ప్రస్తుతం షూటింగ్ చివరి దశలో ఉంది.. ఈచిత్రం జూలై 7న విడుదల కానుంది.

# 'ది ట్రయల్' మూవీ టీజర్

ఎస్ఎస్ ఫిల్మ్స్, కామన్ మేన్‌ప్రొడక్షన్స్ బ్యానర్లపై సంయుక్తంగా నిర్మిస్తున్న చిత్రం 'ది ట్రయల్'... స్పందన పల్లి, యుగ్ రామ్, వంశీకోటు ప్రధాన పాత్రల్లో నటించారు.. ఈచిత్రానికి రామ్ గన్నీ దర్శకుడు.. స్మృతి సారి, శ్రీనివాస్ కె.నాయుడు నిర్మాతలు.. లేటెస్ట్‌గా ఈ



మూవీ టీజర్‌ను పుష్ప రచయిత శ్రీకాంత్ విస్సా,నటుడు, సంగీత దర్శకుడు రఘు కుంచె, పలాస ఫేమ్ రక్షిత్ అట్లూరి చేతులమీదుగా విడుదల చేశారు. దర్శకుడు మాట్లాడుతూ, మేం ఒక చిన్న సినిమా తీద్దామని అనుకున్నామని, ఒక ప్రయత్నం చేశామని అన్నారు. మా నిర్మాతకు కథ నెరేట్ చేయగా నచ్చిందన్నారు. మంచి టీం కుదిరిందన్నారు. వర్క్‌షాప్ కూడ లేకుండానే సెట్స్‌లోకివెళ్లటం జరిగిందన్నారు. టీం మొత్తం చాలా సపోర్ట్ చేసిందన్నారు. కార్యక్రమంలో నటుడు మహేష్, పలాస ఫేం రక్షిత్, హీరో యుగ్‌రామ్ హీరోయిన్ స్పందన, డిఒపి సాయికుమార్, హీరో వంశీ కోటు, నిర్మాత సతీష్ వర్మ మాట్లాడారు.

## విద్యుత్ కోతలతో ప్రజల అవస్థలు వర్ణనాతీతం : మాజీ ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి నిరసన

నరసన్నపేట, మే 24, ప్రభాతవార్త



రాష్ట్రంలో అప్రకటిత విద్యుత్‌కోతలతో ప్రజలు అల్లాడుతున్నారని మాజీ ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి విమర్శించారు. నరసన్నపేటలోని విద్యుత్ సబ్‌స్టేషన్ వద్ద నిరసన కార్యక్రమాన్ని టీడీపీ శ్రేణులతో మంగళవారం నిర్వహించారు. స్థానిక పార్టీ కార్యాలయం నుంచి ముద్రించిన ప్లేకార్డ్స్,జెండాలు పట్టుకుని నిరసన తెలిపారు. అనంతరం రమణమూర్తి మాట్లాడుతూ విద్యుత్ చార్జీలు పెంచి ప్రజల నెత్తిన గుదిబండగా మార్చడమే కాకుండా తీవ్ర వేసవిలో విద్యుత్ కోతలతో వృద్ధులు, చిన్నారులు అల్లాడిపోతున్నారన్నారు.టీడీపీ ప్రభుత్వంలో విద్యుత్ కోతలు లేవని గుర్తు చేశారు. జగన్‌రెడ్డి వచ్చాక పలుసార్లు విద్యుత్ ధరలు పెంచారన్నారు. ఇది పూర్తిగా ప్రభుత్వ వైఫల్యమన్నారు. ఇప్పటికైనా కోతలు లేని కరెంటు ఇవ్వాలని, విద్యుత్ కొనుగోలు అవినీతి, ఒప్పందాలపై కమిటీ వేయాలని, పెంచిన విద్యుత్ చార్జీలు వెంటనే తగ్గించాలని డిమాండ్ చేశారు. నాలుగు మండలాల పార్టీ అధ్యక్షులు, మండల కమిటీ సభ్యులు, నియోజకవర్గం ముఖ్యనాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కొత్తూరు నూతన తహశీల్దార్‌గా ఎం. చక్రవర్తి

కొత్తూరు, మే 24, ప్రభాతవార్త



కొత్తూరు మండల తహశీల్దార్ (ఎఫ్ఎసి)గా మునగవలస చక్రవర్తి బుధవారం నూతనంగా బాధ్యతలు చేపట్టినట్లు తహశీల్దార్ కార్యాలయ వర్గాలు స్థానిక విలేకర్లకు వెల్లడించాయి. ఇదివరకు కలెక్టరేట్‌లో డిఎస్ఓ కార్యాలయంలో డీటీగా పనిచేసినట్లు తెలిసింది. ఇదిలా ఉండగా ఇది వరకు చాలా కాలం కొత్తూరు తహశీల్దార్‌గా పనిచేసిన పాము బాల బదిలీపై శ్రీకాకుళం కలెక్టరేట్‌కు వెళ్లారు. పాము బాల స్థానంలో కొత్తూరు ఎఫ్ఎసి తహశీల్దార్‌గా బదిలీపై వచ్చి బుధవారం నూతనంగా బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ చిత్తశుద్ధితో పనిచేస్తానని, మండల ప్రజలు, ప్రజాప్రతినిధులు, ఇతర మండలస్థాయి అధికారులు,సచివాలయ సిబ్బంది తనకు పూర్తి స్థాయిలో సహకరిస్తే ప్రజలకు పారదర్శకంగా సేవలు అందిస్తానని ఈ సందర్భంగా ఆయన తెలిపారు.

## బేతాళపురం పంచాయితీ వాలంటీర్లకు వందనం... వారి సేవలకు సత్కారం

మందస, మే 24, ప్రభాతవార్త



ప్రజల గడప వద్దకే ప్రభుత్వ సేవలను అందించే ఉద్దేశంతో గ్రామ వార్డు సచివాలయాలు పని చేస్తున్న విషయం తెల్సిందే. ప్రభుత్వం నియమించిన వాలంటీర్లు ఇంటింటికి వెళ్లి అన్ని రకాల సేవలను అందిస్తున్నారు. ప్రభుత్వం అందించే గౌరవ వేతనం తీసుకుని సేవా దృక్పధంతో పనిచేస్తున్న వాలంటీర్లుకు ఏమిచ్చినా తక్కువేనని సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి, మంత్రి డాక్టర్ అప్పలరాజు పలు వేదికలపై ప్రకటించిన విషయం మనకి తెల్సిందే. ఈ నేపథ్యంలో వారిని సత్కరించుకోవాలనే ఆలోచనతో బేతాళపురం గ్రామంలో గత మూడేళ్లగా అవార్డులు, రివార్డులు అందిస్తూ సర్పంచ్ సింహాద్రి, ఎంపీటీసీ వాసు, డాక్టర్ వైఎస్సార్ ఉద్యాన యూనివర్శిటీ బోర్డు మెంబర్ బత్తిని లక్ష్మణ్ ఆధ్వర్యంలో 18 మంది వాలంటీర్‌లకు సేవామిత్రా మెడల్, శాలువ, బ్యాడ్జీ, ధృవపత్రం అందజేస్తూ ఘనంగా సన్మానించడం జరిగింది. సచివాలయం సెక్రటరీ కూర్మారావు, సిబ్బంది, వార్డు మెంబరు సింహాచలం, కన్వీనర్ మనోజ్, వైఎస్సార్ సీపీ నాయకులు గుంటు కపిల్,కీలు మోహనరావు, జుత్తు తెల్లయ్య, గ్రామపెద్దలు పాల్గొన్నారు.

## గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యం

ఆముదాలవలస, మే 24, ప్రభాతవార్త



శ్రీహరిపురం గ్రామం సమీపంలో ఒక రైస్‌మిల్లు సమీపంలో గుర్తు తెలియని వ్యక్తి మృతదేహాన్ని పోలీసులు కనుగొన్నారు. శ్రీహరిపురం, గోవిందపురం పరిసర ప్రాంతాల్లో ఉన్న చెత్తను పంచాయతీ కార్మికులు వారంలో రెండు రోజులు చెత్త సేకరించి అక్కడ పారబోస్తారు. అందులో భాగంగా బుధవారం చెత్త సేకరించి అక్కడ వేసే క్రమంలో గుర్తు తెలియని మృతదేహం చూసి పోలీసులకు సమాచారం ఇచ్చారు. వెంటనే ఎస్సై వై.కృష్ణ సంఘటన స్థలానికి వచ్చి వివరాలు సేకరించారు. మృతుడు వయస్సు 40 ఉంటుందని, ఎవరో ఏడు రోజుల క్రిందట పడవేశారని పోలీసులు తెలిపారు.మృతదేహం పూర్తిగా కాలిపోయిందని అన్నారు. ఎక్కడ ఎవరో పెట్రోల్ పోసి కాల్చి వేసి ఇక్కడ పడవేశారని అనుమానాలు వ్యక్తం చేశారు.ముఖం పూర్తిగా కాలిపోవడం వల్ల మృతదేహంగుర్తు పట్టలేని విధంగా తయారైందన్నారు. మృతదేహాన్ని రిమ్స్‌కు తరలించారు. సంఘటన స్థలానికి సచివాలయ విఆర్వో సంతోష్‌కుమార్‌తో పాటు పోలీస్ సిబ్బంది వివరాలు సేకరిస్తున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. పూర్తి వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది.

## కేంద్ర నిధులు తెప్పించడంలో జగన్ కృషి అమోఘం..!

### వైఎస్సార్ సీపీ ప్రచార విభాగం జోనల్ ఇన్‌చార్జ్ చింతాడ రవికుమార్

ఆముదాలవలస, మే 24, ప్రభాతవార్త



2014-15 ఆర్థిక సంవత్సరం లోటు బడ్జెట్ నిధులు రూ.10,461 కోట్లు తెప్పించడంలో ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి కృషి అమోఘమని వైఎస్సార్‌సీపీ ప్రచార విభాగం జోనల్ ఇన్‌చార్జ్ చింతాడ రవికుమార్ అన్నారు. బుధవారం స్థానిక జగనన్న ప్రజాసేవా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో చింతాడ రవికుమార్ మాట్లాడుతూ విభజన చట్ట హామీ ప్రకారం 2014-15 ఆర్థిక సంవత్సరం లోటు బడ్జెట్ సుమారు 16వేల కోట్లు కాగా, అప్పట్లో చంద్రబాబు హయాంలో రూ.4వేల కోట్లు విడుదల చేయగా, తర్వాత ఎన్‌డిఎ ప్రభుత్వంలో భాగస్వామిగా ఉంటూ మిగతా నిధులు చంద్రబాబు తెప్పించుకోలేకపోయారని, ఇప్పుడు జగన్మోహన్‌రెడ్డి తన దార్శనికతో రూ.10,461 కోట్లు తెప్పించగలిగారని చింతాడ రవికుమార్ ఈ సందర్భంగా అన్నారు. జగన్మోహన్‌రెడ్డి ఢిల్లీ వెళ్లిన ప్రతిసారి రాష్ట్ర ప్రయోజనాల కోసం కేంద్రంతో చర్చిస్తూ సత్సంబంధాలు కొనసాగిస్తూ రాష్ట్రం అభివృద్ధి కోసం పాటు పడుతున్నారని రవికుమార్ అన్నారు. చంద్రబాబు తన హయాంలో 29సార్లు ఢిల్లీ వెళ్లినా రాష్ట్రానికి ఒక్క ప్రయోజనం కూడా కలగలేదని, తన సొంత ప్రయోజనాలే ఎజెండాగా ఢిల్లీ వెళ్లేవారని చింతాడ రవికుమార్ అన్నారు. జగన్మోహన్‌రెడ్డి ఇప్పుడు రాష్ట్రానికి నిధులు తెప్పించినప్పుడు కూడా చంద్రబాబు తన ఎల్లో మీడియా అక్కసు కక్కుతున్నారని, జగన్ కృషిని అభినందించాల్సింది పోయి నీచ రాజకీయాలు చేస్తున్నారని రవికుమార్ అన్నారు. జగన్మోహన్‌రెడ్డి ఢిల్లీ వెళ్లిన ప్రతిసారి విష ప్రచారాలు చేసిన చంద్రబాబు తన ఎల్లో మీడియా ఇప్పటికైనా కళ్లు తెరిచి బుద్ధి తెచ్చుకోవాలని రవికుమార్ అన్నారు. విశ్వాఖపట్నం ప్రధాని సభలో జగన్మోహన్‌రెడ్డి చెప్పినట్లు కేంద్రంతో తమ సంబంధాలు రాష్ట్ర ప్రయోజనాల కోసమేనని ఆనాడే ప్రధాని సమక్షంలోనే జగన్ ప్రస్ఫుటించారని చింతాడ రవికుమార్ అన్నారు. ఈ కార్యక్రమంలో అన్నెపు కృష్ణ, రుప్ప దుర్గారావు, బుడూమూరు రామ్మోహన్,బొడ్డేపల్లి శ్రీనివాసరావు, చింతాడ రాఘవేంద్రరావు, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్యామ్నాయ రహదారిని ప్రారంభించిన ఎమ్మెల్యే రెడ్డి శాంతి

పాతపట్నం, మే 24, ప్రభాతవార్త



పాతపట్నం మండల కేంద్రంలో నిర్వహిస్తున్న గ్రామదేవత నీలమణిదుర్గ అమ్మవారి మహోత్సవాల్లో పాల్గొనేందుకు పలు రాష్ట్రాలనుంచి సందర్శకులు హాజరు కానున్నందున ఈ ఉత్సవాల్లో ఎటువంటి ట్రాఫిక్ అంతరాయం తలెత్తకుండా శాసనసభ్యురాలు రెడ్డి శాంతి విజ్ఞప్తి మేరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం పంచాయతీరాజ్ శాఖ ద్వారా మంజూరు చేసిన 13లక్షల రూపాయల నిధులతో బూరగాం నుంచి పాతపట్నం నీలకంఠేశ్వరస్వామి ఆలయం వరకు పర్లాఖిమిడి వెళ్లేందుకు వీలుగా నిర్మించిన ప్రత్యామ్నాయ రహదారిని ఎమ్మెల్యే రెడ్డి శాంతి ప్రారంభించారు.

## జీడీ కార్పొరేషన్ ఏర్పాటు చేసి రైతుని కాపాడాలి

### రౌండ్ టేబుల్ సమావేశంలో వక్తలు డిమాండ్

పలాస, మే 24, ప్రభాతవార్త



జీడిపిక్కల బస్తా 80 కేజీలకు 16వేలు నిర్ణయించి ప్రభు త్వమే కొనుగోలు చేయాలని డిమాండ్ చేస్తూ 29 సచి వాలయాల వద్ద ధర్నా చేయాలని రౌండ్ టేబుల్ సమావేశం తీర్మానించింది. బుధవారం ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి మోహనరావు అధ్యక్షతన రౌండ్‌టేబుల్ సమావేశం పలాస వేదిక ఫంక్షన్ హాల్‌లో జరిగింది. ఈ సమావేశంలో రైతు, ప్రజా సంఘాల నాయకులు మాట్లాడుతూ జీడిపంటను ఒక పంటగా గుర్తించడం లేదని అన్నారు. రాష్ట్రంలోని 8 జిల్లాల్లో జీడి పంట సాగవుతుందని, ఈ జిల్లాలో లక్ష ఎకరాల్లో సుమారు 80వేల మంది రైతులకు జీవనాధారంగా ఉన్న ఈ పంటకు ప్రభుత్వం మద్ధతు ధర ప్రకటించకుండా వ్యాపారుల దయా దాక్షిణ్యాలకు వదిలేస్తున్నారని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి జీడి రైతులను రైతులుగా గుర్తించి జీడి పంటకు మద్దతు ధర కల్పించి కేరళ మాదిరిగా జీడి కార్పోరేషన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. జీడిపంట అభివృద్ధికి ప్రోత్సాహకాలు ఇస్తూ ప్రాం తీయంగా జీడి పరిశోధనా కేంద్రాలు చేయాలని డిమాండ్‌చేస్తూ ఈనెల 29 సోమవారం సచివాల యాలవద్ద ధర్నాలు చేయాలని రౌండ్‌టేబుల్ సమావేశం తీర్మానించింది. జీడి రైతుల సంఘం జిల్లా కన్వీనర్ తెప్పల అజయ్‌కుమార్, పౌరహక్కుల సంఘం నాయకులు పిండి వెంకటరావు, రైతాంగ సమస్యల సాధన కమిటీ నాయకులు నల్ల హడ్డి, కె.హేమారావు చౌదరి, గిరిజనసంఘం నాయకులు ఎస్.కుమార్,జీడి రైతుల సంఘం నాయకులు టి.అప్పల స్వామి, తమ్మినాన భాస్కరరావు, డి.దానేసు, వంకలఅప్పయ్య, కె.వినోద్ కుమార్, బి.వాసుదేవరావు, కారిపురుషోత్తం, కౌలురైతుల సంఘం నాయకులు బి.ఆనందరావు పాల్గొన్నారు.

## గీతం డిగ్రీ కళాశాలలో జాబ్ మేళా

శ్రీకాకుళం, మే 24, ప్రభాతవార్త

స్థానికంగా 80 ఫీట్‌రోడ్డులో ఉన్న గీతం డిగ్రీ కళాశాలలో మేజిక్ బస్సు ఫౌండేషన్‌చే ఈ నెల 25న ఉదయం 9 నుంచి సాయంత్రం 3 గంటల వరకు జాబ్ డ్రైవ్ నిర్వహించబడుతున్నట్లు ఆ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎల్.రమేష్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ జాబ్‌మేళాలో ప్రఖ్యాతి చెందిన కంపెనీలు డెక్కన్ ఫైన్ కెమికల్స్, ఎస్.బి.ఐ కార్డ్స్, అపోలో ఫార్మసీ, సోలేరా, బిగ్ బాస్కెట్, సిఈటీసీ సోలార్ ఎనర్జీ, జయభేరి, నవతా ట్రాన్స్‌ఫోర్ట్, మెడిప్లస్ పాల్గొంటున్నాయి. డిగ్రీ పూర్తి చేసిన విద్యార్థులు వారి యొక్క డిగ్రీ సర్టిఫికేట్, ఆధార్‌కార్డు, రెజ్యుమ్‌లతో ఈజాబ్ మేళాలో పాల్గొనవచ్చని అన్నారు. పూర్తి వివరాలకు 9505150287, 7013608073 ఫోన్ నెంబర్లుకు సంప్రదించాలని తెలిపారు.

## వరి విత్తనాలకు రైతులు రిజిస్ట్రేషన్ చేసుకోవాలి : మండల వ్యవసాయాధికారి దానకర్ణుడు

మెళియాపుట్టు, మే 24, ప్రభాతవార్త



ఖరీఫ్ 2023 సీజన్ సమీపిస్తున్న నేపథ్యంలో రైతు భరోసా కేంద్రాల ద్వారా రైతులకు వరి విత్తనాలు సబ్సిడీ ద్వారా అందించినట్లు మండల వ్యవసాయాధికారి దానకర్ణుడు ప్రకటనలో తెలిపారు. రైతులు రైతు భరోసా కేంద్రాల వద్ద రిజిస్ట్రేషన్ చేయించుకుని డబ్బులు చెల్లించాలని సూచించారు. రిజిస్ట్రేషన్ చేసుకున్న అనంతరం రైతులకు రైతు భరోసా కేంద్రాల ద్వారా విత్తనాలు పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. గిరిజన రైతులకు 90శాతం రాయితీపై విత్తనాలు అందించనున్నట్లు తెలిపారు. రైతులు తగు ధర చెల్లించి రైతుభరోసా కేంద్రం ద్వారా విత్తనాలు తీసుకోవాలని కోరారు. మరిన్ని సలహాలు, సందేహాలు కొరకు దగ్గరలో ఉండే రైతు భరోసా కేంద్రం అధికారిని సంప్రదించాలని కోరారు.

## విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు : గ్రంథాలయ సంస్థ జిల్లా ఇన్‌చార్జి కార్యదర్శి వివిజిఎస్ శంకరరావు

హిరమండలం, మే 24, ప్రభాతవార్త



గ్రంథాలయ అధికారులు విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని గ్రంథాలయ ఇన్‌చార్జ్ కార్యదర్శి వివిజిఎస్ శంకరరావు పేర్కొన్నారు. బుధవారం హిరమండలం శాఖా గ్రంథాలయాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. గ్రంథాలయంలోని పుస్తకాలను, రికార్డులను పరిశీలించారు. జిల్లా వ్యాప్తంగా రూ.4కోట్లు గ్రంథాలయ సెస్సు బకాయిలు వసూలు కావాల్సి ఉందన్నారు. హిరమండలంలో గ్రంథాలయ సెస్సు బకాయిలు తొందరగా వసూలు చేసేందుకు సహకరించాలని ఈఓపిఆర్‌డి ఎస్.వెంకటేశ్వరరావును ఈసందర్భంగా జిల్లా గ్రంథాలయ ఇన్‌చార్జ్ కార్యదర్శి కోరారు. గ్రంథాలయంలో టాయిలెట్స్, తాగునీటి సదుపాయం కల్పించాలని ఆయనకు పాఠకులు విజ్ఞప్తి చేశారు. దీనికి ఆయన స్పందిస్తూ త్వరలోనే మౌళిక సదుపాయాలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. అనంతరం గ్రంథాలయంలోని వేసవిశిక్షణా శిబిరం గురించి పలు అంశాలపై సూచనలు చేశారు. విద్యార్థులు ఈ వేసవి శిబిరాన్ని వినియోగించుకోవాలని కోరారు. గ్రంథాలయ అధికారిణి కె.ఎర్రమ్మ, సహాయకురాలు పి.అన్నపూర్ణ, విశ్రాంత ప్రధానోపాధ్యాయులు ఎన్.శ్రీనివాసరావు ఉన్నారు.



## ఫార్మారంగంలో మెరుగైన ఉపాధి

రణస్థలం, మే 24, ప్రభాతవార్త

యువతకు ఫార్మా రంగంలో మెరుగైన ఉపాధి అవకాశాలు ఉన్నాయని అరబిందో ఫార్మా సీనియర్ వైస్ ప్రెసిడెంట్ యుఎన్‌బి రాజు తెలిపారు. మండలంలోని వరిశాంలో ఫార్మా ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో ఎమ్మెస్సీ అర్హత కలిగిన విద్యార్థులకు స్కిల్ డవలెప్‌మెంట్ సర్టిఫికేషన్ ప్రొగ్రాం భాగంగా ఫార్మాసిటికల్ క్వాలిటీ కంట్రోల్ అనలైటికల్ టెక్నిక్స్‌పై ఇచ్చిన 8వ బ్యాచ్ 4నెలల శిక్షణ ముగిసిన సందర్భంగా బుధవారం 40మందికి ఆయన సర్టిఫికేట్లు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనుభవజ్ఞులైన అద్యాపకులచే, ఆధునాత యంత్రాలతో ఫార్మా అండ్ కెమికల్స్‌కు అవసరమైన శిక్షణ ఇవ్వడం జరిగిందని ఈ శిక్షణ ఫార్మా రంగంలో ఉపాధి అవకాశాలు పొందేందుకు విద్యార్థులకు ఎంతో దోహదపడుతోందన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు పరిశ్రమ ప్రతినిధులు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాలు పంపిణీలో వాలంటీర్ల పాత్ర కీలకం

కవిటి, మే 24, ప్రభాతవార్త



సంక్షేమ పథకాలు పంపిణీలో వాలంటీర్ల పాత్ర కీలకం అంటూ సర్పంచ్ ప్రతినిధి శ్రీకాంత్‌పురియా అన్నారు.ఈమేరకు బుధవారం వరక గ్రామములో ఉత్తమ వాలంటీర్లుకు సేవామిత్ర పురష్కారాలను అందించే కార్యక్రమము చేపట్టారు.ఈ సందర్భముగా శ్రీకాంత్ పురియా మాట్లాడుతూ వాలంటీర్లు కరోనా కష్టకాలంలోను అలానే విపత్తుల కాలంలోను ప్రాణాలకు తెగించి శ్రమించారని కొనియాడారు.నేటి సంక్షేమ పథకాలు పంపిణీలో రాజకీయాలకతీతంగా అర్హులందరికీ పథకాలు అందిస్తూ ప్రభుత్వానికి ముఖ్యమంత్రి జగనన్నకు పేరుప్రఖ్యాతులు తెస్తున్నారని అన్నారు.ఈ కార్యక్రమములో కార్యదర్శి అనూష,సిబ్బంది పొల్లాయి ఆశోక్,శివ,మోహన్,కన్వినర్ బెందు జగదీష్‌లతోపాటు పలువురు గ్రామపెద్దలు పాల్గొన్నారు.



## కేన్సర్ బాధితుడికి ఎస్‌జిఎఫ్ అండ

కవిటి, మే 24, ప్రభాతవార్త

బోను కేన్సర్‌తో బాదపడుతూ కుటుంబ బారాన్ని మోయలేని రామారావుకు, కుటుంబానికి అండగా నిలిచింది ఎస్‌జిఎఫ్. ఈమేరకు ఎస్‌జిఎఫ్ కవిటిమండలం కొమ్ముపుట్టుగగ్రామములో బెన్‌కేన్సర్‌తో బాదపడుతున్న రామారావు ఇంటికి వెల్లి రామారావకు,ఇద్దరు ఆడపిల్లలకు ఓదార్చి పరామర్శించి 20వేల రూపాయిల ఆర్థిక సహాయం అందించి అండగా నిలిచారు.ఈ సందర్భముగా వారంతా మాట్లాడుతూ రామారావుకు కుటుంబానికి ఆర్థిక సహాకారం అందించి ఆదుకోవాల్సి న సమయం ఆసన్నమైందని అన్నారు.ఈ కార్యక్రమములో పలువురు గ్రామపెద్దలు,ఎస్‌జిఎఫ్ ప్రతినిధులు,మాజీ ఎంపిటిసి హరిక్రిష్ణ బిసాయి,ఆరంగి వెంకటరావులతోపాటు పలువురు పాల్గొన్నారు.

## 6వ వార్డులో ఉచిత వైద్యశిబిరం

ఇచ్ఛాపురం, మే 24, ప్రభాతవార్త



మున్సిపాలిటీ పరిధి 6వ వార్డులో ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. రాగోలు జెమ్స్ ఆసుపత్రి సౌజన్యంతో వైద్యశిబిరం నిర్వ హించారు. ఈ శిబిరాన్ని ఎమ్మెల్సీ నర్తు రామారావు ప్రారంభిం చారు. సుమారు 150 మందికి బిపి,షుగర్ పరీక్షలు నిర్వహించి మం దులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్‌పర్సన్ పిలక రాజ్యలక్ష్మి, కౌన్సిలర్ పరపటి మంజులత రెడ్డి, తాడి ఆదిరెడ్డి,నీలాపు ఢిల్లీ, బచ్చు జగన్,టెంక లక్ష్మి, చిడిపోతు జగన్నాయకులు, బొబ్బిలి నర్సింహులు, కిరణ్‌బెహరా,పరపటి దానయ్య, బుల్లు బాడిత్య, మాలిప్రభ, పిలక సంతు, పరపటి కోటేశ్వరరెడ్డి, పాల్గొన్నారు.

## పురుషోత్తపురంలో వాలంటీర్లకు సన్మానం

ఇచ్ఛాపురం, మే 24, ప్రభాతవార్త



మున్సిపాలిటీ పరిధిలో పురుషోత్తపురం సచివాలయం పరిధిలో 1, 2, 3 వార్డుల పరిధిలో గల వలంటీర్లుకు సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ ఎన్.రమేష్, కౌన్సిలర్లు సుగ్గు ప్రేమ్‌కుమార్, 2వ వార్డు ప్రతినిధి చాట్ల తిరుపతి, సచివాలయం సిబ్బంది దయాకర్, సుజిత్‌కుమార్, సూర్యకుమారి, తదితరులు పాల్గొన్నారు.

## 11 గ్రోయిన్లను మరమ్మత్తులు చేయాలి

ఇచ్ఛాపురం, మే 24, ప్రభాతవార్త



బాహుదానది పరిధిలో గల 11 ఓపెన్ హెడ్ ఛానళ్లను మరమ్మతులు చేయాలని మండల రైతు సంఘం తీర్మానం చేసింది. ఇటీవల ప్రభుత్వం గ్రోయిన్ మరమ్మతకు 28లక్షల రూపాయలు నిధులు మంజూరు చేయడంతో 10శాతం రైతుల వాటా జమ చేసి జలవనరుల శాఖ ఆధ్వర్యంలో గ్రోయిన్‌లు మరమ్మతు చేయాలని కోరారు. జన్నెల సూర్యవరప్రసాద రావు, ఆశి చిరంజీవులురెడ్డి, తిప్పన కూర్మారెడ్డి, నర్తు ప్రసాద్, దక్కత విశ్వనాథరెడ్డి పాల్గొన్నారు.

## కిడ్నీ వ్యాధి గ్రస్తులకు మదర్ లవ్స్ ఫౌండేషన్ బాసట

ఇచ్ఛాపురం, మే 24, ప్రభాతవార్త



శ్రీకాకుళంనకు చెందిన మదర్స్‌లవ్ ఫౌండేషన్ కిడ్నీ వ్యాధి గ్రస్తులకు బాసటగా నిలుస్తుంది. ఇచ్ఛాపురంనకు చెందిన బదకల సింహాద్రి కిడ్నీ వ్యాధి సోకడంతో ప్రతినెలా ఉచి తంగా మందులు పంపిణీ చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఉమామహేశ్వరరావు, ఐవిఎస్ హర్ష, సుప్రజ, తిప్పన దుర్యోధన, నిదీష్ పాల్గొన్నారు.



## తొగిరిలో గడపగడపకు మన ప్రభుత్వం

సారవకోట, మే 24, ప్రభాతవార్త

మండలంలోని కిన్నెరవాడ సచివాలయం తొగిరి పంచాయతీ పరిధిలో 121వ రోజు గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమాన్ని మాజీ డిప్యూటీ సిఎం ధర్మాన కృష్ణదాసు, వైఎస్సార్ సీపీ రాష్ట్ర సీఈసీ మెంబర్ ధర్మాన పద్మప్రియలు ప్రారంభించారు.

## అమ్మవారికి పుట్టింటికి స్వాగతం పలికిన గ్రామస్తులు

పాతపట్నం, మే 24, ప్రభాతవార్త

నీలమణి దుర్గ అమ్మవారి సప్తవర్ష సంబరాలు పాతపట్నంలో ప్రారంభమైన సందర్భంగా బుధవారం అమ్మవారిని పాతపట్నం గ్రామంలోకి ఆహ్వానించే కార్యక్రమం మొదలైంది. మధ్యాహ్నం 3 గంటలకు అమ్మవారి కన్నవారి విడిది ఇల్లు అయిన కాపువీధి నుంచిపట్టాభి జంగిడి సప్తఘటాలను పట్టుకుని గ్రామస్తులతో బయలుదేరి అమ్మవారి గుడికి చేరుకున్న తర్వాత అమ్మవారికి ఉత్సవ కమిటీ సభ్యులతో పాటు స్థానిక శాసనసభ్యురాలు రెడ్డి శాంతి అమ్మవారి ఆలయానికి చేరుకుని విశేష పూజలు చేసి అమ్మను ఆహ్వానం పలికి నివేదన సమర్పించిన తర్వాత దండక పారాయణలన్నీ పూర్తయిన తర్వాత అమ్మవారు అనుగ్రహించి పువ్వును బుట్టలో పడిన తర్వాత 3.30 గంటల నుంచి గుడి నుంచి అమ్మవారిని అంగరంగ వైభవంగా శాస్త్రీయ నృత్య మేళ తాళాలతో డిజె సౌండింగ్స్‌తో నృత్యాలతో కోలాటాలతో, కాళికావేషధారణ ధరించిన కాళికా నాట్యాలతో మరెన్నో వేషాలతో తీన్‌మార్ స్టెప్పులతో వేలాది మంది భక్తులు అమ్మవారి మందిరం నుంచి రెండు కిలోమీటర్లు మేర ఊరేగింపుగా అమ్మవారిని జంగిడిలో గ్రామంలోకి సాదర స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే రెడ్డిశాంతి నీలమణి దుర్గా అమ్మవారి గుడి నుంచి అమ్మవారి పుట్టిల్లుకు పాతపట్నంలో ఉన్న ప్రతి ఒక్కరు స్త్రీ పురుష బేధం లేకుండా కుటుంబ సభ్యులు యావన్మంది పాల్గొని అమ్మవారి యొక్క ఆహ్వాన కార్యక్రమం అంగరంగ వైభవంగా పూర్తయి అమ్మవారి పుట్టింటికి చేరుకున్నారు. అమ్మవారి గుడి నుంచి బయలుదేరుతున్న సమయంలో దట్టమైన మేఘాలు అలుముకున్న సందర్భంలో అమ్మవారు పుట్టింటికి చేరుకున్న వరకు చిన్న చినుకులు తప్ప ఎక్కడా ఆటంకం కలగలేదు. ఉత్సవాలు పూర్తయ్యేంత వరకు అమ్మవారికి ప్రతీరోజు విశేషపూజలు కాపు వీధిలోనే జరుగుతాయి.

# శ్రీకాకుళం వార్త



## నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

బూర్జ, మే 24, ప్రభాతవార్త

మండలంలోని కొల్లివలస సబ్‌స్టేషన్ మరమ్మతు పనులు గురువారం నిర్వహిస్తున్నట్లు విద్యుత్‌శాఖ అసిస్టెంట్ ఇంజనీర్ జి.అప్పన్న తెలిపారు. గురువారం ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు ఈ సబ్‌స్టేషన్ పరిధిలో గల గుత్తావల్లి, లాభాం, మామిడివలస, కంట్ల, చీడివలస, ఉప్పినివలస,కొల్లివలస, లచ్చయ్యపేట, వెంకంపేట, కొరగాం, తోటవాడ, అయ్యవారిపేట, అన్నంపేట, తిమడాం గ్రామాలకు విద్యుత్ సరఫరా నిలిపి వేస్తున్నట్లు వెల్లడించారు.

## ప్రభుత్వ కార్యాలయానికి దొంగ కరెంట్

పలాస, మే 24, ప్రభాతవార్త

వివాహాలకు, వినాయక చవితి మండపాలకు విద్యుత్ కోసం పోల్స్‌కు వున్న కండక్టర్లుపై వేలాడదీసినట్లు ఓ ప్రభుత్వ కార్యాలయం సిబ్బం ది విద్యుత్ కోసం ఇలా వైర్లుకు హుక్కులు కట్టి వేలాడదీయడంపై పలు విమర్శలకు దారితీస్తోంది. వివరాల్లోకి వెళితే పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీలో గల ఆంధ్రప్రదేశ్ గృహనిర్మాణ సంస్థ సహాయక ఇంజనీరింగ్ కార్యాలయం సిబ్బంది విద్యుత్ కోసం ఇలా వైరుకు హుక్కులు కట్టి లూజుగా కండక్టర్లపై వేలాడదీసి ఉండడంతో స్థానిక ప్రజలు మండిపడుతున్నారు. గాలి వానలకు జరగకూడనిది ఏదన్నా జరిగితే పరిస్థితి ఏంటని ప్రశ్నిస్తున్నారు. సామాన్య ప్రజలకు ఒక రూలు, ప్రభుత్వ సంస్థలకు ఒకరూలా? ప్రభుత్వ రంగ సంస్థలకు నిబంధనలు వర్తించవా అని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. గత నెల రోజులుగా ఇలా వేలాడదీసి ఉన్నప్పటికి విద్యుత్ అధికారులు చోద్యం చూస్తుండడంపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. విద్యుత్ శాఖాధికారులు వెంటనే దృష్టి పెట్టి చర్యలు తీసుకోవాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు.

## అమ్మవారి పండుగలకు హాజరైన మాజీ ఎమ్మెల్యే కలమట

కొత్తూరు, మే 24, ప్రభాతవార్త



పాతపట్నం నియోజకవర్గం పరిధిలోని కొత్తూరు మండలానికి చెందిన అల్తి ఏరియాలో గత మూడు రోజులుగా నీలమణి దుర్గ అమ్మవారి పండగలు ఘనంగా జరుగుతున్న విషయం పాఠకులకు విధితమే. ఈ మేరకు అల్తి ఏరియా ప్రజల ఆహ్వానం మేరకు పాతపట్నం నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే కలమట వెంకటరమణమూర్తి అమ్మవారి పండగలకు హాజరయ్యారు. గ్రామస్తుల ఆహ్వానం మేరకు అమ్మవారి పండగలకు హాజరైన ఆయన అమ్మవారిని దర్శించి తీర్థప్రసాదాలు స్వీకరించి అమ్మవారి ఆశీస్సులు పొందారు. కార్యక్రమంలో పాతపట్నం మాజీ శాసనసభ్యులు కలమట వెంకటరమణమూర్తి వెంట మండల తెదేపా శ్రేణులు, భీముడు, గ్రామస్తులు, మహిళలు పాల్గొన్నారు.

## శిక్షణ కార్యక్రమాన్ని పరిశీలించిన డీఈఓ

జలుమూరు/గార, మే 24, ప్రభాతవార్త



గార మండలంలోని వమరవిల్లి డైట్ శిక్షణ కార్యక్రమాన్ని డిఎస్సీ 1998, 2008, 2018 బ్యాచ్‌లకు సంబంధించిన ఉపాధ్యాయులకు వృత్యంతర శిక్షణను పరిశీలించిన జిల్లా విద్యాశాఖాధికారి డాక్టర్ తిరుమల చైతన్య. ఆయన మాట్లాడుతూ అర్థవంతంగా తయారు చేసేవాడు ఉపాధ్యాయుడు అని, ప్రకృతి ఇచ్చిన అనుభవాలు కన్నా తరగతి ఇచ్చిన అనుభవాలు ఏమి కావు. శిక్షణ బోధనలో మీకు, మీ పిల్లవాడుకు ఏ పద్ధతి నచ్చితే అదే ఉత్తమమైన బోధన అని అన్నారు. నక్క తాబేలు అనే నీతికథను ఉపాధ్యాయులకు బోధించారు. ప్రతి ఉపాధ్యాయుడు మంచి విద్యార్థులను తయారు చేసి మంచి సమాజాన్ని నిర్మిస్తారని కోరుతున్నట్లు తెలిపారు. మన జిల్లాలో సుమారు 30వేల మంది ఉపాధ్యాయులు ఉన్నారన్నారు. 1998 ఎంటిఎస్ ఉపాధ్యాయులకు డిఇఓ తిరుమల చైతన్య మంచి సమయంలో జాయిన్ అయ్యారని త్వరలో మీకు మంచి భవిష్యత్తు ఉంటుందని తెలిపారు. తన మరణాంతరం పార్థివదేహాన్ని మెడికల్ కాలేజీ విద్యార్థులకు ఇస్తున్నట్లు మరోసారి సభాముఖంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ మల్లా భారతికుమారి, డైట్ కోఆర్డినేటర్ కుప్పిలి చంద్రశేఖరరావు, జి.వి.రమణ, వేణుగోపాలరావు, సంతోష్, సూర్యనారాయణ, యు.సురేష్‌కుమార్,సీనియర్ అసిస్టెంట్ శేఖర్ పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా వెంకటేశ్వరుని కళ్యాణం

కోటబొమ్మాళి, మే 24, ప్రభాతవార్త



మండలం జర్జంగిపంచాయతీ గుంజులోవ గ్రామంలో వెలసిన శ్రీభూసమేత వైభవ వెంకటేశ్వరస్వామి దేవాలయ ప్రథమ వార్షికోత్సవంలో భాగంగా చివరిరోజు బుధవారం వెంకటేశ్వర కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు. అనంతరం చక్రతీర్థ స్నానం వేదపండితుల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో వందలాది మంది భక్తులు పాల్గొన్నారు. స్వామివారి కళ్యాణంలో భక్తులు పెద్దఎత్తున పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. అనంతరం భారీ అన్నసంతర్పణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో రేగిడి మండలం ఖండ్యాం గ్రామానికి చెందిన అంపోలు రుద్రకోటేశ్వరశర్మ, ఉభయ వేదాంత పండితులు చామర్తి శ్రీనివాసాచార్యులు, పురోహితులు సుశరాపు గణపతిశర్మ, అంపోలు రాంప్రసాద్ శర్మ, ఆలయ అర్చకులు రంప ఆదిత్యశర్మ వీరి ఆధ్వర్యంలో కార్యక్రమాలన్నీ ఘనంగా నిర్వహించబడ్డాయి. అనంతరం పురోహితులు గణపతిశర్మ, ఆలయ శాశ్వత ధర్మకర్త పేడాడ చిరంజీవి భారతి దంపతుల చేతుల మీదుగా పలువురికి ఘనంగా సన్మానించారు.ఈ మేరకు మాజీ కేంద్రమంత్రి డాక్టర్ కిల్లి కృపారాణి రామ్మోహనరావు దంపతులు, ఎంపీపీ రోణంకి ఉమామల్లేశ్వరరావు, జెడ్పీటిసి సభ్యులు దుబ్బ వెంకటరావు, లకందిడ్డి సర్పంచ్ బమ్మిడి గణపతి, గంగరాం సర్పంచ్ ప్రతినిధి పేడాడ వెంకటరావు, కస్తూరిపాడు మాజీ సర్పంచ్ ఎస్.వినోద్, బల్లి కామరాజు,సనపల కరుణకుమార్‌లకు సన్మానించారు.

## కొత్తమ్మతల్లి ఆలయంలో ప్రత్యేక పూజలు

కోటబొమ్మాళి, మే 24, ప్రభాతవార్త



మండలం కొత్తపేట గ్రామంలో వేంచేసియున్న కొత్తమ్మతల్లి ఆలయంలో శ్రీకాకుళం పార్లమెంటరీ నియోజకవర్గం తెలుగు యువత అధ్యక్షుడు మెండ దాసునాయుడు జన్మదినం పురస్కరించుకుని పలువురు తెలుగు యువత ప్రతినిధులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పేదలకు పండ్లు,రొట్టెలు పంపిణీ చేశారు. అనంతరం శ్రీకాకుళం చేరుకుని దాసునాయుడుకు జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ కేక్‌ను కోసారు. ఈ కార్యక్రమంలో జిల్లా తెలుగుయువత ఆర్గనైజేషన్ సెక్రటరీ దాసరి కృష్ణవర్ధన్ (కిట్టు), సిమ్మన్న, గంగులు, పవన్, రాజు, లక్ష్మణ్, అప్పలస్వామి, తదితరులు ఉన్నారు.

## ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధులు వాలంటీర్లు

కోటబొమ్మాళి, మే 24, ప్రభాతవార్త



ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధులు వాలంటీర్లేనని మండలంలోని చీపుర్లుపాడు ఎంపీటీసీ, మండల విప్ బొడ్డు అప్పన్న అన్నారు. బుధవారం సచివాలయంలో వాలంటీర్లుకు వందనం కార్యక్రమంలో భాగంగా వాలంటీర్లుకు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్షేమ పథకాలన్నీ ప్రజలకు చేరవేయడంలో వీరి పాత్ర ముఖ్యమైనదన్నారు. 1వ తేదీన పింఛనుదారులకు పింఛన్లను అందజేసివారి మన్ననలు పొందుతున్నారని అన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ నేతింటి చిన్నమ్ముడు, అప్పలస్వామి, కార్యదర్శి బి.నరేష్, సచివాలయ సిబ్బంది, గ్రామపెద్దలు పాల్గొన్నవారిలో ఉన్నారు.


## టెండర్ నోటీస్

విషయం:- ఇచ్ఛాపురం పురపాలక సంఘములో జనరల్ నిధుల పనులు మరియు GGMP పనుల గూర్చి టెండర్లు ఇ-ప్రోక్యుర్మెంట్ ద్వారా ఈ క్రింది విధముగా పిలువబడుచున్నవి.

**1.టెండర్ నోటీసు నెంబర్ 64/2017-18/ఇ 1 తేది 24.05.2023**

| | |
|---|---|
| మొత్తం పనులు సంఖ్య | : 7 (జనరల్ నిధులు) |
| అంచనా విలువ రూ | : 10.72 లక్షలు |
| మొత్తం పనులు సంఖ్య | : 1 (GGMP) (ఏడవ పిలుపు) |
| అంచనా విలువ రూ | : 10.00 లక్షలు |
| బిడ్ డోఒనె లోడింగ్ ప్రారంభం | తేది 26.05.2023 ది సాయంత్రం 5 గంటలకు |
| బిడ్ క్లోజింగ్ | తేది 30.05.2023 దీ మరియు 12.06.2023 సాయంత్రం 3 గంటలకు వరకు |
| బిడ్ రిసీవ్ ఆకరు | తేది 30.05.2023 దీ మరియు 12.06.2023 సాయంత్రం 4 గంటలకు వరకు. |
| బిడ్ ప్రెస్ ఒపెనింగ్ | తేది 30.05.2023 దీ మరియు 12.06.2023 సాయంత్రం 5 గంటలకు వరకు |

మిగిలిన వివరములకు https;www.e-procurement.gov.in నందు చూడగలరు. మరియు ఫోను నెంబర్ 08947 - 231176 మరియు సెల్ నెం.9640574201

సం/- కమీషనర్
ఇచ్ఛపురం పురపాలక సంఘము

# ఫైనల్ మ్యాచ్‌కు ధోనీపై వేటు?



**చెన్నై:** సిఎస్కే గుజరాత్ టైటాన్స్‌మధ్య జరిగిన తొలి క్వాలిఫయర్ మ్యాచ్ తొమ్మిది నిమిషాలు ఆలస్యంగా ముగిసింది. మతీష పథిరణ రెండో ఓవర్ బౌలింగ్‌చేయడానికి ఒప్పుకోకపోవడంతో అంపైర్లతో ధోనీ వాగ్వాదానికి దిగాడు. దీనితో మ్యాచ్ నాలుగు నిమిషాలు ఆలస్యమైంది. తొలి ఓవర్‌వేసాక తొమ్మిదినిమిషాలపాటు బ్రేక్ తీసుకున్న పతిరన తిరిగొచ్చాక మైదానంలో తగినంత సమయం గడపకపోవడంతో ఆతడు బౌలింగ్‌చేయడానికి అంపైర్లు అంగీకరించలేదు. దీనిపై అంపైర్లతో ధోనీ నాలుగునిమిషాలు చర్చించడంతో పతిరన తిరిగి బౌలింగ్‌చేయడానికి వీలుచిక్కింది. చెన్నై జట్టుకు మేలు జరిగినా ధోనీపై మాత్రం ఫైనల్‌లో నిషేధం ప్రమాదం పొంచి ఉంది. ఈ ఐపిఎల్‌సీజన్‌లో స్లో ఓవర్‌రేట్‌కారణంగా ధోనీ ఇప్పటికే ఒకసారి పెనాల్టీకి గురయ్యాడు. ఇపుడు స్లోఓవర్‌రేట్‌కారణంగా మరోసారి జరిమానా వేస్తారా లేదాఐపిఎల్ రూల్స్ ఉల్లంఘించారని నిషేధం వేస్తారా అనేది ఉత్కంఠగా ఉంది. ఒకవేళ ధోనీపై ఒకమ్యాచ్ నిషేధం విధిస్తే మే 28న అహ్మదాబాద్ వేదికగాజరుగనున్న ఫైనల్‌కు ఆతడు దూరం అవుతాడు. అంపైర్లతో ఐదునిమిషాలపాటు వాగ్వాదం అనవసరం దానివల్ల ఆట ఆగిపోయింది. అలాచేసే బదులు మరో బౌలర్‌తో బౌలింగ్‌చేయించాల్సింది. మ్యాచ్‌ముగిసిన తర్వాతధోనీ ఈ విషయంలో పశ్చాత్తాపం ప్రకటిస్తాడేమో అని కామెంటేటర్ సైమన్‌డౌల్ అన్నాడు. ఐపిఎల్ ఎంతో పెద్దది మరోఫైనల్‌మాత్రమే అనలేం. ఒకప్పుడు ఎనిమిది టీమ్‌లు ఉండేవి. ఇపుడు పదిజట్లుఉన్నాయి. కేవలం మరో ఫైనల్ అనలేం. ఇందుకోసమే రెండునెలలు కష్టపడ్డారు. ప్రతి ఒక్కరూ తాముచేయాల్సింది చేసారు. మిడిలార్డర్‌కు ఛాన్స్‌లు రాలేదు. గుజరాత్ జట్టు అద్భుతంగా ఆడింది. వారెంతో లక్ష్యాలు ఛేదించారు. వారిని కట్టడిచేయాలనేదే ఆలోచన. కానీ టాస్ ఓడటం మంచేచేసిందని మ్యాచ్ అనంతరం ధోనీ చెప్పాడు.

## టీమిండియాకు మరో ఇద్దరు సూపర్‌స్టార్లు!

**ముంబయి:** ఐపిఎల్ చరిత్రలో అత్యంత సక్సెస్‌ఫుల్‌జట్టుగా ముంబయి ఇండియన్స్‌కు పేరుంది. టీమిండియా స్టార్ రోహిత్‌శర్మ సారథ్యంలో ఏకంగా ఐదుసార్లు టైటిల్ గెలిచి ఇంతవరకూ మరే ఇతర జట్టుకు సాధ్యంకాని రీతిలో రికార్డుసృష్టించింది. ప్రస్తుతం టీమిండియా స్టార్లుగా కొనసాగుతున్న ఆల్‌రౌండర్ హార్ధిక్ పాండ్యా, పేసర్ జస్‌ప్రీత్‌బుమ్రా ముంబయికి ఆడి లైమ్‌లైట్‌లోకి వచ్చినవాళ్లే. ఇద్దరితోపాటు ఇషాన్‌కిషన్, సూర్యకుమార్‌యాదవ్ వంటి ఎంతోమందిప్రతిభావంతులకు లైఫ్ ఇచ్చింది ముంబయి ఫ్రాంచైజీ. ఐపిఎల్ సీజన్‌లో వరుస ఓటములు ఎదుర్కొన్న ముంబయి తిరిగిపుంజుకుని ప్లే ఆఫ్స్‌లో ప్రవేశించింది. టాప్4తో లీగ్‌దశను ముగించిన రోహిత్‌సేన లక్నో సూపర్‌జెయింట్స్‌తో తలపడుతోంది.హార్ధిక్ బుమ్రా లాగే రానున్న రెండేళ్లలో టీమి5ండియాకు ముంబయి ఫ్రాంచైజీ ఇద్దరు స్టార్లను అందిస్తుందని రోహిత్‌శర్మ పేర్కొన్నాడు. తిలక్‌వర్మ,నేహాల్‌వధేరాలు రానున్న రెండేళ్లలో సూపర్‌స్టార్లు అవుతారు. అప్పుడు మాజట్టును అందరూ సూపర్‌స్టార్ల టీమ్ అంటారు. వాళ్లకు మేమిచ్చే శిక్షణ అలాంటిది. ఇద్దరూ మా జట్టుకే కాదు టీమిండియాలోనూ కీలకంగా వ్యవహరించేస్థాయికి ఎదుగుతారని రోహిత్ ప్రశంసించాడు. ఇక నేహాల్ వధేరా ఈ ఏడాదే ఐపిఎల్‌లోకి వచ్చాడు. ఎనిమిది ఇన్నింగ్స్‌లో 214 పరుగులు చేసాడు. నేహాల్ అత్యధిక స్కోరు 64. తెలుగు క్రికెటర్ తిలక్‌వర్మను గత ఏడాదిముంబయికొనుగోలుచేసింది. గత ఐపిఎల్‌లో 14 మ్యాచ్‌లు ఆడిన ఈ హైదరాబాదీ బ్యాటర్ 397 పరుగులుసాధించాడు. ముంబై తరపున రెండో టాప్ స్కోరర్‌గా నిలిచాడు. ఇక ఈసీజన్‌లో ఇప్పటివరకూ తొమ్మిది మ్యాచ్‌ల్లో 274 పరుగులు స్కోరుచేసాడు. గాయం కారణంగా తిలక్ కొన్ని మ్యాచ్‌లకు దూరం అయ్యాడు.

## లండన్ ఫ్లైట్ ఎక్కిన మహ్మద్‌సిరాజ్

**హైదరాబాద్:** ప్రపంచ టెస్ట్‌ఛాంపియన్‌షిప్ ఫైనల్స్ ఆడేందుకు భారత్ ఆసీస్‌జట్లు సిద్ధం అవుతున్నాయి. ఈ ఫైనల్ మ్యాచ్‌కు ఇప్పటికే రెండుదేశాల క్రికెట్‌బోర్డులు తమజట్లు ప్రకటించాయి. టెస్టుల్లో నిలకడగా రాణించిన టీమిండియా ఈ ఏడాది డబ్ల్యుటిసి ఫైనల్‌కు చేరింది. ప్రత్యర్థిగా న్యూజిలాండ్ స్థానంలో ఆస్ట్రేలియా వచ్చింది. ఈ ఫైనల్‌మ్యాచ్‌కోసం ఐపిఎల్ ప్లే ఆఫ్స్‌నుంచి వైదొలిగిన వేరువేరు జట్లలో ఉన్న టీమిండియా ప్లేయర్లు లండన్ బాటపట్టారు. ఆర్సీబీ ఏస్‌బౌలర్ మహ్మద్‌సిరాజ్ కొద్దిసేపటి కిందటే లండన్ విమాన ంఎక్కాడు. తెల్లవారుఝామున శంషాబాద్ ఎయిర్‌పోర్టునుంచి లండన్‌కు బయలుదేరినట్లు చెపుతూ ఒ ఫోటోను ఇన్‌స్టాలో పోస్టుచేసాడు. విమానంలోని విండోఫోటోను షేర్‌చేసాడు. ఐపిఎల్‌లో సిరాజ్ సత్తాచాటాడు. తన ఐపిఎల్ కెరీర్‌బెస్ట్ బౌలింగ్ ఫిగర్‌ను నమోదు చేసాడు. 14 మ్యాచ్‌లను ఆడిన ఆతడు 376పరుగులు ఇచ్చి 19 వికెట్లను కూల్చాడు. ఆతడి బెస్ట్ బౌలింగ్ పిగర్ 4/21, 7.52 ఎకానమీ అందుకునానడు. డబ్ల్యుటిసి ఫైనల్స్ ఆడే టీమిండియాలో ఆతడే ప్రధాన బౌలర్.

## ఐపిఎల్ టోర్నీ గెలవాలని ముంబయి ఫ్యాన్స్ పూజలు



**ముంబయి:** ఐపిఎల్ 16వ సీజన్‌లోభాగంగా రెండో ఎలిమినేటర్ మ్యాచ్‌కు రంగం సిద్ధం అయింది. క్వాలిఫయర్ అర్హతకోసం పాయింట్ల పట్టికలో 3,4 స్థానాల్లో నిలిచిన జట్లు అమీతుమీ తేల్చుకోనున్నాయి. లక్నోసూపర్‌జెయింట్స్ ముంబయి ఇండియన్స్ టీమ్‌లమధ్య మరో ఆసక్తికరమైన పోరు జరగనుంది. ఆర్సీబీ బెంగళూరుజట్టు అనూహ్యంగా తన చివరిమ్యాచ్ ఓడిపోవడంతో ప్లే ఆఫ్స్ చేరిన ముంబయి టీమ్ ఈ మ్యాచ్‌లో గెలిచితీరాలన్న పట్టుదలతో ఉంది. అంతేకాకుండా ఆరోసారి ఐపిఎల్‌ట్రోఫీని ముద్దాడేందుకు ముంబయి ఇండియన్స్ తహతహ లాడుతోంది. అంతేకాకుండా జట్టుఫ్యాన్స్‌కూడా తమ టీమ్ టోర్నీ గెలవాలని పూజలు చేస్తున్నారు. మ్యాచ్‌ప్రారంభానికి కొన్ని గంటలుముందే జట్టు ఓనర్ రిలయన్స్ అధినేత ముకేష్ అంబాని ముంబయిలోని ప్రముఖ సిద్ధివినాయక ఆలయాన్ని దర్శించుకున్నారు. కుమారుడు ఆకాశ్‌కోడలు శ్లోకా మనవడు పృథ్వీతోకలిసి గణేశుడిని సందర్శించుకున్నారు. రోహిత్ టీమ్ గెలుపును ఆకాంక్షిస్తూ కుటుంబసమేతంగా ప్రత్యేకపూజలుచేసారు. భారీ భద్రతతో ఆలయానికి వచ్చిన అంబాని మనవడు పృథ్వీని ఎత్తుకుని ఆలయంలోకివెళ్లారు. ఎలిమినేటర్ మ్యాచ్ ప్రారంభం అవుతున్న క్రమంలో అంబాని ఆలయాన్ని దర్శించుకోవడం ప్రత్యేకతను సంతరించుకుంది. ప్రస్తుతం ఎలిమినేటర్‌మ్యాచ్‌లో గెలిచిన జట్టు క్వాలిఫయర్2లో గుజరాత్ టైటాన్స్‌తో ఢీకొట్టనుంది. ఓడితేమాత్రం ఈసీజన్‌లో జట్టు పోరాటం ముగుస్తుంది.



## టీమిండియాపై జోరుగా అంచనాలు!

**ముంబయి:** ఐపిఎల్ పూర్తయిన వెంటనే త్వరలోనే ఐసిసి ఈవెంట్ వస్తోంది. వచ్చేనెలలో టీమిండియా ఆస్ట్రేలియాలమధ్య ప్రపంచ టెస్టుఛాంపియన్‌ఫైనల్ జరుగుతుంది. ఇంగ్లండ్‌లోని ఓవల్ మైదానంలో జూన్ ఏడు11 తేదీలమధ్య జరుగనున్నది. ఇప్పటికే ఒక బ్యాచ్ క్రికెటర్లు లండన్‌కు బయలుదేరివెళ్లారు. ఇక ఐపిఎల్ 2023లో సత్తాచాటుతున్న టీమిండియా మాజీ వైస్‌కెప్టెన్ అజింక్యరహానె తిరిగి జట్టులో చోటు సాధించాడు. మిడిలార్డర్‌బ్యాటర్ శ్రేయస్ అయ్యర్ గాయం కారణంగా జట్టుకు దూరం అయిన నేపథ్యంలో రహానె వచ్చాడు. ప్రధాన పేసర్ జస్‌ప్రీత్‌బుమ్రా వెన్నునొప్పి కారణంగా యాక్సిడెంట్‌కారణంగా వికెట్‌కీపర్ బ్యాటర్ రిషబ్‌పంత్ డబ్ల్యుటిసి ఫైనల్‌కు అందుబాటులోకి రావడంలేదు. ఈనేపథ్యంలో భారత తుదిజట్టును టీమిండియా మాజీ హెడ్‌కోచ్ రవిశాస్త్రి అంచనావేసాడు. ఐసిసి రివ్యూషోలో మాట్లాడుతూ రహానెకు కచ్చితంగా ప్లేయింగ్ 11లో చోటుదక్కుతుందని అన్నాడు. ఇక కెల్‌రాహుల్ గాయం కారణంగా దూరమైన నేపథ్యంలో రోహిత్‌శర్మకు జోడీగా సూపర్‌ఫామ్‌లో ఉన్న శుభ్‌మన్‌గిల్‌ను మరో ఓపెనర్‌గా ఎంపికచేసాడు. ఓవల్‌పిచ్‌పై స్టార్‌స్పిన్ ఆల్‌రౌండర్లు రవీంద్రజడేజా, రవిచంద్రన్‌అశ్విన్ సత్తాచూపగలరని అంచనావేసాడు. ఇక బుమ్రాలేకపోవడంతీరని లోటే అన్నాడు. మహ్మద్‌షమీ, మహ్మద్‌సిరాజ్‌రూపంలో పేస్‌విభాగం పటిష్టంగా ఉందన్నాడు. ఇక వికెట్‌కీపర్‌గా కెఎస్‌భరత్ ఉండవచ్చన్నాడు. ఫైనల్‌తో ఆసీస్‌పోరుకు రోహిత్‌శర్మ, శుభ్‌మన్‌గిల్, ఛతేశ్వర్‌పుజారా, విరాట్‌కోహ్లీ, అజింక్యరహానె, రవీంద్రజడేజా, కెఎస్‌భరత్, శార్దూల్‌ఠాకూర్, రవిచంద్రన్ అశ్విన్, మహ్మద్‌షమీ, మహ్మద్‌సిరాజ్‌లు ఉంటారని రవిశాస్త్రి అంచనావేసాడు.

## డాట్‌బాల్స్‌కు బదులు మొక్కలు!

### బిసిసిఐ పర్యావరణ పరిరక్షణ కార్యాచరణ

**చెన్నై:** ఇండియన్‌ప్రీమియర్‌లీగ్ ముగింపుదశకు చేరింది. సిఎస్కే, గుజరాత్ టైటాన్స్‌మధ్య జరిగిన క్వాలిఫయర్ మ్యాచ్‌లో సిఎస్కే గెలిచి పదోసారి ఫైనల్‌కు చేరిన సంగతి తెలిసిందే. అయితే ఈమ్యాచ్‌ద్వారా ఒక ఆసక్తికర విషయం వెలుగులోకి వచ్చింది. మ్యాచ్‌ల్లో డాట్‌బాల్‌వేస్తే స్కోరుబోర్డులో ఆస్థానంలో సున్నానుకానీ చుక్కగుర్తునుకానీ చూపిస్తారు. కానీ క్వాలిఫయర్‌వన్‌లోమాత్రం ఈ బ్రాడ్‌కాస్టసంస్థ స్కోరుబోర్డులో డాట్‌బాల్ స్థానంలో ఒక వృక్షం గుర్తునుచూపించింది. ఒక్కో డాట్‌బాల్‌స్థానంలో ఒక్కొక్క మొక్కను చూపించింది. స్కోరుబోర్డుపై సున్నాకు బదులు మొక్కకనిపించడం ఏంటని ఫ్యాన్స్ ఉత్కంఠగా చూసారు. పర్యావరణం పెంపొందించడంకోసం బిసిసిఐ చేసిన వినూత్న ఆలోచన అని తెలిసింది. ఈసారి ఐపిఎల్ ప్లే ఆఫ్స్‌లో ప్రతి మ్యాచ్‌లో నమోదయిన ఒక్కో డాట్‌బాల్‌కు 500 చొప్పున మొక్కలను నాటాలని బోర్డునిర్ణయించిందని సమాచారం. పర్యావరణరక్షణకోసం తమవంతు బాధ్యతగా బిసిసిఐ ఈ గొప్ప కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. ఈ అంశాన్ని మ్యాచ్‌కామెంటేటర్ సైమన్‌డౌల్ వెల్లడించాడు. గుజరాత్ టైటాన్స్, సిఎస్కేజట్ల మ్యాచ్‌లో హార్ధిక్ టీమ్ 34 డాట్‌బాల్స్‌వేసారు. ఈలెక్క ప్రకారం బిసిసిఐ 17వేల మొక్కలునాటాల్సి ఉంటుంది. చెన్నై బౌలర్లు గుజరాత్‌కంటే ఎక్కువ డాట్‌బాల్స్‌వేసారు. మొత్తం 38 బంతులకు పరుగులేమి ఇవ్వలేదు. దీనితో బిసిసిఐ 19వేల మొక్కలునాటాల్సి ఉంటుంది. మొత్తంగా ఈమ్యాచ్‌లో 72 డాట్‌బాల్స్ నమోదుకాగా ఈలెక్కలప్రకారం బిసిసిఐ 36వేల మొక్కలు నాటాల్సి ఉంటుంది. అలాగే లక్నో,ముంబయిజట్లు, శుక్రవారం క్వాలిఫయర్2, ఆదివారం ఫైనల్‌లో వేసే డాట్‌బాల్స్ అన్నీ కలిస్తే సుమారు రెండులక్షలమొక్కలవరకూ బిసిసిఐ నాటాల్సి ఉంటుంది.


# వాణిజ్యం

## వడ్డీరేట్ల పెంపు మా చేతుల్లో లేదు : ఆర్‌బిఐ

**న్యూఢిల్లీ, మే 24:** వడ్డీరేట్ల పెంపును నిలిపి వేయడం అనేది తమ చేతుల్లో లేదని ఆర్‌బిఐ గవర్నర్ శక్తికాంత దాస్ అన్నారు. ఇది పూర్తిగా క్షేత్రస్థాయి పరిస్థితులపైనే ఆధారపడి ఉంటుందని వ్యాఖ్యలు చేశారు. చాలా మంది రేట్ల పెంపును నిలిపి వేయాలని తనకు సూచిస్తున్నారని దాస్ తెలిపారు. అయితే అది పూర్తిగా క్షేత్రస్థాయి పరిస్థితులు, ఆర్థిక వ్యవస్థ గమనం, ద్రవ్యోల్బణం వంటి అంశాలపై ఆధారపడి ఉంటుందని వివరించారు. తనకు తానుగా తీసుకునే నిర్ణయం కాదని తెలిపారు. మరోవైపు రిటైల్ ద్రవ్యోల్బణం కొంత తగ్గు ముఖం పట్టిందని గుర్తుచేశారు. అయితే ఇంతటితో సంతృప్తి చెందడం సబబు కాదని పేర్కొన్నారు. మే నెలలో ద్రవ్యోల్బణం 4.7శాతం దిగువకు చేరుతుందని ఆశాభావం వ్యక్తంచేశారు. ఏప్రిల్ లో రిటైల్ ధరల ఆధారిత ద్రవ్యోల్బణ సూచి 4.7శాతంగా నమోదైన విషయం విదితమే. భారత బ్యాంకింగ్ వ్యవస్థ స్థిరంగా, బలంగా ఉందని శక్తికాంత దాస్ అన్నారు. బలమైన మూలధన నిల్వలున్నాయన్నారు. ద్రవ్యలభ్యత కావాల్సిన స్థాయిలో ఉందన్నారు. ఆస్తుల నాణ్యత కూడా మెరుగవుతోందని తెలిపారు. దేశ ఆర్థిక వ్యవస్థను స్థిరంగా ఉంచేందుకు కావాల్సిన అన్ని చర్యలను ఆర్‌బిఐ తీసుకుంటుందని హామీఇచ్చారు. రూ.2వేలనోట్ల మార్పిడి ప్రక్రియ ఎలాంటి అంతరాయం లేకుండా కొనసాగుతుందని శక్తికాంత దాస్ అన్నారు. ఆర్‌బిఐ క్షేత్రస్థాయి పరిస్థితులను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తుందని చెప్పారు. ఇప్పటి వరకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తలేదని తెలిపారు. నగదు నిర్వహణలో భాగంగా రూ.2వేల నోట్లను చలామణి నుంచి ఉపసంహరించుకుంటున్నట్లు ఆర్‌బిఐ ప్రకటించిన విషయం విదితమే.



## నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు



**ముంబై, మే 24:** దేశీయ స్టాక్ మార్కెట్లు మూడు రోజుల వరుస లాభాలకు బ్రేక్ పడింది. చైనా, అమెరికా ఆర్థిక వ్యవస్థలపై ఆందోళనలు ఇన్వెస్టర్ల సెంటిమెంట్‌ను బలహీనపరిచాయి. దీంతో మార్కెట్లు నష్టపోయాయి. చివరికి సెన్సెక్స్ 208 పాయింట్లు క్షీణించి 61,773 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 62 పాయింట్లు నష్టపోయి 18,285కి దిగజారింది. సన్‌ఫార్మా, టైటాన్, ఐటిసి, ఇండస్ ఇండ్ బ్యాంకు, టెక్ మహీంద్రా, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, మారుతి సుజుకి, మహీంద్రా అండ్ మహీంద్రా, ఎన్‌టిపిసి, విప్రో వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. టాటా మోటార్స్, ఐసిఐసిఐ బ్యాంకు, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, హెచ్‌డిఎఫ్‌సి లిమిటెడ్, బజాజ్ ఫిన్‌సర్వ్, హిందుస్థాన్ యూనిలీవర్, ఎల్‌అండ్‌టి, ఏసియన్ పెయింట్స్, టాటా స్టీల్ వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. మహీంద్రా సిఐఇ ఆటోమోటివ్ లిమిటెడ్ ప్రమోటర్ కంపెనీ మహీంద్రాఅండ్‌మహీంద్రా తమ మిగిలిన మొత్తం వాటాలను విక్రయించినట్లు కంపెనీ తెలిపింది. దీంతో మహీంద్రా సిఐఇ షేరు ఇంట్రాడేలో 9శాతానికిపైగా పుంజుకొని రూ.493.65 వద్ద రికార్డు గరిష్టానికి చేరింది. చివరికి 4.55 శాతం పెరిగి 473.45 రూపాయల వద్ద నిలిచింది.

## ఒకే రోజు రూ.90వేల కోట్లు ఆర్నాల్ట్ సంపద ఆవిరి


**వాషింగ్టన్, మే 24:** అంతర్జాతీయ మార్కెట్ల ప్రభావానికి సంపన్నుల ఆస్తుల విలువ ఒక్కోసారి తీవ్ర ఒడుదుడుకులకు లోనవడం తెలిసిందే. ఈ క్రమంలో ప్రపంచ కుబేరుల్లో అగ్రస్థానంలో ఉన్న బెర్నార్డ్ ఆర్నాల్ట్ సంపద ఒక్కరోజే అత్యధికంగా 11 బిలియన్ డాలర్లు అంటే దాదాపు రూ.90వేల కోట్లు ఆవిరయ్యాయి. అమెరికా ఆర్థిక సంక్షోభం ముంగిట ఉందని, దీంతో లగ్జరీ వస్తువులకు డిమాండ్ తగ్గనుందనే ఆందోళనల నేపథ్యంలో ఆ కంపెనీల షేర్లు భారీగా పతనమయ్యాయి. ఫ్రెంచ్ వ్యాపారవేత్త బెర్నార్డ్ ఆర్నాల్ట్ స్థాపించిన ఎల్‌విఎంహెచ్ కంపెనీ లగ్జరీ ఉత్పత్తులకు పెట్టింది పేరు. వివిధ బ్రాండ్లతో ఖరీదైన హ్యాండ్‌బ్యాగులు, షాంపేలు, అత్యంత ఖరీదైన



గౌన్లతో సహా ఇతర వస్తువులను తయారు చేస్తుంది. ఈ యూరప్ లగ్జరీ బ్రాండ్లకు అమెరికాతోపాటు ఆసియా దేశాలు అతిపెద్ద మార్కెట్. ఎల్‌విఎంహెచ్ 2022 నివేదిక ప్రకారం, ఆ సంస్థ ఉత్పత్తుల అమ్మకాల్లో అమెరికా వాటా 27శాతం కాగా ఆసియా వాటా 30శాతం. ఇటీవల ఇవి భారీగా పెరగడంతో 2023లో బెర్నార్డ్ సంపద కూడా భారీగా పెరిగింది. కేవలం గత సంవత్సర కాలంలోనే ఆ కంపెనీ వృద్ధిలో 25శాతం పెరుగుదల కనిపించింది. అయితే ఇటీవల అమెరికాలో మాంద్యం భయాలు నెలకొన్న వేళ, అంతర్జాతీయ మార్కెట్లో దీని ప్రభావం లగ్జరీ బ్రాండ్లపై పడింది. దీంతో ఆ రంగంలోని కంపెనీల విలువ 30 బిలియన్ డాలర్ల నష్టాన్ని చవి చూశాయి. వీటిలో అత్యధికంగా హెర్మేస్ ఇంటర్నేషనల్ 5.5శాతం నష్టపోగా, ఆర్నాల్ట్‌కు చెందిన ఎల్‌విఎంహెచ్ కూడా సుమారు5శాతం పడిపోయింది. ఫ్రెంచ్ లగ్జరీ సంస్థ కేరింగ్ ఎస్ఎ కూడా రెండు శాతం నష్టపోయింది. ఇలా లగ్జరీ బ్రాండ్ల షేర్ల పతనం అత్యంత కుబేరుడైన బెర్నాల్డ్ ఆర్నాల్ట్‌పై తీవ్రంగానే పడింది. ఆయన మొత్తం సంపదలో కేవలం ఒక్కరోజే 11 బిలియన్ డాలర్లు కలిగిపోయింది.

## నంబర్ 2 బిలియనీర్ అదానీ

**న్యూఢిల్లీ, మే 24:** దాదాపు నాలుగు నెలల తర్వాత గౌతమ్ అదానీకి మంచి రోజులు మళ్లీ తిరిగొచ్చాయి. భారత బిలియనీర్ కొన్ని నెలల కిందట ఆసియాలోనే కాక ప్రపంచ కుబేరుల జాబితాలో రికార్డులను సృష్టించారు. హిండెన్ బర్గ్ నివేదికతో ఏర్పడిన తుపాను అదానీ గ్రూప్ వ్యాపారాలను అతలాకుతలం చేసేసింది. దీని నుంచి తేరుకోవడానికి అదానీ గ్రూప్ చేయని ప్రయత్నం లేదు. అయితే తాజాగా సుప్రీం కోర్టులో సెబి దర్యాప్తు వ్యవహారంలో ఊరట లభించిన తర్వాత గ్రూప్ షేర్లు పరుగులు తీస్తున్నాయి. దీంతో ఆయన సంపద రోజు రోజుకూ పెరుగుతోంది. ప్రస్తుతం ఆసియాలో భారత వ్యాపారి ముఖేష్ అంబానీ మొదటి స్థానంలో ఉండగా, గౌతమ్ అదానీ రెండవ స్థానానికి పరిమితమయ్యారు. అలాగే బ్లూమ్‌బెర్గ్ బిలియనీర్స్ ఇండెక్స్‌లో అదానీ ఇప్పుడు 23 స్థానాల నుంచి 18వ స్థానానికి చేరుకున్నారు. ప్రస్తుతం ఆయన ఆస్తుల విలువ 64.2 బిలియన్ డాలర్లుగా ఉంది. నికర విలువ 4.38 బిలియన్ డాలర్ల మేర పెరిగింది. ప్రపంచంలోని టాప్-10 సంపన్నుల్లో తొమ్మిది మంది అమెరికన్లు ఉన్నారు. బిల్గేట్స్ 125 బిలియన్ డాలర్లతో 4వ స్థానంలో, వారెన్ బఫెట్ 113 బిలియన్ డాలర్లతో 5వ స్థానంలో, లారీ ఎల్లిసన్ 111 బిలియన్ డాలర్లతో 6వ స్థానంలో ఉన్నారు. లారీ పేజ్ 111 బిలియన్ డాలర్లతో 7వ స్థానంలో, స్టీవ్ బాల్మెర్ 110 బిలియన్లతో 8వ స్థానంలో, ఎస్గ్గే బ్రీన్ 105 బిలియన్ డాలర్లతో 9వ స్థానంలో, 90.3 బిలియన్‌లతో మార్క్ జుకర్‌బర్గ్



## మళ్లీ పెరిగిన బంగారం ధరలు

**ముంబై, మే 24:** ఇటీవలి కాలంలో వరుసగా తగ్గుముఖం పట్టిన బంగారం ధరలు బుధవారం మళ్లీ పెరిగాయి. 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారానికి రూ.250, 24 క్యారెట్లు 10 గ్రాములకు రూ.260 మేర పెరిగింది. హైదరాబాద్‌లో 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర రూ.56,250, 24 క్యారెట్లు 10 గ్రాముల ధర రూ.61,360 వద్ద ట్రేడవుతోంది. దేశ రాజధాని ఢిల్లీలో 10 గ్రాముల 22 క్యారెట్ల ధర రూ.56,400, 24 క్యారెట్లు 10 గ్రాములకు రూ.61,510 మేర కొనసాగుతోంది. దేశ ఆర్థిక రాజధాని ముంబైలో 10 గ్రాముల 22 క్యారెట్లు రూ.56,250, 24 క్యారెట్లు 10 గ్రాములకు రూ.61,360 మేర ట్రేడవుతోంది. విజయవాడ, విశాఖపట్నంలలో 10 గ్రాముల 22 క్యారెట్ల ధర 56,250 రూపాయలు, 10 గ్రాముల 24 క్యారెట్లు రూ.61,360మేర ఉండగా, చెన్నైలో 10 గ్రాముల 22 క్యారెట్ల ధర రూ.56,650, 24 క్యారెట్లు 10 గ్రాముల ధర 61,800 రూపాయలుగా ఉన్నాయి.




## ఉద్యోగులపై వేటువేస్తున్న అలీబాబా

**చైనా, మే 24:** చైనాకు చెందిన అలీబాబా గ్రూప్ కూడా తాజాగా ఉద్యోగుల కోతలకు ఉపక్రమించింది. ఆన్‌లైన్ కంప్యూటింగ్ అండ్ స్టోరేజ్ సేవలను అందించే క్లౌడ్ డివిజన్‌లో ఉద్యోగుల సంఖ్యను తగ్గించాలని నిర్ణయించింది. అలీబాబా గ్రూప్ తీసుకున్న లేఆఫ్ నిర్ణయం వల్ల క్లౌడ్ యూనిట్‌లో పనిచేస్తున్న దాదాపు 7శాతం మంది ఉద్యోగులు ప్రభావితం అవుతారని తెలుస్తోంది. త్వరలో ఐపిఒకు వెళుతున్న సంస్థ తన కార్యకలాపాలను క్రమబద్ధీకరించినందున ఈ నిర్ణయం వచ్చిందని తెలుస్తోంది. కంపెనీ బాధిత ఉద్యోగులకు కంపెన్సేషన్ ప్యాకేజీని అందించడం ప్రారంభించింది. చైనీస్ టెక్ దిగ్గజం ఇటీవల కైనియావో అనే దాని లాజిస్టిక్స్ విభాగంతో సహా, నాలుగు వ్యాపార యూనిట్ల కోసం లిస్టింగ్, నిధులను సేకరించే ప్రణాళికలను వెల్లడించింది. ఈ ప్రణాళిల్లో భాగంగా చైనాకు చెందిన అతిపెద్ద క్లౌడ్ సేవల కంపెనీ వచ్చే యేడాది పబ్లిక్ ఇష్యూకి వెళ్లనుందని తెలుస్తోంది. చైనా సాంకేతికత రంగంపై రెండేళ్ల పాటు కొనసాగిన రెగ్యులేటరీ అణచివేతల తర్వాత కంపెనీని మొత్తం ఆరు ముక్కలుగా విభజించాలని అలీబాబా గ్రూప్ నిర్ణయించింది. ఇటీవలి త్రైమాసికంలో అలీబాబా క్లౌడ్ విభాగం 2.69 బిలియన్ డాలర్ల ఆదాయాన్ని నివేదించింది. గత యేడాది ఇదే సమయంతో పోలిస్తే ఇది దాదాపు 2శాతం తక్కువని తెలుస్తోంది. టెక్ కంపెనీలు గత యేడాది చివర్లో ఉద్యోగులను తొలగించడం ప్రారంభించిన విషయం విదితమే.




## మాల్స్‌లో ఫోన్ నంబర్లకు కేంద్రం బ్రేక్

**ముంబై, మే 24:** సాధారణంగా మనం షాపింగ్‌కి వెళ్లినప్పుడు బిల్లింగ్ సమయంలో చాలా సంస్థలు వినియోగదారులను మొబైల్ నంబర్ అడుగుతుంటాయి. ఇది చాలా చోట్ల జరుగుతూనే ఉంటుంది. అయితే దీనిపై ఫిర్యాదులు పెరిగిపోవడంతో ప్రభుత్వం ఇప్పుడు చర్యలు చేపట్టింది. వినియోగదారుల వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఈ పద్ధతికి స్వస్తి చెప్పే దిశగా కసరత్తు చేస్తోంది. ఇందుకోసం ఒక హెచ్చరికను జారీచేయాలని నిర్ణయించింది. ఈ సమస్యపై అనేక ఫిర్యాదులు అందినందున తాజా చర్యలకు ఉపక్రమిస్తున్నట్లు కేంద్ర వినియోగదారుల వ్యవహారాల కార్యదర్శి రోహిత్ కుమార్ సింగ్ వెల్లడించారు. ఎవరైనా వ్యాపారి కస్టమర్ల నుంచి మొబైల్ నంబర్ ఇవ్వాలని పట్టుబట్టడం అన్యాయమైన వాణిజ్య విధానం కిందకు వస్తుందని ఆయన అన్నారు. కొన్ని చోట్ల మొబైల్ నంబర్ ఇవ్వడానికి నిరాకరిస్తే, వారికి సేవలు అందించడానికి నిరాకరిస్తున్నట్లు ఫిర్యాదుల్లో అనేక మంది తెలిపారు. అదే సమయంలో మొబైల్ నంబర్ లేకుంటే బిల్లు జనరేట్ కావడం లేదని వ్యాపారులు చెబుతున్నారు. అయితే ఈ చర్యలు చట్టానికి విరుద్ధమైనవి కాబట్టి కస్టమర్లు సమ్మతిస్తే తప్ప వారి మొబైల్ నంబర్లు తీసుకోకూడదు. భారతదేశంలో వినియోగదారులు కొనుగోలు తర్వాత బిల్లింగ్ కోసం మొబైల్ నంబర్ వివరాలు అందించాల్సిన అవసరం లేదు. వినియోగదారుల ప్రయోజనాల దృష్ట్యా సమస్యను పరిష్కరించడానికి రిటైల్ పరిశ్రమకు, సిఐఐ, ఫిక్కీ, అసోచామ్ వంటి సంస్థలకు ఒక సలహా పంపబడుతుంది.



Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 1 -187, Kushalpuram, Srikakulam Dist. PIN: 532005 Ph. 270684, 271144, 9848387562 Fax : 08942–271146, RNI No. AP TEL/2004/13708 Editor :*Damerla Sai Baba *Responsible for selection of News under the PRB Act. Regd.: No.J/RNP/VM111 Air Surcharge: Delhi : 40 Ps.